ఓమ్

శ్రీమద్
భగవద్గీతాచార్య విజ్ఞానమ్



కర్త

అనుశ్రుతవైజ్ఞానిక

చల్లా కృష్ణమూర్తి శాస్త్రి.

శ్రీ

మద్భగవద్గీతాచార్యవిజ్ఞానం

శ్రీ మద్భగవద్గీతోపదేశకాచార్య నిరూపణ

మను దివ్యకృష్ణ రహస్యము.

తృతీయ ప్రకరణము

ఇక, దివ్యకృష్ణుం గనుగొందము. సర్వాకాశవ్యాపి, సర్వజగజ్జనకము, సర్వజగన్ని యంత - సర్వజగదంతర్ని గూఢము, నగునొక యపూర్వార్థము సత్యము, అది దివి యందంతటను వ్యాపించియుండును గనుక దివ్యము, అంతటనుండియు ప్రకాశము కాదు గనుక కృష్ణము. ఆసత్యమునుండియే యీ విశ్వముప్పతిల్లెను. ఈ శ్రుతి నరయుడు:-

"తస్యప్రతిష్ఠోర్వంతరిక్షం యస్మాద్దేవా జజ్ఞిరేభువనంచ సర్వే
తత్ సర్వమర్చ దుపయజ్ఞం న ఆగాద్ బ్రహ్మోహూతీ రుపమోదమానమ్"

ఆయీ సృష్టి విధియందు క్రమముగ (1) అమృతసత్యము (2) బ్రహ్మసత్యము (3) ప్రజాపతి సత్యమునని మూడు పర్వములు. (1) పరాత్పర - పురుషు లమృతసత్యము. (2) అయిదు విధములయిన ప్రకృతి బ్రహ్మసత్యము (3) ఈశ్వరుడు - జీవుడు ప్రజాపతిసత్యము. కనుక నీ త్రిసత్యము దివ్యకృష్ణుడు. ఈ పరిలేఖ నరయుడు :-

(1) అమృత సత్యము
  (1) పరాత్పరకృష్ణుడు
  (2) పురుషకృష్ణుడు

(2) బ్రహ్మ సత్యము
  (1) స్వయంభూకృష్ణుడు
  (2) పరమేష్ఠి కృష్ణుడు
  (3) చాక్షుషకృష్ణుడు (సూర్య)
  (4) వైహాయసకృష్ణుడు (చంద్ర)
  (5) విశ్వంభరకృష్ణుడు (పృథ్వి)

(3) ప్రజాపతి సత్యము
  (1) ఈశ్వరకృష్ణుడు
  (2) జీవకృష్ణుడు

(1) పరాత్పర కృష్ణుడు

యజుశ్రృతియందు

"కింస్విద్వనం క ఉ సవృక్ష ఆస యతో ద్యావాపృధివీ నిష్టతక్షుః
మనీషిణోమనసాపృచ్ఛతేదుతద్, యదధ్యతిష్ఠద్ భువనానిధారయన్
బ్రహ్మవనం బ్రహ్మసవృక్ష ఆస యతో ద్యావాపృధివీ నిష్టతక్షుః
మనీషిణోమనసా విబ్రవీమివో బ్రహ్మాధ్యతిష్ఠద్ భువనానిధారయన్"

ఆ బ్రహ్మయెవరు? 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'. అనాదికాలము నుండి అనంతకాలము అపరిమితమునగు నీ సర్వము అస్తి (ఉన్నది) భాతి (భాసిల్లుచున్నది) బ్రహ్మ. "సత్యం విజ్ఞాన మానందం బ్రహ్మ" "సర్వం ఖల్విదంబ్రహ్మ" "రసోవైసః" "రసంహ్యేవాయం లబ్ధ్వా నందీభవతి.కో హ్యేవాన్యాత్ (కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందోనస్యాత్" అస్తి యను జ్ఞానమునకు హేతువైనది రసము. భాతియను జ్ఞానమునకు హేతువైనది జ్ఞానము 'భూమ' యన్న దనంతము. ఈ మూడు నొకటే యర్థము గాని, మూడు కాదు. అనంతము - సత్యము - జ్ఞానము నగునది బ్రహ్మ.

పరాత్పర కృష్ణుడు

"ప్రత్యస్తా శేషభేదంయత్, సత్తామాత్ర మగోచరం

వచసాం, ఆత్మసంవేద్యం, తద్ జ్ఞానం బ్రహ్మసంజ్ఞితమ్"

'ఏకమేవా ద్వితీయంబ్రహ్మ' 'ఏకంవాఇదం విబభూవసర్వం' 'బ్రహ్మై వేదంసర్వం' అని జ్ఞానము - విజ్ఞానమును బ్రహ్మ. ఇంకను నిగమములరయదగినవి :-

"ఆత్మావై సత్యనామాసి, ... సత్యంహి ప్రజాపతిః - ప్రజాపతిరాత్మా - "స వా ఏష ఆత్మా వాఙ్మయః ప్రాణమయః మనోమయః" "వాక్సత్యం ప్రాణ స్సత్యం - మనస్సత్యమితి త్రీణిసత్యాని" "వాగ్వైబ్రహ్మ తస్యైవాచః సత్యమేవబ్రహ్మ-తావాఏతాః సత్యమేవ వ్యాహృతయః భవన్తి భూరితివై ప్రజాపతిరిమామ జనయత్ - భువ ఇత్యంతరిక్షమ్ - స్వరితి దివమ్ - ఏతావ ద్వా ఇదంసర్వం యావదిమేలోకాః" (ఇతివాజి శ్రుతి)

"ప్రజాపతిర్వాచః సత్యమపశ్యత్ - భూర్భువస్స్వరిత్యాహ - ఏతద్వై వాచః సత్యమ్ (తై॥బ్రా) మైత్రి శ్రుతియు:- "భూర్భువస్వః - ఏతద్ బ్రహ్మ - ఏతత్ సత్యం - ఏతద్ ఋతమ్ -నవా ఏతస్మాదృతే యజ్ఞోఽస్తి"

ఋతసత్యముల యోగమే యజ్ఞము. అహృదయము, అశరీరము ఋతము. సహృదయము, సశరీరము సత్యము. వేదములు సత్యము అగ్ని సత్యము. పశువులన్న మమృతము. ఆపస్సు - వాయువు - సోమము అన్నవి ఋతములు. ప్రాణము - వాక్కు - అన్నాదము అని మూడు విధము లగ్నులు. అగ్ని యందు హుతమగు నన్నము యజ్ఞము ప్రజాపతి. 'ప్రజాపతిర్వా ఇదంసర్వం యదిదంకించ' ఈ యంతయు బ్రజాపతియే. ఆయీ ప్రజాపతి బ్రహ్మయొక్క చతుర్థవివర్తమని యెరుంగవలయును. పరాత్పర - పురుష - ప్రకృతి- ప్రజాపతులని బ్రహ్మవివర్తములు నాల్గు. బ్రహ్మకీ నాల్గును సంస్థలు "చతుష్టయంవా ఇదంసర్వం" అనియు నిగమము.

ఇందు:- పరాత్పరమన్నది యదృశ్యము - అనాత్మ్యము - అనిరుక్తము - అనిలయనము.

"యదాహ్యేవైష ఏతస్మి న్న దృశ్యేఽ నాత్మ్యేఽ నిరుక్తేఽ నిలయనేఽ భయే ప్రతిష్ఠాం విందతే - అథసోఽ భయంగతో భవతి - యదాహ్యేవైష ఏతస్మిన్నుదరమంతరం కురుతే అథతస్య భయం భవతి.

క్షరాక్షరులకంటె నవ్యయము పరంబ్రహ్మాయందుము. దానికంటె నిది పరమగుటచే పరాత్పరమనబడును. పరంబ్రహ్మాయగు నవ్యయము నిది తన యుదరములోనికి గొనియుండు గనుక నే పరాత్పరమందుము. అవ్యయమన నది మాయచే మితము. మాయచే పరాత్పరప్రతీక విశేషోదయము కనుక నానాత్వమువలన వేర్వేరుగా ననేకావ్యయ సన్నివేశము పరాత్పరగర్భమందు కలుగ నవకాశముండును. లేదా, అమృత భావముకంటె మృత్యుభావము పరము, మృత్యుభావముకంటె నమృతభావము పరము. ఇట్లీ, పరస్పరప్రతిద్వంద్వి భావద్వయ సముచ్చయము పరాత్పరమందుము.

ఆయీపరాత్పర మమృతమృత్యువులను రెండు ధాతువులు గలదని యెరుంగ వలయును. జ్యోతి - సత్తు - అమృతము. మృత్యువన్న దసత్తు - తమస్సు. "అసతోమాసద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా మృతంగమయ", అని యాశంస వినబడుచున్నది. ఇందమృతమన్నది :- సజాతీయ విజాతీయ స్వగతభేద శూన్యము - అఖండము - అనవ యవము; దిక్ - దేశ - కాలాదులచే ననవిచ్ఛిన్నమగుటచే ననంతము; మృత్యువన్నది:- భిన్నము - ఖండవద్రూపము - సావయవము - పరిచ్ఛిన్నము - దేశకాలాదులచే సాంతము - సంఖ్యచే ననంతము - అల్పదేశగ్రాహి; కనుక దుఃఖం దుఃఖం, క్షణికం క్షణికం, స్వలక్షణం స్వలక్షణం, శూన్యం శూన్యమని తెలియనగును.

"అంతరం మృత్యో రమృతం మృత్యావమృత మాహితం.
మృత్యుర్వివస్వంతం వస్తేమృత్యోరాత్మా వివస్వతి"

అంతరం మృత్యోరమృతం = బలభేదమువలన విభిన్న రూపములగు దత్తదర్థములందు సత్తారసము. మృత్యావమృతమా హితం = చేతనారసము - లేదా, విషయములందు జ్ఞానము పర్యాహితమై యుండును.

ఇందు రసము = అమృతము, బలము = మృత్యువు. రసము శాంతి, బలము క్షోభ. రస బలములజంట యవినా భూతము కనుక మనకగపడు నీసర్వము నేకభావ్యము. కనుకనే యీ యొక్కొక్కటియు ననేకావస్థలుకలదిగ దోచుచున్నది. ఏకభావ్యమగు దీనియందలి యవస్థాభేదలక్షణముగల నానాత్వము క్షోభ, బలము, మృత్యువనబడును. ఇక నేకత్వము - ఏకరసత్వము - ఐకాత్మ్యము, శాంతి - రసము అమృతరూపము.

రసమునందు బల క్షోభలక్షణ వికారము లనంతములుగ బ్రతిక్షణమనువర్తిల్లుచు సమృద్ధికారూపములు శాంతి భంగ కరములా యని తోచును గాని, స్వీయములు బ్రకృతిసిద్ధములునగు నారూపములు వికారములుగా, గ్రహింపబడవు. జలమందు లేచి వేరుగాదోచు తరంగములెన్నియున్నను జలరూపమును విడువవుగదా! అవి యుత్పన్న వినష్టములగుచున్నను వానియందలి యాపస్సులు శాంతములే. అట్లే బలములే యుత్పన్న వినష్టములగుచు వికార మొందుచుండుం గాని, యాలంబనమగు రసము వికృతినందదు. భిన్న భిన్నములగు తదీయ సర్వబలావస్థలందు నది సంచరణము లేకుండనే, స్వస్వ రూపమున నుండునుగదా!

"నైనంఛిందన్తి శస్త్రాణి నైనందహతి పావకః
నచైనం క్లేదయంత్యాపో నశోషయతి మారుతః
అచ్ఛేద్యోఽ యమదాహ్యోఽ యమక్లేద్యోఽ శోష్య ఏవచ
నిత్యః సర్వగతః స్థాణుః అచలోయం సనాతనః"

కట్టెయందు - మండుచున్న నిప్పుకణమందు - దగ్ధాంగారమందు. భస్మమందు - భస్మోత్పాదమందు - వాయువునందు - ఆకాశమందు - ప్రాణమందు - మనస్సునందు - అంతటను రసమే; ఆత్మయందు స్వరూపం గతరసము. రసమందలి బలములు వికారమొందుచుండుంగాని రసమునకు వికృతిలేదు. సర్వావస్థలందును అస్తి భాతి ప్రతిపత్తిహేతువుగా, రసము నిర్వికార స్వరూపమున నుండునుగదా!

ప్రకృతి కన్యధాత్వము వికృతి, అనగా ఉత్పాదనము, విచలనము, అన్యధాత్వము, అదిభయము. ఈ పరాత్పరమున కదిలేదు కనుక నిది అభయం బ్రహ్మ. అశాంతములీ యశేష బలములు. ఘోరసంచారికులాలచక్రమువలె సర్వాత్మ్యమున నేకభావ్యరూపము పరమశాంతము. సమాన బలశాలురిర్వురు చెఱియొక కొననుగొని లాగిపట్టిన రజ్జువునందలి స్థిరత, దర్పణ మందగపడు నత్యంత క్షోభయుత సమరమందలి స్థిరతయు, నేకభావ్యరూపముననే కందుముగదా! అట్లే యిచటను, నిత్యాశాంతిగర్భిత పరమశాంతి యుండునుగనుక బలవద్రసము నిత్యాశాంతైకాంతశాంతమని యెఱుకపడుచున్నది. ఇందుచే నమృతావినాభూతములగు విరుద్ధా విరుద్ధ నానావిధ మృత్యువులతో నవినాభూతమగు నమృతముదాసీవదాసీనము, అసక్తము. సత్తగు నీ యేకం బ్రహ్మ 'అభయము' నాబడును.

"అభయంపరమా శాంతిర్విశ్వాతీతః పరాత్పరః
అఖండాత్మా వివిక్తాత్మా నిష్కళోఽసౌ నిరంజనః
అన్యతః పరమాభూమా, పరమశ్చాణిమాన్యతః
యావద్భూమాణిమాయావత్ సఏకః పరమేశ్వరః"

ఈ పరమేశ్వరుడు వేదైక వేద్యుడు. ఎంత ప్రయత్నించిన వారికేని సాక్షాత్కరించుకొన నైతిగానివాడు. "తమ ఆసీత్ తమసా గూఢమగ్రేఽ ప్రకేతం సలిలం సర్వమాఇదమ్" అను శ్రుతి ప్రామాణ్యముంబట్టి ఆయన ఘోరాంధకార నిగూఢుడు గదా! పరాత్పరుడను పేరుగల యీసత్యు డనుపాఖ్యకృష్ణుడు (అనుపాఖ్య తమస్సు). దృష్టిగ్రాహ్య భావాభావ తారతమ్యముంబట్టి నిరుక్త - అనిరుక్త - అనుపాఖ్యయని కృష్ణుడు మూడు విధములుగ జెప్పబడును. ఇందు మానసదృష్టిచేనైనను, యాథాతద్యముగా గనశక్యముగాని యమృతసత్య పరమేశ్వరు డనుపాఖ్యకృష్ణుడు. ఆయన మానుషజగద్గురు కృష్ణునందు మహేశ్వరాది ద్వారమున ననువర్తించునని ద్రష్టవ్యుడు - అన్వేష్టవ్యుడు - విజిజ్ఞాసితవ్యుడు - అనుధ్యాతవ్యుడు - ఉపాసితవ్యుడు.

ఇది పరాత్పరకృష్ణనిరుక్తి

(2) పురుష కృష్ణుడు

(ఈశ్వర - మహేశ్వర వివేకము)

విశ్వాతీతబ్రహ్మ నరసితిమి, విశ్వచరబ్రహ్మం జాతము. మహావిశ్వము - ఖండవిశ్వమునని విశ్వము రెండు విధములు. సహస్ర బల్శాశ్వత్థము మహావిశ్వము. అందొక బల్శ ఖండ విశ్వము. ప్రతివిశ్వమునకు నీశ్వరుడగు నియంతృ పురుషుడు వేరుగనుండును. మహావిశ్వమున కీశ్వరుడు మహేశ్వర పురుషుడు. ఖండవిశ్వమున కీశ్వరుడు ఈశ్వరుడు. ఇందు మహేశ్వరుని సార్వాత్మ్యమిట్లు వినబడుచున్నది:-

"యస్మాత్పరం నాపరమస్తి కించిత్ యస్మాన్నాణీయోనజ్యాయోఽస్తి కశ్చిత్
వృక్ష ఇవస్తబ్ధః దివితిష్ఠత్యేకః తేనేదంపూర్ణం పురుషేణ సర్వమ్"
"పురుషఏ వేదంసర్వం యద్భూతం యచ్చభావ్యం
ఏతావానస్యమహిమా అతోజ్యాయాంశ్చ పూరుషః"

ఈపురుషుని వ్యాపకత్వైకత్వములు విశ్వముంబట్టి వచ్చినవి. మహావిశ్వమందు మహేశ్వరుడొకడు, ఖండవిశ్వమందు ఖండేశ్వరుడు పర్యాప్తి నొందియుండును. న్యూనమును - ఇతరమును వారించుట యిట పర్యాప్తి. మహేశ్వరునకు, ఖండవిశ్వపరోవరీణతయు నుండక పోదుసుడీ! ఏకబల్శయన్నది సహస్ర బల్శాంతర్భుక్తమేకదా!

పురుష లక్షణము.

అమితమునకు మితి నేర్పరచు బలము మాయ; అమృతమగు రసమందు మృత్యువగు బలముదయించి కొంత కాలమున కస్తమించుటన్నది నిసర్గము. ఇట్లు అసీముడగు నీపరాత్పరుని ప్రతీక విశేషమందు మాయాబలోదయమగును. కాగా, తదవచ్ఛేదముచే నవచ్ఛిన్నమగు రసము పురుషుడు. "పురుధాస్యతి పరిచ్ఛిన్నత్వాదవసాన మాయాతి సపురుషః" అని నిర్వచనము. లేదా, పరిమితాయతనము పూః. పురియందు వసించుటచే బురుషుడనవచ్చును. అవచ్ఛేదమువలన నవచ్ఛిన్నమగు రసము పురుషుడు.

"సహస్ర బల్శాశ్వత్థతనువు గలవాడు మహేశ్వరుడు; అశ్వత్థైక బల్శాతనువుగలవా డీశ్వరుడు. (పంచపుండీరుడు). అశ్వత్థము పురుషోత్తముడు. (అవ్యయపురుషుడు)" అని విధాన పారిజాతము స్తబకము, అశ్వత్థస్తోత్రమునందు అశ్వత్థ మవ్యయుడని స్మృతి కలదు. కానిండు.

పురనానాత్వమువలన బురుషనానాత్వము సిద్ధము. ఒక పురి యందలి యావద్ధర్మ నియంతగా నొక పురుషుడు పర్యాప్తి నొందియుండుంగాన శ్రుతిసిద్ధములగు తదీయైకత్వ వ్యాపకత్వములు పురసాపేక్షములని తెలియదగును.

మహామాయా - యోగమాయా వివేకము

మహామాయయందు నిసర్గతః యోగమాయ యుదయించును. దేని యుదరమునుండి మరల నొక మాయ యుదయించు నది మహామాయ. మాయాగర్భగతయగు మాయ యోగమాయ. ఈ యోగమాయ (1) శైవీ (2) వైష్ణవీ (3) బ్రాహ్మీయని మూడు విధములు. ఇందు బ్రాహ్మీయన్నది పురుషునందు మరొక పురుషుంబుట్టించును. వైష్ణవియన్నది. పురుషునందు ప్రజావిత్తాది వికార పరిగ్రహములను గల్గించును. ఇక శైవియన్నది పురుషునందు గుణ - కళాది ధర్మములను బుట్టించును. ఈవిధముగ మహేశ్వరుడు నీశ్వరుడునగు పురుషుడు స్వమాయాగత యోగమాయయగు బ్రాహ్మిచే, మూడు విధముల బలముల యవచ్ఛేదముచే నవచ్ఛిన్నుడై అవ్యయ - అక్షర - క్షర - యను మూడు ధాతువులు కలవాడగును. ఆయీ మూడు ధాతువులను 'తాస్థ్యాత్ తాచ్ఛబ్ద్యమ్' అను న్యాయానుసారముగ పురుషులనియే చెప్పబడును.

"ద్వావిమౌ పురుషౌ లోకేక్షరశ్చాక్షర ఏవచ
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే
ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః
యోలోకత్రయ మావిశ్యబిభర్త్యవ్యయ ఈశ్వరః
యస్మాత్ క్షరమతీతోఽహం అక్షరాదపిచోత్తమః
అతోఽస్మిలోకే వేదేచ ప్రథితః పురుషోత్తమః"

ఆలంబనమగు నవ్యయము పరంబ్రహ్మ. నియంతయగు నక్షరము పరమంబ్రహ్మ, భూతయోనియగు క్షరము మహద్బ్రహ్మ. ఇందవ్యయముం గూర్చి :-

"నతస్య కార్యం కరణంచవిద్యతే నతత్సమశ్చాభ్యధికశ్చ శ్రూయతే
పరాస్య శక్తిర్వివిధైవశ్రూయతే, స్వాభావికీ జ్ఞానబల క్రియాచ
సదృశం త్రిషులింగేషు, సర్వాసుచవిభక్తిషు
వచనేషు చ సర్వేషు యన్న వ్యేతి తదవ్యయమ్
నైనంవాచాస్త్రియంబ్రువన్నైనమస్త్రీ. పుమాన్బ్రువన్
పుమాంసం నబ్రువన్నేదం - వదన్ వదతి కశ్చన
నైవ స్త్రీ నపుమానేష నచైవాయం నపుంసకః
యద్యచ్ఛరీర మాదత్తే తేనతేనసయుజ్యతే
ఏతదాలంబనం శ్రేష్ఠమేతదాలంబనంపరమ్
ఏతదాలంబనం జ్ఞాత్వా యోయదిచ్ఛతి తస్యతత్".

ఇంకను :-

"ఈశ్వరస్యచ జీవస్య భవత్యాత్మాయ మవ్యయః
ఆత్మాధీనం జగత్సర్వం యధాత్మామే తధాజగత్
ఆనందవిజ్ఞాన మనోవాక్ప్రాణా అవ్యయేకలాః
ఏతావదేవ సర్వస్య విద్యా కామశ్చ కర్మచ
నకర్మణా వినాకించిత్ కర్మప్రాణాను సారతః
నవినాక్రతు నాకర్మ నకామేన వినాక్రతుః
నజ్ఞానేన వినాకామః జ్ఞానంనానందతోవినా
యావదానంద మాప్నోతి తావత్కర్మ కరోతిహి
జ్ఞానజన్యాభవేదిచ్ఛా - ఇచ్ఛాజన్యః క్రతుర్భవేత్
క్రతుజన్యం భవేత్కర్మ - సర్వమానందతో భవేత్
పంచైతాన్యాత్మనోఽన్నాని భుఙ్క్తేఽన్నం సప్రతిక్షణం
తస్యానందః పరంరూపం - కర్మాస్యానంద భుక్తయే"

మఱియు :-

"మనోమయః ప్రాణశరీరనేతా ప్రతిష్ఠితోఽన్నేహృదయం సన్ని ధాయ
తద్విజ్ఞానేన పరిపశ్యంతిధీరాః ఆనందరూపమృతం యద్విభాతి

ఈపురుషు డన్నరసమయుడు అంతకంటె నన్యమగు నంతరాత్మ ప్రాణమయము, దానితోనిది పూర్ణము. దానికంటె నన్యము నంతరము మనోమయాత్మ, దానితోనిది పూర్ణము. దానికంటె నన్యమంతరము విజ్ఞానమయాత్మ. దానితోనిది పూర్ణము. దానికంటె నన్యమగు నంతరాత్మ యానందమయము. దానితో నిది పూర్ణము. మున్నటిదానికీశరీరమే యాత్మ. (తైత్తిరీ) సర్వాధారుడీ యవ్యయుడు :-

"భూతభృన్నచ భూతస్థో మమాత్మా భూతభావనః
యస్యాంతస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్
మత్స్థాని సర్వభూతాని నచాహంతేష్వవస్థితః
మత్తఏవేతితాన్ విద్ధి నత్వహంతేషు తేమయి
యథాకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్ర గోమహాన్
తథాసర్వాణి భూతాని మత్ స్థానీత్యుపధారయ!"

అవ్యయుడాలంబనము కనుక, నవ్యయధాతువులు పంచకోశము లందురు :-

అవ్యయుని

(1) వాక్కు నాలంబముగా గొని పృథ్వి - జల - తేజో - వాయు - వాఙ్మయములగు సర్వాన్నములును.

(2) ప్రాణము నాలంబముగాగొని, ఆంభస - మాహస - నాభసాగ్నేయ సౌమ్యములగు సర్వావరణ ప్రాణములును,

(3) మనస్సునాలంబముగాగొని, కామ - సంకల్ప - విచికిత్సా - శ్రద్ధా - ప్రజ్ఞా - సంజ్ఞాది - మనః ప్రభేదములు.

(4) విజ్ఞానము నాలంబముగాగొని, ప్రజ్ఞా - మేధా - తర్కధీవిమర్శాది విజ్ఞానభేదములును.

(5) ఆనందము నూతగాగొని, శాంతి - సమృద్ధి - ప్రేమ - తృప్తి సంతోషామోద ప్రమోదములును వెలయును.

ఇట:- ఆచార్యశ్రీ శంకరులు అంతరాంతరీభావమున సన్నివిష్టములైన యీపంచకోశముల కనాత్మత్వము నెంచినారు. సర్వకోశాంతరతమమగు నొక యగ్రాహ్యమాత్మయని వారి మతము. ఎవరేమనుకొన్నను "మత్‌స్థాని సర్వభూతాని, సచాహంతేష్వవస్థితః" "సత్వహంతేషు తేమయి" అని యిట్ల భ్యాసమున, గోశనిరూపితాధేయత యన్నది ఆత్మకు నిషేధింపబడినది గదా! కనుక నాత్మ సర్వజగదాధారమనుటలోనే యౌచిత్యముండును.

"అయితే,

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతానిచాత్మని"

"యోమాంపశ్యతి సర్వత్ర సర్వంచమయి పశ్యతి"

అనుచో నాధేయత యాత్మకు జెప్పబడెను గదా! అందువలన పంచకోశాంతరతమమగు దాని కాత్మత్వము జెప్పుట విరోధము కాదు" అన్నచో :- నిష్పాక్షికదృష్టితో నవధరింపుడు:-

"యధాకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్ర గోమహాన్

తధాసర్వాణి భూతాని మత్ స్థానీత్యుపధారయ"

అని యిట్లాకాశ సాదృశ్యముచే నవ్యయునకు సర్వాధారత్వము జెప్పవలయుచో, వ్యాపకుడగు నతనికి సర్వానుస్యూతత్వ మొప్పునన్నను, అన్నమయ ప్రాణమయాది ప్రమిత కోశపరం పరాభ్యంతరతమత్వము చెప్పదలిచినపుడు, ఆవ్యాపకతకు హాని కల్గి సిద్ధాంతమునకు విరోధము సంభవించును గదా! వ్యాపకత్వ వివక్షచే సర్వాధారత్వము నంగీకరించుచో, వ్యాపకునకేని పూర్ణముగా ప్రమితధర్మధారణయోగమెట్లు? ఆయా కళాప్రదేశావచ్ఛేదముచే

(పైనిచూపిన విధముగ) ఆయా యర్ధధారణ మంగీకరించుటయే యుక్తిసహము, కనుక, సర్వాలంబనుడగు నతని కళలకు గోశత్వమన్నచో నంతయు సమంజసమగును.

ఇక నక్షరుంగూర్చి :-

"ఏతద్వైతదక్షరం బ్రాహ్మణా అభివదన్తి :- అస్థూలమనణు, అహ్రస్వమ దీర్ఘమ్ - అలోహితమస్నేహం - అచ్ఛాయమతమః - అవాయ్వనాకాశమ్- అసంగమ్ - అరసమగంధం - అచక్షుష్కమగోత్రమ్ - అవాగమనః - అతేజస్కమప్రాణమ్ - అముఖమమాత్రమ్ - అనంతరమబాహ్యమ్ - నతదశ్నాతి కించన - నతదశ్నాతికంచన - ఏతస్యవా అక్షరస్య - ప్రశాసనే సూర్యా చంద్రమసౌవిధృతౌ తిష్ఠతః - ద్యావాపృథివ్యౌ విధృతేతిష్ఠతః - ఏతదక్షరమదృష్టం ద్రష్టృ - అశ్రుతంశ్రోతృ అమతంమంతృ - అవిజ్ఞాతం విజ్ఞాతృ - నాన్యదతోఽస్తి ద్రష్టృ శ్రోతృమంతృ విజ్ఞాతృ - ఏతస్మిన్నుఖల్వక్షరే ఆకాశ ఓతశ్చ ప్రోతశ్చ.

"యధాసుదీప్తాత్ పావకాద్ విస్ఫులింగాః సహస్రశః ప్రభవన్తే సరూపాః
తధాక్షరాద్ వివిధాస్సోమ్యభావాః ప్రజాయన్తే తత్రచైవాపియన్తి
యధోర్ణనాభిః సృజతే గృహ్యతేచ యధాపృధివ్యా మోషధయస్సంభవన్తి
యధాసతః పురుషాత్ కేశలోమాని తధాక్షరాత్ సంభవతీహవిశ్వమ్"

మఱి క్షరుంగూర్చి :-

"భూతం భవిష్యత్ప్రస్తౌమి మహద్బ్రహ్మైకమక్షరం, బహుబ్రహ్మైకమక్షరమ్"
"మమయోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహం
సంభవః సర్వభూతానాం తతోభవతి భారత"

"సర్వయోనిషు కౌంతేయమూర్తయః సంభవన్తియాః
తాసాంబ్రహ్మమహద్యోని రహంబీజప్రదఃపితా"

ఆనంద - విజ్ఞాన - మనస్సులు విద్యాభావము. విజ్ఞాన - మనః - ప్రాణములు కామభావము. మనః - ప్రాణ - వాక్కులు కర్మభావము. ఇట్లు విద్యా - కామ - కర్మలను

నీమూడు ధాతువులుగల అవ్యయభావమందు, విద్యామయము, కర్మ శుక్రమయమునగు మరొక భావము అవిద్యాకామకర్మలను నవ్యయధర్మములతోడనే ధర్మియై యవలంభించును. అది యొకటే అయ్యును, అమృతము - మర్త్యమునని రెండు విధములు. 'అర్ధంవై ప్రజాపతే రాత్మనోమర్త్య మాసీదర్ధ మమృతమ్' అని నిగమము కలదు గదా! అందమృతమన్నది విద్యామయము. దాని నక్షరమందురు: క్షరింపక, తృణక్షీ రాదులట్లు వికృతినొందకుండునది యక్షరము. ఇక :-

మర్త్యమన్నది యవిద్యామయము. అది యపూర్వ రూపముంబట్టి పూర్వరూపమునుండి క్షరించును (మారును).

తృణగ్రాసము గోవునుదరాగ్నిచే పరిపక్వమై తృణరూపము నుండి విచ్యుతినొంది క్షీరత్వమునొందును. శబ్దస్పర్శ రూపరస గంధము లాధిదైవికాధి భౌతికాధ్యాత్మిక బ్రహ్మ సంయోగముచే బుట్టు తాత్కాలిక భావములు. అవి సంయోగ వ్యపాయము కాగానే స్వరూప క్షరణము నొందును. ఆ యిట్టివెల్లను క్షరములు. అక్షరము నిమిత్త కారణము క్షరము పాదానకారణము. అవ్యయమసంగమగుటచే కారణముగాదు కార్యమును గాదు. కాని, యారెంటితో నవినాభావముననుండు, నవ్యయమారెంటికి (క్షరాక్షరములకు) ఆలంబనమగును. శ్వేతాశ్వతరమున,

"ద్వేఅక్షరేబ్రహ్మ పరేత్వనంతే విద్యావిద్యేవిహితే యత్రగూఢే
క్షరంత్వ విద్యాహ్యామృతంతు విద్యావిద్యే ఈశతేయిస్తు సోఽన్యః"

క్షరాక్షరులవ్యయస్థులు కనుక వారివలనగలుగు వికారములు మాత్రాస్పృష్టడగు నాయవ్యయుని స్పృశించునట్లుండును. ఏలయన :- అవ్యయము జ్యోతిర్మయము కనుక వీధ్రమగునిది ప్రతిబింబగ్రాహులగు జలదర్పణములవలె ననుగ్రాహకము. ఈ వికారము లనుగ్రాహకములయియే, ప్రతిబింబములట్లు గృహీతములై యందు భాసించును. ఆశ్రయమగుటవలన అవ్యయు డావృతమగుంగాని యావికార గృహీతుడుకాడు.

"యస్తూర్ణనాభ ఇవతంతుభిః ప్రధానజైః స్వభావతః
దేవఏకః స్వమావృణోతి సనోదధాతు బ్రహ్మావ్యయం"

ఇట జ్ఞప్తియందుంచుకొనదగినది :- మేఘముచే నావరింపబడిన సూర్యుని(గన్ను చూడ(జాలదు. కంటిదోషము సూర్యునెన్నడు నావరింపజాలదు, వికృతినొందింప(జాలదు. ఆవృతము వికృతము నగునది కన్నే. ఇట్లే అసంగమగు నవ్యయాత్మయు క్షరాక్షర వికారావృతము వికృతముగాదు.

"సూర్యోయధా సర్వలోకస్యచక్షుః నలిప్యతే చాక్షుషైర్బాహ్యదోషైః"
"యధాసర్వగతం సౌక్ష్మ్యాదాకాశో నోపలిప్యతే
సర్వత్రావస్థితో దేహేతథాత్మా నోపలిప్యతే"

ఇంద్రియ వశవర్తియగు భూతాత్మ ప్రకృతిజనితములగు గుణ వికారములచే, పాప్మలచే నావరింపబడుచు నాయాత్మను స్వరూపతః గ్రహించును. అది భూతాత్మ యొక్క దోషముగాని, పరమాత్మయగు నవ్యయుని దోషముగాదు. "చతుష్టయంవా ఇదంసర్వం" అనగా పరాత్పరుడు - పురుషుడు, ప్రకృతి, ప్రజాపతి, అని యనుకొంటిమి. ఇందు పురుష విభాగమున, మూవురు పురుషులందు, అవ్యయపురుషుడు సర్వాంతరతముడు, గూఢాత్మగ నుండును కనుక యాధాతథ్యముగ - వెల్లడిగ - గ్రహింపశక్యుడుగాడు. ఇందుచే నీయమృతసత్యమగు నవ్యయాత్మ అనుపాఖ్యకృష్ణముగ నెఱుకపడుచున్నది. జగద్గురు మానుష కృష్ణునందీ యవ్యయము పరమేష్ఠిద్వారా, అనువర్తమాన మగునని యెంచవలయును. ఇట్లు అవ్యయమన్వేషింపను, జిజ్ఞాససేయను, అనుధ్యానింపను, ఉపాసింపను తగును.

ఇది పురుషకృష్ణదృష్టి.

త్రిసత్యమగు దివ్యకృష్ణరహస్యమందు

బ్రహ్మసత్యము

అమృతసత్య - బ్రహ్మసత్య - ప్రజాపతి సత్యములనుకొన్న మూడు సత్యములందు మొదటిదగు నమృతసత్యము వ్యాఖ్యాతమయినది. ఇక బ్రహ్మసత్యమును వివరించుకొందము:- ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదములను పంచ ప్రకృతులు బ్రహ్మలు. ఇవి:- (1) విశ్వసృజములు (2) పంచజనములు (3) పురంజనములు (4) పురములు (5) పురుషులునని యైదు తెఱఁగులు. ఇతరములగు నేధర్మములంగూడక కేవల రూపములుగ నుండునవి, విశ్వసృజములు; వీనిచే బంచీకృతములైనవి పంచజనములు.

"విస్వసృజః ప్రథమః సత్రమాసతసహస్రసమం ప్రసుతేనయన్తః
తతోహజజ్ఞేభువనస్య గోపాహిరణ్మయః శకునిర్బ్రహ్మనామ"

ప్రాణ - వాక్ - అన్నాదములను మూడువిధముల యగ్ను లందును, అగ్ని - ఆప - అన్నముల యాహుతిచే, యజ్ఞరూపములగు తేజ - ఆప - అన్నములు పుట్టును. ఈమూడు భూతములును గుణ - అణు - రేణు - స్కంధ - సత్వ - భేదమున నైదు విధములై పురంజనములనబడును, వీనిచే బంచపురములు వెలయును. వానియందు క్షరాక్షరావ్యయకృతాత్మలగు పురుషులు సన్నివేశింతురు. పురుషోపేతములగు పురములు విశ్వరూపములు. ప్రస్తుతము పంచపురములను గూర్చి

బ్రహ్మసత్యమందు

1. స్వయంభూ కృష్ణుడు

(i) ఈశ్వరశరీరమగు నశ్వత్థబల్శయందు స్వయంభువు ప్రథముడు. స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృధ్వి - యను నైదుపశాఖలుగల బ్రహ్మోశ్వత్థబల్శ యీశ్వర శరీరము. అందీస్వయంభువు ప్రథమపుండీరము (ఉపశాఖ) ఈ శ్రుతి నరయుడు:-

"ప్రథమజందేవంహవిషావిధేమ స్వయంభూ బ్రహ్మ పరమం తపోయత్
సఏవపుత్రః సపితాసమాతా తపోహయక్షం ప్రథమం సంబభూవ"

(ii) స్వయంభూ బ్రహ్మకు మనః ప్రాణ వాఙ్మయ సత్యలోకత్వము. ఆ స్వయంభూ బ్రహ్మయే యాజుషాగ్ని, కం - ఖం - రం అను సంజ్ఞలుగల ప్రాణ - ఆకాశ - వాక్కులను సత్యములకు లోకము. ఎట్లన :- యత్ + జూ = యజుః, ఇందు యత్ = ప్రాణము; జూ=ఆకాశ - వాక్కులు. అనగా :- ఘట పటాదులగు నవచ్ఛేదములచే నవచ్ఛిన్నమో, నిరవచ్ఛిన్నమో యగు నొకానొక యాకాశాయతనమందు ప్రతిష్ఠితమగు నీ యాత్మ స్వకీయరశ్మి రూపప్రాణములను, అంతటను బ్రసరింపజేసి వానిచే నన్నముంగ్రహించి యాత్మీయ మొనర్చుకొనుచుండును. ఉక్థ (మూల) మునుండి వెడలిన అర్క (ప్రాణము -కిరణము) అన్నప్రాప్తినొంది శమించుచున్నది. కనుకనే, యుపనిషత్తునందు :-

"అనేజదేకం మనసోజవీయోనైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్
తద్ధావతోఽ న్యానత్యేతి తిష్ఠత్ తస్మిన్నపోమాతరిశ్వాదధాతి"

భావము:- అనేజత్ = సర్వత్ర అభివ్యాపకమగు నాకాశము నిశ్చలము కనుక, సర్వాకాశ పరివ్యాపియగు నాత్మవాయువును అందు సంస్తబ్ధమై నిష్కంపముగనే యుండును. ఇక, "మనఏవప్రాణా నామగ్రణీః" "మనష్షష్ఠా నీంద్రియాణి" అనుటచే మనస్సు కూడ

నింద్రియమేకనుక ఇంద్ర ప్రాణమయులగు సర్వదేవతలును, ఎచటికరిగినను అటనట నంతట నా యాకాశాత్మనే ముందుగ జాతురని "మనసోజవీయో .... అత్యేతి తిష్ఠత్" అని చెప్పబడినది. తస్మిన్ = ఆయాత్మయందు లేదా ఆయగ్నియందు, మాతరిశ్వా = వాయువు, ఆపః = ఇది ఆపః - వాయు - సోమముల కుపలక్షణము, అట్టి యాపస్సులనన్నిటిని, అధ్వర్యుడగు వాయువు, దధాతి = హోమముసేయును. గొట్టమందు వాయుసంయోగముచే నాపస్సు ఊర్ధ్వగమనము సేయును, అట వాయువుచే నుద్ధృతమయిన తోయమును వాయువే వర్షించును. "వాయుర్వైవృష్ట్యాఈశే" అని కలదు గదా! అట్లే యిటను, సృష్టికై ఆపోవాయు సోమములను యాజుషాగ్ని యగ్ని యందు వాయువే హోమమ సేయును. "అగ్నౌసోమాహుతిర్యజ్ఞః" అను సిద్ధాంతానుసారముగ నిది యజ్ఞము. (వివరణము మా యీశోపనిషద్విజ్ఞానమందు)

(iii) <u>స్థితిగతులుగల యుజుఃపురుషుడు స్వయంభూ నిశ్వసితమగు నపౌరుషేయ ప్రతిష్ఠావేదము.</u>

ఆ యజ్ఞమువలన నీయాజుషాగ్ని, మనోమయ ప్రాణ గర్భితయగు వాక్కుచే శరీరము దాల్చి త్రయీమయమై ప్రతిష్ఠ బ్రహ్మరూపమున, మొట్టమొదట మూర్తపిండమయ్యెను. పిదపనగు సృష్టియందు పురుషునుండి పురుషునట్లుగాక, తనంతదానె ప్రధమముగా బుట్టిన యీపిండము స్వయంభువు నాబరగెను. ఈ శ్రుతివచనముల నవధరింపుడు:-

> "బ్రహ్మైవ ప్రథమమసృజత త్రయీ మేవ విద్యామ్ సైవాస్మై ప్రతిష్ఠాఽ భవత్"
> "బ్రహ్మైవ ప్రథమమసృజ్యత త్రయ్యేవవిద్యా - తస్మాదాహుః బ్రహ్మాస్య
> సర్వస్య ప్రధమజమితి" (శత)

(iv) <u>మనః ప్రాణ వాఙ్మయ ప్రతిష్ఠావేదమందు సర్వభూతావస్థానము.</u>

ఆయీస్వయంభు వెల్ల భూతముల దనయందు, దన్నెల్ల భూతములందును హోమము గావించుకొనును. ఈ శ్రుతి నవలోకింపుడు :-

బ్రహ్మవైస్వయంభుః తపోఽతప్యత - తదైక్షత - నవైతపస్యానంత్యమస్తి - హంతాహం భూతేష్వాత్మానం జుహావాని, భూతానిచాత్మనీతి. 'తత్ సర్వేషు భూతేష్వాత్మానంహుత్వా భూతానిచాత్మని' సర్వేషాంభూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్యమాధిపత్యం పర్యైత్" (శత 13-4-3-1)

"యావద్బ్రహ్మవిష్ఠితం తావతీవాక్"

అను శ్రుతిసిద్ధాంతముంబట్టి, వేదవాఙ్మయమగు నీబ్రహ్మ యశేషభూతములం దాహుతమగుటవలన, నఖిల జగద్వ్యాపక మని సిద్ధించు నీయర్థమును మరొకచో శ్రుతి 'అథోవాగే వేదం సర్వమ్' అన్నది. స్మృతియు :-

"వేదశబ్దేభ్యఏవాదౌ పృథక్సంస్థాశ్చ నిర్మమే" అన్నది.

(v) <u>మనోమయప్రాణగర్భితయగు సత్యవాక్కు ఆత్మ.</u>

అవ్యయవాగధిష్ఠిత ప్రాణమయమగు శ్వోవసీయమనస్సు సర్వమునకాత్మ "సవాఏషఆత్మా వాఙ్మయః ప్రాణమయః మనోమయః" అని శ్రుతి. వాక్కు నందంతర్హితము ప్రాణము. ప్రాణాంతర్హితము మనస్సు. కనుకనే యాత్మ యెల్లపుడును, మనస్సుచే గామించుచు, ప్రాణముచే దపించుచు, శరీరముచే శ్రమించును. "స ఐచ్ఛత్ సతపోఽతప్యత సోఽశ్రామ్యత్"

(vi) <u>మనః ప్రాణ వాఙ్మయాత్మకు ఓమ్ అను సంజ్ఞ</u>

శ్రుతియందొకచో, "కింతద్బ్రహ్మ? ఓమిత్యేకాక్షరం బ్రహ్మ" అని గలదుకదా! అ - ఉ - మ - యను నక్షరత్రయ మేకాక్షరవాక్కు, వైజ్ఞానిక నయానుసారము:-

"అకారోమనసః సంజ్ఞా ఉకారః ప్రాణఉచ్యతే
మకారేణ తథాచైషాసర్వా వాగభినీయతే" అని సిద్ధాంతము.

ఇంతకును, మనః ప్రాణ వాఙ్మయాత్మయే, యిట బ్రహ్మ శబ్దమని తెలియుచున్నది. లోకదృష్టింబట్టియు నాత్మయన్నది మనః ప్రాణ వాఙ్మయమనియే తోచును. ఎట్లన:-

శిల్పియగు వాడు, మనస్సుతోగోరి, ప్రాణప్రయోగము గావించి, తగు విధమున వాక్కుం బరిణమింపజేయును గదా! అదే కృతమందురు. కనుకనే 'మనఏవప్రాణానామగ్రణీ' మనస్సును వాక్కనుకరించును. మధ్యగతమగు ప్రాణము వాఙ్మనస్సులను కర్మలంగూర్చి నియోగించును. కనుక వేదసంజ్ఞక సత్యవాగధిష్ఠిత ప్రాణమయ మనస్సే ఆత్మశబ్దముచే నభినీతమగుచున్నది.

విశ్వమను మనః ప్రాణ వాఙ్మయమే.

మరియు, నీమూడిటిలో (మనః ప్రాణ వాక్కులలో) మనస్సు సదసద్రూపబ్రహ్మ.

"నైవవా ఇదమగ్రేఽసదాసీత్ - నైవసదాసీత్ - అసదివవా ఇదమగ్రేనైవాసీత్ - తద్ధతన్మనఏవాస - నేవహిసఽ మనోనైవాసత్"

అని వాజిశ్రుతి. ప్రాణము, అసద్బ్రహ్మ. ఈశ్రుతినరయుడు:

"అసద్వాఇదమగ్ర ఆసీత్ - కింతదసదితి? ఋషయో వావతేఽగ్రేఽసదాసీత్ - కేతేఋషయః? ప్రాణావాఋషయః" (శత) ఇక:- "సదేవేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం' కథమసతః సజ్జాయేత?" "అస్తిబ్రహ్మేతి చేద్వేదసంతమే సంతతోవిదుః" (ఛాందో)

అన్న శ్రుతివచనము వాక్కుంగూర్చి వెలసినదే. ఇట్లు సత్ - అసత్ - సదసత్ అను త్రివృత్కృతమగు నీవిశ్వము వాక్ప్రాణ మనోమయమే యని నిష్కర్ష. మఱియును, జ్ఞాన - క్రి - యార్థ భేదముచే మూడువిధములుగ భిన్నములయిన యీయన్ని పదార్థములును, విశ్వభావములన్నియును, ఆత్మలే యగుటచే విశేషములతో బనిలేకుండ వేదసంజ్ఞక మనః ప్రాణ వాఙ్మయములే యననొప్పును. మఱి,

ఆత్మవిశ్వములకు భేదవ్యవహారమెట్లు ?

అన్నచో, విశ్వమునకును తదాత్మకును, పై జెప్పినట్లు సమానోప పాదనత్వమున్నను, ఆత్మభావక్రమమునందు మనస్సునకును, విశ్వభావక్రమమందు వాక్కునకును, ప్రాధాన్యమని తెలియవలయును. అవ్యయవాగధిష్ఠిత ప్రాణమయమగు శ్వోవస్యస మనస్సు ఆత్మరూపము, మనోమయ ప్రాణగర్భితవాక్కు విశ్వరూపము. ఉపపాదనమాత్రమున విశ్వమాత్మకంటె భిన్నము

కాదు. "ఆత్మై వేదంసర్వమ్" అని తెలియనగును.

ఇట్లు విశ్వాత్మలకును విశ్వభావములకును సమానముగ, వేదసంజ్ఞక మనోమయ ప్రాణగర్భిత వాక్తత్వమంగీకృతమగుట వలన నాస్వయంభూ సకాశమునుండి, మనః ప్రాణ వాక్కుల అపౌరుషేయవేదముల - యాహుతి, పృధివీపర్యంత సర్వ భూతములందు నుండు నన్నది తెలియవచ్చును. విశ్వమందు స్వయంభువున కుపభోగమిదియే. ఇది మానసీసృష్టి.

<u>స్వయంభూ ప్రజాపతియిచ్ఛచే పరమేష్ఠీ ప్రజాపతి ప్రాదుర్భావము</u>

స్వయంభువు ననంతరము పరమేష్ఠీ ప్రజాపతి జనించెను. ఈశ్రుతినరయుడు.

"పురుషః ప్రజాపతి రకామయత - భూయాన్స్యాం - ప్రజాయేయేతి - సోఽశ్రామ్యత్ - సతపోఽతప్యత - సశ్రాంతస్తేపానః బ్రహ్మైవ ప్రధమమసృజత - త్రయీమేవవిద్యాం; సైవాస్మై ప్రతిష్ఠాఽభవత్ - తస్యాం ప్రతిష్ఠాయాం ప్రతిష్ఠితోఽతప్యత - సోఽపోఽసృజత వాచఏవలోకాత్ - వాగేవాఽస్య సాఽసృజ్యత - సేదం సర్వమాప్నోత్ - తస్మాదాపః - సోఽనయాత్రయ్యా విద్యయా సహాపః ప్రావిశత్ - తత ఆండం సమవర్తత (శత॥)

"స ఐక్షత ప్రజాపతిః - ఇమం వా ఆత్మనః ప్రతిమామసృక్షి - యత్సంవత్సరమితి - తావాఏతాః ప్రజాపతేరధి దేవతా అసృజ్యంత - అగ్నిః - ఇంద్రః - సోమః - పరమేష్ఠీ - ప్రాజాపత్యః - స అపోఽభవత్ - అపోవాఇదంసర్వమ్ - తాయత్ పరమే స్థానేతిష్ఠన్తి. యోహీహాభిఖనేత్ - అప ఏవాభివిందేత్ - పరమాద్వా ఏతత్ స్థానాద్వర్షతి - యర్దివః - తస్మాత్పరమేష్ఠీనామ (శత)

"యజ్ఞోవా ఆపః" "యజ్ఞోవై విష్ణు" ఇత్యాదిగా, నీయాపోమయ పరమేష్ఠివిష్ణునకు సర్వహుద్యజ్ఞత్వ మొప్పుచున్నది. స్వయంభువునట్లీయనయు నంతటను, అంతటనీయనయు నాహుతులగుదురు. కనుక నీపరమేష్ఠి సర్వహుద్యజ్ఞము. ఇది ఆపోమయుమగు పారమేష్ఠ్యమండలము. ఋతరూపమగునిది 'ఆంభృణీ' లేదా భార్గవీ' వాక్. 'ఋతమేవ పరమేష్ఠి' యని శ్రుతి చెప్పెగదా! ఇది రెండవ సంస్థ. స్థావరజంగమముల కన్నిటికి నిది యోని. "మమయోనిర్మహద్బ్రహ్మ" యని భగవదుక్తి కలదుగదా! ఆయీ సర్వహుద్యజ్ఞము

నుండి స్వయంభువునుండి వలె మరలనొక నాల్గు వేదములు ప్రాదుర్భవించెను.

"తస్మాద్యజ్ఞాత్సర్వహుతః ఋచః సామానిజజ్ఞిరే
ఛందాంసిజజ్ఞిరే తస్మాద్యజుస్తస్మాదజాయత"

ఇది గాయత్రీ మాతృకమగు మూర్తి వేదము. వెనుకజెప్పబడిన స్వయంభూనిశ్వసిత పౌరుషేయ ప్రతిష్ఠావేదముకంటె భిన్నము. ఇది యజ్ఞపురుష జనితమని వినుచున్నాముగదా! ఇది వాయు సముద్ర లక్షణాపోమయ శరీరముగల హిరణ్యగర్భ విష్ణు హృదయమందున్న సూర్యభగవానునం దన్వాభక్తమై తపించుచున్నది. "త్రయీవా ఏషవిద్యాతపతి" యని వినుచున్నాము గదా! మరియు,

"యాసావాక్ అసౌస ఆదిత్యః, మండలమేవఋక్, అర్చిఃసామ - పురుషోయజూంషి-"

"ఋగ్భ్యోజాతాం సర్వశోమూర్తి మాహుఃసర్వాగతిర్యాజుషీ హైవశశ్వత్
సర్వంతేజః సామరూపంహశశ్వత్ - సర్వంహీదం బ్రహ్మణాహైవ సృష్టమ్"

ఈయాపోమయ పరమేష్ఠిమండల హృదయస్థమగు హిరణ్మయ సూర్యమండలము, హిరణ్యగర్భ విష్ణుసంస్థయగును. ఆయీ సూర్యమండలము వాగగ్నిమయమగు మూడవసంస్థ.

వాగగ్నిమయమగు నీసూర్యజ్యోతిస్సంస్థయం దన్నాదాగ్నిమయియగు పృధివి పుట్టుచున్నది. ఎట్లన :- సూర్యగతములగు నాపస్సులను మరీచులందురు. వానియందు పరస్పర సంఘర్షణచే వ్యామూర్ఛితములగు సౌరప్రాణవాయువులు, రూక్షతవలన, స్నిగ్ధములగు నాపస్సుల వలన, విరుద్ధస్వభావములుగలవై బుద్బుదరూపము దాల్చి పరస్పరోపమర్దము వలననైన రూక్షతాస్నిగ్ధతల సమన్వయమువలన, వాయు గర్భితములగునవి (ఆపస్సులు) క్రమముగా - ఆపః - ఫేన - ఊషః - సికతా - శర్కరా - అశ్మా - అయః - హిరణ్యమ్ అను నెనిమిది యక్షరములుగా బరిణమించి ప్రధనమునొంది పృధుతం దాల్చి పృధ్వియని పిలువబడుచున్నది. 'అద్భ్యః పృధివీ' యని సృష్టివేత్తల సిద్ధాంతముగదా!

ఇట్లాపోవాయు మైధునజన్మగల యీ, యష్టావయవాగ్ని మర్త్యము. ఇదే చిత్యాగ్ని. పృధివీపిండము మొదలు సూర్యబింబ పర్యన్తము నిది యైదువిధములుగ చితము (విస్తరించునది) అగును కనుక దీనికీ పేరు (చిత్యాగ్నియని). తదంతర్గతమగు మఱియొక యన్నాదాగ్ని యది ప్రకృతిసిద్ధము - నిత్యము - ప్రాణాత్మ, చితేనిధేయాగ్ని యిదే. ఇందనవరతము నన్నములు హోమములగుచుండును. ఆయీ యజ్ఞపురుషుడు వృషభారూఢుడు మహాదేవుడు. పశువులన్నములు. ఈ యజ్ఞము వలన ననవరతముగ భూతములు పుట్టుచు, రక్షింపబడుచుండును కనుక మహాదేవుడు యజ్ఞపురుషుడు, పశుపతి, భూతపతినాబడును.

ఇట నెరుంగదగినదింకొకటి :- అత్త (తినువాడు) అద్యము (తినబడునది), రెండునొకచో గూడునపుడు, అత్తయేకాని అద్యముండదన్న 'యదోభయం సమాగచ్ఛతి అత్తాచైవాద్యంచ, తదా అత్తైవాఖ్యాయతేనాద్యం' శ్రుతింబట్టి అగ్నిగత సోమమగ్నియే యగుంగాని వేరుగనుండదు. ఇరుగడ నగ్నిచే పరిగృహీతమగుసోమము అగ్నిభూయమేయై అగ్నియనియే చెప్పబడును. ఈవిధముగ నన్నాన్నాదభావముల యభేదోప సంగ్రహమ వలన మహాదేవుడు, పంచముఖ బ్రహ్మకు చతుర్ముఖత్వముపకల్పించెను, పశువన్న దన్నసోమము.

"పశురన్నం సోమః - యోఽ యం వాయుఃపవతే ఏషసోమః - అన్నం వైసోమః - ఏవైదేవానామన్నం యత్సోమోరాజా" (శత॥)

సోమములేనియగ్ని స్వరూపమున నిల్వజాలదు. కనుక ద్యావాపృధువులమధ్యదగు నంతరిక్షమునం బరిప్లవమానుడగు చంద్రుడు, పృధివీరూపమగునగ్ని నాప్యాయితముం జేయుచున్నాడు.

(i) సోమచంద్రమసుచే పృధ్వీశరీరియగు నన్నాదాగ్న్యాత్మ, యజ్ఞమునూని మహాదేవుడగును.

(ii) పరమేష్ఠియగు నాపస్సుచే సూర్యశరీరియగు వాగగ్న్యాత్మ యజ్ఞమూని విష్ణువగును.

(iii) ఇట్లే అవిశ్వమిన్వయగు విశ్వవిద్ వాక్కుచే స్వయంభూశరీరియగు ప్రాణాగ్న్యాత్మ యజ్ఞమూని బ్రహ్మయగును. ఈమూవురును యజ్ఞ ప్రజాపతులే.

వీరి యా మూడును విశ్వరూపములు. జీవశరీరమందు వలె, అశ్వత్థమందొక బల్శయే స్వరూపముగా గల యీశ్వరశరీరమందును గాత్ర (శరీర) పర్వములుండును.

(i) అందు మహాదేవాత్మాధిష్ఠితమగు క్రింది, రోదసీత్రైలోక్యము, తదీయోదర గుహాలక్షణాన్నాధిష్ఠానము వంటిది. (ii) విష్ణ్వాత్మాధిష్ఠితమగు నడిమి - క్రందసీత్రైలోక్యము తదురోగుహాలక్షణ ప్రాణాధిష్ఠానము వంటిది. (iii) బ్రహ్మాత్మాధిష్ఠితమగు పరమ సంయతీ త్రైలోక్యము తదీయ శిరోగుహాలక్షణ చేతనాధిష్ఠానము వంటిది. కనుకనే, "ఆత్మాస్యజంతోర్నిహితం గుహాయాం" అని చెప్పబడినది. ఇట్లు చేతనాధానము సేయుచు, శిరస్సగు స్వయంభువు; ఈశ్వర శరీరయష్టియగు నశ్వత్థబల్శను చైతన్యవిభాగ, ప్రాణ విభాగ - భూతవిభాగములచే ననుగ్రహించును.

<u>ఇది స్వయంభూ కృష్ణరహస్యము.</u>

బ్రహ్మసత్యమందు, 2. పరమేష్ఠి కృష్ణుడు

(ద్యుపృష్ఠము పరమేష్ఠి స్థానము)

వెనుకటి ప్రకరణములందు సుపరిచితులగు స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృథువులను పంచప్రజాపతులు, బ్రహ్మాశ్వత్థ బల్శకు బంచపుండీరము లధియజ్ఞాత్మలుగా, ప్రదర్శింపబడిరిగదా! అందు రెండవవాడీ పరమేష్ఠి కృష్ణుడెట్లో చూతము. సూర్యమండలమునకుబైని, దివఃపృష్ఠమందు స్వయంభువునకు క్రిందనుండును. రోదసీ సంస్థకు బరమస్థానమందుండుటంబట్టి పరమేష్ఠినాబడును.

ఈయన ఆపోమయమూర్తి

స్వయంభువు కం - ఖం - రం - అను ప్రాణాకాశ వాక్కులకు వలె, ఈ పరమేష్ఠి ఆప - వాయు - సోమములకు లోకము. ఆయననుండి జనించి యవి యాయననే ఆశ్రయించి యుండును. ఆయి యజ్ఞ ప్రజాపతి సుబ్రహ్మ. ఆయన సువేదము లేదా స్వేదము, అపస్సు. పరమేష్ఠియన నాపస్సని

"ఆపోఽభవత్ - ఆపోవా ఇందంసర్వం - తాయత్ పరమేస్థానే తిష్ఠన్తి తస్మాత్పరమేష్ఠీనామ" (శత)

ఆయాపస్సులు పుష్కరవర్ణమై ఆరూపముననే అదియొక పురుషుడయ్యెను. ఈ మంత్రశ్రుతి నరయుడు:-

"అశ్వత్థేవోనిషదనం పర్ణేవోవసతిఃకృతా,
గోభాజఇత్కిలాసథయత్ సనవథ పూరుషమ్"

అశ్వత్థబల్శయందలియా యాపస్సులు గోసవములగుట వలన గోభాక్కులుగ నగపడును. పుష్కరపర్ణమందా యాత్మ శయనించును, ఆప్రజాపతి యాపోమయుడగుటవలన పరమేష్ఠి.

పరమేష్ఠికిజుట్టు నేడుగ్రహములు

1 2 3 4
"క్రమేణ, వరుణో - హంసః - సవితా - బ్రహ్మణస్పతిః;

7 6 7
బ్రహస్పతిః - సూర్య - యమౌ - భ్రమన్తి పరమేష్ఠిని॥
ఆపోవాయుద్వయం సోమః; అంగిరా ఇంద్రోఽవ సానకృత్;

అనుగచ్ఛన్తి సప్తైతే; దేవాస్తం పరమేష్ఠినమ్॥
ఇంద్రస్సూర్యః, తతోఽ ధస్తాన్మృత్యు; రూర్ధ్వంతతోఽ మృతమ్
ఆయుర్దాయంచ మృత్యుంచ, సప్రవర్తయతేసమం ॥

"ఆపోభృగ్వంగిరోరూప మాపోభృగ్వంగిరోమయం
అంతరేతే త్రయోవేదాః భృగూనంగిరసః శ్రితాః" (అధర్వ। గోపధ)

ఆపోవాయుశ్చ సోమశ్చ, తేస్నిగ్ధాభృగవస్త్రయః
తేజాంస్యగ్ని యమాదిత్యాః, హిరణ్యం జ్యోతిరుచ్యతే

జ్యోతిర్గర్భో వేదగర్భో బహిరాపోఽన్తరంగిరాః
హిరణ్యగర్భస్తే నాఽసౌ, యజ్ఞో విష్ణురితిస్థితిః"

పరమేష్ఠి, ఋత - సత్యాత్మకుడు.

ఆయీ పరమేష్ఠిమండలము, ఋతము - సత్యము నగును. అహృదయము, అశరీరత్వము, ఋతము కనుక, ఆపస్సనబడు, ఆపోవాయు సోమములట్టివగుటచే, ఋతములన నొప్పును. ఋతమయ పరమేష్ఠి ఋతము. శ్రుతి :-

"ఋత మేవ పరమేష్ఠి ఋతం నాత్యేతికించన,
ఋతే సముద్రఆహితః, ఋతేభూమిరియంశ్రితా"

ఇతడు సహృదయ శరీరమును ధరించును, కనుక సత్యము. ఆ యాపస్సులే పరమేష్ఠి. ఆయాపస్సులే సత్యమును సృజించెను. కనుక ఆపస్సు సత్యమయ్యెను. చూడుడు:-

"కంస్విద్గర్భం ప్రధమందధ్ర ఆపః? మొదట నాపస్సే గర్భముంధరించెను? అను ప్రశ్నకు, 'అగ్ని లక్షణ సత్యము' ననియే సమాధానము. మరియు, వినబడుచున్నది:-

"తద్యత్తత్సత్యం, ఆపఏవతత్ - ఆపోహవైసత్యం - తస్మాద్యేనాపోయన్తి నిమ్నంకుర్వన్తి తత్సత్యస్యరూపమిత్యాహుః - ఆపఏవతస్య సర్వస్యాగ్రమకుర్వన్ - తస్మాద్యదైవాపేయన్తి -

అథేదం సర్వంజాయతే యదిదంకించ" (శత॥)

ఆపస్సు తన గర్భమందు సత్యమును ధరింపకున్నచో, ఈ విశ్వసత్యమెన్నడు నెక్కడను రూపొందదు. లోకమందలి సత్యభావములెల్లను, ఆపస్సునుండియే మైథునసృష్టిచే జనించినవే. ఆపస్సే జాయ, సత్యమగు జనల్లోకము. కనుక నీ పరమేష్ఠీ విష్ణువు ఋతము సత్యమునగును. భారతమందు:-

"సహిసత్యమృతంచైవ పవిత్రం పుణ్యమేవచ"

అని అవిశేషముగ, విష్ణువునకు ఋత, సత్యతలు వాకొనబడినవి,

పరమేష్ఠి హిరణ్యగర్భుడు.

ఈ యాపోమయపరమేష్ఠీ ప్రజాపతి, తనగర్భమందలి యగ్నిమయ సూర్యుని, ద్యులోకమందు దృఢపరచును, వినుడు :-

"మయివర్చో అథోయశో అథోయజ్ఞస్యయత్పతయః" (సామ,)
"పరమేష్ఠీ ప్రజాపతిర్దివి ద్యామివదృంహతు" (అథర్వ)

దివి = ఆకాశమందు, ద్యాం = సూర్యప్రకాశమండలమును, పరమేష్ఠి ధృఢపరచును. "హిరణ్మయేన సవితారథేనా దేవోయాతి భువనాని పశ్యన్" అను శ్రుతిచే, సూర్యుడు హిరణ్మయుడు, జ్యోతిర్మయుడు, కనుక నతనిం గర్భమందు ధరించు పరమేష్ఠి హిరణ్యగర్భుడు నాబడును.

పరమేష్ఠి విష్ణువు.

ఎట్లో చూతము. పరాత్పరప్రకృతి విశిష్టుడగు షోడశీ పురుషుని గర్భమందు,

"ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మ మాయయా,
మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరం"

అనుటవలన, పంచకళోభయ (పరా - అపరా) ప్రకృతి భేదముచే, ప్రజాపతులగు పంచ యజ్ఞములు, వేర్వేరుగ సన్నివేశమగును. అందు (i) ప్రాణమయ స్వయంభువు బ్రహ్మ; (ii) ఆపోమయ పరమేషి విష్ణువు; (iii) వాఙ్మయసూర్యుడింద్రుడు. (iv) అన్నాదాగ్నియగు పృథివి, (v) అన్నసోమమగు చంద్రుడు. అని యిట్లు ప్రకృతిచే వ్యవస్థితులగుదురు. ఆయందరందును, క్షరాక్షరావ్యయ పరాత్పర పరామర్శవలన షోడశకళత్వ మొప్పుచుండును. స్వయంభ్వాదు లైదుగురు షోడశీపురుషులందును మనకు బ్రస్తుతము పరమేష్ఠీ విష్ణురూపము. తదవతార పరంపరయందైనదీ మానుషకృష్ణావతారము.

విష్ణుని నాల్గువిధములు.

పృధ్వీసంబంధముంబట్టియే, పురాణములందు విష్ణువు నాల్గు నాల్గువిధములుగ వ్యాఖ్యాతుడయ్యెను. అందొక్కొకటియు, (1) నామ (2) వర్ణ (3) ఆకార (4) యోని (5) అవస్థ (6) కర్మ (7) ఆధార (8) ధామ భేదములంబట్టి యెనిమిది విధములుగ వివేచింప బడుచున్నాడు. ఎట్లన -

(1) నామతః :- వైకుంఠుడు - అనంతుడు - సత్యుడు - కృష్ణుడు.

(2) వర్ణతః :- పైవారిలో మూడవవాడు తెలుపు. తక్కిన వారు నల్లనివారు.

(3) ఆకారతః :- పైవారిలో నాల్గవవాడు ద్విభుజుడు తక్కినవారు చతుర్భుజులు.

(4) యోనితః :- సరస్వతి - గంగ - లక్ష్మి - పృథివి - తులసి - యని వరుసగ, స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - పృధివి - చంద్ర అనువారి రసప్రకృతులగు పంచపత్నులు కలవాడు మొదటివాడు, లక్ష్మీనారాయణుడు రెండవవాడు, నాల్గవవాడు రాధారమణుడు. మూడవ వాడసంగుడగుట వలన నపత్నీకుడు.

(5) అవస్థాతః :- మొదటివా డెనిమిది మాసములు మేల్కొనును. నాల్గు మాసములు నిద్రించును. రెండవాడెల్లపుడును శయనించును. మూడవాడెల్లపుడును మేల్కొనును. నాలవవాని జాగ్రత వలన విశ్వము ప్రవర్తించును. నిద్రించినచో లయించును.

(6) కర్మతః :- మొదటివా డేకబ్రహ్మాండ నియంత, త్రివిక్రమకర్మ; రెండవవాడు సర్వోపద్రవక్షోభ నివర్తకుడు, శాంతిస్వస్త్యయనకర్ముడు, మూడవవాడు తపః ప్రవణుడు నాల్గవవాడనంత బ్రహ్మాండనియంత, సర్వప్రశాస్త.

(7) ఆధారతః :- గరుడాధారుడు ప్రథముడు. శేషపర్యంకాధారుడు రెండవవాడు. తృతీయ చతుర్థులు స్వాధారులు.

(8) ధామతః :- వైకుంఠస్థానము ప్రథమునిది. క్షీరసముద్రస్థానము ద్వితీయునిది. శ్వేతద్వీపస్థానము మూడవ వానిది. నాల్గవవానిది గోలోకస్థానము.

ఏకవింశస్తోమము నాక (స్వర్గ) మగుటవలన, కుంఠతలేకుండు గనుక వైకుంఠత్వము. 22 మొదలు 33 స్తోమము వరకు, ఆపః సముద్రము సరస్వాన్నామకము, అది యజ్ఞము. 17 మొదలు 25 స్తోమాంతము నవాహయజ్ఞము, సూర్యాక్రాంతము కనుక తపోమయము, శ్వేతద్వీపము. 22 మొదలు 36 స్తోమాంతము పంచదశాహస్వారాజ్య యజ్ఞము. గోసవమను పేరుగలది సామవేద విహితమది గోలోకము, దానికి 29వ స్తోమము ప్రతిష్ఠ, అందు భగవానుడు గోవిందుడు కృష్ణుడు.

(1) వైకుంఠ విష్ణువు

వైజ్ఞానికధామమును వ్యాఖ్యానించెదము :- సహృదయ శరీరము సత్యము. సతిభవతి సత్యము. సత్ + త్యం = సత్యము. స్వాధారము సాకారమునగు నదిసత్, అది యాధారముగా నుండు నిరాకారముత్యమ్. మూర్తామూర్త సంహితారూపము సత్యము. ఇందు మూర్తమగు సత్, మేదిని నాబడు పిండ పృథివి, అమూర్తమన్నత్యమ్ ఉఖాయనబడు సాహస్రీ పృథివి. అది వాక్కు, అది వషట్కారము.

ఆయీసత్యమందు నలుగడలను ప్లవమానమగు లోక - వేద - వాక్ భేదముచేనగు సహస్రత్రితయము సత్యపోషమగును. మనః ప్రాణ గర్భితమగు వాక్కు యొక్క వేయి భాగములు గోవులు. ముప్పదేసి గోవులకొక యహస్సనిపేరు, సాధికములగు 33 అహస్సులొక

వషట్కారము. మొదట మూడు పిదప నారేసిచొప్పున నొక్కొక యహస్తోమము. ఇట్లు ఆరుయుగ్మ స్తోమములగును.

మనః ప్రాణగర్భితమగు వాక్కును 'వౌక్' అందురు. వైజ్ఞానికనయానుసారము, మనస్సునకు అకారమనియు, ప్రాణమునకు ఉకారమనియు సంజ్ఞ కనుక, తద్గర్భితమగు వాక్కు వౌక్ అగును, దాని యారుభాగములు వౌక్ + షట్కారము = పరోక్షముగా, వషట్కారము, లేదా, ఉకారము ప్రాణము, అకారము మనస్సు వానితోడివాక్కు యొక్క షట్కారము వషట్కారము.

మనః ప్రాణములతో వాక్కు కూడ సంగృహీతమగును, అవి తదవినాభావములు కదా! అట్టి వాక్కు యొక్క పూర్వార్ధ మగ్ని అది యూర్ధ్వగతికలది. ఉత్తరార్థము సోమము. అదియధోగతి కలది. ఉత్క్షేపణకర్మగల యింద్రుడహరహము బ్రహ్మల హృదయమును నలువంకలకు బ్రక్షేపము సేయుచుండును. కాని, ప్రతిష్ఠ యుండుంగనుక నుచ్ఛిత్తి పూర్తిగా నుపపన్నము కాదు. అందువలన నట్టి యుత్క్షేప ప్రతిష్టల సమన్వయ రూపమగు వికాసమన్నది జనించును. ప్రసారణవికాస మగ్నిరూపము. సంయమన ధర్మముగల నిబిడద్రవ్యమందు ధర్మముల వికాసము కల్గును. నీటిచే నగ్నికగు సమ్మూర్ఛనము నిబిడత. నిబిడత యున్నంత వరకగ్ని. పిండమే యగ్ని. అది యధికముగ నుత్క్షిప్తముకాగా జివరకు విరళావస్థనొంది సోమమగును. బ్రహ్మయే అగ్నియు సోమమును. ప్రతిష్ఠా లక్షణుడగు బ్రహ్మ ఇంద్రునితోడి యుత్క్షేపణతో గూడి యగ్ని యగును. అందుకు విపరీతముగ, అనింద్రుడగు నిర్వీర్యుడతడే పశువు. అశనాయా విష్ణుగృహీతమగు పశువు సోమాన్నమగును. ఆగతమై హృదయంగతమై బ్రహ్మ యొక్క సముక్షిప్త స్థానము నాప్యాయన మొనరించును. ఇట్లు ఏతి - ప్రేతియను ప్రతిష్ఠాలక్షణముగల బ్రహ్మ క్షీణింపదు. ఆ యీవిధముగ బ్రహ్మ యందనవరతముం బ్రవర్తిల్లు యాతాయాతచక్రము విష్ణువునకు రూపము.

అహరహము 17వ స్తోమమునకు బైనున్న సోమము, దానికి క్రింద నున్న యగ్ని యందు హోమమగుచుండును. కనుక నీ యగ్ని, యజ్ఞము. ఈ యగ్ని ష్టోమ యజ్ఞము:- 9 - 15 - 17 - 21 స్తోమములంబట్టి చతుష్టోమము. ఈ చతుష్టోమముంబట్టి విష్ణువు చతుర్భుజుడు. మఱియు, నీయగ్ని స్తోమమందు అగ్ని హోత, వాయువధ్వర్యుడు, ఆదిత్యుడుద్గాత, బృహస్పతి బ్రహ్మ. ఇట్లు నల్వురిచేనగు యజ్ఞము బ్రహ్మాండమంతటను వ్యాపించును. పృథివి - అంతరిక్షము - ద్యులోకము, ఆపస్సు అని నాల్గులోకములు గలదీ బ్రహ్మాండము. ఈ నాల్గులోకములందు నీయనకరములు ప్రసరించుగాన నీ యజ్ఞము చతుర్భుజము. కనుకనే, ఈషోడశి గ్రహరూపత్వమున జతుస్రక్తిగల పాత్రచే, దానిం గ్రహింతురని యెంచనగు.

ఆ యజ్ఞవిష్ణువు మూడు విధములుగ విక్రమించును. (1) పృథివికి జెందిన మూడహస్సులకు బైని యగ్ని దైవత్యము తోడి యారహస్సుల త్రివృత్స్తోమము మొదటి విక్రమము. పిమ్మటి వాయుదైవత్యముతోడి యారహస్సులుగల పంచదశ స్తోమము రెండవ విక్రమము. తరువాతి, ఆదిత్యదైవత్యముతోడి యారహస్సులుగల ఏకవింశస్తోమము మూడవ

9 15

విక్రమము. ఇందు త్రివృత్ స్తోమము పృథివి, పంచదశస్తోమ మంతరిక్షము, ఏక

21

వింశస్తోమము ద్యులోకము. ఈ మూడు విక్రమములును మూడు లోకములు. వానితోడి యీ యజ్ఞము పృథివి మొదలుగ ద్యులోకము వరకు వ్యాపించును. వినుఁడు :-

"యజ్ఞోవైవిష్ణురితి, మహీ - ద్యౌ - పృథివీచన ఇమంయజ్ఞం మిమిక్షతాం పిష్ఠతాం నోభరీమభిరితిచ (యజు 8-32)

"యస్మాన్నజాతః పరోఅన్యోఽస్తియ ఆవివేశ భువనాని విశ్వా
ప్రజాపతిః ప్రజయాసంరరాణ స్త్రీణిజ్యోతీంషి సచతే సషోడశీ॥ (యజు)

ఈవిక్రమత్రయముంబట్టి విష్ణువు త్రివిక్రముడు. ఆయీ యజ్ఞము వలననే లోకములు సురక్షితములుగ నుండుచున్నవి.

ఉఖాయను పేరుగల పృథివి యీత్రిలోకము. దీనినే వికుంఠమందురు. విష్ణుమాతకు వికుంఠయని పేరు. తదీయగర్భమందలి యీ చతుష్టోమ యజ్ఞము వైకుంఠనారాయణుడు. ఆయీ యేకవింశాంత ప్రదేశము వైకుంఠలోకము. లేదా ఇర్వదియొకటవస్తోమము వైకుంఠలోకము.

"ఇతిస్తుతాసో అసధారిశాదసోయేస్థత్రయశ్చత్రింశచ్చమనోర్దేవాయజ్ఞి యాసః" అను మంత్రమందలి 33 గురు యజ్ఞియదేవతలందు, పరముడగు విష్ణువు పరమస్థానమందుండును గదా!

"అగ్నిర్వైదేవానామవమః విష్ణుః పరమః తదంతరేణ సర్వాఅన్యాదేవతాః"

అని శ్రుతి వినబడుచున్నది.

అట్టి వైకుంఠము నధిష్టించియుండు చతుష్టోమయజ్ఞమే చతుర్భుజ వైకుంఠనాథ విష్ణువు. ఈయన (1) స్వయంభూజాత యగు సరస్వతియను దేవవాక్కుతో, (2) పరమేష్ఠిజాతయగు గంగయను నాపోధారతో (3) సూర్యజాతయగు ప్రకాశ లక్ష్మితో, (4) ఈపృథివితో (5) సోమజాతయగు నోషధి రూపతులసితో, గూడి యొప్పురూపమును ధరించు గావున పంచపత్నీకుడగును.

ఆయీ యజ్ఞవిష్ణువు శుక్లయజుసంహిత, అష్టమాధ్యాయము 33-37 మధ్య 5 కండికలందు, షోడశీస్తోమమనుపేర, సమామ్నాతుడయ్యెను. "త్రీణిజ్యోతీంషి సచతే సషోడశీ" అను శ్రుతిచే విద్యుదాదిత్యమయుడగు, త్రైలోక్యనాథుడు షోడశిగదా! అతనిస్తుతి యిట్లున్నది:-

"స తేమహిత్వమనుభూర్దథత్ ద్యోర్యదన్యయా, స్ఫిగ్యాక్షామవస్థాః"
"సతేవిష్ణోజాయమానోనజాతో దేవమహిమ్న ః పరమంతమాప
ఉదస్తభ్నాత్ నాకమృష్వంబృహంతం దాధర్థప్రాచీం కకుభంపృథివ్యాః" (ఋుక్)

ఇది వైకుంఠనాథవిష్ణు వ్యాఖ్యానము

(2) అనంత విష్ణువు.

"యారోచనే పరస్తాత్ సూర్యస్యయాశ్చావస్తాదుపతిష్ఠన్త ఆపః"

అను శ్రుతింబట్టి 22 మొదలు 33 స్తోమాంతము సూర్యుని చుట్టును సముద్రప్లవనముండును. 9 మొదలు 33 వరకుండు సముద్రము శేషమును, అనగా, ప్రళయమందు నవశేషమగు ననంత స్వాయంభువ పరమాకాశమును లోగొనును. ఆయనంత పరమాకాశమందు సంచరించు సంపాత్సరాగ్ని శయనించును. అగ్ని, ఆపః ప్రతిద్వంద్వికనుక వాని (ఆపస్సుల) ప్రత్యావరణము వలన ఆపస్సులందు వరుణ రూపమున వానికి ద్రవలక్షణ రూపమును, సంపాదించుచు, వానియందె ప్రతిషబ్ధమై యుండును. ఆయగ్ని యజ్ఞము ఆపస్సులందు శమించి యుండుటన్నది శయనమని పిల్తురు. అందు, షడహము (6) త్ర్యహము (3) అవి వాక్య (1) అని పది యహస్సులు, ప్రాయణీయ, ఉదయనీయములతో ద్వాదశాహస్సు అగును. ఆయీ ద్వాదశాహ యజ్ఞము శుక్ల యజస్సునందు 8వ అధ్యాయము 38-40 కండికలం దామ్నాతమయినది. అనంత నారాయణవిష్ణువిదే. ఈ విష్ణునే క్షీరసాగరశాయి, సముద్రశాయి, జలశాయి, శేషశాయి యందురు. పృధ్వీసంస్థాత్మకమగు వషట్కారమే తత్పర్యాప్తము. పృధ్వీగర్భమునుండి యేకవింశాంతము వైకుంఠ నారాయణుడు, 22 మొదలు 33 వరకు ననంతనారాయణుడని భేదమెఱుంగ వలయును.

(3) సత్య విష్ణువు

ఈ పృధ్వీ వషట్కారమందేక వింశ పర్యంతమగ్ని వీర్యవంతముగ నుండును గనుక నిత్యము జాగరితమై యుండునందురు. ఈ యజ్ఞమందు త్రివృత్‌స్తోమముగల పృథివీలోకము అగ్ని జ్యేష్ఠులగు నెనమండ్రు వసువులచే అగ్నిని, పంచదశస్తోమముగల యంతరిక్షము, ఏకాదశరుద్రులచే వాయువును, ఏకవింశస్తోమము గల ద్యులోకము విష్ణుపరములగు ద్వాదశాదిత్యులచే నింద్రుని, ధరించును. ద్యావాపృధువు లశ్వినులు. మొత్తము ముప్పది ముగ్గురు యజ్ఞియ దేవతలు. ఇందగ్ని అవముడు (చివరివాడు) విష్ణువు

పరముడు. వీరిద్దరును యజ్ఞము కొనతనువులవారు. విష్ణువు యజ్ఞాంతమగు నేకవింశస్థానమందుండును. అతనికి గ్రిందుగ నాల్గు పైని నాల్గు (17 మొదలు 25 స్తోమ పర్యంతము) మొత్తము తొమ్మిదహస్సులు నవాహము. ఐంద్రాగ్న యజ్ఞము ఎట్లన:-

పృథ్వీప్రాణమగు పార్థివరసము యొక్కయు ఆదిత్యప్రాణమగు ద్యు రసము యొక్కయు సంఘర్షణవలన సప్తదశ స్తోమముగల యొకానొక అన్నాదాగ్ని వైశ్వానరమను పేరు గలది పుట్టును. అందు వైద్యుతపురుషునిచే నాహూయమాన మగు సోమము యజ్ఞార్థము సంపన్నమగును. 17వ స్తోమ మగ్న్యాయతనము. 25వ స్తోమము వైద్యుతేంద్రుడు. వారి నుండి 21వ స్తోమమందు హూయమానమైంద్రాగ్నమను యజ్ఞము. అది 17 మొదలు 25 వరకు నవాహముగ నొప్పును. అది యింద్రునిచే అగ్నియందు హూయమానమగును కనుక నైంద్రాగ్నము. అగ్ని పృథివి, ద్యులోక మింద్రుడు, ఈయుభయ రసయోగమువలన నిది యైంద్రాగ్నయజ్ఞము. దానికి 21 వీర్యము. బ్రధ్నస్య విష్టపమగు నాయేక వింశమందు సూర్యుడు ప్రతపించుచున్నాడు. ఇంకను, ఈయేకవింశము విషువ దేకాహము, దివాకీర్త్యస్తోమము, దీనికిగ్రింద మూడు స్వరసామలభిజి దేకాహము, పైని మూడు స్వరసామలు విశ్వజిదేకాహము. ఇట్లు నవాహము సంపన్నమగుచున్నది. ఇది శుక్ల యజుస్సు 8 అధ్యాయము, 41 కండికయందామ్నాతమైనది.

ఈనవాహము శ్వేతద్వీపము. అత్యంతతమోఽపవారణముచే దీని కేకవింశము (21) ప్రతిష్ట. ఇందు ద్వాదశాదిత్యులందలి విష్ణువు తపము సేయుచుండును. ఈయనయే సత్యవిష్ణు భగవానుడు. ఆయీ శ్వేతవిష్ణువును సత్యనారాయణుడందురు. "తత్రనారాయణం దేవం శుక్ల వర్ణం చతుర్భుజం' అని సత్యనారాయణవ్రత కథయందు కలదు గదా!

ఇంతవరకైన మూవురును, యజ్ఞములు. పరమేష్ఠి ప్రణీతములగు నాపస్సులందు ప్రచారము సేయువారు కాగా నారాయణులని పేరొందుచున్నారు. స్మరింపుడు :-

"ఆపోనారా ఇతిప్రోక్తా ఆపోవై నర సూనవః

తస్యతా అయనం ప్రోక్తా తేన నారాయణస్స్మృతః"

ఆపస్థానులగుటవలన నీమూడగ్నులును యజ్ఞదేవులని యెన్నవలయును.

(4) కృష్ణ విష్ణువు,

అనగా నాపోమయపరమేష్ఠి విష్ణువు. అగ్ని - వాయు - ఆదిత్య - చంద్రులను నల్వురకు గ్రమముగ పృధివి - అంతరిక్ష - ద్యౌః - ఆపస్సులను నాల్గులోకములు. ఇందుత్తరోత్తర లోకము పెద్దదియని మైత్రిశ్రుతిః- "ఉత్తరోత్తరోహిలోకో జ్యాయాన్" ఇట్లు మూడు లోకములను గర్భమందు ధరించునట్టి నాల్గవలోకము సోమదైవత్య మాపోలోకము, పరమలోకము. అందు పరమేష్ఠీ విష్ణువు పాంక్త యజ్ఞము. విష్ణువయ్యు నాయన బ్రహ్మ - ఇంద్రుడు - అగ్ని - సోముడును. స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృధువులను పంచప్రజాపతులును వరుసగ ఋషి - పితృ - దేవ - గంధర్వ - మనుష్యులకు లోకములు. సూర్యస్థాదిత్యుల పరమాకాశమందుంట వలన నీయన పరమేష్ఠి. మఱియు నశేష దేవతలకు బరమాధిష్ఠాత, స్వరాట్టును గనుక పరమేష్ఠి, తిత్తిరివచనములు వినుడు :-

"పరమేష్ఠీ వాఏషదేవానాం యః పరమేష్ఠీ - పరమేష్ఠీ రాజన్యోమనుష్యాణామ్

"అయంవై ఇదంపరమోఽభూదితి - తత్ పరమేష్ఠినః పరమేష్ఠిత్వం - తందేవాః సమంతం పర్యవిశ‌ఞ్ వసవఃపురస్తాత్ - రుద్రాదక్షిణతః ఆదిత్యాః పశ్చాత్ - విశ్వేదేవా, ఉత్తరతః - అంగిరసః ప్రత్యంచం - సాంధ్యాః పరాంచం - సప్రజాపతిరేవభూత్వా ప్రజాఆవయత్ - తాః సర్వతోముఖో భూత్వాఽవయత్ - తతోవైతస్మై ప్రజాతిష్ఠన్త అన్నాద్యాయ".

ఇందుచే సోమమూర్తియగు నీయాపోమయ పరమేష్ఠికి సర్వదేవాతిశాయిత్వము, సర్వలోకాతిశా యిత్వము చెప్పినట్లైనది కదా! ఆయన పృధ్వియందవతరించి, అర్జునుడను గుహ్య నామముగల యొక యింద్రునితో సహచరుడగును. ఎట్లన :- ఊనత్రింశస్తోమ మందుండు నొక యింద్రుడు పంచదశాహయజ్ఞవిస్తరణము సేయును. క్రింది కేడుస్తోమములు,

పైని యేడు స్తోమములు ఊనత్రింశమందలి మధ్యాహము ప్రతిష్ఠగా నతడీ యజ్ఞమును సాగించును. అట్లే, 22 - 36 స్తోమముల మధ్య గోసవమను నైంద్రయజ్ఞము సంపన్నమగును. ఈతాండ్యశ్రుతి నరయుడు :-

"అథైషగోసవః స్వారాజ్యోయజ్ఞః - ప్రజాపతిర్హి స్వారాజ్యః సర్వః షట్త్రింశః తేనగోసవః"

ఈగోసవమునే గోలోకమందురు. (ఔపాసనికులు) ఆపస్సుగదా గోవులకు యోని (మూలము) గోవులైదు విధములు. ఈ తైత్తిరీయ వచనమవధరింపుడు :-

"ప్రజాపతేర్మనః - మనసోవాక్ - వాచోవిరాట్ - విరాజోగౌ -

గౌరిడా - ఇడాయాః సోమాః - భోగాఙ్ మనుష్యాభుంజతే"

దీనిచే నీయాపోమయ పారమేష్ఠ్య ప్రాజాపత్యలోకము వాక్కు - విరాట్టు - గో - ఇడా - భోగములను నైదువిధముల గోవులచే బూర్ణము. ఇట్లు గోసవమగు నిది గోలోకమగును. ఈగోసవము సోమదైవత్యము, ఈ శ్రుతి నవధరింపుడు :-

"తిలోసిసోమదేవత్యః గోసవోదేవనిర్మితః

ప్రత్నమద్భిః పృక్తః స్వధయాపితౄన్ లోకాఙ్ పృణాహినః"

అమా - పూర్ణిమాభేదముచే సోమము కృష్ణము - శుక్లమునని రెండు విధములు. వీనింబట్టియే నల్ల - తెల్ల నువ్వులీ గోసవము నుండి పుట్టును. కనుకనే 'తిలోఽసీతాద్యాది' గా చెప్పబడినది. గోసవాభివ్యాప్తిగల ప్రదేశము గోసంచరణభూమి కనుక 'వ్రజ' ము నాబడును. "వ్రజంగచ్ఛ గోష్ఠానమ్" అని శ్రుతి కలదు కదా కనుక, గోసంచరణ ప్రదేశమందు వ్రజశబ్దము నిరూఢము.

గోసవయజ్ఞమే పరమేష్ఠి విష్ణువు. గోసంపన్నుడాయన గోపాలుడు, గోవిందుడునాబడును. గోవిందకృష్ణ భగవానుడు సోమవంశీయుడు గూడను. అగ్నీషోములచే విభక్తమయిన పృథివీవషట్కార మండలి యుత్తరార్థము సోమలోకమని సిద్ధాంతము గదా! అది సూర్యమండల బహిర్వ్యాప్తమయిన సౌమ్యవాయుసముద్రము. కృష్ణరశ్మి కలదగుట వలన కృష్ణనామము నొందెను. ఆకాశమందు మనకగపడు నీలిమ యాసముద్రమునకు జెందినదే.

అది యట్లనంతమగు నాకాశమును వ్యాపించి యున్నది. అది యభావరూపతమస్సనుకొని, నైసర్గిక కృష్ణ ప్రత్యయమని యెఱుంగక దానిం బదార్థముగాదని తలంచుట అవైజ్ఞానికము. వైజ్ఞానిక నయానుసారము దృశ్యమగు 'అస్తి' వస్తువే. అస్తి వస్తువునకెందేని స్థితి తప్పదు. కనుక మనకగపడు నీలిమ వాయుసముద్రమందలి సోమము రూపము. ఈ కృష్ణ సోమమే, అంతరమందు ప్రతపించు సూర్యరశ్మి ప్రాణాభి యోగముచే జ్యోతిరూపమున బరిణమించుచున్నది.

"త్వమిమా ఓషధీః సోమ, విశ్వాస్త్వమపో అజనయస్త్వంగాః
త్వమాతతంధోర్వంతరిక్షం త్వంజ్యోతిషా వితమోవవర్థ" (ఋగ్వే)

కృష్ణపత్ని రాధ

సూర్యప్రకాశమయ రోదసియన్నదే యతని పత్ని రాధ. ఆమె తన శరీరమగు ద్యావాపృథువులందు సర్వతో వ్యాప్తమగు సూర్యజ్యోతిర్మండలముంబట్టి గౌరవర్ణయగును. వృషా = ఇంద్రుడు, భాను = మరీచి, అందుండి యిది పుట్టుం గావున, రోదసి = వృషభానుసుత లేదా, సూర్యుడు = భానుడు. ఇంద్రగర్భితసూర్యప్రభ = వృషభానుసుత కావచ్చును. సూర్య జ్యోతి యొక్క యవచ్ఛేదము చేతనే యీ రోదసి (ద్యావాపృధివి) జగత్తునకు బ్రతిష్ఠయగును. కనుక నిది (రోదసి) వృషభానుసుత. రోదసీప్రతిష్ఠంబట్టియే యీ జగదర్థములెల్ల దదుదరమునందు "రాధ్యంతే = సంసిద్ధములు, లేక ఆరాధ్యములు అగు చున్నవి కనుక నీయధికరణమందీమెను రాధయందురు. శ్రీకృష్ణుడనవరతము రాధతో గూడియుండునని తోచును. బాహ్యమందంతటను వ్యాపించి యుండు, సముద్రాయతన పరమేష్ఠి యొక్క క్రోడ (వక్ష) మందీరోదసి సంశ్లిష్టమై యుండుట వలన నామెకు గృష్ణపత్నీత్వ మారోపింతురు. మరియు, నీహిరణ్మయ సౌర ప్రభామండలమందు నిగూఢముగ గృష్ణపరమేష్ఠి ప్రాణముండును. అంతరమందు గృష్ణతలేని ప్రకాశమేదియు నెచ్చటనుండదు. దీపములెన్నియున్న నంత ప్రకాశమధికమగును గదా! అందుకు గారణమేమి? పెక్కు దీపముల మధ్యనున్న కఱ్ఱకు నీడ యగబడుట తప్పదు గదా! ఇందువలన ప్రకాశాంతర్నిగూఢముగ కృష్ణతయుండునని

తెలియుచున్నదిగదా! ప్రకాశమన్నది ప్రదీపాదుల వలన దెచ్చుకోదగినది. దీపాదులు లేనపుడు, తన స్వాభావిక సార్వత్రికాభివ్యాప్తి వైభవమును కృష్ణత స్వయముగా నగపర్చును, అవినాశియు శాశ్వతికమునగు కృష్ణతకు హిరణ్మయ సౌరప్రకాశముచే నావరణముండుం గావున సాధారణులు దానిం బ్రకాశమందరయ జాలరు. అంగముల నావరించునది అంగావరణము. అది అంగావరమై వర్ణాగమవర్ణ విపర్య వర్ణవికార వర్ణ నాశములను చతుర్లక్షణ నిరుక్తపరిభాషం బట్టి 'గా' లోపింపంగా 'అంబర' మగును. కాగా, హిరణ్మయ సూర్యాంశువులు పీతవర్ణములవి యీ పరమేష్ఠీ కృష్ణున కంగావరణములగుం గావున, ఆయనపీతాంబరు డగుచున్నాడు. తత్ప్రకృతికుడగుట వలన శ్రీకృష్ణ భగవానుడును పీతాంబర లేదా కనకాంబర ధారణవృత్తి గలవాడయ్యె ననుకొందుము. సత్యుడగు పరమేష్ఠి కృష్ణునకు హిరణ్మయ సూర్యాంశువులచే బ్రత్యక్షముగ నగపడు నావరణముం గూర్చియే శ్రుతి.

"హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయదృష్టయే" అన్నది.

ప్రకాశాప్రకాశముల సామ్యముచే నవినాభూతము శాశ్వతికమునగు సత్యాత్మ, కృష్ణమూర్తి, హిరణ్మయ సూర్యాంశులచే గప్పబడి యగపడకున్నాడు. ఇక, పార్థివము, ఛాయప్రవర్తకము, ప్రకాశ ప్రతిబంధకమునగు పూషచే, హిరణ్మయపాత్ర తొలగగా, సత్యశ్రీకృష్ణుడు దక్షిణ చక్షువునందు యధాయధముగ నగపడును. కనుక, చాక్షుషపురుష విజ్ఞాన మీ శ్రుతిచే నభినయింపబడుచున్నది. పూషయన సూర్య - పృధ్వీ - పశువులర్థములైనను ప్రస్తుతము పృధివీప్రాణ మర్థము. ప్రకాశమందంతటను నిత్యము బ్రచ్ఛన్నముగ నుండుట వలన నీ దివ్యపురుషుని నర్మచౌరత్వమున భావుకులు పాసింతురు.

అట్లే :- హిరణ్మయ ప్రకాశమగపడుచో, కృష్ణసమాలింగిత యగు రాధనుపాసింప వలయును, ప్రకాశము లేనపుడు, అంతర్నిగూఢ ప్రకాశము గల కృష్ణునే ప్రత్యక్షముగ నుపాసింప వలయును. ఈ రెంటికి మించిన యవకాశమేదియు లేదు. అనగా కృష్ణుడో రాధయో యగపడని దెచటను లేదు. అహోరాత్రవాదమందు:-

"నహిధ్వాంతమీదృక్ నయత్ర ప్రకాశః,
ప్రకాశోనతాదృక్ నయత్రాంధకారః
తమోవా ప్రకాశోఽపివాయత్రతత్ర
ప్రతీమస్తతోఽపి ప్రకర్షాత్ ప్రకర్షమ్.
జ్యోతిస్తమశ్చేత్యుభయం పరస్పరం
బహిర్బహిః శ్లష్యతి చాంతరాంతరం
తత్తారతమ్యా దిదమీదృశంజగత్
స్వరూపసంస్థాన విచిత్రమీక్ష్యతే"

ఈ భగవత్పరమేష్ఠి కృష్ణుని పూర్ణకళలతో యాదవ మానవశరీరి యవతరించెనని, ఆర్షచక్షువుతో నతీంద్రియార్థముల నరయు శ్రీకృష్ణద్వైపాయనాదుల యభిమతము. మానుష శరీరమందెటనెటపారమేష్ఠ్యపరమాత్మ యవతరించి మహాత్ముడై విహరించు నటనట నాయాత్మను పారమేష్ఠ్యముగ భావించి యుపాసింపవలయునని యాదేశింపబడుచున్నది. సత్యుడు, భగవంతుడునగు నీసోమవంశ్యకృష్ణుని, ప్రతీకముననో, భావ ప్రతిమానముననో, నిదానముననో, ఈ సోమవంశ్యుడు రాధా సహచారియునగు, వాసుదేవకృష్ణునందు, లోకముపాసించుచున్నదని యెంచవలయును. లేదా, "ఇంద్రస్యయుజః సఖా" అను శ్రుతింబట్టి యింద్రసఖుడగు విష్ణుని, - మఱియు, పంచదశస్తోమ మింద్రుడుకనుక పంచదశాహ యజ్ఞవిష్ణువున కింద్ర సఖత్వమున్నదనదగుగాన, ఆయీ యింద్రసఖుడగు పరమేష్ఠి కృష్ణుని, - తదవతారభూతుడగు నర్జునసఖుని, దేవకీపుత్రుని, కృష్ణుని అభేదముగా భావించి యొక యుపాసకుడనుచున్నాడు :-

"యోయజ్ఞోదివి పరమేష్ఠి గోసవాత్మా
విజ్ఞానం సముపదిదేశ గీతయాయః
ఆనందంజనయతు విశ్వతో మమాయా
గోవిందః సహిమయి సన్నిధానమేతు"

"గోవింద ఏష పరమః పరమేష్ఠిగోసవః
యజ్ఞంబిభర్తిసహి పంచదశాహమర్జునమ్
విష్ణుః సయజ్ఞ ఇతి పంచదశాహ ఇత్యసౌ
ఇంద్రః సకృష్ణ ఇతి సోఽ ర్జున ఇత్యవేయతే"

<u>ఇది పరమేష్ఠికృష్ణ నిరుక్తి.</u>

బ్రహ్మసత్యమందు 3. చాక్షుషకృష్ణుడు.

అనగా, ఆదిత్యపురుషుడు. సూర్యునందు కృష్ణునరయదగును. జ్యోతిష్మంతుడగు సూర్యుడు మూడు విధములుగ మన యాత్మ ననుగ్రహించుచున్నాడు.

"పంచజ్యోతిరయం పురుషః"

అను శ్రుతింబట్టి (1) భూతజ్యోతిచే జ్ఞానజ్యోతిని (2) రూపజ్యోతిచే చక్షురింద్రియ ప్రాణద్వయమును అనుగ్రహించుచు, (3) వేదసముద్రసత్యములగు, శుక్ల కృష్ణాతి కృష్ణములచే విభక్త మయిన తనబింబమును, ప్రతిబింబముగా దక్షిణాక్షియందు సమర్పించుటచేతను, అనుగ్రహము చూపుచున్నాడు. ఇందు చాక్షుష పురుషుడగు సూర్యుడు ప్రస్తుతము మనకెఱుకపర్చుకొన దగినవాడు. ఈతనియందా కృష్ణభగవానుడు ప్రత్యక్షముగ నగపడుచుండును గదా! ఇట, చాక్షుషపురుషునం దవతరించిన సత్య శ్రీకృష్ణభగవానుడు, మానుష కృష్ణునం దుపాసింప బడినవాడగును. ఇందు, చాక్షుషపురుషునకు జెందిన కొన్ని సత్యములాస్థతో నరయదగినవి :-

"సర్వంజగద్యద్బహిరీక్ష్యతే క్వచిత్
చక్షుర్ద్వయే తత్ప్రతిబింబితం భవత్
చక్షుస్థితం ప్రజ్ఞమనః సమర్పితం
స్థితంభవత్యాత్మ ని వాసనాత్మనా

అక్ష్ణోర్ద్వయోశ్చక్షుష పూరుషోయః
సప్రాజ్ఞ ఆత్మాఽథ తతః పృథగ్వత్

యోదక్షిణేఽక్ష్ణ్యేవ విభాతి సోఽయం
వైజ్ఞానికః చాక్షుష పూరుషోన్యః

ప్రజ్ఞంమనః చాక్షుష పూరుషోద్వయో
రక్ష్ణోః స్థితః పశ్యతి యన్నపశ్యతి
ఆత్మాత్వయం, చాక్షుష పూరుషః పరో
యోదక్షిణేక్ష్ణ్యేవ స ఇంద్ర ఇష్యతే

శిరోఽన్త నాసాన్తజ వర్తులాంత
ర్ఘాణస్యచ భ్రూయుగళస్య సంధౌ
థామాభిముక్తం ప్రథతేఽస్య మధ్యే
యః సోఽయమక్ష్ణా బహిరీక్షతేఽన్యః”

భావము :- (1) మనకు బైటనగపడు నీజగత్తు మన కన్నులందు ప్రతిబింబించినదై. కంటి యందలి ప్రజ్ఞ మనః సమర్పితమై యుండి వాసనాత్మగ నగును. (2) రెండుకన్నులందుండు చాక్షుష పూరుషుడు ప్రాజ్ఞాత్మ; దీనికి వేరుగఁగుడికంటి యందు నుండు వైజ్ఞానిక చాక్షుషపురుషుడు వేరు. (3) ప్రజ్ఞ, మనశ్చాక్షుష పురుషుడు రెండుకన్నులందుండి చూడవలయు దానింజూచును. ఇంతకు బరుడగు చాక్షుష పురుషాత్మ కేవలము గుడికంటి యందే యుండును. అతడింద్రు డనిపించుకొనువాడు. బ్రహ్మరంధ్రము - నాసాగ్రము - భ్రూమధ్యము అనుచోట్ల నతడుండును. బయట జూచువాడు మరొకడు, ఈ శ్రుతివచనముల నరయుడు :-

“అథయత్రైతదాకాశమను విషణ్ణంచక్షుః సచాక్షుషః పురుషః దర్శనాయచక్షుః ... ॥ఛాం॥ యఏషోఽక్షణి పురుషోదృశ్యతే ఏషఆత్మా - ఏత దమృతమభయం, ఏతద్బ్రహ్మాచ” ॥ఛాం॥

“యద్యప్యస్మిన్ సర్పిర్వోదకం వాసించతి వర్త్మనీ ఏవగచ్ఛతి, ఏతం సంయద్వామ ఇత్యాచక్షతే ఏష ఉ ఏవవామనీః - ఏష ఉ ఏమభామనీః” ॥ఛాం॥

భావము : (1) చక్షువనుగమించు నాకాశము చాక్షుష పురుషుడు. కన్నుచూచుట కొరకే (2) కంటియందగపడు పురుషుడు ఆత్మ అది అమృతము - అభయము బ్రహ్మాయును.

(3) కంటియందుంచిన నేయిగాని జలముగాని రెప్పలలోనికి బోవును. ఈపురుషుని 'సంయద్వామ' అందురు. వామనీ = (కోర్కులిచ్చు-భజనీయుడు) భామనీ = సర్వలోకము (లందు) లను భాసిల్లు (ల్ల జేయు) వాడు.

"యోహోవా ఇమౌ పురుషావివాక్ష్ణో ఏతావే వాశ్వినౌ,
అథయత్కృష్ణం తత్సారస్వతం యచ్ఛుక్లం తదైంద్రమ్"

కన్నులందలి పురుషులశ్వినులు, ఇక కృష్ణమన్నది సారస్వతము శుక్లమన్నది యైంద్రము. ఆయీ శ్రుతివచనములచే రెండు కన్నులందలి వానికంటె దక్షిణాక్షి పురుషుడు వేరని యెఱుకపడుచున్నది. అతడెడమకంటనుండడు. (అగపడడు) అనగా, నతడు బయటి, చక్షుః కృష్ణకనీనికా కేంద్రప్రదేశ వ్యాసార్ధోపకల్పిత దూరవర్త్మాకాశమందొక వర్తులవృత్త మందు శ్వేతకృష్ణాతి కృష్ణగర్భమందు సంచరించుచు, కుడికంటికే ప్రత్యక్షముగా నగపడుంగాని యెడమకంటికగపడడు.

"యశ్చాక్షుషోఽయం హృదయోత్థితోఽక్ష్ణః
వితస్తిమాత్రే వితతోబహిర్ధా
తంరశ్మిభిః నూర్య ఉపై, త్యయంచ
ప్రాణైరము సోఽహరహః శ్రితోఽస్తి
తిలార్థతోఽప్యల్పతరంతు కించిత్
కదాచ వామేఽక్షణిబిందుమాత్రం
పశ్యామిశుక్లావృత కృష్ణరూపం
సాహీంద్రపత్నీ హృదిసాయునక్తి

భా॥ హృదయోత్థితుడగు నీచాక్షుషుడు బయట వితస్తి మాత్రమందు వితతుడగును. ఇతనిని రశ్మలచే నూర్యుడు కూడును. ఇతడు ప్రాణములతో నహరహము స్వార్యునాశ్రయించి యుండును. (2) సగము నూవుగింజకంటె సూక్ష్మతర బిందు మాత్రమగు కృష్ణావృత శుక్ల రూపము నెడమకంటజూతుమది యింద్రపత్ని, హృదయమును యోగించును. ఈ శ్రుతి నరయుడు :-

"ఇంధోహవైనామేష యోఽయం దక్షిణేఽక్షౌ పురుషః - తమేత మింధం సంతమింద్రమిత్యాక్షతే - అధైతద్వామేఽక్షణి పురుషరూపం - ఏషాఽస్యాపత్నీవిరాట్ - తయోరేష సంస్తావో యదేషోఽన్తర్హృదయే ఆకాశః - అధైనయోరేతదన్నం యఏషోఽన్తర్హృదయే లోహితపిండః - అధైనయోరేత త్ప్రావరణం, యదంతర్హృదయే జాలకమివ - యధాకేశాః సహస్రధాభిన్నాః ఏవమస్యైతా హితానామేనాడ్యః అంతర్హృదయే ప్రతిష్ఠితా భవన్తి తాభిర్వా ఏతదాస్రవదాస్రవతి - తస్మాదేష ప్రవివిక్తాహారత ఇద భవత్యస్మాచ్ఛారీరాదాత్మనః - తస్యసర్వాదిశః సర్వేప్రాణాః - సఏష నేతి నేత్యాత్మా - అగృహ్యోనహిగృహ్యాతే - అశీర్యోనహిశీర్యతే అసంగోనహిసజ్జతే - అసితో నవ్యధతే నరివ్యతి" బృ। ఆర। 4-2.

"సంపాతబిందుం సమదృష్టిసూత్రయోః
ప్రోతాక్షమాహుః తదధోఽ గులిత్రయే
నిసర్గతః తిష్ఠతి తన్నిబద్ధవత్
చరత్యధః చాక్షుష ఏష ఈక్షితః"

వితస్తి మాత్రాంతరితమగు దృష్టిసూత్రప్రతీకమునకు క్రిందుగ మూడంగుళముల యవకాశమందు ఈచక్షుః పురుషుడు దృష్టి సూత్ర ప్రతీకబద్ధుడుగనే నియమముగ నుండును. కనుకనే దృష్టిప్రతీకమందరయ నిచ్చగింపనియపుడు మరిమరి క్రిందికి బోవుచుండును. అనూకదృష్టివలసనే యెట్లోచూడగలము, దృష్టిప్రతీకమీ చాక్షుషపురుషబింబమందు చాలినంత స్థిరముగ నుండదు. దృష్టిసూత్ర చాంచల్యమువలననే యీ ప్రతీకబద్ధ చాక్షుషపురుషుడు ఇటునటు నన్నివైపులకు జంచలముగ బరుగిడుచుండును. ఎక్కడ నొకచో నితనికి స్థిరతయుండదు.

"అసంగఏవాస్తి సచాక్షుషోఽయం
నసజ్జ తేపార్థివ భూతజాతైః
తథాపివర్ణా బహవోఽస్య సూర్యాం
శుసంగతోఽచ్ఛే పటవేభవన్తి
జ్యోతిర్వశాచ్చాక్షుష పూరుషోయం

రూపాణిదేవః కురుతేబహూని
అల్పోభవత్యూర్ధ్వ మథశ్చ తస్మిన్
విద్యుచ్ఛటాభాతిచ కృష్ణబిందుః"
నైనంఛిందంతి శస్త్రాణి నైనందహతిపావకః
నైచైనం క్లేదయంత్యాపో నశోషయతి మారుతః"

అని యుండుటచే పార్థివభూతజాతములచే నెల్ల విథముల నీయన అసంస్పృష్టుడయ్యు, గేవలము నిర్వికారుడననొప్పదు. వర్ణాకార వికారములీయనయం దగపడుచున్నవి.

"వితస్తి మాత్రాదర్వాక్తు బహిర్థాయది చక్షుషః
నిధీయతే భూతజాతం తదాకుంచనమేత్యయం॥
వైచిత్ర్యమేతి వైచిత్ర్యాత్ సూర్యచంద్రాగ్ని తేజసాం
తత్రతత్రప్రకాశేహిదృశ్యతే సోఽన్యథాన్యథా"

బృహదారణ్యకమందును వినుచున్నాము :-

"తస్యహైతస్య పురుషస్యరూపం యధామహారజవాసః
యధాపాండ్వావికం, యధేంద్రగోపః యధాఽగ్న్యర్చిః
యధాపుండరీకం యధాసకృద్విద్యుతం - అధాత ఆదేశః
నేతినేతి - అథనామధేయం - సత్యస్యసత్యం"

"సమక్షికాపర్ణవదస్తి తస్మిన్, జ్యోతీంషి పంచావతరన్తి భేదాత్
ఆదిత్యమాగ్నేయ మధైం దవంవాగ్ ఆత్మైవవా సత్యమయోంధకారే"

కొందరు :- "ఈచక్షుఃపటలమందలి చాక్షుషపురుషునందొకప్పుడు క్రిందుగనో మీదుగనో మధ్యగనో, అతి ప్రకాశవంతముగ, సకృద్విద్యుతమువలె క్షణమాత్ర మకస్మాత్తుగ నగపడు రూపమింద్రుడు. అతడర్జునుడను పేరుగలవాడు. ఇక నంతరతమ కృష్ణకనీని కాబిందువు సత్య ప్రజాపతి కృష్ణుడను పేరు గలవాడు. అట్లు కృష్ణార్జునుల నుపాసింపవలయు" నందురు.

మరొకరందురుగదా, నాల్గవదిగ నంతరతమమగు కృష్ణ బిందుస్తరకే నానావర్ణము లొప్పుచుండును. సూర్య ప్రకాశమందు, అగ్ని ప్రకాశమందు, అర్ధప్రకాశమందు, సావిత్రాగ్ని

ప్రకాశమందు, గాయత్రీప్రకాశమందు, ఈ కనీనికకే (కంటి పాపకే) యీ నానారూపములు పరివర్తన మొందుచుండును; ఆయీ చాక్షుష పురుషునకీ రూపములెల్ల నౌపాధికములుగ బుట్టును. చాక్షుష పురుషుని ఆయతన పరివర్తన వలన, వర్ణస్థాన పరివర్తన వలననను, మనము నిరువది యొక్క విధములగు రూపములను గనుగొందుము.

"నిసర్గతశ్చాక్షుష పూరుషోఽయం, చతుర్వృతిః తత్రబహిర్వలక్షా
నీలాంతరేఽథాంతరతశ్చశుక్లా, సర్వాంతరేకృష్ణ కనీనికాస్తి
యోమధ్యతస్తిష్ఠతి కృష్ణబిందుః వృతస్సితే నావరణేన సప్రాక్
తతఃసనీలేన తతోపలక్షేణేత్థం త్రిభిశ్చా వరణైః వృతః సః
యోమధ్యతస్తిష్ఠతి కృష్ణబిందుః శుక్లం యదస్యావరణం పురస్తాత్
తయోర్విచిత్రాగతి రత్రశుక్లే హిరణ్మయోంశుః ప్రతిబింబవత్ స్యాత్
సూర్యప్రకాశేతు హిరణ్మయేన పాత్రేణఽ కృష్ణోఽపిహితో నభాతి
సమద్యబిందుః పునరీక్ష్యతేఽస్మిన్ సూర్యప్రకాశే యదిమాంద్యమేతి"

భావము :- "(1) చాక్షుష పురుషుడు సహజముగా నాల్గు ఆవరణములు కలవాడు. అందు, బయట తెలుపు, లోపల నల్పు, దానిలో శుక్లము, సర్వాంతరమందు కృష్ణ కనీనిక (2) మధ్యనున్న కృష్ణబిందువు మొదట తెల్లని యావరణము గలది. పిదప నీలముతో, తరువాత తెల్పుతో, నిట్లు మూడావరణములు గలది. (3) తెల్లని యావరణముగల కృష్ణ బిందు వంటిమే, అందు తెల్పునందు హిరణ్మయాంశువులు ప్రతిబింబముల వంటివగును. (4) సూర్యకాంతియందు, కృష్ణము హిరణ్మయపాత్రచే గప్పబడి, యగుపడదు. సూర్యప్రకాశము మాంద్యమాయెనా, ఆమధ్యబిందువు మరలనగపడును."

ఈచాక్షుషపురుష గర్భమందలి కృష్ణకనీనికాభాగము, సూర్యసావిత్రీప్రకాశ నిక్షిప్తమగునపుడేమియు నగుపడదు. ఏలయన :- సూర్యాంశు ప్రతిబింబవశమున, ప్రథమావరణ రూపమగు హిరణ్మయ భూతపాత్రచే బూర్తిగా గప్పబడి యుండును గదా! కాని, పృధ్వీరసమగు 'పూష' యొక్క ఛాయ యందు, లేదా, సూర్యవిశేషమగు పూషయొక్క పశవ్య (పశుసంబంధ) ప్రకాశమందు దృష్టియుంచుచో హృదయస్థమగు నాకృష్ణమూర్తి సత్యాత్మ సాక్షాత్కృతమగును. వినబడుచున్నది :-

"హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపి హితంముఖం
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయ దృష్టయే"
"అయంవైపూషా, యోఽ యంపవతే-ఏషహీదం సర్వం పుష్యతి - ఏష ఉ ప్రాణః"

ఈవినికిడివలన, పూషయను ప్రాణప్రభావము వలన, మొదట, నాచ్ఛాదకమగు హిరణ్మయపాత్ర తొలగింపబడగా, సత్యధర్మకృష్ణమూర్తియగు చైతన్యాత్మ మరల నావిర్భూతముగ నగపడును. "పశవోహిపూషా" అనుశ్రుతిచే నది (పూష) గోపశువులందు ప్రసన్నముగ నుండును గనుక నా ప్రత్యక్షదృష్టమగు నర్థమే, శ్రుతిచే ననువదింప బడుచున్నదని తెలియనగును. అయితే.

"హిరణ్మయే పరేకోశే విరజంబ్రహ్మ నిష్కలం
తచ్ఛుభ్రంజ్యోతిషాం జ్యోతిః తద్యదాత్మ విదోవిదుః"

అని ముండకశ్రుతియందు హిరణ్మయమండలాంతర్గతమగు నీ కృష్ణమూర్తికి జ్యోతిష్ట్వ - శుభత్వములు చెప్పబడుచున్నవి గదా! అన్నచో :- 'నది జ్ఞానజ్యోతిష్ట్వాభి ప్రాయముచే' నని యెంచనగును. సూర్యచంద్రాగ్ని విద్యుత్తులు జ్యోతులు. శుభ్రత్వము = శోభనత్వ లక్షణమని భావము. కాని, శుక్లతకాదు, వినుడు:-

"నతత్రసూర్యోభాతి నచంద్రతారకం
నేమా విద్యుతోభాంతి కుతోఽ యమగ్నిః
తమేవభాంత మనుభాతిసర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి"

అను నుత్తరవచనముచే బ్రత్యక్షముగ, జ్ఞానము = ప్రకాశము అని నిర్ణీతమయినది, అందు జ్ఞానము శుక్ల వర్ణమనుట పొసగదు కదా!

"సత్యేనలభ్యః తపసాహ్యేష ఆత్మా
సమ్యగ్జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యమ్
అంతఃశరీరే జ్యోతిర్మయోహి శుభ్రః
యంపశ్యన్తి యతయః క్షీణదోషాః"

అని ముండకమందే మరియొకచో, జ్ఞానమయమూర్తియగు నాత్మ శుభ్రమనుటచే నటగూడ జ్ఞానజ్యోతికే భాస్వరత్వమన్నది పర్యవసానమగును.

"సత్యః స విజ్ఞానమయః పరాత్మా
యః కృష్ణమూర్తిః హృదయే స ఆత్మా
హృద్గ్రంథితః యావదయంశరీరే
స్థితః స్థితం తావదిదం శరీరమ్"

భావము :- "సత్యకృష్ణమూర్తియగు విజ్ఞానమయ పరాత్మ హృదయమందుండు నాత్మ. అది హృద్గ్రంథివశమున శరీరమునందుండు నంతకాలమీ శరీరమునుండును".

ఆయీ చాక్షుషపురుష మధ్యదేశమందుండు కృష్ణ తారకామూర్తి, సత్యుడని వినబడుచున్నది.

"తద్యత్సత్యం - అసౌస ఆదిత్యః - యఏష ఏతస్మిన్ మండలేపురుషః, యశ్చాయం దక్షిణేఽక్షన్ పురుషః - తావేతావన్యోన్యస్మిన్ ప్రతిష్ఠితౌ - రశ్మిభిరేషోఽస్మిన్ ప్రతిష్ఠితః - ప్రాణైరయమముష్మిన్" (బృహదా). ఛాందోగ్యశాండిల్య విద్యయందు నీచాక్షుషపురుషుడు సత్యుడని వ్యాఖ్యానింపబడినది:-

"మనోమయః ప్రాణశరీరోభారూపః ఏషమఆత్మాఽన్తర్హృదయే, ఽణీయాన్, వ్రీహేర్వా, యవాద్వా, సర్షపాద్వా శ్యామాకాద్వా, శ్యామాక తండులాద్వా! జ్యాయాన్ పృథివ్యాః - జ్యాయానంతరిక్షాత్ - జ్యాయాన్ దివః - జ్యాయానేభ్యోలోకేభ్యః ఏషమఆత్మాఽన్తర్హృదయే, ఏతమితః ప్రేత్యాభి సంభవితాస్మి"

ఈవిద్య వాజసనేయశ్రుతి, యగ్నిరహస్యమందును విందుము :-

"సత్యం బ్రహ్మేత్యుపాసీత, స ఆత్మాసముపాసిత - మనోమయం ప్రాణశరీరంభారూపం - ఆకాశాత్మానం - కామరూపిణం - మనోజవసమ్ - యథా వ్రీహేర్వాయవోవా - శ్యామాకోవా - శ్యామాకతండులోవా, ఏవమయ మంతరాత్మన్ పురుషః హిరణ్మయః యథాజ్యోతి రధూమమేవం, జ్యాయానాకాశాత్ - జ్యాయానస్యై పృథివ్యై - జ్యాయాన్ సర్వేభ్యః భూతేభ్యః - సప్రాణస్యాత్మా - ఏషమ ఆత్మా - ఏతమితి ఆత్మానం ప్రేత్యాభి సంభవిష్యామి"

వాజసనేయారణ్యకమునందు నిదే మరల నామ్నాతమైనది:-

"మనోమయోఽ యంపురుషః భాః సత్యః తస్మిన్నంతర్హృదయే, యథావ్రీహిర్వా, యవోవా, సఏషసర్వస్యేశానః - సర్వస్యాధిపతిః - సర్వమిదంప్రశాస్తి - యదిదంకించ"

ఆయీ సత్యపురుషు డణోరణీయుడు - మహతోమహీయుడు నని రెండు తెఱగులఁ జెప్పఁబడును. కుడికంటికి జెందిన బింబహృదయమందలి కృష్ణమూర్తి అణీయసుడు. ఆదిత్యమండల హృదయమందలి కృష్ణమూర్తి పురుషుడు మహీయసుడు. దక్షిణాక్షి పురుషునట్లు ఆదిత్యబింబమందలి వాడును చతుస్తరుడేనట! అటను చాక్షుషునకు వలె సామ్యముగ, శుక్ల కృష్ణాది వర్ణములున్నట్లు ఛాందోగ్యశ్రుతి విన్పించుచున్నది :-

"యదేతదాదిత్యస్య శుక్లంభాః సైవఋక్ - అథయన్నీలంపరం కృష్ణం తత్సామ - తదేతదేతస్యామృచ్యధ్యూఢం సామ - అథయ ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషః దృశ్యతే తస్యోదితినామ - సఏష సర్వేభ్యః పాప్మభ్యః ఉదితః - తస్యఋక్ చ సామచ గోష్ణౌ తస్మాదుద్గీథః - అథయదేతదక్ష్ణః శుక్లం భాః సైవఋక్ - అథయన్నీలం పరంకృష్ణం తత్సామ - అథతదేతదస్యామృచ్యధ్యూఢం సామ - అథయ ఏషోఽన్తరక్షిణిదృశ్యతే - తస్యైతస్య తదేవ రూపం - యదముష్యరూపం - యావదముష్యగోష్ణౌ తౌగోష్ణౌ యన్నామ తన్నామేతి."

ఇట్లే ఛాందోగ్యశ్రుతిలోని మధువిద్యయందు నీయాదిత్యునకు రోహిత - శుక్లములు పరంకృష్ణమునని మూడు తెఱగుల రూపము వినుచున్నాము:- చూడుడు ప్రథమాధ్యాయము 5 వ ఖండ.

ప్రతపించుచు మనకగపడు సూర్యబింబము పూర్ణముగా, కృష్ణమూర్తియగు నంగిరాప్రాణమని యెంచబడుచున్నది - ఆ సత్యమీ హిరణ్మయపురుషునిచేనగు ప్రత్యావరణమువలన స్వరూపమున నపహితమై హిరణ్మయమట్లె ప్రతిభాసించుచున్నది. చుట్టును వ్యాప్త మయియుండు నీ హిరణ్మయమండల మగ్నీషోమీయమని యెరుఁగనగును. సూర్యమండలము నుండి పైకి వెడలిన కృష్ణవర్ణముగల యంగిరాప్రాణములు చుట్టు నభివ్యాప్తి నొందియుండు కృష్ణవర్ణములగు సోమప్రాణములతో గూడి జ్యోతీరూపముం దోఁపఁ జేయుచున్నది. కనుక నీసూర్యజ్యోతిని సోమజ్యోతియని నెంతురు. ఉభయ సంయోగ

సిద్ధాంతము కలదుగదా! సూర్యుడు తనంతదాను జ్యోతిష్మంతుడుగాడు. "ఆకృష్ణేన రజసావర్తమానః" అని వినికిడివలన కృష్ణమూర్తిగనే దోచును.

"సుప్రసిద్ధ పదార్థాయే, స్వతంత్రాః లోకవిశ్రుతాః
శాస్త్రార్థస్తేషు కర్తవ్యః - నశబ్దేషు తదుక్తిషు"

అను నభియుక్త వచనముంబట్టి కృష్ణశబ్దమునకు, కర్షణాద్య పూర్వార్థకల్పనలొనరించుట కంటె లోక - వేదప్రసిద్ధమగు వర్ణ పరముగనే యుపమననముసేయుట యుక్తము. ఇక జంద్రుడు నట్లే తనంతదాను కాంతిగలవాడు కాదు. 'బ్రహ్మకృష్ణశ్చనోఽవతు" అను యజుర్మంత్రవ్యాఖ్యగా, "చంద్రమావై బ్రహ్మకృష్ణః" అని వాజిశ్రుతియందు చంద్రుడు కృష్ణుడనియే కలదు. ఇట్లు భయము కృష్ణములైనను సోమప్రాణము దాహ్యము - అంగిరాప్రాణము దాహకము గనుక నారెంటియోగమునను జ్యోతి యుపపన్నమగును. ఆదిత్యోవా అత్తా - తస్యచంద్ర మాఏవాహితయః" అనుటచే ఆదిత్యప్రాణమందు సోమప్రాణాహుతి వలన జ్యోతి కల్గునన్నది సిద్ధాంతముగదా! కనుకనే జ్యోతి యుపపత్తివలయుచో నవిశేషముగ నగ్నిషోములుభయులును హేతువులగుదురు. ఎట్లన్న నొకచో "జ్యోతిర్వైహిరణ్యం' 'అగ్నేరేతసంవైహిరణ్యం" అని జ్యోతికగ్ని హేతుత్వము జెప్పినశ్రుతి మరొకచో, చంద్రునకు నిట్లు హేతుత్వమును విన్పించుచున్నది:-

"సోమస్యసా అభిషూయమాణస్య ప్రయాతనూరుదక్రామత్
తత్ సువర్ణం హిరణ్యమభవత్ (త్రే । బ్రా)

"యత్తేసోమ దివిజ్యోతిర్యత్ పృధివ్యాం యదుదరావంతరిక్షే" (శత)
"త్వంజ్యోతిషా వితమోవవర్ధ" (ఋగ్వే)

ఇందువలన హిరణ్మయమండలమగు సూర్యునకు వైకారికత్వమే కనుక పరాశ్రితధర్మమేగాని స్వరూప ధర్మము లేదు. అందు వలననే స్వరూపతః కృష్ణుడగు పరిమండలమూర్తి సూర్యునకు హిరణ్మయపాత్రవిధానము సిద్ధమగును.

మఱి యీ హిరణ్మయమండలమునకు బయట నంతటను పారమేష్ఠ్య వాయుసముద్రము నీలాకాశరూపమున మనకగపడుచున్నది. దానికి బయట విశుద్ధ శ్వేతవర్ణముగల వేద వాఙ్మయ ప్రాణమంతట నావరించుచున్నది. దానితో శుక్లనీల హిరణ్యములగు మూడావరణములతో సమావృతుడైన కృష్ణమూర్తి యీసూర్యు డనుధ్యానింపదగినవాడు. "ఆకృష్ణేన రజసావర్తమానో నివేశయన్నమృతం మర్త్యంచ" అని శ్రుతి దేవుడగు సవిత, హిరణ్మయరథారూఢ కృష్ణమూర్తియని యుపదేశించుచున్నది. అట్లే ఆధ్యాత్మముగ నణీయసుడగు చాక్షుష పురుషుడు, అధిదైవతముగ మహీయసుడగు సవితృ పురుషుడు, నని సత్యాత్మపురుషునకు రూపద్వయము సమాన భావమున, సిద్ధించునని నిష్కర్ష. ఇందు సవిత, విశ్వాధిష్ఠాత - మహతో మహీయాన్పరమాత్మ. చాక్షుషపురుషుడు, శరీరాధిష్ఠాత అణోరణీయాన్ జీవాత్మ. ఈ రెండునొకే రూపము 'సత్య' మని యుపాసింప వలయును. కాగా, నిక నీ శ్రీకృష్ణభగవానుడు మనకు జీవాత్మయు బరమాత్మయునగు, జీవాత్మయగు నీయన పరమాత్మయగు కృష్ణునభేదమున గుర్తింపజేయనై గీతయందు వాకొనుచున్నాడు:-

"అవజానంతి మాంమూఢాః మానుషీం తనుమాశ్రితమ్
పరంభావమజానంతో మమభూత మహేశ్వరం"

"మానుషశరీర ప్రవేశమున బరమాత్మకే జీవాత్మత యుపపన్నమగుచున్నది కనుక నౌపాధికమగు ఘటాకాశమువంటి యీ భేదము వస్తుభేదము కాద"ని దీనివలన జెప్పినట్లైనది. ఇట్లే శాండిల్య విద్యాసిద్ధార్థముంగూడ భగవానుడీ క్రింది శ్లోకముచే వక్కాణించెను:-

"ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జునతిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా"

"హృద్దేశే అనుట చాక్షుష పురుషాపేక్షంబట్టియు, శరీరాపేక్షం బట్టియును. బృహదారణ్యకమందు చాక్షుషపురుషునకు శరీర హృదయమందు సంస్తావము చెప్పబడినది కదా!" అని యెంచవలయును.

అయితే "శుక్ల - కృష్ణ - అతికృష్ణములచే త్రివృత్కృతమగు, చర్మచక్షువునందు సర్వాంతరమైయుండు, మనస్సను చిన్మయప్రజ్ఞా ప్రాణముండును. అదే యీచాక్షుషపురుష బింబమందు గర్భస్థమై కృష్ణమూర్తిగ సాక్షాత్కరించుచున్నది. ఇది ఇంద్రుడు ఇది సత్యము, ఇది నాయాత్మ" అని భావించుచో, అవధరింపుడు:-

ఈప్రజ్ఞాత్మ పార్థివ ప్రాణము. ఇది సాక్షాద్దివ్యము కాదు.

"అథోఖల్వింద్రః సత్యాదేవనేయాయ, ఇంద్ర ఉవాచ, ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా - తం మామాయురమృత మిత్యుపాస్వ - ప్రాణోవా ఆయుః - ప్రాణోఽమృతం - యోవైప్రాణః సాప్రజ్ఞా - యావాప్రజ్ఞా సప్రాణః సహహ్యేతావస్మిఞ్ శరీరేవసతః సహోత్క్రామతః"

అను కౌషీతకీశ్రుతింబట్టి ప్రజ్ఞాప్రాణము కూడ ఐంద్రము, సత్యము - ఆత్మయగుగాక, అయినను, ప్రజ్ఞాత్మ పృధివీగర్భ ప్రవిష్టము, అది పరంపరగా నధ్యాత్మము నొందుచున్నది. సాక్షాత్తుగ నీ సూర్యునుండి యిచటికి వచ్చునది కాదు. కనుక నిదివేరైనది. ఎట్లన చాక్షుషపురుషుడు ప్రజ్ఞానాత్మ విజ్ఞానాత్మయని రెండు తెఱగులు. ఈయిరువురకును భేదమున్నది.

"యత్రైతదాకాశమను విషణ్ణంచక్షుః సచాక్షుషః పురుషః" (ఛాం)

అని యామ్నాతుడైన చాక్షుష పురుషుడు చక్షుర్ద్వయ సాధారణుడగు ప్రజ్ఞానాత్మ. ఇతడే భ్రూనాసాభ్యంతరస్థుడై, వ్రేలితో కంటి మొదట నుత్క్షేపింపగా, జ్యోతిర్మయమండలాత్ముడై క్షణమాత్రము విద్యుత్తువలె నంతరమందగపడును.

"అథయోఽయం దక్షిణేఽక్షన్ పురుషస్తమింద్ర ఇత్యాచక్షతే" (బృహ) అని యామ్నాతుడైన చాక్షుషుడు బహిరాకాశమందు బ్రత్యక్షముగ నగపడు విజ్ఞానాత్మ. ఈ రెండువిధముల యాత్మయు సత్యేంద్రుడేకాని, ఇందు, బాహ్యాంతరిక్షమందు సంచరించు చాక్షుషుడు సూర్యమండల - హిరణ్మయ ప్రభామండల - సముద్ర మండల - వేదమండలములచే రూపొంది పరమాత్మ సమానకృతిగలవాడు, మనకాత్మయగును, ఇతడు పరమాత్మయే జీవాత్మయైనాడు. ఈ యాత్మనుపాసించి ప్రతిపత్తి గుదుర్చుకొన్నవాడు, ప్రహీణశరీరానురాగుడు, విగతజ్వరుడు నగును.

"ఆత్మానంచే ద్విజానీయాదయమస్మీతి పూరుషః
కిమిచ్ఛన్ కస్య కామాయ శరీరమను సంజ్వరేత్? "

ఇట్లధ్యాత్మముగ చాక్షుషపురుషుడగు నీయాదిత్యపురుషుని, రాధాకృష్ణరూపమున, భావింపవలయును. తన్మధ్యకృష్ణము సత్యశ్రీకృష్ణుడు. ఈహిరణ్మయపటలి రాధ. హిరణ్మయ ప్రభారూపయగు రాధతో సమాలింగితుడైయుండ కృష్ణుని, (1) రాధాంతర్హితుడు (2) అంతర్హితరాధుడునని ద్వివిధముగా జూతురు. ఇట్లు సూర్యునందలి రాధాసద్వితీయుడగు, సత్య కృష్ణుని బ్రత్యక్షముగ జూచి యుపాసింపజాలని వారాత్మయగు నారాధాకృష్ణుని నిదానానుసారము మానుషకృష్ణునందు రాధాసద్వితీయునిగ ప్రతిమాదులచే నుపాసింతురని యెంచనగును. ఇయ్యుపాసనయందలి శ్రేష్ఠప్రకారము మరొకచో వ్యాఖ్యాతము.

<u>ఇది బ్రహ్మసత్యమందు చాక్షుషకృష్ణ నిరుక్తి.</u>

బ్రహ్మసత్యమందు 4. వైహాయసకృష్ణుడు.

ఈ యంతరిక్ష విహారియగు కృష్ణచంద్రుని క్రమావతార సత్యమే యీ కృష్ణభగవానుడని యుపాసింపదగును. ఎట్లన :- "బ్రహ్మకృష్ణశ్చనోఽవతు" "చంద్రమావై బ్రహ్మకృష్ణః" అను శ్రుతివచనములవలన చంద్రుడు కృష్ణుడు. మహీధరుల కృష్ణుడని వ్యాఖ్యానించుట యవైజ్ఞానికము. సూర్య ప్రతిదిక్కునందు చంద్రస్వరూపమున గృష్ణత తోచుచున్నది గదా! "అత్రాహగోరమన్వత" (ఋగ్వే) అను శ్రుతిచే చంద్రుని ప్రకాశము సూర్యాధీనమని తెలియుచున్నదికూడను.

ఆయి వైహాయస కృష్ణచంద్రునందవతరించు సత్యకృష్ణత క్రమావతారమున మానుషకృష్ణునందు సన్నిధినొందుచున్నది. కనుకనే మానుషకృష్ణుడు కాలానుసారముగ ఆపస్సముద్రమందు ద్వారకలో నివసించుచుండెను, తద్దేవకృతాత్మ యగు మానుషుడు తద్దేవప్రకృతికుడగునని సిద్ధాంతము కదా! ఈవైహాయస కృష్ణచంద్రునకే, "చంద్రమా అప్స్వంతరా సుపర్ణోధావతే దివి" అను ఋక్కుంబట్టి యంతరిక్షాపస్సుల యందు విహరణస్వభావము తెలియబడుచున్నది. ఆయనయే యీమానుష కృష్ణుడుగ

నుపాసింపబడుచున్నాడు. ఉపాసకులు మనుష్యులు, లోకాంతర సత్యముకంటె సాలోక్యమువలన మానుషసత్యము మిగుల దగ్గరదౌనుగదా!

రాధ

కృష్ణప్రాణ, రాసేశ్వరియని వైహాయస కృష్ణునందు రాధ రెండు విధములు. కృష్ణ వక్షస్థలమందే కాని మరొకచో మొదటిరాధ యుండదు.

"కృష్ణప్రాణాహిదేవీసా కృష్ణప్రాణాధిక ప్రియా
కృష్ణస్య సంగినీశశ్వత్ కృష్ణవక్షస్థలస్థితా" దే॥ భా॥

అని కలదుగదా! ఇట చంద్రుని యర్ధాంగ సంపరిష్వక్త గౌరవర్ణ చంద్రికయే రాధయని యెరుంగనగును. ఈమె వృషభానుసుత, వృషాయింద్రుడు సూర్యాత్మ. "యధాగ్నిగర్భా పృధివీ తధాద్యౌరింద్రేణ గర్భిణీ" అని శ్రుతి. వినబడుచున్నదికదా! అతని భానువులు = రశ్మిలీరాధికను = చంద్రచంద్రికను ప్రసవించినవి, కనుక నామె వృషభానుసుత. ఆయీ యాశ్రిత భక్తి సూర్యాంశువుల వలన రాధితమైనది కాగా రాధయని పేరు.

"అత్రాహగోరమన్వత నామత్వష్టు రపీచ్యమ్ ఇత్థాచంద్రమసోగృహే"

అను ఋఙ్మంత్రమువలన చంద్రాంశువులు సూర్యునుండి కల్గినవే యని ఇంతకుమున్నె యనుకొంటిమి గదా! అట్లు పూర్ణిమ యందు అంతర్హితకృష్ణ రాధిక భాసించును. అమావాస్యయందంతర్హిత రాధుడగు కృష్ణుడగపడును.

ఇక రాసేశ్వరీరాధం జూతము. ఆమె గోలోకవాసిని, రాసావాస నివాసిని, యని స్మరింపబడుచున్నది.

"రాసేశ్వరీసురసికా రసావాసనివాసినీ"
గోలోకవాసినీ దేవీ గోపీవేష విధాయికా (దే॥ భా॥)

రాధ్నోతి సకలాన్ కామాన్ తస్మాద్రాధేతి కీర్తితా (దే॥ భా॥)

అనుటచే సర్వకామ సాధకయగు నీమె రాధ నాబడుచున్నది. ఈమె విశాఖానక్షత్రరూపయని యెంచనగును. అది యైంద్రాగ్న దేవతాక కనుక లోకద్వయాత్మక, సర్వార్ధసాధక యననొప్పును. కృష్ణప్రాణయగు నామెను వీడకయే కృష్ణభగవానుడు రాసమండలమందు రాసేశ్వరింగూడును కనుక నీ యుభయము రాసమండలమందొకటే యగును. ఈవచనమును స్మరింపుడు:-

"కృష్ణప్రాణాధిదేవీసా, తదధీనోవిభుర్యతః
రాసేశ్వరీ తస్యనిత్యం తయాహీనోన తిష్ఠతి" (దే। భా॥)

రా స ము

ఇక రాసమననేమో చూతము. 'నక్షత్రాణ్యాపః' నక్షత్రము లాపస్సులు. ఉడుశబ్దమున వానింబిలుతురు. ఏమి? అవి దివియందున్నవయ్యును సూర్యమండలజ్యోతిచే నాకృష్టములై తైజసములుగ సంపన్నములై రోదసియందు - చంద్రునందు - పృథివియందు నుపపన్నములగుచున్నవి. ఆయీ నక్షత్ర మండలమును చంద్రుడు నాల్గువిధములుగ బరిక్రమించుచు ననుభవించును, భోగించును. (1) అరువదిగడియలు మితిగల ప్రత్యాహ్నికగతిచే, నొకభోగము (2) పృధివీప్రదక్షిణమునకు జెందిన యిరువదేడు జిల్లరహస్సులచే నొక భోగము (3) సూర్య ప్రదక్షిణమునకు జెందిన 30-54 అహస్సులచే నొక భోగము (4) అయన పరిభ్రమణమునకు జెందిన పంచవింశతి సహస్రాధిక వర్షములచే నొకభోగము. కాగా, నిందువలన నాల్గువిధములగు మాసము సంపన్నమగును. మసి = పరిణామే ధాతువు నుండి మాసశబ్దముత్పన్నమై చంద్రుంజెప్పును. ఆయీ చంద్రునకు భూమండల భోగోపలక్షితమగు కాలము మాసము. అది (1) దైనికము (2) పార్థివము (3) సౌరము (4) ఆయనికము నని నాల్గువిధములు. ఆయీ నాల్గువిధముల మాసమునే యిట రాసమందుము.

రసప్రవర్షణ మండల పరిభ్రమణముగదా రాసము? ఇట రస మానందము. దధి - మధు - ఘృతామృతాద్యన్న భావమును. చంద్రపరిభ్రమణము వలననే యంతటను దివ్య రసోప రసోపలబ్ధి కనుక, యీ సర్వజగద్భావముల యుత్పత్తికిని, శాంతి, సమృద్ధ్యానందోప

పత్తికిని, ఈ చంద్రతారకమయి గోపీమండల సంయోగముతోడి శ్రీకృష్ణచంద్ర పరిభ్రమణమే మూలము కనుక దానికి రాసమని పేరు. ఇక నిందు :-

ఆయనిక రాసము :- ఈచాంద్రమాసము, దర్శపూర్ణ మాసికము కనుక పూర్వపక్షా పరపక్షములని రెండుగానగును. పూర్వము దేవయుగమందు, అయనము భరణ్యంత మందుండుట వలన నదే అపరపక్షాంతమగు దర్శ. పిదప, విశాఖార్ధాంతమగు నయన ప్రవేశము పూర్వపక్షము.

"పూర్ణాపశ్చాదుత పూర్ణాపురస్తాద్
ఉన్మధ్యతః పౌర్ణమాసీ జిగాయ" (త్రై। బ్రా। (3-1))

అను మంత్రశ్రుతిచే రాధయనబరగు విశాఖకు బౌర్ణమాసియని పేరు వినుచుంటిమిగదా! ఇక భరణ్యంతా పరపక్షము కృష్ణ పక్షము. భరణి కమావాస్యయనుపే రదే శ్రుతియందు కలదు గదా! భరణియందు పక్షావసానము, మండలావసానము నగుచున్నది కనుక నాభరణికి యమదైవత్యము చెప్పబడుచున్నది.

"అదాద్ యమోఽవసానం పృధివ్యాః" "యమోదదాతవసానమస్మై"
"యమోహవా అస్యామవసానమీష్టే" (శత)

అనుటచే యముడవసానదేవతయని తెలియచున్నదిగదా! ఇపుడుత్తరాభాద్రయందలి వసంత సంపాతము. అదే తిధికాలమయినట్లు కృత్తికాద్యయన కాలమపుడు విశాఖాపూర్ణిమా కాలము. అందైంద్రాగ్ని దేవతయగు రాధకు బూర్ణతకనుక, వేదవిజ్ఞానఘనము పూర్ణమునగునది పృధివియందు ప్రచురించుచుండెనని తోచుచున్నది. ఈ మహామండల పరిభ్రమము పరమరాసమని యెరుంగనగును.

సంవత్సర రాసము :- సౌరసాంవత్సరికమాసమే మరొక రాసము. కృత్తికనుండి విశాఖార్ధాంతము శుక్లపక్షము. ఇందు పృధ్వీచంద్రులు సూర్యసమధరాతలరూప విషువద్వృత్తమునకు, దక్షిణతః, క్రింద సంచరింతురు. అపుడుత్తరోత్తరమీ భూమియందు సౌరతేజః సయోగాభివృద్ధియుండు గనుక, నా విశాఖాపూర్ణమాసిని, శుక్లపక్షమందురు. పిదప విశాఖార్ధము నుండి విషువత్తు నానుకొని పృధ్వీచంద్రులుత్తరమున నూర్ధ్వముగ సంచరింతురు.

అపుడు క్రమముగా బృధివియందు సౌరతేజోబలము తగ్గుదలవట్టుట ననుభవించు చున్నాము. కనుక నది కృష్ణపక్షము. భరణి యమదైవత్యయగు నమావాస్య; ఇట్లే చంద్రుడు సూర్యంబ్రదక్షిణించుట, మరొక మాసకాలమిది సంవత్సరాత్మ. ఈమండల పరిభ్రమణమొక రాసము. ఇది రెండవ ప్రతిపత్తి.

మాసరాసము :- మఱియు, ఆప్యములగు నీ యితర నక్షత్రములును, సూర్యగో (కిరణ) రసపాన కర్తృతవలనను, గోసవయజ్ఞమునకు జెందిన పారమేష్ఠ్య గోపాలకత్వము వలననను గోపికలగును. విశాఖయగు రాధ, సూర్యకిరణోత్పన్న - ప్రకాశిత, యగును. రాధలోనికివచ్చిన గోవు (కిరణము) వృషభానుని (ఇంద్రసూర్యుని) రేతస్సు. విశాఖా సమసూత్రయగు కృత్తిక యోనిగా (మూలముగా) నందు ప్రతపించు సూర్యుడు వృషభానుడుగదా! కృత్తిక వృషరాశిభుక్తము కనుక, కృత్తిక యందలి సూర్యుడు వృషభానుడు. ఇందువలన కృత్తికా గర్భమందు, వృషభానురేతస్సుచే, రాధ, వైశాఖపూర్ణిమనాడు జనించునని తేలుచున్నది. రాధతల్లి కీర్తియను పేరుగలదనుట పరోక్షమని యెంచవలయును.

ఇట్లు రాధసంశ్లిష్యమాణ కృష్ణచంద్రుడు, వైశాఖ పూర్ణిమయందగపడును. ఆధిదైవికముగ రాధ యవతారకాలమదేయని యెంచవలయును, కాని భాద్రపద శుక్లాష్టమ్యను రాధయందు రాధాజన్మయని చెప్పబడినది. ఈక్రింది పురాణ వచనముంబట్టి యది మనుష్య శరీరయగు నాధిభౌతికరాధకు జెందినదనుకోవలయును.

"కేనచిత్కారణేనైవ - రాధాబృందావనేవనే
వృషభానుసుతా జాతా, గోలోకస్థాయినీసదా" (దే॥ భా॥)

ఆధిదైవకాధి భౌతికములకు నెట్లో సాదృశ్యము గుదుర్చుకో వలయుగదా! కావున, కృత్తికనుండి తొమ్మిదేసి నక్షత్రముల లెక్కలో నక్షత్రమండలమందు ఫల్గునియందపుడు సూర్యుడుండుటవలన, స్వల్పదృష్టిచే రాధయందు సూర్యాంశు యోగ ముండునని సంతోషింపదగును.

ఇక, విశాఖయందు సూర్యుడు ప్రతపించునపుడు, కృష్ణ చంద్రుడు కృత్తికయందుండగా, రాధామయ సూర్యరశ్మి యా కృష్ణచంద్రునందు పూర్ణముగా నుండునుగనుక, ఇతర పూర్ణిమ లన్నిటికంటె నీకార్తికపూర్ణిమయందు, రాధ, రసప్రచురమగు సుమధురరూపముందాల్చును కనుకనే యది రాధామహోత్సవ కాలముగా స్మరింపబడుచున్నది.

"కార్తిక్యాం పూర్ణిమాయాంతు రాధాయాః సమహోత్సవః
కృష్ణ, సంపూజ్యతాం రాధాం ఉవాస రాసమండలే" (దే। భా॥)

అయితే, ఆనాడామె జన్మయనుటను, రాసేశ్వరియగు నామెకు రాసమండలమందు కృష్ణసంగమ జన్మాభిప్రాయముగా నెంచనగును.

"యః కార్తిక్యాం పౌర్ణమాస్యాం రాధాజన్మోత్సవం బుధః
కురుతే తస్య సాన్నిధ్యం - దద్యాద్రాసేశ్వరీపరా"
"ప్రధమంపూజితా రాధా గోలోకే రసమండలే
పౌర్ణమాస్యాం కార్తికస్య కృష్ణేన పరమాత్మనా" (దేవీ। భా॥)

ఈ పురాణవచనములందుకు దగినట్లే యున్నవికదా!

కృత్తికనుండి తొమ్మిదిచొప్పున లెక్కింపబడు నక్షత్ర మండల మధ్యమ విభాగమందు రాధకు నలువంకలనుండు నాలుగేసి తారక లామెయొక్క యెనమండ్రు చెలులుగా గల్పింతురు. ఆ నవతారకాప్రదేశమందు, కృత్తికాచంద్ర జ్యోత్స్నానుగతి చక్కగా బ్రతిపన్నమగునుగదా! కాగా, పరిచారకలగు నితరాష్టాదశ గోపికలతో, చాంద్రమాసాను సారముగ, కృష్ణచంద్రుడు ప్రత్యహమును పరిచంక్రమణ మాచరించుట గనుపించుచున్నది. ఇది యాతని రాసవిహారమని యెంచనగును. ఇందు కృష్ణచంద్రుడు ప్రతిదినము నితరగోపికం గూడుచుండును, రాసేశ్వరిని రాసమండలాను ప్రవిష్టను రాధను క్రమముగా విడుచుండునైనను కృష్ణప్రాణయగు రాధ నాయన విడువడు. విడిచినచో నాయనకు రూపమే యుండదుగదా!

ఇట్లు సర్వదా, యెనమండ్రు గోపికలతోడి రాధతో, విహరించు కృష్ణచంద్రుడు, అనుదిన

మాకాశమండలముం బరిక్రమించుచుండును. ఒకప్పుడు మీదికెక్కుచుండు నొకపుడు క్రిందికి దిగుచుండును. ఒకపుడు లఘుమండలుడు నొకపుడు మహామండలుడు నగుచుండును. ఒకపుడు దక్షిణమున నొకపుడుత్తరమునను బరిక్రమించు చుండును. ఇది యాధిదైవిక రాసక్రీడ. దాని ననుకరించియే, మనుజశరీర శ్రీకృష్ణుడు రాధతో రాసవిహార మాచరించెను. అది వైజ్ఞానికమగు దివ్యరాసాభినయ రూపమనియు, జ్యోతిషవిజ్ఞానాను శిక్షణమాత్రమనియు జూడనగును.

ప్రకృతిసిద్ధమగు, దివ్యాకృష్ణచంద్రుని యీ రాసవిహారముచే, నిట నశేషమనుష్యాది ప్రాణుల మనోభావములు ప్రతిక్షణము భిన్నరసముతో పరివర్తన మొందుచుండును. ఉచ్చ నీచ భావములు, సుఖదుఃఖాది వృత్తులు, సంకల్ప వికల్పాత్మ భిన్న రస మనోభావములు అనేక రసములు కలవిగా భేదించును. ఆయీ నానారూపములతో పరివర్తనమొందు మనోవికారములకు మనః ప్రభవచంద్రకృత రాసక్రీడయే హేతువని యెఱుకపడుచున్నది. అనంత కాలమునుండి యీ రాసక్రీడ వైజ్ఞానిక రూపమున విజ్ఞాతమగుచు, అశేషప్రాణి జీవనరస పరివర్తన విజ్ఞానమున కుపకరింపజాలియున్నదని సిద్ధాంతము. ఇట్లు సోమవంశీయుడగు శ్రీకృష్ణచంద్రుని, సోమమయ దివ్యకృష్ణ చంద్రావతారత్వము యనేకానుచరితములచే చక్కని సాదృశ్యము ననుభావింప జేయుచున్నదని యవధరింపవలయును.

ఇది బ్రహ్మసత్యమందు వైహాయసకృష్ణ నిరుక్తి.

బ్రహ్మసత్యమందు 5. విశ్వంభర కృష్ణుడు.

(అక్షరపురుషుడగు నగ్ని)

"యదిదం దివః యదదః పృధివ్యాః
సంజజ్ఞా నేరోదసీ సంబభూవతుః
ఉషా౯ కృష్ణమవతు కృష్ణమూషా
ఇహోభయోః యజ్ఞియమాగ మిష్ఠాః (తై । బ్రా। 1-2-1)

భావము :- (విద్యారణ్యానుసారి) "దివస్సంబంధియగు నీ యూషరరూపము పృధివియందు, పృధ్వీసంబంధియగు నా కృష్ణరూపము చంద్రునందు స్థాపింపబడినవి. సమ్యగవగమ్య మానమగు నారూపద్వయమే ద్యావాపృధువులుగ పరస్పర సంగతము లయినవి. ఇందు కృష్ణ రూపమూషలను రక్షించు గాక! ఆయూషలును కృష్ణమును రక్షించుగాక! ఆరెంటికి జెందిన యజ్ఞయోగ్యమగు నంశమిట కరుదెంచుగాక!"

ఇందుషస్వరూప దివ్యరాధ పృథ్వియందుండు కృష్ణునందాసక్తమగుచున్నది.

ఇంతటితో త్రిసత్యమగు దివ్యకృష్ణరహస్యమందు

బ్రహ్మసత్యము ముగిసినది.

త్రిసత్యమగు దివ్యకృష్ణరహస్యమందు

ప్రజాపతి సత్యము.

సామాన్యముగ బ్రజాపతి యననేమో ముందుగా జూతము :-

"బ్రహ్మైవేదం, సర్వం ఖల్విదంబ్రహ్మ".

ఈసర్వమునకు నెందుండి జన్మ? అవస్థితియెందు? లయమెందు? అది బ్రహ్మ. పరాత్పర - ప్రజాపతిభేదమున నా బ్రహ్మ రెండు విధములుగ వివర్త మొందును. ఇందు పరాత్పరమసీమము, ససీముడు ప్రజాపతి.

"ప్రజాపతిశ్చరతిగర్భే అంతరజాయమానో బహుధా విజాయతే
తస్యయోనిం పరిపశ్యన్తి ధీరాః - తస్మిన్ హతస్థుః భువనాని విశ్వా"

భావము :- అసీమపరాత్పర గర్భమందంతరమున, ప్రజాపతి చరించుచున్నాడు. స్వశరీరావచ్ఛేదముననో, మహిమావచ్ఛేదముననో, అంతరమందు విభవమొందుచున్నాడు. అంతకంటె నతనికి బయట నేమియులేదు. పుట్టనివాడైన నతడనేకభావములతో జనించుచున్నాడు. తనయందు నానాప్రజలం గల్గించును. "స ఆత్మన్యేవ ప్రజాపతి మధత్త" "అతడు తన యందే ప్రజాపతిని ధరించెను" అప్రజాపతి యోనిని = ఉత్పత్తిస్థానమును (పరాత్పరుని) ధీరులరయుదురు. అనగా:- ప్రజాపతి శరీరమునకు బయటను లోపలనున్న సర్వత్ర వ్యాపృతుని భావింతురని భావము.

ఆయీ ప్రజాపతియోని (మూలకారణము) అగు పరాత్పరునందు భిన్న భిన్నానంత ప్రజాపతులచే నధిష్టింపబడిన సర్వభువనములు నుండును. లేదా, ససీముడగు నా ప్రజాపతి యుదరమం దెల్లభువనములు నుండును. అనగా, స్వయంభూ పరమేష్ఠ్యాది భువనములు ప్రజాపతి యందుండును. ఈ ప్రజాపతి అణోరణీయసుడు, మహతోమహీయసుడు, మహతో మహీయసు డీశ్వరుడు. అణోరణీయసుడితరుడు (జీవుడు) కనుకనే "ప్రజాపతిరే వేదంసర్వం యద్భూతం యచ్చభావ్యం" అని శ్రుతి వక్కాణించుచున్నది. ఒక్కొక్క వ్యక్తి యొక్కొక ప్రజాపతి. ఆయీ పురుష ప్రజాపతి యీశ్వరుడు - జీవుడునని యిరుతెఱగులు.

ఇందు, పంచ పంచజనములతో, పంచపురంజనములతో, పంచాధి యజ్ఞములతో, పరాత్పరునితో మొత్తము పదునారిటితో రూపొందినవాడీశ్వరుడు. పరాత్పరుడు - అవ్యయుడు అక్షరుడు - క్షరుడునని నాల్గుసంస్థలు గలవాడు జీవ ప్రజాపతి. ఆయీ యుభయులను వేర్వేర దెలిసికొందము.

స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృధివి యనబడు వైకారికములు, పంచాధియజ్ఞాత్మలు, ప్రతిమా ప్రజాపతులు. ఇవి వేయిశాఖల యశ్వత్థమందొక బల్శకు పంచపుండీరములు = ఉపశాఖలు.

అనంత మాయాబలగర్భితమగు నొకబలము మహామాయ. దాని గర్భమందుండి పుట్టిన అనంత మాయాబలములు యోగమాయ. పై జెప్పబడిన పంచపుండీరములైదు యోగ మాయచే రచితములు. ఈయైదు యోగమాయలును నొక మహామాయచే నంతర్యామ రూపమున గ్రహింప బడినది. యోగ మాయావచ్ఛిన్నాత్మ సారములీ పుండీరములు. వీని యొక్కొక యాత్మయు త్రిపురుష పురుషుడు (అవ్యయాక్షర క్షర యుక్తము).

ప్రజాపతియగు నీశ్వరుడు ఏతావన్మహామాయా బలావచ్ఛిన్నాత్మ సారముగలవాడు. (ఏతావానస్య మహిమా). ఈ పుండీరములా యేకేశ్వరుని శరీరములు కనుక నతని కతిరిక్తములుగ నుండవు. భిన్నావ్యయ సంస్థలుగల యివి పరస్పర భేదములు కలవయ్యును. వీనియందేకముగ నొక యవ్యయు డుండును. అతడీశ్వరుడు. అతడు స్వయంభ్వాదులన్నిటి యందనుస్యూతుడై యుండువాడు కనుక నాయొక గూఢాత్మ, పరమ ప్రజాపతియని గననగును.

తెలియదగినదింకొకటి :- ఈ పుండీరములందు మూడగ్నులు, రెండు సోమములని కొంచెము వైచిత్ర్యమున్నది. ప్రాణము - వాక్కు - అన్నాదము నని మూడు నగ్నులు. ఆపస్సు - అన్నమునని రెండు సోమములు. ఇందగ్ని భోక్త (అత్తా) సోమము భోగ్యము (అద్యము). భోగ్యమును భోక్తయనుభవించును. అప్పుడు భోక్త యేగాని భోగ్యముచెప్పబడదు. (అత్తైనాఖ్యాయతే నాద్యమ్) ఇందుచే, సోమము లగ్ని గృహీతములు కాగా, అగ్నిత్రయముంబట్టి మూడు సంస్థలు నిష్కర్షగ నేర్పడును.

(1) ప్రాణనాధుడు స్వయంభూబ్రహ్మ, మొదటిసంస్థ.

(2) దేవనాధుడు హిరణ్యగర్భుడు విష్ణువు రెండవసంస్థ.

(3) భూతనాధుడు సర్వభూతాంతరాత్మ మహాదేవుడు మూడవసంస్థ.

అందును, వాక్ప్రాణమనోమయి వాగ్దేవి. బ్రహ్మశక్తి స్వయంభూమండల మభివ్యాపించును. ఆపోవాయు సోమములను నాపోమయి క్షీరాబ్ధితనయ రమాదేవి, విష్ణుశక్తి హిరణ్య గర్భ మండలము నభివ్యాపించును. అగ్ని వాయ్వాదిత్యులను నగ్నిమయి దుర్గాదేవి మహాదేవశక్తి రోదసీత్రైలోక్యమండల మభివ్యాపించును.

అందు వాక్కును సరస్వతియందు రది అవ్యయరూప - శుక్రరూపయని రెండు విధములం దవ్యయరూపయగునది బ్రహ్మపత్ని. శుక్రరూపయన్నది బ్రహ్మకన్య. ఆపస్సునకు భృగుమయి; అంగిరోమయి యని రెండు రూపములు. "ఆపోభృగ్వంగిరోరూప" మని కలదుగదా, అందు భృగుమయి = భార్గవి, శ్రీ ఆంగిరసి ప్రకాశమయియగు లక్ష్మి. ఆయీ యుభయి విష్ణుపత్ని. "శ్రీశ్చతే లక్ష్మీశ్చపత్న్యౌ" అని కలదు గదా! ఇట్లే అగ్నికిని ఘోరము - శివమునని రెండు తనువులు. ఇందు ఘోరయన్నది కాళి. శివయన్నది గౌరియని భావింపవలయును.

ఒక జీవశరీరయష్టియందు, శిరోగుహ - ఉరోగుహ - ఉదరగుహ - యని మూడు గుహలుండును. ఈమూటికి వేర్వేరు సంచాలకులుందురు (1) శిరోగుహయందు, ఇంద్రుడు - చిదాత్మ - బ్రహ్మకపాలస్థుడు ప్రధానుడు (2) ఉరోగుహయందు వాయువు - ప్రాణాత్మ - హృదయస్థుడు ప్రధానుడు. (3) ఉదరగుహ యందు అగ్ని - అన్నాదుడన్నాత్మ నాభిస్థుడు ప్రధానుడు, ఈమూవురును పరస్పరాపేక్షగలవారు. ఒకరులేని దింకొక రుండరు. ఒకడు పోయిన ముప్వురూ బోదురు కనుకనే,

"అణోరణీయాన్ మహతోమహీయా, నాత్మాస్యజంతోర్నిహితో గుహాయం"

అని శ్రుతి వినబడుచున్నది.

ఇట్లే:- ఈశ్వర శరీర యష్టిరూపమగు నశ్వత్థబల్శయందు నీమూడు సంస్థలు నుండును (1) వాక్సంస్థ (2) ఆపస్సంస్థ (3) అగ్నిసంస్థ అని; ప్రతి సంస్థకు సంచాలకమగు నాత్మ వేర్వేరుగ నుండును.

(1) వాక్సంస్థకాత్మ స్వయంభూ, బ్రహ్మ - పితామహుడు.

(2) ఆపస్సంస్థకాత్మ హిరణ్యగర్భుడు, విష్ణువు - నారాయణుడు

(3) అగ్ని సంస్థకాత్మ సర్వభూతాంతరాత్మ - మహాదేవుడు, మహేశ్వరుడు

వీరును పరస్పరసాపేక్షు లొకనివిడచి యొకడుండువారు కారు. అయితే, ఉపాసకులు హృదయమందు బ్రహ్మను, నాభియందు విష్ణువును - శిరస్సునందు మహాదేవుని ధ్యానించి యుపాసింతురన్నచో, నారహస్యము మరొకచో ఉపాసనారహస్యప్రకరణమందుప పాదింపబడిన దచ్చటనే చూడవలయును.

<u>ఇది ప్రజాపతి సామాన్య నిరుక్తి.</u>

ప్రజాపతి సత్యమందు
ఈశ్వర కృష్ణ రహస్యము

"యత్సత్యం తద్బ్రహ్మ"

అని యున్నదికనుక నీశ్వరుని 'సత్యమూర్తి' యనదగును. సత్యము తొమ్మిది విధములని యెఱుకపడుచున్నది. కనుక నవవిధా విభక్త సత్యస్వరూపు డీశ్వర సత్యప్రజాపతి. ఆయన, భూతజ్యోతికి విషయముగాడు కనుక కన్నతనింజూడ యోగ్యము కానందున, బ్రత్యక్షుడు కాకున్న వాడగుటచే ననిరుక్త కృష్ణుడు. ఆయీ యీశ్వర కృష్ణుడు రెండు విధములుగ వ్యాఖ్యానింపదగువాడు. (1) ఇతడు ప్రజాపతి విశేషమనుకొని ప్రజాపతి రూపమున (2) నవసత్యస్వరూపుడనుకొని నవసత్యరూపమున, ఇందు మొదట.

ప్రజాపతిశరీర నిరుక్తి

సగుణుడు - సశరీరుడు - సద్రవిణుడు - సోపగ్రహుడు - సత్యుడు, ప్రజాపతి. ఇందు షోడశకళమగు నాత్మ, సత్యము; ప్రతిష్ఠ -జ్యోతి - యజ్ఞము, ఇవి యాత్మగుణములు, ఇవే అంతరంగ వీర్యములు. బీజ - దైవత - భూతములన్నవి శరీరములు. విత్తములు వీర్యములు. బ్రహ్మ - క్షత్ర - విట్ అను బహిరంగ వీర్యములు ద్రవిణములు. ఆత్మబలము బ్రహ్మవీర్యము మనోబలము క్షత్రవీర్యము. అన్నబలము విడ్వీర్యము. బీజాశ్రితం క్షత్రము. భూతాశ్రితము విట్. ఇవే విత్తములు. వేద - లోక - వాక్కులన్నవి మూడు సహస్రము లుపగ్రహములు. మహిమలుపగ్రహము. "యావద్విత్తం తావదాత్మా - స్వేమహిమ్ని ప్రతిష్ఠితః" విత్తము గలంతవర కాత్మ - తన మహిమయందది ప్రతిష్ఠితము. గుణ - శరీర - ద్రవిణోప గ్రహములు పరిగ్రహములు వీనికాలంబనము విశుద్ధాత్మ. సర్వ పరిగ్రహ విశిష్టమగునాత్మ, ప్రజాపతి. ఆయన యీశ్వరుడు, జీవుడునని రెండు విధములు. ఇందు.

ఈశ్వరుడు.

అనగానేమో చూతము :-

"యః సర్వజ్ఞః సర్వవిత్ యస్యజ్ఞానమయం తపః
తస్మాదేత బ్రహ్మానామరూపమన్నం చ జాయతే"

అను శ్రుతింబట్టి తపోమయము సత్యమునగు నాత్మయే, త్రయీ బ్రహ్మలక్షణ ప్రతిష్ఠచే, నామరూపలక్షణ జ్యోతిస్సుచే, అన్న లక్షణ యజ్ఞముచే రూపొంది విశ్వశరీరుడు, వేదమయుడు, లోకమయుడునై యీశ్వరుడని చెప్పబడును. విశ్వశరీరాధిష్ఠాత, విశ్వవ్యాపియగువాడు సత్యుడు. ఆగూఢాత్మయన్ననో, ఈశ్వరుడు సత్యాత్మయగును కనుక ప్రస్తుతము మనమనుకొనుచున్న, పరిగ్రహవిశిష్టుడగు నీయీశ్వరునికంటె వేరైనవాడు. ఇక నీయాత్మయందు ప్రతిష్ఠితమయిన, పంచయజ్ఞక్షర వికార జాతమే యీవిశ్వము. ఆత్మస్థమగు నీ వైకారికరూపము ఆత్మన్వియగు నీ యీశ్వరునికంటె వేరైనది, ఇక నీ రెంటితో నేకముగా భావింపదగిన పరమాత్మయే, విశ్వవిష్టుడగు నీ యీశ్వరుడని యెరుంగవలయును. ఇటుపై నితనినే యిట వ్యాఖ్యా నింతుము.

"సత్యంహి ప్రజాపతిః' అని వినుచున్నాము అనగా సత్యమే ప్రజాపతియని భావము. అతడీశ్వరుడు. ఆత్మలు - ప్రాణములు - పశువులు నను నీ మూడు భావములచే నతని శరీరము మూడు పర్వములుగలది. వైకారికములగు పంచాధి యజ్ఞము లాత్మలు - ప్రాణము లక్షితులు లోకములు - వేదములు - దేవతలు - ప్రాణములు - అనునివి అక్షితులు, ఇందు.

ప్రజాపతిశరీరమగు సప్తలోకములు

భూః - భువః - సువః - మహః - జనః - తపః - సత్యమ్. అని సప్తలోకములు. ప్రజాపతి నామములగుటచే నివి వ్యాహృతులు. వాగ్విభక్తులగు నియ్యవివాక్కులే కనుక

నీయేడును వ్యాహృతులు. ఇవి సత్యము యొక్క రూపములు. ఈశ్రుతి వచనము లవధరింపుడు:-

"వాగ్వైబ్రహ్మ - తస్యైవాచః - సత్యమేవబ్రహ్మ - తావాఏతాసత్యమేవవ్యా హృతయాభవన్తి - భూరితివై ప్రజాపతి రిమామజనయత్ - భువ ఇత్యంతరిక్షం - స్వరితిదివం - ఏతావద్వాఇదం సర్వం యావదిమే లోకాః" (శుక్ల యజుః)

"ప్రజాపతిః వాచః సత్యమపశ్యత్ - భూర్భువస్వరిత్యాహ - ఏతద్వైవాచః సత్యమ్". (కృష్ణయజుః)

"భూర్భువః స్వః ఏతద్వైబ్రహ్మ - ఏతత్సత్యం - ఏతదృతం - నవా ఏతస్మాదృతే యజ్ఞో ఉస్తి" (మైత్ర శ్రుతి)

ఇట బ్రహ్మశబ్ధము త్రయీవిద్యాపరము. సత్యశబ్దము శరీరి పరము. ఋతశబ్దము ప్రతిసత్యము పరమేష్ఠి సంస్థాపరము.

ఇక, సత్యమునకు సత్యమగు స్వయంభూ ప్రజాపతి, యీశ్వరుడందురు. అయితే, ఇటనొకటి యెరుంగవలయు నేమన :- ప్రాణమయాది పంచప్రజాపతులందు ప్రాణమయ మందే ప్రత్యేకము స్వయంభూశబ్దము వర్తించును. నల్వురు ప్రజాపతుల ననుగ్రహించు వాడగుటవలన స్వయంభువు ప్రజాపతి యని పిల్తురు. పరమప్రజాపతియగు నా యీశ్వరుడో, ప్రతిమాప్రజాపతుల కాభూప్రజాపతియై వారందరం దనలో నిమిడ్చికొని యేలునని యెరుంగవలయును. లేదా, మరొక విధముగ స్వయంభువు మూడు తెఱగులని తెలియనగును. (1) అవ్యక్త ప్రకృతి లక్షణుడు, ప్రాణమయుడునగువాడు ఆయన ప్రతిమాప్రజాపతులతోడి సామ్యముగలవాడగుట వలన నావరుసలోనివాడే. వారికి వేరైన వాడు కాడు (2)షోడశకళాపురుషుడగు వాడు ఆభువు, పరమప్రజాపతి (3) సర్వవికారోపేతుడై పరోరజా యనిపించుకొను నాయనే యీశ్వరుడను పేరొందును. ఇట్లు యొకయర్థమే మూడు తెఱగులగునని యెరుంగవలయును.

అవ్యక్త ప్రకృతిలక్షణుడగు నాయనను, వివేకించినచో, గూఢాత్మాధిష్ఠితుడు, వైకారికాత్మయగు నాయన, యైదుగురకును మొదటివాడగును. ఆయన ప్రాణమయుడయ్యెను. ప్రాణమునకు ఆయతనము వాక్కు కనుక వాఙ్మయుడనియే నిరూపింపబడును. ప్రాణమేని మనస్సు లేకుండ నుండదు కనుక నీ వైకారికాత్మ వాక్ప్రాణ మనోమయమని తెలియనగును. వాగంతరమందు ప్రాణము, తదంతరమందు మనస్సు. కనుక వాక్కుతో నీమూడు గ్రహింపబడినట్లగును. 'తాత్ స్థ్యాత్ తాచ్ఛబ్ద్యమ్' అనిగదా న్యాయము? ఇట్లు వాక్ప్రాణమనో మయుడగు నీప్రజాపతి మూడు విధములుగనై భూః - భువః - స్వః యని స్వరూపధారణ సేయును. ఈవిధముగ నీమూడు లోకములును వాఙ్మయములగుటవలన సత్యములని వాకొనబడును.

అయితే శ్రుతియందు "ఏతావద్వా సర్వమిదం, యావదిమేలోకాః" అని వినబడినది. కనుక, త్రైలోక్యమున కంటె వేరేమియులేదని యేర్పడుచున్నది. కాని "అస్తివై చతుర్థో దేవలోక ఆపః" "వాక్పంచమోలోకః" అని యీ త్రైలోక్యముగాక యింకను కొన్ని లోకములున్నట్లు వినుచున్నాము గదా! ఆ శ్రుతి వచనముల వలన మఱి యేమి తేలును?

అవును, భూః - భువః - సువః అను త్రైలోక్యమే యీసర్వము. ఇందొక్కొక్కటియు మరల భూః - భువః - సువః యని మూడేసివిధములు. ఇట్లు రోదసీ - క్రందసీ - సంయతీయని మూడు త్రైలోక్యములేర్పడును.

(1) ఈపృథ్వియే పృథివి. సూర్యుడన్నదే ద్యులోకము. పృథివి సూర్యుని వలగొనుగదా, ఆ రెంటి మధ్యనుండు నవకాశమంతరిక్షము. ఇది రోదసియను త్రిలోకి.

(2) ఈ రోదసియే పృథివి. దీనికిబైనున్న పరమేష్ఠియే ద్యులోకము. సూర్యాత్మయగు నీరోదసి పరమేష్ఠిని వలగొనును. ఆరెంటి యంతరావకాశ మంతరిక్షము. ఇది క్రందసియను త్రిలోకి.

(3) ఈ క్రందసియే పృధివి. దీనికిబైనున్న స్వయంభువు ద్యులోకము. పరమేష్ఠ్యాత్మయగు నీక్రందసి, స్వయంభువు చుట్టుదిరుగును. ఆ రెంటి మధ్యదగు నవకాశ మంతరిక్షము. ఇది సంయతియను త్రిలోకి.

చంద్రుడు పృధ్వీం బరిక్రమించుచు పృధివితోగూడ సూర్యుని వలగొనునట్లు, పృథివి సూర్యం బ్రదక్షిణించుచు, సూర్యునితో పరమేష్ఠిని వలగొనును. సూర్యుడును పరమేష్ఠితో స్వయంభువు చుట్టు దిరుగును. ఇట్లు మూడు పృధువులు - మూడు అంతరిక్షములు మూడు దివములు సిద్ధములగుచున్నవి. వినుడీ శ్రుతి:-

"తిస్రః మాతౄ౯ స్త్రీ౯ పితౄన్ బిభ్రదేక ఊర్ధ్వస్తస్థౌనేమగ్లాపయన్తి
మంత్రయంతే దివో అముష్యసృష్టే విశ్వమిదంవాచ మవిశ్వమిన్వామ్"

"త్రైలోక్యత్రయమునకు బైనొక పరోరజా ప్రజాపతి, మూడు ద్యావాపృధువులను భరించియుండెను. అవి యతనికి బరువనిపించి గ్లానింగూర్పవు. శ్రమలేకుండనే ఆయన వానినన్నిటిని ధరించెను. మఱి, యవి ఈ ద్యులోక పృష్టమందంతట నపరిమితముగ నుండు విశ్వమును, అభివ్యాపించియుండు వేదరూప వాక్కు (నా) మంత్రించుచున్నవి".

ఋగ్యజుస్సామలను వేదములు సత్యము. సత్యలోకమందె యొకచో నావిర్భవించి, త్రైలోక్యత్రయమునకు బైనికూడ వైభవము నొందుచు నివి, ఎల్లపృధువులతో ఎల్లదివములతో వేర్వేరుగ బ్రాతిస్వికరూపమున ననుషంగము నొందుచున్నవి. పరోరజా ప్రజాపతి వాక్కు నీ పృధ్వీదివములు వేర్వేర గ్రహించుచున్నవని 'మంత్రయంతే' యను దాని భావము. అన్యసంబంధి వాక్కును గుప్తముగా గ్రహించుట మంత్రణము.

సత్యలోకమందు బ్రహ్మ నిశ్వసిత వేదవాక్కు. అదే సూర్యునందు గాయత్రీమాతృక నాబడును. మఱియు, వినుడు:-

"తిస్రోభూమీః ధారయ౯ త్రీరుతద్యూ౯
త్రీణివ్రతా విదధే అంతరేషాం

ఋతేనాదిత్యా మహివో మహిత్వం
తదర్యమ౯ వరుణమిత్ర చారు॥

త్రిస్రోద్యావః నిహితా అంతరస్మి౯
త్రిస్రోభూమీ రుపరాషడ్విధానా,
గృత్సోరాజా వరుణశ్చక్రఏతం
దివిప్రేంఖం హిరణ్మయం శుభేకం ॥

త్రిస్రోద్యావః సవితుర్ధా ఉపస్థాం
ఏకాయమస్య భువనే విరాషాట్
ఆణిం నరధ్యమమృతాతస్థు రిహ
బ్రవీతు య ఉ తచ్చికేత" (ఋగ్వే)

ఒక్కొక త్రిలోకియందలి పృధివి దివమును పరిక్రమించును. ఒక్కొక దివమును, అగ్నులు పృధువులును పరిక్రమించుచున్నవి. ఇట్లు ఆయా పృథ్వింబట్టియే నానాత్రైలోక్యములు సంభావింపబడుచున్నవి. మనము మన పృధివింబట్టియే యిది యొక త్రిలోకియందుము. ఇట్లు త్రైలోక్యములనంతములయినను, మనకు గావలసినవి మూడు త్రైలోక్యములే. అందు లోకములు తొమ్మిదైనను, మధ్యవగు రెండు దివములు పృధువులగుట వలన నేడేయగును. కనుక నివి సప్తలోకములు. ఇందు :-

(1) ప్రాణమయ స్వయంభూప్రజాపతి సత్యలోకము. (2) ఆపోమయపరమేష్ఠి జనల్లోకము (3) వాఙ్మయసూర్యుడు స్వర్లోకము (4) అన్నాదమయపృధివి భూర్లోకము (5) పృథివీ సూర్యుల మధ్యయంతర మంతరిక్ష (భువః) లోకము (6) సూర్య పరమేష్ఠుల యంతరము మహర్లోకము (7) పరమేష్ఠీ స్వాయంభువుల యంతరము తపోలోకము. ఈవిధముగా భూః భువః సువః మహః జనః తవః సత్యమని సప్తవ్యాహృతులేర్పడినవి. ఇందు:- భూర్భువస్వః అన్నదొక త్రిలోకీపృధివి. స్వర్మహర్జనః అన్నదొక త్రిలోకీ అంతరిక్షము. జనస్తపఃసత్యమ్ అన్నదొక త్రిలోకీ ద్యౌ. ఇట్లు మూడు త్రిలోకులు సప్తలోకములగుచున్నవి. ఇందలి,

భూరాదులారు రజస్సులు (లోకములు) సంచరించునవి. ఇవి అసంచారియు నేడవవాడునగు స్వయంభువను సత్యునిచే సంస్థబ్ధములై యిటునటు విప్లవమునొందక యావిశ్వరూపుని చుట్టును దిరుగుచున్నవి.

"అచికిత్వా౯ చికితుషః చిదత్రఃవీన్
పృచ్ఛామి విద్మ నేన విద్వా౯
వియస్తస్తంభ షడిమారజాంసి
అజస్యరూపే కిమపిస్విదేకం"

ఈ సప్తలోకములందలి పరమేష్ఠి - సూర్య - పృధ్వీ - చంద్రులు నల్వురు ప్రతిమాప్రజాపతులు. అనగా పరమప్రజాపతికి బ్రతికృతులు.

"స ఐక్షత ప్రజాపతిః - ఇమంవా ఆత్మనః ప్రతిమామసృక్షియత్ సంవత్సరమితి - తస్మాదాహుః - సంవత్సరః ప్రజాపతి రితి - తావాఏతాః ప్రజాపతే రధిదేవతా అసృజ్యన్త అగ్నిః ఇంద్రః సోమః - పరమేష్ఠీ - ప్రజాపత్యః - పరమేష్ఠీ స ఆపోఽభవత్ - ఆపోవా ఇదంసర్వమ్ - ప్రజాపతిః సప్రాణోఽభవత్ - ప్రాణోవా ఇదంసర్వం - ఇంద్రః సవాగభవత్ - వాగ్వాఇదంసర్వం - అన్నాద ఏవాగ్నిరభవత్ - అన్నంసోమః - అన్నాదశ్చవా ఇదం సర్వమన్నంచ" (శత)

అను నీశ్రుతిచే పరమేష్ఠీ మొదలగువారు పరమప్రతిమలని తెలియుచున్నది కదా! స్వయంభువొకడే పరమప్రజాపతి. అతని యందు ప్రతికృతులరూపమున దక్కిన వారుందురు. మన మీ పృథివియందున్నాము కనుక ఈ బల్మను పృథివివరకే ధ్యానింతురు. అందువలన చంద్రుడొకపు డుపేక్షింపబడుచు నొకపుడు సూర్యపృథువుల యంతరమున గ్రహింపబడుచు నుండును. చంద్రపరిత్యాగముం బట్టియు, పృథివి మొదలుగ స్వయంభూ పర్యంతము సప్తలోకములే యుపపన్నములగును.

ఋతసత్యములచే సప్తలోకములకు రెండు భాగములు.

ఈ సప్తలోకములును మొత్తముపై ఋత - సత్య భేదముచే రెండు విధములుగా విభాగింపబడును. అహృదయము, అశరీరము ఋతము. సహృదయము సశరీరము సత్యము. స్వయంభూ, పరమేష్ఠి, సూర్య - పృధ్వులను నాల్గు బ్రహ్మ పురములు సాయతనములగుట వలన సత్యములు. వీని యంతరములందలి మూడు నిరాయతనములగుటచే ఋతములు.

ఋతసదనములకు త్రిపర్వత్వము.

ఇందు ప్రతియొక ఋతమును ఆప - వాయు - సోములను మూవురు మూవురు భృగువులధిష్ఠించి యుందురు. అశరీరములు ఋతసదనములు నగుటచే నీ మూడు భృగువులును ఋతములు. "అహమస్మి ప్రథమజా ఋతస్య" ఇత్యాదులందు ఋతశబ్దముచే ఈ మూడే చెప్పబడును (1) ఆపోవిశేషములకు బ్రతిష్ఠానములగుటవలన నీ మూడవకాశములను సముద్రము లందురు. అర్ణవము - సరస్వాన్ - నభస్వాన్ అని వాని సంజ్ఞలు. (2) వాయువిశేషములకు బ్రతిష్ఠానములగుట వలన నీవేర్వేరాకాశములు సాగరాకాశము - పురాణాకాశము - పరమాకాశమునని పేరొందెను. (3) సోమ విశేషములకు బ్రతిష్ఠానములగుట వలన నీ మూడంతరిక్షములును, భువః మహః - తపః - అనిపించుకొనును. ఈ యాకాశములందీ సలోకములు నవ్యభిచారములు నగు భావములు స్వభక్తుల (భాగములు) తో నుపస్థితములగును.

సత్యములకు చతుఃపర్వత్వము

స్వయంభూ - పరమేష్ఠి - సూర్యుడు - పృథివి యని నాల్గు చంద్రునితో నైదును బ్రహ్మపురములు. ఇందొక్కక్కటియు, పురుషుడు - విభూతి - పదము - పునఃపదమునని నాల్గువిధములుగ విభక్తములగును 'చతుష్టయంవా ఇదంసర్వం' అని యనుగమవచనము.

ఇందు (1) సర్వాలంబము - సర్వాంతరతమాధిష్ఠాత - పరాపర ప్రకృతివిశిష్టుడు - మనః ప్రాణ వాఙ్మయు డవ్యయుడు పురుషుడు. (2) ప్రతిష్ఠ - జ్యోతి - యజ్ఞము - అను మూటి మొత్తము పురుషవిభూతి. ఋక్సామయజు స్త్రయీబ్రహ్మ, ప్రతిష్ఠ. నామరూపకర్మత్రయి, జ్యోతి. ఆదాన - దాన - ఉత్సర్గ - భైషజ్య వికాసములను నైదు విధములగు నన్న గ్రహణ కర్మలు యజ్ఞము. (3) మనఃప్రాణవాక్కుల వికారముచే రూపొందిన ధామచ్ఛద (చోటునావరించు) మూర్తి, పదము. పదము నాలంబముగాగొని మూర్తి నలుగడల నతిదూరముగ విస్తరించు, మనః ప్రాణ వాక్కుల వితానములు పునఃపదము. ఇట్లు పురుష - విభూతి - పద - పునఃపదములచే నేర్పడు భువనసంస్థామండలము వైశ్వరూప్యము నాబడును.

ప్రకారాంతరముగ వైశ్వరూప్యమునకు పాంచవిధ్యము.

ఒక్కొక వైశ్వరూప్యమును బ్రకారాంతరముగ నైదు విధములుగ వివేచింతము (1)ఆత్మ (2) శరీరము (3) విభూతి (4) మహిమా (5) నాడియని యా యైదు విధములు. ఇందు పరాపర ప్రకృతివిశిష్టుడు పురుషుడాత్మ. ఎట్లన :- ఆనంద - విజ్ఞాన - మనః - ప్రాణ - వాక్కులను పంచధాతువులు గలవాడవ్యయ పురుషుడు. అతనికి, మర్త్యామృతములు - క్షరాక్షరములు ననువానిచే ప్రతిదియు రెండుగా విభక్తములయిన బ్రహ్మ - విష్ణు - ఇంద్ర - అగ్ని - సోములను పంచభావములును, ప్రకృతి - అదిపరా - అపరాయని రెండు విధములది. బ్రహ్మాది పంచధాతుకాక్షరావ్యక్త మవ్యయుని పరాప్రకృతి. ప్రాణాది పంచవిధ వికారభావములను జనింపజేయు బ్రహ్మాది పంచక్షర భావములే అపరాప్రకృతి. పదునారవవాడగు పరాత్పరునితో, షోడశియగు నాప్రజాపతి పురుషుడాత్మ. ఇందు క్షరభావముల, ప్రాణ - ఆప - వాక్ - అన్నాద - అన్నములను నీపంచ వికారములును, ఈవికార పంచకముతోడనే గలసి పంచ పంచజనములుగ నగును. ఆయీ పంచవిధ

వికారకూటమును, పంచవిధములగు నీక్షరమందు సమన్వితమగును. పరస్పర యోగముగల యీ పంచక్షరములు నాపంచజన యుక్తములై సంవహించు సత్య సత్యమునకు గూడలి పట్టగు నవ్యయపురుషునందు సర్వదేవతలు నేకరూపమగుదురు. వినుడు :-

"యదక్షరం పంచవిధం సమేతి యుజోయుక్తా అభియత్సంవహన్తి
సత్యస్య సత్యమనుయత్రయుజ్యతే తత్రదేవాః సర్వఏకీభవన్తి"

మరియు,

"యస్మిన్ పంచ పంచజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః
తమేవమన్యే ఆత్మానం విద్వాన్ బ్రహ్మోఽమృతోఽమృతమ్॥"

ఆకాశమన నక్షరుడని యభిప్రాయము. క్షరాక్షరులకు గూడలిపట్టగు నవ్యయపురుషుడాత్మ. ఆనంద - విజ్ఞాన - మనః - ప్రాణ వాక్కులను పంచకళల వాడవ్యయ పురుషుడు. బ్రహ్మాది పంచ కళలవాడక్షరుడు. పంచకళలవాడే క్షరుడును. ఈ మొత్తము పదునైదు కళలతోడి పరాత్పరుడు షోడశి. ఇట్లు షోడశకళల పురుషుడాత్మయని తెలియనగును.

ప్రకృతిక్షర త్రైవిధ్యము

వికార స్వభావముగల క్షరములు (1) ఆత్మక్షరములు (2) వికారక్షరములు. (3) యజ్ఞక్షరములునని మూడు విధములుగ నుపపన్నములగును. బ్రహ్మ - విష్ణు - ఇంద్ర - అగ్ని - సోములను నాత్మక్షరము లధిష్ఠాతలు పంచప్రజాపతులు. వీరక్షరతుల్యానాములు, అక్షరుల మర్త్యభాగవిశేషములు, కనుక నిత్యము నక్షర సంపరిష్వక్తులుగనే యుందురు. వికార స్వభావముగలవారు కనుక ప్రతిక్షణము తమంతతాము వికారములను వెలువర్చు చుందురు. ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదములు వికారక్షరములు, ఇవి విశ్వసృజములు నాబడు పంచయోనులు (మూలకారణములు - ప్రవేశనిర్గమస్థానములు). బ్రహ్మప్రాణము, విష్ణువాపస్సు, ఇంద్రుడువాక్కు - అగ్నియన్నాదము - సోముడన్నము.

ఈ విశ్వసృజములైదు దమలో దామొకదాని యందొకటి యాహుతములుకాగా, పంచయజ్ఞ క్షరములన్నవి జనించును. ఎట్లన:- ఒకదాని సగభాగమున నితరములు నాల్గును 1/8 చొప్పున నాహుతములు కాగా, 'వైశేష్యాత్తు తద్వాద' న్యాయమున నీయజ్ఞక్షరములును ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదములనియే పేరొందును. అయిదిట నైదు జనించునివి పంచజనములందురు. 'సర్వేసర్వాత్మకా' యను న్యాయముచే నివి సర్వకృతములు. ఇట్లు మూడు విధముల యక్షరములును సిద్ధములయినవి.

పంచ పంచజనములు

ఇంతకుమున్ను ఆత్మ - శరీరము - మహిమ యను నీ మూడు నేకముగా వైశ్వరూప్యమగు ననుకొంటిమిగదా ! అందీ యాత్మవిభాగమం దాత్మక్షరము లుపసంగ్రహింపబడినవి. విశ్వ సృజములను వికారక్షరములు కేవల శుద్ధ రూపములెందును జూడజాలము. పంచజనములే యంతట నగపడును. అవిపుట్టిన వెంటనే యాహుతములయిపోవును. కనుక నీ పంచజనముల నుండియే, ఈ శరీరమును మహిమయు నుత్పన్నములగునని భావింపనగును.

పంచజనములచే పంచచితులుగల పదము.

ఈ పంచజనులవలన నగు పంచచితులు శరీరాత్మకు గల్గును. అవి (1) వేదచితి (2) భూతచితి (3) అగ్నిచితి (4) దేవచితి (5) బీజచితి అనునవి. ఇందు (1) చంధో - వితాన - రసవేదత్రయమందు ప్రస్తుతము, ఛందోవేదము శరీరారంభకమని యెరుంగనగును. శరీరోపలబ్ధియె వేదము. అస్తియను భాతియె యుపలబ్ధి. వయము యజుస్సు (వయమన వస్తువునకు సంజ్ఞ) విష్కంభము - పృష్ఠమునను రెండును, వయోనాధములవి వరుసగా ఋక్ సామలు. ఈమూటి మొత్తమే వయునము, ఉపలభ్యమానోపలబ్ధి. అదే వేదము. అది ప్రాణము, బ్రహ్మ. అది వేదచితి. (2) పృధ్వీజల తేజోవాయ్వాకాశము లను పంచభూతములచే జనించు త్వఙ్మాంసమేదోఽస్థిమజ్జా శుక్రాదులు, ఉత్పాటికలగు దారు కిసారు - పర్ణపుష్ప - ఫలాదులు - విస్తరమందు నట్టి భౌతిక వికారములు భూతచితి. అవి

ఆపస్సు, విష్ణువు. (3)తదంతరమందలి దివ్యాంతరిక్ష పార్థివరసములగు విశ్వనరుల యన్యో న్య సంఘర్షవశమున జనించు, వైశ్వనరాగ్ని, యగ్నిచితి, నల్వురు పురుషులాత్మ, రెండుపక్షములు (రెక్కలు), ఒక పుచ్ఛము, ఈ యేడిటి యుద్ధారశ్రీలచే శిరస్సుఅని యిట్లెనిమిదిటితోడి యొక పురుషుడగ్నిచితి. ఇది యన్నాదాగ్ని. (4) ఆ యగ్నియందు విస్తరిల్లు అగ్నివాయ్వాదిత్యులు మూడగ్నులును, దిక్సోమ - భాస్వరసోమములను, పంచదేవతలు. ఇది దేవచితి. చేతన శరీరమునందు, వాక్ప్రాణ చక్షుశ్శ్రోత్ర మనోరూపములగనో, అన్యరూపములగనో పరిణమించు, ప్రాణములు దేవచితి. సోమము తదీయాన్నము. ఇట్లు అచేతనములందును, మూడగ్నులు రెండు సోమములు నిత్యమునుండును. సర్వమగ్నీషోమీయమే కదా! (5) విద్యాఽవిద్యా వికారములచే నుపసంపన్నములగు, బుద్ధిభేదములు బీజచితి. "బీజ - దైవత - భూతాగ్ని వేదానాం చితయః పదమ్" అని చెప్పబడినది. అయిదు క్షరములు నయిదిట నాహుతములుకాగా పంచపంచజన యజ్ఞములు కల్గుచున్నవి. ఆయీ పంచయజ్ఞక్షరములు పదమందొకతీరునను, పునః పదమం దొకతీరునను రూపముంధరించును. పదమన్నది యాత్మకు శరీరము. ఇక పునః పదముం జూతము. ఇందు,

వేదములు - లోకములు - దేవతలు - వషట్కార స్తోమములు - పశువులునని అక్షితులను పేరుగల యైదు యజ్ఞక్షరములుండును. ప్రాణమయ ప్రజాపతి వేదములు - గోవులు లోకములు - అగ్నిమయు లన్నాదులు దేవతలు, వాఙ్మయములగు దేవపాత్రలు వషట్కార స్తోమములు - సోమమయములగు నన్నములు పశువులు. ఆయీ పంచకము ఆత్మకు మహిమయని చెప్పబడును. ఆయీ పంచక మొక్కొక వైశ్వరూప్యము.

పంచాక్షరులు నేకభావము, కనుక పంచవైశ్వరూప్యము నేకనికాయము, కాగా, మొత్తము పరమప్రజాపతి యీశ్వరుడు. స్వాయంభువ - పారమేష్ఠ్య - సౌర - చాంద్ర - పార్థివములని వైశ్వరూప్యము లైదు. ఆయీ పంచభువనములచే వేరుగా భావింపబడిన పంచాత్మలు

నేకాత్మయగు నతడీశ్వరుడు. ఆయన యీక్రింది విధముగా మనకగపడుచున్నాడు :-

సోమశరీరియగు నన్నమయచంద్రుడు అగ్నిమయియగు పృథివిని, ఆయన్నాదమయియగు పృథివి ఇంద్రమయ సూర్యుని, ఆ వాఙ్మయసూర్యుడు విష్ణుమయ పరమేష్ఠిని, ఆ యాపోమయ పరమేష్ఠి బ్రహ్మప్రజాపతిమయ స్వయంభువును కాలానుసారము ప్రదక్షిణించుచున్నారు. ఆ ప్రాణమయ స్వయంభువే ఈ పరమేష్ఠ్యాదులందర నొడిలోనుంచికొని యవిచాలియై ఎవరికిని బ్రదక్షిణసేయక పరోరజా, ఈశ్వరుడనిపించు కొనుచున్నాడు.

పరమేష్ఠ్యాదులు నలువురు ప్రతిమాప్రజాపతులు, వీరీశ్వర ప్రతిమానముచే నీశ్వరశరీర ప్రతిబుద్ధిత్వము గలవారు కదా! వీరందరు పరినిష్ఠి తైకాక్షరాత్ములని గమనింపవలయును. స్వయంభువు బ్రహ్మ - పరమేష్ఠి విష్ణువు, సూర్యుడింద్రుడు, పృథివి యగ్ని - చంద్రుడు సోముడు.

ఇక, సత్య సత్య (సత్యస్య సత్య) మనబరగు పరమ ప్రజాపతికి బ్రతిమారూపములు నాల్గును సత్యసృష్టిం జేరుదురు. ఆయీ సత్యములు ఋతవేష్ఠితములని తెలియనగును.

"ఋతమేవ పరమేష్ఠి ఋతం నాత్యేతికించన
ఋతేసముద్ర ఆహితః ఋతేభూమిరియంశ్రితా"

అను శ్రుతిచే, ఋతమునకు బరమేష్ఠిత్వమున్నదని తెలియును. పరమవ్యోమస్థుడగుటచే పరమేష్ఠి. పరమము, నిరతిశయావకాశము - పరము - నగు నీపరమావకాశము, నిరాయతనములగు నబాదులకు, దగు నవకాశముగ నొప్పుచున్నది. సాయతనములగు సత్యభావములకు, తత్తదాయతనావసానముగ జెప్పబడుచున్నది. ఎట్లన,

"ఆర్కోదేవానాం పరమేవ్యోమన్ అర్కస్యదేవాః పరమేవ్యోమన్"

అన్న మంత్ర వ్యాఖ్యానావసరమున, వాజిశ్రుతియందు సాయతనముల ఆయతనావసానము పరమాకాశమన్న భావము స్ఫురించుచున్నది. అవధరింపుడు:-

"ఏతద్వైదేవానాం విశతాం ప్రజాపతి రుత్తమోఽ విశత్ - తస్మాదాహ - అర్కోదేవానాం పరమేవ్యోమన్నితి - అయంవా అగ్నిరర్కః తస్యైతదుత్తమాయాం, చిత్రౌ సర్వేదేవానిష్ఠాః - తస్మాదాహ అర్కస్యదేవా పరమేవ్యోమన్నితి-"

ఇందువలన పరోవరీణుడగు ప్రజాపతి దేవతలకు గ్రిందను మీదనుగూడ గలడని చెప్పినట్లయినది. పరమేష్ఠిత్వ మిట్లు చెప్పబడుట వలన, సత్యముల పునఃపదావకాశమందును ఋతసన్నివేశముండునని తెలియబడుచున్నది. అశరీమందు గదా ఋతశబ్దము. ఆపో - వాయు - సోమము లశరీరములు కనుక ఋతములు, ఋతమనగనే పరమేష్ఠి శబ్దము ప్రవర్తించును. ఆ యాపస్సులు (ఋతములు మూడు నాపశ్శబ్ద వాచ్యములు) సత్యముల యొక్క పరమవ్యోమమందుండును ఎట్లన :-

(1) స్వయంభువున కన్నివైపులను, సభస్వాన్నామములు గల, మూడు సముద్రములు ఋక్సామ యజస్సులను వాక్కులకు జెందినవి యుండును. (2) పరమేష్ఠికి నల్గడలను, సరస్వాన్నామములుగల యాపస్సముద్రములు. (3) సూర్యునికన్ని వైపులను మృత్యునామములుగల వాయు సముద్రములేడు. (4) పృధివికి నలుదిక్కులను అర్ణవనామములుగల యేడు రస సముద్రములు. ఇట్లు సముద్రములన్నియు నాల్గు భాగములు కలవి. లేదా, పై జెప్పబడిన నాల్గు సత్యములకును మూడు విధములగు ఋతములచే పరిశ్రయణముండునని యెరుంగ వలయును. ఏలన :-

వాక్ప్రాణమనస్సులచే రూపొందు సత్యములకు మహిమత్వమును వాక్ప్రాణ మనస్సులచేతనే కదా! అందు, వాక్కులరూప మాపస్సు. ప్రాణరూపము వాయువు. మనో రూపము చంద్రుడు (సోముడు) ఆపోవాయుసోములు ఋతములు. ఋతము పరమేష్ఠి. ప్రతిసత్యమునకు నామూడు ఋతములు పరమవ్యోమము (సాయతనాంతావకాశము) నందుండును. శ్రుతియు, "ఋతేనాదిత్యా మహివోమహిత్వం" అనుచున్నది.

పరమేష్ఠ్యాదులు నాల్గును సత్యావతారములు. ఇవి బ్రహ్మావతారములుగ జెప్పబడినవి. స్వయంభూ ప్రజాపతిచే పంచయజ్ఞములు ప్రతిపన్నములగుచున్నవి. అవే పంచ సత్యములు. ఇందు పరమేష్ఠ్యాదులు క్రమిక సత్యావతారములు కనుక ఒక స్వయంభువే సత్యమునకు సత్యమగును. పరమేష్ఠ్యాదులు నల్వురు నెట్లో ప్రత్యక్షముగ నగపడు ప్రకాశములే. ఒక స్వయంభువే నిగూఢాత్మ గోచరింపనివాడు, కనుక కృష్ణుడని తెలియనగును. అతనియందు పరమేష్ఠ్యాదులుపాహితులై యుందురు కనుక నతడు యజ్ఞడు, ఈశ్వరుడు - కృష్ణుడు అని యెరుంగవలయును.

ఇది ప్రజాపతి కృష్ణరహస్యమందు ఈశ్వరకృష్ణ రహస్యము.

ప్రజాపతిసత్యమందు జీవకృష్ణుడు

ఈశ్వరుడు మహామాయా బలావచ్ఛిన్నాత్మసారుడైనట్లే, యోగమాయా బలావచ్ఛిన్నాత్మ సారుడు జీవుడను మఱొక సర్వప్రజాపతి, ఇతడొక గూఢాత్మ. ఏతదంతర్గ తాన్వా భక్తములు పంచవిధ ప్రజాపతులగు జీవాధియజ్ఞములు. ఎట్లన :-

అవ్యక్తాత్మ - మహదాత్మ - విజ్ఞానాత్మ - ప్రజ్ఞానాత్మ - శరీరాత్మ - అని నీయైదిట నధిష్ఠించి యుండు నొక యవ్యయుడు జీవాత్మ. భూమయగు నభయమునకు బ్రతీకవిశేష మీశ్వరావ్యయుడయినట్లె, ఈశ్వరావ్యయ బ్రతీకవిశేషమీ జీవావ్యయడు. ఇందు విశేషమిది:-

ఈశ్వరు డేకవిధమువాడు, విశ్వవిశిష్టైకావ్యయ పురుషుడు సర్వైకాత్మ. అతని కతిరిక్తముగ నేమి లేదు. జీవుడన్ననో ఆనంతవిధములవాడు.

“యధాసుదీప్తాత్పావకా ద్విస్ఫులింగాః
సహస్రశః ప్రభవన్తే సరూపాః
తధాక్షరాద్ వివిధాః సోమ్యభావాః
ప్రజాయన్తే తత్రచైవాపియన్తి ”

అని వినబడుచున్నది కదా! మఱియు, అవ్యయాత్మ్మలగు జీవులవ్యయుని యోగ మాయావచ్ఛేదముచే నవచ్ఛిన్నులు, క్షుద్ర రూపులు - ఇచ్ఛా - జ్ఞాన - క్రియా - వరణశక్తులచే, క్లేశ కర్మ - విపా - కాశయాదులగు పాప్మలచే నుపసృజ్యమాన నానారూపులు - విభిన్నధర్మోపపన్నులు. కనుకనే ఈశ్వరుడెల్ల జీవాత్మలం దవిశేషముగ నభివ్యాప్తుడైనను, యోగమాయా వరణమువలన, నుల్బణత లేకయుండును. ఇందుచే జీవులు సర్వజ్ఞులు - సర్వశక్తి మంతులు - సర్వధర్మోపపన్నులు గాజాలకున్నారు. కనుక క్షుద్రసీమగలవాడు జీవావ్యయుడు. షడూర్మ్ములు - షడవస్థలుగల పురుషవిశేషుడు జీవుడు, జ్ఞానకర్మ ప్రచితుడు. ఇతడొక సత్యవిశేషుడు. సత్యుడగు నీశ్వరుని యంశయేగదా యితడు? "అంశోనానావ్యపదేశాత్" "మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః" అని కలదు గదా!

జీవేశ్వర భేదమతము.

జీవుడన మహా మాయోపయామ గృహీతమగు యోగ మాయా బలావచ్ఛిన్నాత్మ సారుడగు ప్రజాపతి. కనుక నీశ్వర గూఢాత్మకంటె నతిరిక్తుడీ జీవగూఢాత్మ. జీవేశ్వరుల యనుగతులు భిన్నముకాకున్నను, మాయా భేదమువలనను, వైకారికాత్మపంచక సృష్టిభేదమువలనను, విశిష్టుడగు ప్రజాపతియగు నీశ్వరుడుగాని, జీవుడుగాని భేదమునొందును. కనుక, ఈశ్వరుని కంటె జీవుడును, జీవునికంటె నీశ్వరుడును భిన్నులనియే తోచుచున్నది. విశ్వనిర్మాణాది మహావీర్యము గలవాడీశ్వరుడు. గృహనిర్మాణాద్యల్ప వీర్యము గలవాడు జీవుడు.

"సర్వాననశిరోగ్రీవః సర్వభూతగుహాశయః
సర్వవ్యాపీ స భగవాన్ తస్మాత్సర్వ గతః శివః"

"సర్వతః పాణిపాదంతత్ సర్వతోఽక్షి శిరోముఖం
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి"

అని చెప్పబడిన మహావీర్యు డీశ్వరుడు. ఒక వంక నియతములగు పాణిపాదాదికముగల యల్పవీర్యుడు జీవుడు.

"గతిర్భర్తాప్రభుః సాక్షీనివాసః శరణం సుహృత్
ప్రభవః ప్రళయః స్థానం నిధానం బీజమవ్యయం"

అని చెప్పబడిన ద్వాదశ గుణములుగలవాడీశ్వరుడు. ఈశ్వరాధికరణమందవ్యయుడు ద్వాదశ విధభేదమున నుపపన్నుడుగదా!

"ఉపద్రష్టానుమంతాచ, భర్తా భోక్తా మహేశ్వరః
పరమాత్మేతి చాప్యుక్తః దేహేఽస్మిన్ పురుషః పరః"

అని చెప్పబడిన యారుగుణములవాడు జీవుడు. జీవప్రకరణమందవ్యయుడు, ఆరు గుణములవాడుగనే యుపపాదింపబడెను గదా!

(1) పరమాత్మ = షోడశి (2) మహేశ్వరః = స్వయంభువు = చిత్తము. (3) అనుమంత = మహదాత్మ = అహంకారము. (4) ఉపద్రష్ట = విజ్ఞానాత్మయగు క్షేత్రజ్ఞుడు = బుద్ధి (5) భోక్తా = ప్రజ్ఞానాత్మ = మనస్సు. (6) భర్తా = శరీరాత్మ = దేహము.

క్షుత్పిపాసలు - శోకమోహము - జరామృత్యువులు నను షడూర్మలంటని సత్యకామ సంకల్పుడీశ్వరుడు. తద్విలక్షణుడు జీవుడు. క్లేశకర్మ విపాకాశయములంటని పురుష విశేషుడీశ్వరుడు. అంటుకొన్నవాడు జీవుడు. జాగ్రత్ స్వప్న సుషుప్తి మోహ మూర్ఛా మృత్యువులను నారవస్థల పరివర్తనకు లొంగనివాడీశ్వరుడు. పరివర్తనీయుడు జీవుడు. ఇట్లనేక విధములుగ జీవేశ్వర భేదమెరుంగనగునను నిదియొక మతము.

భిన్నులగు జీవేశ్వరులకు సాధర్మ్యము

ప్రతిమాప్రజాపతి గర్భిత్వము - పంచాధియజ్ఞత్వము - పంచారక్షరత్వము నన్న వాభూప్రజాపతిత్వ మనుకొంటిమి గదా ! ఆ యాభూప్రజాపతి ఈశ్వరుడు - జీవుడునని రెండు విధములు. ఇందు ఈశ్వర శరీరము నధికరించి స్వయంభ్వాది పంచాధియజ్ఞములును, జీవశరీరము నధికరించి అవ్యక్తాది పంచాధియజ్ఞములు నుండు. అంశాంశులగు నీజీవేశ్వర శరీరముల నంతగా నతిరేకింపవు. పురుషుడన్ననో, జీవునందు నీశ్వరునందు నొకడే

షోడశకళుడు. మహామాయ యోగమాయా విభేదముచే మాత్రాభేదమున్నను అవ్యయ కళలగు జ్ఞానకర్మలన్నవి యిరువురందును సమానములేగదా! సంపూర్ణ గీతోపదేశభూతమీ యర్థము పెక్కుచోట్ల వివృతమయినది.

ఇచట "ఈశ్వరప్రజాపతి యందు స్వయంభ్వాది పంచాధి యజ్ఞములట్లు జీవప్రజాపతి యందును అవ్యక్తాది పంచయజ్ఞము లంతర్భావ్యములుగ నుండుచో, జీవులను ప్రతిమాప్రజాపతులని యెందుకు చెప్పలేదు" అన్నచో గమనింపుడు:- ఆపంచాక్షరత్వముగదా, ప్రతిమాప్రజాపతత్వమనుకొంటిమి? ఈశ్వరు నట్లుపసంపన్నులగు నీజీవులు పంచాక్షరులు గదా! ఈశ్వరాధి యజ్ఞాంశభూతములగు నవ్యక్త మహద్బుద్ధి మనోభూతాత్మల యధియజ్ఞాత్మ లీశ్వరసాధర్మ్యముగనే గనబడుచున్నవిగదా! కనుక నీశ్వరునివలె నాభుప్రజాపతులు జీవులేయని సిద్ధమయినది.

(1) పంచాక్షరుడు పరమప్రజాపతి	ఆభూ ప్రజాపతి
(2) ఏకాక్షరుడు ప్రతిమాప్రజాపతి	అధియజ్ఞ ప్రజాపతి
(1) స్వయంభువు - బ్రహ్మ - ప్రాణము	(1) అవ్యక్తము - శాంతాత్మ - సహస్రము
(2) పరమేష్ఠి - విష్ణువు - ఆపస్సు	(2) మహత్ - త్రైగుణ్యాత్మ - త్రైగుణ్యం
(3) సూర్యుడు - ఇంద్రుడు - వాక్కు	(3) బుద్ధి - విజ్ఞానాత్మ - అష్టధర్మములు
(4) చంద్రుడు - సోముడు - అన్నము	(4) మనస్సు - ప్రజ్ఞానాత్మ - ఇంద్రియములు
(5) పృధివి - అగ్ని - అన్నాదము	(5) అగ్ని - భూతాత్మ - మూడుమాత్రలు దేహము.

ఈశ్వరజీవులకు భూతాత్మగ్రామసామ్యము

భూతగ్రామ విశిష్టరూపమగు నాత్మగ్రామమే యీశ్వరుడును, జీవుడును. ఇందాత్మ గ్రామాధిష్ఠాన మమృతాగ్ని. భూతగ్రామాధిష్ఠానము మర్త్యాగ్ని. ఇందు :-

జీవ కృష్ణుడు

ఈశ్వర శరీరమందు.

(1) స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృధ్వి - ఆత్మగ్రామములు

(2) ప్రాణః - ఆపః - వాక్ - అన్న - అన్నాదము - భూతగ్రామములు

వీని భేదములు

ఋషులు	- పితరులు	- దేవాః	- మనుష్య	- పశు	- అసుర	= ప్రాణభేదములు
దిక్కులు	- అంభః	- మరీచి	- శ్రద్ధా	- మరః		= ఆపోభేదములు
సత్య	- సుబ్రహ్మణ్య	- బృహతీ	- ఆంభృణి	- అనుష్టుప్		= వాగ్భేదములు
వృత్ర	- వాజ	- రాజ	- గృహ	- హవి		= అన్నభేదములు
విశ్వకర్మా	- వరుణ	- ఇంద్ర	- రుద్ర	- సంవత్సర		= అన్నాదభేదములు

జీవ శరీరమందు

(1) అవ్యక్త	- మహత్	- బుద్ధి	- మనః	- భూతాత్మా	= ఆత్మగ్రామము
(2) ఆకాశ	- వాయు	- తేజ	- ఆపః	- పృధివీ	= భూతగ్రామము

వీని భేదములు

శిరోగుహ	- కంఠగుహ	- హృదయగుహ	- ఉరోగుహ	- వస్తిగుహ	= ఆకాశభేదములు
ప్రసారణం	- ధావనం	- ఉత్థానం	- సంచరణం	- సంకోచం	= వాయుభేదములు
నిద్రా	- పిపాసా	- క్షుధా	- క్లాంతి	- ఆలస్యము	= తేజోబేధములు
రాలము	- స్వేదము	- రక్తము	- వీర్యము	- మూత్రము	= ఆపోభేదములు
లోమ	- త్వక్	- నాడీ	- మాంస	- అస్థి	= పృధ్వీభేదములు

బాహ్యాత్మ - అంతరాత్మయని భూతాత్మ రెండు విధములు. ఇందు బాహ్యాత్మయన్నది హంసాత్మ - శరీరాత్మయని రెండు విధములు. ఇందు హంసాత్మ లోకాంతరమునకు బోక, చంద్ర లోకమునకు గ్రింద పృధివియందె సంచరించుచుండు వాయుశరీరి. వాయువు వంటిది. శరీరాత్మయన్నది మన యీ యగపడు పాంచభౌతిక శరీరమే. ఇది పృధివి యందె పంచత్వ

మొందును. (ఈరెంటికి) నంతరాత్మయన్నది కర్మాత్మ. దీనికి వైశ్వానర - తైజస - ప్రాజ్ఞ భేదమున మూడు ధాతువులు. వరుసగనివి అగ్ని వాయ్వింద్రులను పృథివికి జెందిన లోకత్రయ ప్రాణములని భావింపదగును.

ఇక మనస్సన్నది ప్రజ్ఞానాత్మ, అది జ్ఞానేంద్రియ పంచకము - కర్మేంద్రియ పంచకము - అంతఃకరణ చతుష్టయము - నను చతుర్దశేంద్రియాధిష్ఠాతయగు చాంద్రప్రాణమయేంద్రుడు. బుద్ధియన్నది విజ్ఞానాత్మ, అది, ధర్మ - జ్ఞాన - వైరాగ్య - ఐశ్వర్యములును, తద్విపర్యయములునను నెనిమిది ధాతువులు గల సూర్యప్రాణేంద్రుడు. మహదాత్మయన్నది, ఆకృతి - ప్రకృతి - అహంకృతియను మూడు ధాతువులు కలది. పరమేష్ఠి ప్రాణము. బ్రాహ్మణస్పతి సోమమయము. అవ్యక్తమన్నది, వాయ్వాకాశాత్మ యజుఃప్రాణము. ఇవి యధ్యాత్మమునందు భేదములని యెరుంగనగును.

"యస్మాదన్యోనపరో అస్తిజాతో, య ఆబభూవ భువనానివిశ్వా"

"ప్రజాపతే నత్వదేతాన్యన్యః విశ్వాజాతాని పరితా బభూవ"

" సర్వంవాఇదం ప్రజాపతిర్యదిమేలోకాః - యదిదంకించ"

" సర్వంవై ప్రజాపతిః సర్వంవా అనిరుక్తం - అనిరుక్తోవై ప్రజాపతిః ప్రజాపతిర్వా ఇదమగ్ర ఆసీత్ - ఏకఏవ - ప్రజాపతిరేవేమాః లోకాః సృష్ట్వా పృథివ్యాం - ప్రత్యతిష్ఠత్"

అని యిట్లు విశ్రుతుడగు ననిరుక్త ప్రజాపతి యొకడే, ఈశ్వరుడు జీవుడునని రెండు విధములుగ నిరూపింపబడును. లేదా, ప్రజాపతియే యీశ్వరుడు కనుక, అతనినుండియే జీవులయుత్పత్తి సంభవించును. ఈశ్వరాంశయే, యొక యంశముచే యోగమాయావరణము వలన పాపమునొంది జీవభూతముగ నగపడుచున్నది. 'అంశోనానా వ్యపదేశాత్ "మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః" అని కలదుగదా! కనుక నీజీవులెల్ల నీశ్వర విభూతులగుదురు. కనుక షోడశకళుడగు నీశ్వరుడు, సృష్టియంతట నభివ్యాపించునన్నపుడు, జీవులందు పర్యాప్తుడు కాడనవచ్చునా? కనుక నీజీవులెల్లరును షోడశకళాపూర్ణావతారులే యనవలయును. ఇందుకుముందు,

ఈశ్వరుని షోడశకళలు.

ఏమో చూతము.

"యస్మాత్పరం నాపరమస్తి కించిత్ యస్మాన్నాణీయో నజ్యాయోఽస్తి కించిత్
వృక్షఇవస్థబ్ధః దివితిష్ఠత్యేకః తేనేదంపూర్ణం పురుషేణ సర్వమ్"

పంచపుండీరములుగల యొక శాఖ బ్రహ్మాశ్వత్థము. అది అవ్యయుడు, ఈశ్వరుడును. పరమేశ్వర భిన్నాభిన్నుడగు మహేశ్వరున కీశ్వరుడును భిన్నా భిన్నుడు. ఈశ్వరుడు పరమప్రజాపతి. ఆయనయందు సన్నివేశమునొందు నితర ప్రజాపతు లైదుగురును పుండీరములు స్వయంభ్వాది సుపరిచిత సంజ్ఞలు కలవే. అట్టి పరమ ప్రజాపతియగు నీశ్వరుడు, అక్షరకళలైదు - క్షరకళ లైదు - అవ్యయ కళలైదు. పరాత్పరుడొకటితో షోడశి - షోడశకళల వాడగును. అతని యాకళలే యుత్తరోత్తర పుండీరములం దవతరించుంగాన పుండీరములును షోడశకళలుగలవే యగును, కాగా, నిట్లే "యదేవేహతదముత్ర యదముత్ర తదన్విహ" "యథాండే తథాపిండే" అను సిద్ధాంతానుసారము.

జీవుని షోడశకళాత్వము.

నిర్బాధమేయగునెట్లన :- రెండు విధములగు ప్రజాపతియు వేర్వేరుగ, నారుకోశములుగల వాడని అరయనగును. (1) పరాత్పర (2) పురుష (3) ప్రకృతి (4) ప్రాణ (5) అన్న (6) అధి యజ్ఞములని కోశభేదములు. మరియు, "అర్ధంవై ప్రజాపతే రాత్మనః మర్త్యంః ఆసీదర్ధ మమృతం" అనుటంబట్టి - యా రెండు విధముల ప్రజాపతియు మరల అమృత - మర్త్యభేదమున రెండు భాగములగును. ఇందు పరాత్పర - పురుష - ప్రకృతి - ప్రాణములు నాల్గుకోశములమృతము. అన్నము - అధియజ్ఞము నను రెండుకోశములు మర్త్యభాగము.

జీవేశ్వరు లుభయులందును, సమముగ నమృత మర్త్య భాగములు వేర్వేర పదునారు పదునారు కళలతో నుండు నెట్లన నీశ్వరునందు :- (1) భూమయన్నదొక కళ పరాత్పర కోశము మొదటిది. (2) అవ్యయాక్షరక్షరులను మూడుకళల పురుషకోశము రెండవది. (3) ప్రాణాపోవాగన్నాన్నాదములను పంచకళల ప్రకృతి కోశము మూడవది. (4) నల్వురు పురుషుల

యాత్మ, రెండు పురుషుల పక్షములు ప్రతిష్ఠయగు పుచ్ఛమొకటి మొత్తము ఏడులోకముల ప్రాణములచే రూపొందిన సప్తకళల ప్రాణకోశము నాలవది. ఇట్లు ఈశ్వరునందును జీవునందును సమముగా, నమృతవిభాగము, చతుఃకోశముగా, షోడశకళముగా, నున్నది. శ్రుతియు "చతుష్టయంవా ఇదం సర్వం" 'షోడశకలంవా ఇదసర్వం' అనుచున్నదిగదా!

ఇక, నుభయుల మర్త్యభాగమును, సప్తకళమగు నన్నకోశముతో, నవకళమగు నధియజ్ఞకోశముతో, ద్వికోశము, షోడశకళము నగును. అందు:-

మనస్సు - ప్రాణము - వాక్కు - వాయువు - తేజస్సు - ఆపస్సు - పృథ్వి అను సప్తకళలుగలది యన్నమయకోశమైదవది యెట్లన:-

"సదేవేదమగ్ర ఆసీదేక మేవాద్వితీయం" సదహంకారము. ఈసర్వమహంకారికమని తెలియబడుచున్నది. గుణత్రయభేద భిన్నమగు నీయహంకారమునుండి యహంకారికములు, భూమసంబంధమున నుత్తరోత్తర స్థూలములు, విరళ - తరళ - నిబిడావయవభేదమువలన త్రివిధములగు భూతములు తేజస్సు - ఆపస్సు - అన్నమునని జనించును. మరల వీని యందివే మూడును వేర్వేర చయనముకాగా, నాయన్నమే తేజము - ఆపస్సు - అన్నమునని మూడుగ రూపొందును. మరల రెండవ పర్యాయమునను, ఆయన్నమందే వీనిచితివలన నది తేజము, ఆపస్సు, అన్నమునని మూడుగా రూపొందును. ఇట్లు ప్రస్తరింపగా నుత్తరోత్తర స్థూలము లేడువికృతులు - మనస్సు - ప్రాణము - వాక్కు - వాయువు - తేజస్సు - ఆపస్సు - పృథివి అను భేదములతో జనించును. మనోమాత్రచే నివి యుత్తరోత్తర భూయస్త్వముగలవిగా నూహింపవలయును.

తేజస్సు - ఆపస్సు - అన్నము - అన్నము - అన్నము - అన్నము - అన్నము
తేజస్సు - ఆపస్సు - అన్నము - అన్నము - అన్నము
తేజస్సు - ఆపస్సు - అన్నము

మనస్సు	ప్రాణము	వాక్కు	వాయువు	తేజస్సు	ఆపస్సు	పృథ్వి
1	2	4	5	7	8	9

ఏకగుణము మనస్సు - ద్విగుణము ప్రాణము - చతుర్గుణ మాకాశము - పంచగుణము వాయువు - సప్తగుణము తేజము - అష్టగుణ మాపస్సు - నవగుణ యాత్రివృత్పృధివి యని యెంచనగును. మనః ప్రాణములకంటె వాగాదులందుత్తరోత్తరము గుణాధిక్యము వృద్ధినొందుచుండును కనుక వాగాదులు పంచభూతములు. భూతసంస్థ యందు వాక్కునే ఆకాశమందురు. ఈ వివర్త పర్యాయములు మూడు. మొదట ప్రాణమగునదే రెండవ పర్యాయమున వాయువు. మూడవ పర్యాయమందు నీరము. మొత్తముపై నీమూడు భావములు నొక యాపోభావమే సంయతి యందు ప్రాణముగ, క్రందసియందు వాయువుగ రోదసియందు నీరముగ నుదయించును. ప్రాణమూర్ధ్వవాహి, వాయువు తిర్యగ్వాహి, నీరభావమధోవాహి. ఇందు:- మనః - ప్రాణములు బ్రహ్మరూపములు, ఇవి తమంతతా మనవచ్ఛిన్న రూపములయ్యు నుపాధిరూపముంబట్టి యవచ్ఛిన్నములగును. ఇక మధ్యవగు వాక్కు - వాయు - తేజస్సు అన్నవి మూడును దేవరూపములగు శుక్రములు. ఈ శుక్రమునకు జెందిన దేవతలు, నాభసులు - ఆంభసులు - తేజసులునని మూడు విధములు. (1) ప్రాణమయ వాగ్రూపులు నాభసులు. రసమయ వాయురూపు లాంభసులు. జ్యోతిర్మయాగ్నిరూపులు తైజసులు. ఈ మూడు విధముల దేవతలును ఆకాశప్రచరణ స్వభావము గలవారు. ఇక నాపః పృధువులన్నవి రెండు స్థూల రూపములును, ఏతల్లోకపరాయణములు కనుక నధఃపతన శీలములగు నివి, అగ్ని శరీరారంభకములు, భూతరూపములగును

అన్నములేడని శ్రుతి వచించుచున్నది:-

"యత్ సప్తాన్నాని మేధయా తపసాఽ జనయత్ పితా
(4) ఏకమస్య సాధారణం, (2) ద్వేదేవాన భాజయత్,
(1) త్రీణ్యాత్మనేఽ కురుత (5) పశుభ్య ఏకం ప్రాయచ్ఛత్
తస్మిౡ సర్వంప్రతిష్ఠితం యచ్ఛప్రాణి తి యచ్చన"

"తత్రైతేషు (1) త్రీణ్యాత్మని కురుతే తి - మనోవాచం ప్రాణం - ఏతన్మయోవాఽయమాత్మా- - వాఙ్మయో మనోమయః ప్రాణమయః - (2) త్రయోలోకా ఏతఏవ - వాగేవాయంలోకః - మనోఽన్తరిక్ష లోకః - ప్రాణోఽసౌ లోకః - (3) త్రయోవేదా ఏతఏవ- వాగేవ ఋగ్వేదః - మనోయజుర్వేదః - ప్రాణః సామవేదః - (4) దేవాః పితరో మనుష్యా ఏతఏవ - వాగేవదేవాః - మనః పితరః - ప్రాణోమనుష్యః - (5) పితామాతా ప్రజా ఏతఏవ - మనఃపితా - వాఙ్మాతా - ప్రాణఃప్రజా - (6) తస్యైవైవాచః పృధివీశరీరమ్ - జ్యోతీరూపమయమగ్నిః - తద్యావతీవాక్ - తావతీపృధివీ - తావానయంవాక్ - తావానయమగ్నిః - అధైతస్య మనసః ద్యౌః శరీరం - జ్యోతిరూప మసావాదిత్యః - "తద్యావ మనఃతావతీద్యౌః - తావా నసావాదిత్యః - తౌమిధునం సమైతాం - తతః ప్రాణోఽజాయత - స ఇంద్రః అధైతస్య ప్రాణస్య ఆపఃశరీరం - జ్యోతీరూప మసౌచంద్రః - తద్యావానేష ప్రాణః - తావత్య ఆపః తావానసౌచంద్రః - (7) తఏతేసర్వ ఏవసమాః సర్వేఽనంతాః (బృహ 1-5-, 1-13).

(2) అధ్యాత్మముగా, 'ద్వేదేవానభాజయత్' = వాయువు - తేజము. భుక్తములగు వీనిచే శరీరమందలి దేవతలు తృప్తి నొందుదురు. శ్రుతియందు "హుతంచ, ప్రహుతంచ" అన్నది ఈశ్వరశరీరముంబట్టి చెప్పబడినది. అధిదైవతముగ దేవతలకు హుతప్రహుతముచేతనే అన్న సమర్పణముగదా! అధ్యాత్మముగను, దేవతలకై హోమము సేయబడు తేజము, వాయువును, హుత ప్రహుతములకంటె వేరుకాదని యెరుంగవలయును. (3) "ఏకం పశుభ్యః ప్రాయిచ్ఛత్" = పశువులన భూతములు. తినబడు పార్థివాన్నముచే శరీరారంభక భూతధాతువులన్నియు పుష్టినందుచున్నవి. (4) ఏకమస్య సాధారణమన్నది, ఆపస్సు. దానివలననే భూత - దైవత - ఆత్మగ్రామము లుపపన్నములగును. "సర్వమాపోమయం జగత్త" ని కలదుగదా! ఇట్లు సప్తకళమగు నన్నకోశము లేదా భూతకోశము వ్యాఖ్యాత మయినది.

మనః ప్రాణకాశములచే స్వయంభూమండలము పర్యాప్తమై యుండుంగావున సప్తలోకములు నీ మూడుభావములచే బర్యాప్తములని తెలియనగును. ఈ యేడులోకములును

స్వయంభూమండల మందలివేకదా! ఇక :- ఆపోమయ పరమేష్ఠి మండలమందు వాయు సముద్రము ప్రాదుర్భవించి యభివ్యాపనమొందును. సూర్యమండలమందు తేజః సంస్థానము. చంద్రమండలమంతరిక్ష మాపస్థానము. ఈపృథ్వీలోకమన్న ప్రభవము. ఈ యేడు లోకములు నీశ్వరశరీరము కనుక, నీశ్వరునివలె జీవులును షోడశకలలుగల వారేయని సామ్యము భావింపవలయును.

ఇట నెరుంగదగినది :- పురుషుడు - ప్రకృతి - వికృతి - యను నీ మూడు నీశ్వర శరీరమగు నశ్వత్థవిద్యయందు, అమృతము - బ్రహ్మ - శుక్రమునని మూడు విధములుగా జెప్పబడును. ఇందమృతము పురుషరూపము ప్రకృతియు గాదు వికృతియు గాదు. ఇక బ్రహ్మయన్నది ప్రకృతి. దీనికి ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదములని పంచరూపములు. ఇది ఋతము - సత్యమునని రెండేసి భేదరూపములుకలవి. అగ్ని సత్యము, సోమము ఋతము. సహృదయము సత్యం - అహృదయము ఋతము. ప్రాణము బ్రహ్మాగ్ని. వాక్కు దేవాగ్ని - అన్నాదము భూతాగ్ని. ఈ మూడు సత్యములగ్ని రూపములు ఆపోఽన్నము లోకేయర్థము సోమమే. దానికీ రెండు రూపములివి ఋతములు. వీనినుండి మరల మూడు శుక్రములునని మూడు రూపములు కల్గునవియు నమృతములు మర్త్యములునని రెండేసి విధములు.

వాగాపోఽగ్నులను మూడమృతశుక్రములు. ఆపోఽగ్ని వాక్కులను మూడు మర్త్యశుక్రములు. ఇందు అమృత వాక్కుచే స్వయంభువు, అమృతాపస్సుచే పరమేష్ఠియు రూపొందుదురు. మర్త్యాపస్సుచే చంద్రుడు, మర్త్యవాక్కుచే పృథివియు రూపొందును. ఇక మధ్యముడగు సూర్యుడు అమృతాగ్నిచే వేదమయుడు, మర్త్యాగ్నిచే దేవమయుడు నగును. కనుకనే శ్రుతియు, 'నివేశయన్నమృతం మర్త్యంచ' అన్నది.

ఇట్లు ఈశ్వరశరీరమందు, హృదయస్థుడగు నీ సూర్యుని కూర్ధ్వమంతయు నమృతము, క్రిందనంతయు మర్త్యమునని యెరుంగదగును. ఇక నీజీవ శరీరమందును, హృదయమున కూర్ధ్వమందలి యురశ్శిరోగుహా ప్రాణములు సూర్యానుగములమృతములు, హృదయమునకు

గ్రిందివగు నుదర - వస్తి గుహ్ ప్రాణములు పృధివ్యనుగములు మర్త్యములునని యెంచనగును.

ఇక, తొమ్మిదికళలుగల, జీవశరీరమందలి యధియజ్ఞ కోశముం జూతము. ఈశ్వరాత్మయగు బ్రహ్మశ్వత్థము అమృతము - బ్రహ్మ - శుక్రము నని మూడు ధాతువులుకలది. శ్రుతియు:-

"ఊర్ధ్వమూలోఽ వాక్శాఖ ఏషోఽ శ్వత్థస్సనాతనః
తదేవశుక్రం తద్బ్రహ్మతదేవామృత ముచ్యతే
తస్మి౯ లోకాఃశ్రితాస్సర్వే తదునాత్యేతి కశ్చన" అన్నది.

ఇందు వాగాపోగ్నులు మూడు శుక్రములు. వానివలన నేర్పడు శుక్రాత్మ తొమ్మిది విధము లెట్లన :-

(1) శరీరాత్మ = భూతమయము (2) హంసాత్మ = వాయుమయము. (3) దివ్యాత్మ = ప్రాణమయము. ఈ మొత్తము మూడు విధములగు బాహ్యాత్మ. ఇందు మూడవదగు దివ్యాత్మ (1) వైశ్వానరుడు = అగ్ని, (2) తైజసుడు = వాయువు, (3) ప్రాజ్ఞుడు = ఇంద్రుడు అని మూడు విధములు. ఇందలి ప్రాజ్ఞుడు మరల మూడు విధములు (1) కర్మాత్మ = సంస్కారమయుడు మొదటివాడీయన, ఈశ్వరజన్యరశ్మి భృతుడు. రాతినుండికల్గు నిప్పువంటివాడు, (2) ప్రాజ్ఞునందు ప్రతిబింబితుడగు చిదాభాసుడు రెండవవాడీయన యీశ్వరాంశ, ప్రతిబింబిత సూర్యుని వంటివాడు. ఇక, సర్వవ్యాపియగు నీశ్వరభాగము ఘటాకాశమట్లనుస్యూతము చిదాత్మ మూడవది. ఇది జీవైకతనొందిన సాక్షాదీశ్వరుడు సూర్యాతపభక్తి (భాగము) వంటివాడు. ఆధ్యాత్మికముగఁ జిదాత్మ యీ మూడవవాడే. ఈయాధ్యాత్మికేశ్వరుడు మూడువిధములు:- (1) విభూతి గల యొక మహాయశుడు, యోగీశ్వరుడో, తపస్వియో, ప్రభావశాలియోయగు బ్రహ్మవీర్యుఁడు. (2) శ్రేష్ఠియో, మహాజనుడోయగు శ్రీమంతుడొకడు విడ్వీర్యుడు. (3) మహాయశుడు - సామ్రాట్టో - రాజో - శూరవీరుడో అగు నూర్జితుడు క్షత్రవీర్యుడు.

"యద్యద్విభూతి మత్సత్వం శ్రీమదూర్జిత మేవవా,
తత్తదేవావ గచ్ఛత్వం మమతేజోంశ సంభవమ్"

ఆయా నవకళల శుక్రియాత్మను భూతగ్రామాభిమాని కనుక భూతాత్మగా దెలియనగును. ఇట్లీ ద్వికోశమర్త్యవిభాగము షోడశకళముగా వ్యాఖ్యాతమయినది.

ఆత్మ:- త్రివిధము లేదా, అష్టాదశవిధము:

(1) అమృతాత్మ = 1 పరాత్పరుడు :

పురుషుడు = (1) అవ్యయుడు
(2) అక్షరుడు
(3) క్షరుడు

(2) బ్రహ్మాత్మా = (1) ప్రాణము = యాజుషాగ్ని = బ్రహ్మాగ్ని
(2) ఆపస్సు = సోమము
(3) వాక్కు = అంగిరసాగ్ని = దేవాగ్ని
(4) అన్నము = సోమము
(5) అన్నాదము = రుద్రాగ్ని = భూతాగ్ని

(3) శుక్రియాత్మా = (1) శరీరాత్మా = అగ్ని
(2) హంసాత్మా = వాయువు
(3) దివ్యాత్మా = ఇంద్రుడు - వైశ్వానరుడు - అగ్ని
(4) తైజసుడు = వాయువు
(5) ప్రాజ్ఞుడు = ఇంద్రుడు = కర్మాత్మా
(6) ... . చిదాభాసః
(7) ... . చిదాత్మ = విభూతి
(8) ... . = శ్రీ
(9) ... . = ఊర్క్

మొత్తము 18

బ్రహ్మాత్మ (భూతాత్మ) శుక్రియాత్మ నవకళము

(1) శరీరాత్మ = భూతమయము

(2) హంసాత్మ = వాయుమయము

(3) దివ్యాత్మా = ప్రాణమయము = వైశ్వానరాగ్ని

(4) ... ... తైజసవాయువు

(5) ... ... ప్రాజ్ఞ = ఇంద్రుడు = కర్మాత్మ = సంస్కార రూపుడు

(6) ... ... = చిదాభాసః = ప్రతిబింబ

(7) ... ... = చిదాత్మ = విభూతి

(8) ... ... = శ్రీ లక్షణ

(9) ... ... = ఉర్క్ లక్షణ

అంతరాత్మ (దేవాత్మ) బ్రహ్మాత్మ పంచకళము.

అవ్యక్తాత్మ	మహదాత్మ	విజ్ఞానాత్మ	ప్రజ్ఞానాత్మ	ప్రాణాత్మ
శాంతాత్మ	గుణాత్మ	సత్వాత్మ	ప్రాజ్ఞాత్మ	ఇంద్రియాత్మ
ప్రకృతి	మహత్	బుద్ధి	మనః	ప్రాణము
స్వయంభూ	పరమేష్ఠి	సూర్యుడు	చంద్రుడు	పృధివి
ప్రాణము	ఆపస్సు	వాక్కు	అన్నమ్	అన్నాదము

సప్తకలము - అన్నకోశము

మనః	ప్రాణ	వాక్	వాయు	తేజ	ఆప	పృధ్వి
తేజ	ఆప	అన్న	అన్న	అన్న	అన్న	అన్న
తేజ	ఆప	అన్నేతేజ	అన్నేఆప	అన్నేఉన్న	అన్న	అన్న
తేజ	ఆప	అన్నేతేజ	అన్నేఆప	అన్నేతేజ	ఆప	అన్న

జీవ కృష్ణుడు

సప్తకళము - ప్రాణకోశః

ఆత్మా - ఆత్మా - ఆత్మా - ఆత్మా - పక్షః - పక్షః - పుచ్ఛమ్
ప్రాణ - ప్రాణ - ప్రాణ - ప్రాణ - ప్రాణ - ప్రాణ - ప్రాణ

పురుష షోడశకళలు

పరాత్పరుడు :-

(3) అవ్యయ	-	అక్షర		క్షర	
(1) ఆనంద	-	(6) బ్రహ్మ	-	(11) బ్రహ్మ	
(2) విజ్ఞాన	-	(7) విష్ణు	-	(12) విష్ణు	
(3) మనః	-	(8) ఇంద్ర	-	(13) ఇంద్ర	
(4) ప్రాణ	-	(9) అగ్ని	-	(14) అగ్ని	
(5) వాక్	-	(10) సోమ	-	(15) సోమ	

(16) పరాత్పరుడు = భూమా,

పరాత్పర - పురుష - ప్రకృతి - ప్రాణకోశములు	భూత - భూతాత్మకోశములు
1 - 3 - 5 - 7	7 - 9
అమృతాగ్ని (16)	మర్త్యాగ్ని (16)

(1) భూమా,	(5) అవ్యయ	1 ప్రాణ	1 ఆత్మ	1 మనః	1 శరీర
	(5) అక్షర	2 ఆప	2 ”	2 ప్రాణ	2 హంస
	(5) క్షర	3 వాక్	3 ”	3 వాక్	3 దివ్య - వైశ్వానర
		4 అన్న	4 ”	4 వాయు	4 తైజస
		5 అన్నాద	5 పక్షః	5 తేజ	5 ప్రాజ్ఞహంసాత్మ
			6 ”	6 ఆప ః	6 చిదాభాస
			7 పుచ్ఛం	7 పృధివి	7 చిదాత్మ - విభూతి
					8 శ్రీః
					9 ఊర్క్

అమృతాత్మయే మర్త్య గ్రామానుస్యూతివలన నౌపాధిక మర్త్యత నందుచున్నది నవకలమగు నీ భూతాత్మకోశమును, నాత్మయేకనుక సప్తకలాన్నకోశ వ్యతిరిక్త సర్వాధ్యాత్మిక భావము నాత్మయే యగునపుడు, ఆత్మపంచవింశతి (25) కళలుగలదగును. ఈ శ్రుతి నరయుడు:-

"యస్మిన్ పంచ పంచజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః
తమేవమన్యే ఆత్మానంవిద్వాన్ బ్రహ్మామృతోఽమృతమ్"

ఇంతకును, ఈశ్వరునకువలె జీవునకును షోడశకళత్వము లేదా పంచవింశతికళత్వము సిద్ధమయినది.

జీవేశ్వరుల కభేదమను మతము

కొందరిట్లందురు :- ఈశ్వరుడు కారణుడుగా కల్గిన జీవులీశ్వరాతిరిక్తులుకారు. కారణముకంటె కార్యములు వేరగునా? గూఢోత్మ అవ్యయుడీశ్వరునివాడే, యొక యంశమున, పాపము నొంది, తదవచ్ఛేదముచే భిన్నునివలె దోచుచున్నాడు. క్లేశా ద్యుపసర్గభేదమున్నను, చతుర్విధ బుద్ధియోగమునకుం జెందిన విద్యావిశేష ముదయించుచో దాని ప్రభావముచే నాక్లేశాది పాపములు నివృత్తినొందగా, నాజీవున కీశ్వరునతో నభేదము సంపన్నమగును. అపుడీశ్వరసత్యత్వమును వెంటనే యుపపన్నమగును. కనుక నిది యౌపాధిక స్వరూపభేదముగాని, వస్తుతః జీవు లీశ్వరభిన్నులు కారు. ఎట్లన :-

"యద్యప్యాత్మ నికాయోఽయం ద్వైవిధ్యే నైవదృశ్యతే
ఈశ్వరః ప్రధమోవిశ్వవ్యాపీ; జీవస్తుతద్గతః ॥
అమృతం బ్రహ్మశుక్రంచ వికారాశ్చ యధేశ్వరే
తధాచత్వారి పర్వాణి జీవేతాన్యేవ భావయేత్
ఏకమేవోభయాత్రాప్తమమృతం పురుషత్రయం
కింతూభయత్ర సామ్యేన విభక్తం బ్రహ్మపంచకమ్

ఉభయత్రాపి సామ్యేనశుక్రం షడ్విధమాతతం
“యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ
మృత్యోః సమృత్యుమాప్నోతి య ఇహనానేవ పశ్యతి”
స్యుర్వికార విధానానాఽన్యథా జీవేఽన్యథేశ్వరే

వికారాస్తత్రపాప్మానో జీవేసంతినచేశ్వరే
తస్మాదావ్రియతే విద్యాజ్యోతిర్జీవేతు నేశ్వరే॥
నేశ్వరాద్భిద్యతేజీవో, యత్రపాప్మానివర్తతే
బుద్ధియోగప్రభావేణ పాప్మాజీవాన్నివర్త్యతే
మనుష్యతో వాసుదేవాత్ బుద్ధియోగైశ్చతుర్విధైః
పాప్మనోఽశేషతో నష్టాః సోఽభూదచ్యుత ఈశ్వరః

తేనేశ్వరం వాసుదేవం మనుష్యం చాప్యభిన్నవత్
వేదవ్యాసాదయః ప్రోచుః గుణాన్ బహూపరీక్ష్యచ”

తా॥ ఆత్మనికాయము రెండు విధములుగ దోచినను, విశ్వవ్యాపియగు నీశ్వరుడు ప్రథముడు జీవుడందలి వాడే. అమృత - బ్రహ్మ - శుక్ర - వికారములన్నవి నాల్గు పర్వములును, ఈశ్వరునందువలె జీవునందును భావింపవలయును. అమృతము పురుషత్రయముగ, బ్రహ్మయైదు విధములుగ, శుక్ర మారువిధములుగ నుభయత్ర సమానములే, ఇటనున్నదే అటను, అటనున్నదే ఇటను; ఇట నానాత్వముం గనుచో, మృత్యువునుండి మృత్యువుంగనును. వికారవిధములు జీవునం దొక విధముగా, నీశ్వరునందు మరొక విధముగా నుండును. ఇందు పాపవికారములు జీవునందెకాని యీశ్వరునందుండవు, కనుక జీవుని విద్యాజ్యోతు లావరింపబడును గాని యీశ్వరున కాబాధలేదు. పాపనివృత్తికాగా జీవుడీశ్వరభిన్నుడుకాడు. బుద్ధియోగ ప్రభావమువలన పాపము జీవునుండి నివర్తించును. మనుష్య వాసుదేవునుండి చతుర్విధ బుద్ధియోగములచే పాపము లెల్ల నష్టములుకాగా, నాయన అచ్యుతేశ్వరుడాయెను కనుక ఈశ్వరవాసుదేవునకా మనుష్యుడభిన్నుడని, గుణపరీక్ష చేసి వేదవ్యాసాదులు వక్కాణించిరి.

జీవేశ్వరభేదాభేద సిద్ధాంతము

కొందరిట్లు వక్కాణింతురు :- ఈశ్వరునికంటె జీవులు కేవలము భిన్నులునుగారు, అభిన్నులునుగారు. ఎట్లన :- అవ్యయుడో షోడశియో మహామాత్రు డతడీశ్వర స్వరూపాధాయకుడు. స్వల్పమాత్రకుడగు నాయన జీవస్వరూపాధాయకుఁడు. అధియజ్ఞాను బంధములు ఈశ్వరునం దొకవిధముగను, జీవునం దొకవిధముగను జనించును. అందువలన నీ ప్రజాపతి, రెండు విధములవాడుగ నగును (1) భిన్నధర్ముడీశ్వరుడు. (2) భిన్నధర్ముడు జీవుడు; కాని, ఈ యుభయులందును, అభయుడు, లేదా నిర్విశేషుడు భేదమునొందడు. కనుక, నీశ్వరుడు జీవుడు నొకే ప్రజాపతి. ఇట్లు భేదాభేదములన్నవి వివక్షంబట్టి యుండును.

మరియును, ఈశ్వరునకు జీవులందుపభోగము, విభూతిచే యోగముచేనని రెండు విధములు. ఈశ్వరాంశముంగొని రూపొందుట విభూతి. వేరుగా నేర్పడు దానియందు పునః సంపర్కము యోగము. తేజః ప్రతిబింబ ఢేనములు జలమునకు విభూతి, సూర్య ప్రతిబింబోపరి సూర్యరశ్మి, ఫేనోపరిజలాప్లవము, యోగము.

"ఏతాంవిభూతిం యోగంచమమయోవేత్తి తత్త్వతః
సోఽ వికంపేన యోగేన యుజ్యతేనాఽ త్ర సంశయః"

అని ప్రతినగావించిన భగవానుడు విభూతి - యోగముల కుదాహరణములం గొన్నిటిం జూపెను. ఇట్లీ విభూతియోగ విలక్షణతచే నీ ప్రతిబింబములు బింబముకంటె భిన్నములు నభిన్నములునగును. ఫేనములును జలముకంటె భిన్నములు నభిన్నములు గదా! విభూతి - యోగములచే ద్విధాగృహీతములగు వానికి భేదసహిష్ణువగు నభేదము నొప్పుకొనవలయును గదా! సత్య - విశ్వములచే రెండుగా విభక్తమయిన యీసర్వము నంతకుమించి వేరేమియు కాదు. సత్యమయమగు నీవిశ్వమే ప్రజాపతి.

"యస్మాదన్యోనపరో అస్తిజాతో యత అబభూవ భువనానివిశ్వా
ప్రజాపతే నత్వదేతాన్యన్యో విశ్వాజాతాని పరితాబభూవ"
"సర్వంవాఇదం ప్రజాపతిర్యదిమేలోకా యదిదంకించ"

ఇత్యాదిగా శ్రుతుడగు నాప్రజాపతియే యీశ్వరుడు, ఆయన నుండియే జీవులయుత్పత్తి సంభవము కనుక, నీ జీవులెల్లరును ఈశ్వరవిభూతులు. ఈశ్వరుడు షోడశకళుడు, సర్వసృష్టియందు నభివ్యాప్తుడు. కనుక జీవులందు పర్యాప్తి నొందదన్నది లేదు. ఇట్లు ఈ జీవశరీరమందు జీవాత్మయు నీశ్వరాత్మయు, వేర్వేరుగ వలె నర్ధవిధాతలుగు నుందురు. ఇందు జీవుడంశతః స్వతంత్రుడు నధికముగా బరతంత్రుడును, చూడుడీ యీశ్వరవాక్యము:-

"ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేऽ ర్జున తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా"

జీవశరీరమందు రెండు విధములగు సృష్టి చూపట్టును. జీవుడు మనసుతో, నెంచి, చెప్పి, చేయునది జీవసృష్టి. ఇక, నతనియందగు, స్నాయు శిరా ధమనీ నాడీ సంచారములు, శ్వాసోచ్ఛ్వాసలు, త్వగసృఙ్మాంసమేదో మజ్జాస్థిశుక్రాది ధాతువికారములు, మనః - ప్రాణ - వాక్సృష్టులు, నన్నివెల్ల నీశ్వర చేష్టితములు. ఆయీ యీశ్వరాత్మ నీజీవాత్మ, యభేదముగ నాలంబించును. ఈశ్వరావ్యయాంశనుండిగదా, జీవావ్యయత్వము వెలసినది?

ఇక నీజీవేశ్వరుల వైకారికాత్మలు పంచపర్వములు గలవి భేదించునవి సృష్టి భేదముంబట్టి భిన్నతనొందును గదా! మహామాయా - యోగమాయా భేదమువలన నాయిరువురి గూఢాత్మయు భిన్నమనవచ్చునైనను, మాత్రా తారతమ్యమునందు విశేషభేదము లేనందువలన, భేదకల్పన శక్యము కాదు. పంచ పర్వములుగల వైకారికాత్మయన్నవో ప్రక్రమభేదముంబట్టి జీవేశ్వరులందు భేదముకలదిగా నగును. (ఈశ్వరాత్మ పంచపర్వములు వేరు, జీవాత్మ పంచపర్వములు వేరు) కనుక జీవు లీశ్వరభిన్నులని మహర్షులిట్లు వ్యపదేశించుచున్నారు.

"ద్వాసుపర్ణాసయుజా సఖాయా సమానంవృక్షం పరిషస్వజాతే
తయోరన్యః పిప్పలంస్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి"

మనుష్యవిగ్రహము వృక్షముగా నుపకల్పింపబడినది. శరీరస్థుడయ్యు నీశ్వరుడు కర్మఫలము ననుభవింపడు, భగవంతుడు సెలవిచ్చుచున్నాడు.

"నచమాంతాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ!
ఉదాసీన వదాసీన మసక్తంతేషు కర్మసు
అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయ మవ్యయః
శరీరస్థోపి కౌంతేయ ! నకరోతి నలిప్యతే
యథాసర్వగతం, సౌక్ష్యాదాకాశంనోపలిప్యతే
సర్వత్రావస్థితో దేహేతథాత్మా నోపలిప్యతే"

'ఈవచనము లవ్యయపరములుగాని యీశ్వరపరములుగా' వన్నను, ఈశ్వరుడవ్యయ సారుడే కనుక నవ్యయధర్మము లీశ్వరునందు చక్కగా నన్వయించునని యీ వచనముల నీశ్వరునందును సామంజస్యము నొందింపవచ్చును. ఇక, "కర్మఫల భోక్తృత్వమవ్యయునకీ క్రిందిశ్లోకములవలన స్మరింప బడుచున్నదే".

"భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరం
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వామాం శాంతిమృచ్ఛతి।
అహంహిసర్వ యజ్ఞానాం భోక్తాచ ప్రభురేవచ
నతుమామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతితే
సర్వేంద్రియ గుణాభాసం సర్వేంద్రియ వివర్జితం
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ
ఉపద్రష్టానుమంతాచ భర్తాభోక్తా మహేశ్వరః
పరమాత్మేతి చాప్యుక్తో దేహేస్మిౙ పురుషఃపరః"

ఇదేమన్నచో, ఇది జీవావ్యయపరముగా నెంచవలయును.

"తయోరన్యః పిప్పలంస్వాద్వత్తి" అని జీవావ్యయునకే ఫల భోక్తృత్వము శ్రుతి చెప్పుచున్నది గదా! "మఱి యీశ్వరావ్యయ - జీవావ్యయుల కనన్యత్వము చెప్పబడెగదా!" యన్నచో నిజమే, ఆయిరువురకు నభేదమున్నను, గుణసంజ్ఞ వలననౌపాధికమగు కర్మఫలభోక్తృత్వము

జీవావ్యయునకు దొలగదు, బింబ ప్రతిబింబముల కభేదాధ్యవసాయమున్నను, జల సాంగత్యమువలన నౌపాధికములగు వాయ్వాది కర్మజనిత తరంగాది దోషములు వస్తుతః లేనివయ్యు ప్రతిబింబమంద గపడుచున్నవికదా!

"మాత్రా స్పర్శాస్తుకౌంతేయ! శీతోష్ణ సుఖదుఃఖదాః
ఆగమాపాయినోఽనిత్యాః తాన్ తితిక్షస్వభారత!

కార్యకారణ కర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే
పురుషః ప్రకృతి స్థోహిభుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్
కారణంగుణ సంగోఽస్య సదసద్యోని జన్మసు"

ఇందు జన్మయన్నది జాత్యాయుర్భోగాది సర్వవిధ కర్మవిపాకోప లక్షణము. ఇక 'నిర్గుణం గుణభోక్తృచ' యని యవ్యయునకు నిర్గుణత్వము చెప్పబడుటన్నది, గుణముల కవ్యయాంతర్యామత్వము ప్రతిషేధింపబడుచున్నదిగాని బహిర్యామత్వము నుపయామత్వము కాదు, కాదన్నచో మరొకవిధముగ నెట్లు గుణభోక్తృత్వము సరిపడును? "కారణం గుణసంగోఽస్య" అను మొదలగువానిచే నట్లే తాత్పర్యమని యవతగతమగుచున్నదని తెలియవలయును.

అన్యోఽన్యభేదములుగల జీవులకభేదసిద్ధాంతము.

ఇట్లు జీవులకు నన్యోఽన్య భేదాభేదము లరయదగును. వైకారికాత్మల భేదముచే భేదోపపత్తి యున్నను, గూఢోత్మావ్యయపురుషుని యేకతంబట్టి జీవులెల్లరకు నభేదము సరిపడును. కనుకనే, సృష్టిభేదమువలననైన భూత పృథక్త్వము నాధానము సేయు సత్యమగు గూఢాత్మ యేకమేయని భగవంతుడు ప్రతినపట్టి చెప్పుచున్నాడు.

"సమంసర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్
వినశ్యత్స్వ వినశ్యంతం యఃపశ్యతి స పశ్యతి"
సర్వభూతేషుయేనై కం భావమవ్యయమీక్ష తే
అవిభక్తం విభక్తేషుతద్జ్ఞానం విద్ధిసాత్వికమ్
అవిభక్తంచ భూతేషు విభక్తమివచస్థితం
భూతభర్తృచతద్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణుచ
యదాభూత పృథగ్భావం ఏకస్థ మనుపశ్యతి
తతఏవచ విస్తారం బ్రహ్మసంపద్యతేతదా"

ఇట్లు క్షరాక్షర ప్రకృతులతో గూడిన యవ్యయపురుషుడు, సర్వజీవ సాధరణుడు, జీవేశ్వర సాధారణుడు నొకయాత్మ. జీవులయం దన్యోஉన్య భేదముంగూర్చు యోగమాయాభేదములు, జీవేశ్వరభేదముంగూర్చు మహామాయా యోగమాయాభేదమును అతితుచ్ఛములు. కాగా భేదబుద్ధి యన్నది అనవసర దుఃఖస్థకదా! ఆ యిదే సత్యమగు గూఢాత్మ.

అట్టి, ఈశ్వరావ్యయున కభిన్నుడగు సర్వజీవైకావ్యయుడు కృష్ణుడు. గీతయందలి భగవంతుడగు నవ్యయపురుషుని 'యహం' శబ్దమిదే. కనుడు:-

"అజోపిస న్నవ్యయాత్మా భూతానామీశ్వరోஉపిసఞ
ప్రకృతింస్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా
సర్వభూతాని కౌంతేయ, ప్రకృతిం యాంతిమామికాం
కల్పక్షయేపునస్తాని కల్పాదౌ విసృజామ్యహం
ప్రకృతింస్వామవష్టభ్య విసృజామి పునః పునః
భూతగ్రామిమంకృత్స్నం అవశం ప్రకృతేర్వశాత్
నచమాంతాని కర్మాణి. నిబధ్నంతి ధనంజయ!
ఉదాసీనవదాసీనం అసక్తంతేషు కర్మసు॥
బీజంమాం సర్వభూతానాం విద్ధి పార్థసనాతనమ్,

మత్త ఏవేతి తాన్విద్ధి నత్వహంతేషుతేమయి"
యచ్చాపిసర్వభూతానాం బీజం తదహమర్జున
నతదస్తివినాయత్ స్యాత్ మయాభూతం చరాచరం
త్రిభిర్గుణమయైర్భావైః ఏభిః సర్వమిదంజగత్
మోహితంనాభి జానాతి మామేభ్యః పరమవ్యయం
యస్మాత్ క్షరమతీతోఽహం అక్షరాదపిచోత్తమః
అతోఽస్మిలోకేవేదేచ ప్రథితః పురుషోత్తమః
యోమామేవమసమ్మూఢః జానాతి పురుషోత్తమం.
ససర్వవిద్భవతిమాం సర్వభావేనభారత"

ఈయన్నిట నస్మచ్ఛబ్దము జీవేశ్వరసాధారణుడగు నాయవ్యయ పురుషునే చెప్పెనది తగియున్నది. ఆ యవ్యయ పురుషుడు అన్వేష్టవ్యుడు, విజిజ్ఞాసితవ్యుడు, అనుధ్యాతవ్యుడు, ఉపాసితవ్యుడు.

ఇది ఈశ్వరజీవ సాధారణప్రజాపతి
కృష్ణరహస్యము.

వైకారికాత్మయగు నధియజ్ఞాత్మ.

అననేమో చూతము. అవ్యక్తమునుండి పంచవింశతి (25) కళలుగల యధియజ్ఞాత్మంగను గొందము. ఎట్లన :- (1) వాక్ప్రాణములని రెండుగా విభక్తమయిన యజుర్బ్రహ్మ ప్రాణములు. అందు పంచ పంచజనములు సత్రాహూయములుకాగా, నొక యధి యజ్ఞము కల్గుచున్నది. (2) భృగ్వంగిరులని రెండుగానయిన యధర్వబ్రహ్మ యాపస్సు. అందు పంచ పంచ జనములు సత్రాహూతములు కాగా, నొక యధియజ్ఞము కల్గుచున్నది. (3) విద్యావిద్యలని రెండుగనయిన జ్యోతిర్బ్రహ్మ వాక్కు. అందు పంచ పంచజనము లాహూతములుకాగా, ఒక యధియజ్ఞము కల్గును. (4) అన్నాదము యజ్ఞబ్రహ్మ. అందు పంచ పంచజనము లాహూతములుకాగా నొక యధి యజ్ఞము (5) అన్నము యజ్ఞబ్రహ్మయే. అందు పంచ పంచజనాహుతిచే నొక యధియజ్ఞము జనించును.

ఆయీ పంచ పంచజనాధియజ్ఞములకు, అక్షర - క్షర - దైవత - ఆత్మ - భూతములంబట్టి పేరులందు భేదముండు నెట్లన :-

(1) బ్రహ్మ	- ప్రాణః	- స్వయంభూ	- అవ్యక్తమ్	- సత్యం
(2) విష్ణు	- ఆపః	- పరమేష్ఠి	- మహత్	- ఆపః
(3) ఇంద్ర	- వాక్	- సూర్య	- బుద్ధి	- జ్యోతి
(4) సోమ	- అన్నమ్	- చంద్ర	- మనః	- అమృతం
(5) అగ్ని	- అన్నాదః	- పృథ్వీ	- భూతాత్మ	- రసః
అధ్యక్షరం	- అధిక్షరం	- అధిదైవతం	- అధ్యాత్మం	- అదిభూతం

యజ్ఞము ప్రజాపతియందురు. యజ్ఞములగు నీ యధియజ్ఞము లైదును ప్రజాపతులు. ఈయైదిటిచే రూపొందునొక యధియజ్ఞ ప్రజాపతియొకడు. కాగా, ప్రజాపతియన్నది (1)ప్రతిమాప్రజాపతి (2) ఆభూప్రజాపతి యని రెండు విధములగును. స్వయంభువు మొదలుగ చంద్రుడు చివరగ గల యీ యధియజ్ఞము లంతరాంతరీకృతములుగ (నొకట నొకటి) నుండును. కనుక ఒక యక్షరముగల వాడు (మొదటివాడు) చంద్రుడు. ద్వ్యక్షర (రెండవవాడు) పృథివి. త్ర్యక్షరుడు (మూడవవాడు) సూర్యుడు, చతురక్షరుడు (నాల్గవవాడు) పరమేష్ఠి, పంచాక్షరుడు (ఐదవ వాడు) స్వయంభువు.

ఇట్లు స్వయంభూ వైశ్వరూప్యమందు, చతురక్షరాదులు నల్వురధియజ్ఞు లంతర్భావము నొందుదురు. ఆయీ గర్భచరులు నల్వురును ప్రతిమాప్రజాపతులు. ఆభూ ప్రజాపతి ధర్మములు వీరియందు బూర్ణముగా నుండకున్నను, యజ్ఞము లగుటంబట్టి వీరెల్ల బ్రజాపతులని ప్రతిపత్తి. ఇక నీ పంచ భువనములను లోగొనియుండు వాడాభూ (ఆభవతి-ఇతి ఆభూ) ప్రజాపతి. సర్వభువనజాతమునకిందే యంతర్భావమగుట వలన నింతకంటె బరము నేయించుకయు విశ్వరూపము కల్గదు. కనుక నీ యాభూప్రజాపతిని శ్రుతి యిట్లగ్గించు చున్నది:-

"యస్మాదన్యోన పరోఽస్తిజాతః య ఆబభూవ భువనాని విశ్వా
ప్రజాపతి ప్రజయా సంరరాణః త్రీణిజ్యోతీంషి సచతే సషోడశీ"

సంరరాణ యనుచో సంవిదానయని పాఠాంతరము. ఎట్లయిన నొకటేయర్థము. జ్ఞానజ్యోతి - సోమజ్యోతి - అగ్నిజ్యోతి యని జ్యోతిస్సులు మూడు, జ్ఞానజ్యోతి యుపసంక్రమించుట వలననే మహదాత్మ - విజ్ఞానాత్మా - ప్రజ్ఞానాత్మ యన్నవి మూడును జ్యోతిస్సులు. పరాపర ప్రకృతివిశిష్టుడగు నవ్యయపురుషుడే ప్రజాపతి స్వరూపమునం దుపనిషత్తుగ నుండునని తెలుపనే షోడశీయని చెప్పబడినది. ఆ షోడశీపురుషు డవ్యక్తాత్మ జనితమగు నధియజ్ఞాత్మక వైకారికాత్మ సంపత్తితో గూడి ప్రజాపతి నాబడును. కనుకనే యీ ప్రజాపతికి మరొకవిధముగా త్రైవిధ్యము వినపడుచున్నది. (1) అనిరుక్త ప్రజాపతి (2) సర్వ ప్రజాపతి (3) ఉద్గీథప్రజాపతి అని.

అవ్యయుని పరప్రకృతులగు బ్రహ్మ - ఇంద్ర - విష్ణుల మధ్య బ్రహ్మయొక్క మూడు విధముల సన్నివేశముంబట్టి యీ మూడు భేదములు కల్గును. ఎట్లనః- (1) ఈయన హృదయ మందు ప్రతిష్ఠనొందు నంతవరకనిరుక్తుడు, హృద్యప్రజాపతి (2) ఈయన వషట్కారమంతయు విశ్వభువనముల నభివ్యాప్తి నొందునంత వరకు సర్వ (విశ్వ) ప్రజాపతి (3) ఈయన వషట్కారారంభకములగు ముప్పది మూడహర్గణముల మధ్య సంధియగు పదునేడవ యహస్సు సప్తదశప్రజాపతి యుద్గీథప్రజాపతి.

అనిరుక్తుడనబడువాడే సర్వము, ఉద్గీథమును. పురుషుడే, విద్యా - కర్మలంబట్టి (యథాకర్మ - యథావిద్యం) వేర్వేరుగా నేర్పడును. ఆయీ త్రైవిధ్యము ప్రతిమా ప్రజాపతులకు వేర్వేరుగ బ్రాతిస్వికమగునని యెంచవలయును. ఆభూప్రజాపతికి వేరె.

ఇట్లు వైకారికాత్మలగు పంచాధి యజ్ఞాత్మలకును. ఆభూ - ప్రతిమా భేదముచే ద్వైవిధ్య మేర్పడగా, నిందు, ప్రతిమాప్రజాపతి శుక్ల రూపము. ఆభూప్రజాపతి కృష్ణరూపము. ఏలయన, ప్రతిమల కాభువాత్మగదా! అది కృష్ణుడు. అన్వేష్టవ్యము - విజిజ్ఞాసితవ్యము - ఉపాసితవ్యము. ఇది దివ్యకృష్ణునందలి వైకారిక సత్యకృష్ణదృష్టి. ఇట్లు అమృతము - బ్రహ్మ - ప్రజాపతియని త్రిసత్యమగు <u>దివ్యకృష్ణరహస్యము</u> <u>ముగిసినది.</u>

శ్రీ

మద్భగవద్గీతాచార్య విజ్ఞానం

శ్రీ మద్భగవద్గీతోపదేశకాచార్య నిరూపణ మను గీతాకృష్ణుడు

చతుర్థ ప్రకరణము

జిజ్ఞాస్య విషయసంగ్రహము.

(1) గీతయందలి అస్మచ్ఛబ్ద వివక్షితార్థ నిరుక్తి.

(2) గీతోపనిషత్తు విజ్ఞానశాస్త్రము

(3) విశుద్ధావ్యయుడు గీతాకృష్ణుడు.

(4) గీతాకృష్ణుని, శూన్యపూర్ణస్థాన వివేకము.

(5) యోగమాయా ప్రభావమువలన శూన్య సత్యస్థానమందు పూర్ణసత్యావతారము.

(6) గీతాకృష్ణునికిజెందిన నవధాభక్తి.

(7) అద్వైతకృష్ణునకు యోగమాయావశముచే నానాత్వము.

(8) ఆంశిక యోగమాయానివృత్తినొందగా, శేషయోగమాయాంతర్హిత సత్యుడగు నవ్యయపురుషుడు (ఆత్మ).

(9) యోగమాయాత్యంతిక నివృత్తితో, కృష్ణాద్వైతసిద్ధి.

(1) గీతయందలి అస్మచ్ఛబ్ద వివక్షితార్థనిరుక్తి

ఇట, నీగ్రంథమందలి మొదటి ప్రకరణము మరొకమారరయవలయునని పాఠకులను గోరెదము. అందు కృష్ణత్రైవిధ్య నిరుక్తికి జెందిన, పదమూడు విధములగు గీతాప్రమాణవచనము లుదహరించపబడినవి, వానినొక మారు మననము సేయవలయును.

(1) ఇతిహాస మర్యాదంబట్టి చూచుచో గీతయందలి అహంశబ్దముచే స్వీకరింపబడిన గీతోపదేష్టయగు కృష్ణుడు, దేవకీవసుదేవులకు బుత్రుడు, మానవుడనియే తోచును. ఇంత వరకు సత్యుడను నవ్యయపురుషుడు కృష్ణుడని చెప్పబడినది. ఆయీ యర్థమెట్లు సరిపడును? అన్నచో.

(2) అవశ్యముగ, దేవకీపుత్రుడే గీతాశాస్త్రోపదేష్టయని తలతుము కాని, గీతయందు అహంశబ్దముచే గ్రహింపబడిన కృష్ణుడాసత్యానామకావ్యయ పురుషుడేయని వైజ్ఞానిక మర్యాదంబట్టి చూతుము. గీతయం దహం శబ్దముచే నంతటను దేవకీపుత్రుడే వివక్షితుడు కాలేదు. గీతావాక్యోపదిశ్యమాన విజ్ఞానార్థము, దేవకీపుత్రునందో, తదాత్మవిశేషమందో, సంపూర్ణముగా సామంజస్యమునొందదు. ఎట్లన:-

(3) ఈ భగవద్గీతయందంతటను, కృష్ణభగవానుడు, అహంశబ్దముచే నధికముగ దన్నుపలక్షించియే కృష్ణమహాత్మ్యమును వర్ణించెను. అందింతకును (1) వసుదేవజనిత శరీర విశిష్టుడగు వ్యక్తి విశేషమనియా? (2) ఆశరీరమం దుపహిత మయిన జీవాత్మయనియా? (3) జీవాత్మ సామాన్యమనియా? (4) సర్వజీవాత్మలయందు ననుస్యూతమగు నీశ్వరాత్మయనియా? (5) జీవేశ్వర సాధారణాత్మ సామాన్యమనియా? అభిప్రాయ మేమనుకొనవలయును? ఇందు, మొదటివి కాదు,

"ఇమం వివస్వతేయోగం ప్రోక్తవానహమవ్యయం
వివస్వాన్ మనవేప్రాహ, మనురిక్ష్వాకవేஉబ్రవీత్"

అన్న కృష్ణవచనమున కర్జునుడు,

"అపరంభవతోజన్మ పరంజన్మ వివస్వతః
కథమేతద్విజానీయాం, త్వమాదౌప్రోక్తవానితి"

అనుటయు, భగవానుడు సమాధానపఱచుచున్నాడు:-

"బహూనిమేవ్యతీతాని జన్మానితవచార్జున
అజోపిసన్నవ్యయాత్మా భూతానామీశ్వరోஉపిసన్
ప్రకృతింస్వామధిష్టాయ సంభవామ్యాత్మ మాయయా"

ఈవిధముగ ప్రతినచేయు భగవంతునిచే తదీయ శరీరభక్తి (భాగ) విశేషమునకు వ్యతిరేకముగనున్న విశుద్ధ ప్రత్యగాత్మావ్యయమం దహంశబ్దమునకు వృత్తియని చెప్పదలచినదయ్యెను గదా! కనుకనే, రెండవదియుగాదు; వివస్వత్సంప్రదానకోప దేశకాలమందా యాత్మయే, వాసుదేవ శరీరమందున్నదా? కనుక మూడవదియు కాదు. వివస్వంతుడు వైవస్వతుడు, ఇక్ష్వాకువు మొదలుగాగల వారందరు నొకేయాత్మ యనుకొన్నచో గురుశిష్య వ్యవహారమెక్కడ ? కనుక నాలుగవదియు గాదు, "బహూనిమేవ్యతీతాని జన్మానితవచార్జున' యని ప్రతిపాదించు భగవంతునిచే స్పష్టముగ, నీశ్వరభావ వ్యతిరేకముగ, దనయందు జన్మమరణ ధర్మములుగల జీవాత్మాభిమానవ్యపదేశము సరిపడునా? ఇక పంచమపక్షమునుగాదు. ఈశ్వరాత్మ యేకత్వము గలది, సర్వజ్ఞత్వ - సర్వశక్తిమత్వాద్యసాధారణ ధర్మత్వముచే నుపపన్నము కనుక బహుశక్తిత్వముగ దానికిని, అల్పశక్తులుగల జీవాత్మకును సామ్యగ్రహణ మయోగ్యము కదా! నక్క యెక్కడ దేవలోక మెక్కడ?

అయినచో అహంత్వముచే వివక్షితమగు కృష్ణాత్మ యేదియన్నచో, నవశ్యముగ గీతయందలి అహంశబ్దము కృష్ణపరమే యనదగును. అహంశబ్దమునకు బ్రత్యగాత్మయందే వృత్తికదా! అందు కృష్ణునకేగదా ప్రత్యగాత్మత? మఱియు, సామంజస్యమెట గుదురునో, అటనే శాస్త్రార్థముగదా, వక్తృతాత్పర్యనిర్ణయమటనే కదా! (చూడుడు ఈ గ్రంథమందె 17 మొదలు 20 పేజీ వరకు)

అనిరుక్త - సర్వ భేదములచే ప్రజాపతికి రెండు రూపములుకదా! తదభిన్నమగు సత్యమును, హృద్యసత్యము - త్రివృత్సత్యమునని రెండు విధములుగ దెలియనగును. ఇందు, హృద్యసత్య మమృతము. దాని కావరణము త్రివృత్సత్యము. మఱియు, షోడశకళుడగు పురుషుడు హృద్యుడు. ఆయనయే, వ్యక్తావ్యక్త ప్రకృతివిశిష్టుడై, సర్వవికార

ప్రపంచ సహితుడై త్రివృత్సత్యమనబడును. ఇందు, హృద్యుడు యోగమాయా ప్రత్యావరణము వలన, నప్రకాశుడై కృష్ణుడగును. ఛందో భాషయందప్రకాశార్థపరము కృష్ణశబ్దము. కనుకనే, ఇద్ధారూపమున నప్రకాశవృత్తిగల యగ్నియందు కృష్ణశబ్దవ్యపదేశము వినబడుచున్నది.

"కృష్ణోఽస్యాఖరేష్టోఽగ్నయేత్వా జుష్టం ప్రోక్షామి"
"కృష్ణోవైరూపంకృత్వా ప్రావిశస్త్వం వనస్పతీన్"

ఇట నప్రకాశత యన బాహ్యేంద్రియముల కెఱుకపడమి యని వివక్షితము. ఆయీ రెండు విధముల సత్యార్థము నాత్మయే. అందొక సత్యార్థము ప్రకాశము - నొక యప్రకాశము నున్నది. ఎట్లన, త్రివృత్తన్న సత్యమమృతము, హృద్యము - మనోమయమునగు సత్యమం దున్నదని యిట్లు వినబడుచున్నది :-

"ఏష ప్రజాపతిర్యద్ హృదయం - ఏతద్బ్రహ్మ - ఏతత్సర్వం - తదే తత్ త్ర్యక్షరం హృదయమితి. హృ ఇత్యేకమక్షరం - ద ఇత్యేకమక్షరం - యమ్ ఇత్యేకమక్షరమ్ - ఇతి. తద్వైతదేవతదాస, సత్యమేవ - సయోహైతం మహద్యక్షం ప్రథమజంవేద - సత్యం బ్రహ్మేతి- జయతీమాన్‌లోకాన్ - సత్యంహ్యేవబ్రహ్మ - ఆపఏవేదమగ్రఆసుః తా ఆపః సత్యమసృజంత- సత్యంబ్రహ్మ - బ్రహ్మప్రజాపతిం - ప్రజాపతిర్దేవాన్ - తేదేవాసత్యమేవోపాసతే - తదేతత్ర్యక్షరంసత్యం - ఇతి - స ఇత్యేకమక్షరం - తీత్యేకం - యమిత్యేకం - ప్రథమోత్తమే అక్షరేసత్యం - మధ్యతోఽనృతం - తదనృతముభయతః - సత్యేవ పరిగృహీతం - సత్యభూయమే భవతి - నైవంవిద్వాంస మనృతంహినస్తి - తద్యత్ తత్ సత్యం - అసౌస ఆదిత్యః - మనోమయోఽయంపురుషః భాః - సత్యః - తస్మిన్ అంతర్హృదయె - సఏష సర్వస్యేశానః - సర్వస్యాధిపతిః - సర్వమిదం ప్రశాస్తి - యదిదంకించ-" "హృదయేహ్యేవ సత్యం ప్రతిష్ఠితంభవతి" (బృహ 3-9-23) మరియును వినుడు.

"ద్వేవావ బ్రహ్మణోరూపే మూర్తంచైవా మూర్తంచ, మర్త్యంచామృతంచ, సచ్చత్యచ్చేతి- సతఏషరసః యఏషతపతి, అథత్యస్యైష రసోయఏష ఏతస్మిన్ మండలేపురుషః - అథనామధేయమ్ - సత్యస్య సత్యమితి - ప్రాణావైసత్యం - తేషామేష సత్యం (బృహ - 2-3-6)

గీతయందలి అస్మచ్ఛబ్ధ వివక్షితార్థనిరుక్తి

ఆత్మా - ప్రాణములు - పశువులునను మూడు ధాతువులుగల ప్రజాపతి యందు, పశుగ్రామముంబట్టి ప్రాణములకును, అనూచీన ప్రాణముకంటె ముఖ్యప్రాణమునకును సత్యత్వమని భావము మరియు వినుచున్నాము:-

"త్రయంవా ఇదంసర్వం - నామ - రూపం - కర్మేతి త్రయం సదేకమమృతమాత్మ - అత్మా ఉ ఏకస్సః ఏతత్రయం - తదేతదమృతం - సత్యే నచ్ఛన్నం - ప్రాణోవా అమృతం - నామరూపేసత్యే - తాభ్యామయం ప్రాణశ్ఛన్నః (బృహ 1-6-1)

ఆయీ యమృతసత్యాచ్ఛాదకమగు త్రివృత్సత్యము యోగమాయగా, "నాహంప్రకాశః సర్వస్యయోగమాయా సమావృతః" గీత వాకొనుచున్నది. అందు, యోగ ప్రతియోగ్యనుయోగి రూపములచే యోగసిద్ధిరూపముగా నీ యోగమాయకు త్రివృత్తని సంజ్ఞ యుపపన్నమగు చున్నది. ఆ యోగమాయచే నూతనోత్పాదితానృత రూపముచే, కారణమగు నాత్మయొక్క తొల్లిటి స్వకీయాఖండరూపము నిగూఢమగుంగాన బ్రకాశింపదు. ఒక యగ్నికే కల్పితఖండరూపములు ప్రాణాపానములు. వాని యాగమువలన బుట్టినది వైశ్వానరూపము, తాప, అనాహతశబ్దములచే శరీరమందు ప్రకాశించుచున్నది. అట్లే యిచ్చటను తెలియనగును. మౌలికమగు నగ్నిరూపమన్ననో, వనస్పత్యాదులందు బ్రవేశించి యభివ్యాప్తినొందుచు, చక్కగా నెఱుకకురాదు. ఇట్లే యీ యవ్యయుడను నాత్మయు విశ్వప్రవిష్టుడు. సర్వత్రాభి వ్యాప్తుడునయ్యు, స్పష్టముగా బ్రకాశింపడు కనుక కృష్ణుడని వాకొనబడుచున్నాడని యెంచదగును. ఆయన యిట్లధ్యాత్మముగ, సత్యమగు హృదయమందు నిగూఢుడైయుండెగాన, కృష్ణుడని వ్యాఖ్యానింపబడెను. ఇక :-

అటనే విశ్వమయ త్రివృత్సత్యుడగు నింకొకడు, శుక్లరూపము. అయినను 'యావద్విత్తం తావదాత్మా' యను సిద్ధాంతముంబట్టి యా హృద్యకృష్ణుడే తొమ్మిది స్వరూపములచే గ్రమముగా నవతరించుచు బర్యాప్తినొందుచున్నాడు. ఇట్లు కృష్ణావతారములగుట వలన నా సత్యావతారములందును కృష్ణశబ్ద మనువర్తించుచుండునని భావింపవలయును.

ఒక పూర్వపక్షము :- "ఇదియు తెలియశక్యము కానిది. సత్యుడగు నీశ్వరావ్యయపురుషుడహమని యంగీకరించినను నిస్తరణము లేదు. ఎట్లన:- పరమాత్మావ్యయ పురుషుడన్నహృద్యకృష్ణుడేగదా, విశ్వశరీరుడయ్యు నశరీరుడు - శారీరోపహితుడునని చెప్పదలపబడుచున్నాడు? ఇక గీతయందన్ననో యీ భగవంతుడు, "ఇమం వివస్వతేయోగం ప్రోక్తవానహమవ్యయం" అనుచున్నాడు. అదియొక శరీరియందైన వ్యపదేశమనదగును. అనగా, నీశ్వరావ్యయుడు స్వయముగ నవ్యయము నొకజీవునకు జెప్పవలయునని సంభవించుచున్నది. కనుక, నీయస్మచ్ఛబ్దము గీతయందవశ్యముగా, జీవశరీరపరమనియే యనుకోవలెనుగాని, అశరీరియగు నీశ్వరాత్మ పరమనుకొనరాదు. "అటుగాదు యెట్లో యటనది యీశ్వరీయ విశుద్ధావ్యయ పర" మనుకోవలయునన్నచో "బహూనిమేవ్యతీతాని జన్మాని తవచార్జున" అను, తవ - మమ - యను భేదమేల? అవ్యయపురుషుడంతట నొకటేకదా!" అన్నచో,

సమాధానము :- సత్యమే, అశరీరమగు విశుద్ధావ్యయమే గీతయందలి యహంపదార్థమందుము. అనుపసృష్టమో ఉపసృష్టమో, ఏదేని యుపచారము కానిండు సర్వధా విశుద్ధావ్యయమే అహంపదార్థమనవలయును. ఉపసృష్టస్థానము వ్యవహారము. అందునుతదుపసర్గమం దుపహితమయిన సత్యమందె బుద్ధియుంపదగును. కనుకనే పూర్వయుగమున, వివస్వత్ సంప్రదానకోపదేశ కాలమందు. అవ్యయుడేశరీరావచ్ఛిన్నుడైయుండెనో, అతడపుడా శరీరప్రత్యగాత్మ ప్రతీకవిధమున, బ్రవర్తించు నవ్యయాత్మ కృష్ణుడు వివస్వంతునకు విజ్ఞానముంజెప్పెను. ఇకనిపుడు మరల నీదేవకీ పుత్రునందు తచ్ఛరీరావచ్ఛిన్నుడై యందలి ప్రత్యగాత్మ ప్రతీకవిధమునే యాయర్జునకుపదేశించెను. అందు రెండు శరీరములు నుపాధులే కనుక వానిని లెక్కగాగొనక యభేదము నెంచియే "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయం" అని వక్కాణించెను. ఆయీ విషయము జహదజల్లక్షణగా నెఱుంగనగును. "మధుర యందు బాలుడుగ నున్నవాడే, ద్వారకయందు వృద్ధుడు" తత్త్వమస్యాదులందు భాగత్యాగలక్షణచేతనే భేదాభేద వ్యవహారము గదా! అట

నుభయశరీరములను లెక్కగొనుచో నభేదోపదేశ మసంభవము. మఱి తవ - మమ - యను భేదోపన్యాసమన్ననో, శరీరపరిగ్రహ పరిత్యాగ లక్షణముగల యవ్యయ ధర్మమునకు ప్రతిశరీరమందును సమానముగా బ్రవృత్తి యుండునని తెలియబరచుటకే. ఇందుచే, నీకృష్ణార్జునుల, భిన్న శరీరములం దుపహితమయిన యొక యవ్యయమందు బుద్ధి పర్యవసించును. కనుక నిందేయనుపపత్తియు లేదు.

మఱొక పూర్వపక్షము :- ఈశ్వరునకును, జీవులకును పెక్కు ప్రాతిస్వికధర్మములు భేదించును. అవి యవశ్యముగ నాయా యుపసర్గధర్మములే యగును. ఏలయన, అవ్యయ ధర్మము లీశ్వరునందును, జీవులందును సమానములుగనే యుపపన్నములగును గదా! ఇట్లుండగా, విశుద్ధావ్యయుడు, విశ్వోపసృష్ణ డీశ్వరుడు, శరీరోపసృష్టులు జీవులు తప్పక భిన్నులే యగుదురు. విశేషణభేదములచే వీరికి భేదములు తప్పవు గదా! వీనియందీ గీతయందలి యహంశబ్ద మేవిశేషమును లేకుండ (సమముగ) బ్రవర్తింపజేయనైతికాదు. ప్రవృత్తినిమిత్త మొకటియన జెల్లదు. ప్రవృత్తినిమిత్త భేదమురాగా, ననేకార్థాపత్తి వచ్చిపడునన్నదియు నగపడదు. గీతయందంతటను, అవిశేషముగా నహంశబ్దమునకుపచార మగపడుచున్నది కదా! ఇట్లయినచో నిటనీజిజ్ఞాస కల్గుచున్నది. ఏమన:- అహంశబ్దముచే జెప్పదలచిన యవ్యయ డనుపసృష్టస్థానుడా? ఉపసృష్టస్థానుడా? ఉపసృష్టుడన్నచో, విశ్వోపసృష్టుడీశ్వరుడా? శరీరోపసృష్టుడగు జీవుడా? ఎటుజూచిన నాయా విరుద్ధధర్మోపచార మగపడుచున్నందున, బొత్తిగా సరిపడదు. ఎట్లన:- "మమైవాంశో జీవలోకే జీవభూతస్స నాతనః" అని జీవ నిరూపితాంశిత్వము గల్గిన జీవాతిరిక్తుడు గదా మమ శబ్దముతో జెప్పదలచిన వాడు? కనుక, శరీరోపసృష్టజీవాత్మ అహంపదార్థముకాదు. మఱి, విశ్వోపసృష్టుడీశ్వరుడు నహంపదార్థము కాదు.

"బహూనిమే వ్యతీతాని జన్మాని తవచార్జున
తాన్యహంవేదసర్వాణి నత్వంవేత్థ పరంతప!
బహూనాం జన్మనామంతేజ్ఞానవాన్ మాంప్రపద్యతే

వాసుదేవః సర్వమితి సమహాత్మా సుదుర్లభః
ఏతాన్యపితుకర్మాణి సంగంత్యక్త్వాకరోతియః
కర్తవ్యానీతిమేపార్థ! నిశ్చితంమతముత్తమం"

ఇత్యాదులందు జన్మమరణధర్మియగు జీవాత్మకే అస్మచ్ఛబ్దము చెప్పదలచినదయ్యెగదా! ఇక అనుపసృష్టమగు నవ్యయాత్మయు నహంపదార్థ మనజాలము:-

"సమోఽహం సర్వభూతేషు నమేద్వేష్యోస్తి నప్రియః
యేభజంతితుమాం భక్త్యామయితే తేషుచాప్యహం॥
యోమాంపశ్యతి సర్వత్ర సర్వంచ మయిపశ్యతి
తస్యాహంనప్రణస్యామి సచమేన ప్రణశ్యతి"

అని యిట్లవ్యయాత్మకు సర్వభూతోపసర్గము చెప్పబడినది గదా! కనుక నొకయర్థమునను నిల్కడలేని యహంశబ్దము సందిగ్ధమే అన్నచో,

సమాధానము :- గీతయందు దేవకీవసుదేవుల పుత్రుడగు కృష్ణుడొకడే ప్రత్యగాత్మతచే నహంపదార్థమగును కనుక, ప్రవృత్తినిమిత్తము భేదమునొందదు. అహంశబ్దవృత్తి ప్రత్యగాత్మయందే నిరూఢముకదా! శరీరాభిమానియై శరీరాతిరిక్తమగు నొక యాత్మయే ప్రత్యగాత్మకాని, శరీరవిశిష్టము కాదు. ఆయీ యాత్మ భూతాత్మయనికొందరు, కాదు భూతాత్మ కధిష్ఠాతయగు క్షేత్రజ్ఞాత్మయని కొందరు, అదికాదు క్షేత్రజ్ఞాత్మ కతిరిక్తమగు నక్షరమాత్మయని కొందరు ననుకొనుచుండగా, నాయీ విషయమున, గీతయందు భగవంతుడు వాకొనుచున్నాడు:-

"యస్మాత్ క్షరమతీతోఽహం అక్షరాదపిచోత్తమః
అతోఽస్మిలోకేవేదేచ ప్రథితః పురుషోత్తమః"

ఇట్లీ క్షరాక్షరులకు బైవాడగు నొక యవ్యయపురుషుడు ప్రత్యగాత్మయని అదే అహంపదార్థమని భగవద్గీతా శాస్త్రార్థము. ఆ యాత్మసత్యుడు. తక్కిన యెల్ల యాత్మలవృత్తులును

తదధీనములు కదా! ఆయాత్మ, అనుపసృష్టమో, ఉపసృష్టమో, ఈశ్వరస్థానమో, జీవస్థానమో, లేదా, భూతాత్మస్థానమో, క్షేత్రజ్ఞస్థానమో, ఏమేనికానిండు, నిర్విశేషముగ నంతటను గీతయం దహంశబ్దముచే జెప్పబడుచున్నదనుట కేయనుపపత్తియు లేదు. శబ్దవ్యవహారకాలమందాయా యుపాధివ్యపేక్ష యందేని, యంతటను, నిరుపాధి కావ్యయునకే అహంత్వము వివక్షితము. కనుకనే, "వృష్ణీనాం వాసుదేవోఽస్మి - పాండవానాం ధనంజయః" అను నీమొదలగు విజ్ఞానోపదేశములుపపన్నములగుచున్నవని యెంచవలయును.

వేరొక పూర్వపక్షము :- సత్యుడగు నవ్యయపురుషుడు ప్రత్యగాత్మతంబట్టి యహంపదార్థమగుచో, యది యనుపసృష్టమో, విశ్వోపసృష్టమో, శరీరోపసృష్టమో అయినను విశేషముతో బనిలేదన్నచో, శరీరవిశిష్టుడగు దేవకీపుత్రుడు. వాసుదేవుడే గీతయందంతటను, అవిశేషముగ నహంపదార్థమని యెందుకంగీకరింపరాదు? శరీర ముపలక్షణమనుకొన్నపుడు, జీవసామాన్యమందుగాని, ఈశ్వరునందుగాని, విశుద్ధావ్యయునందుగాని, ఆ యహం పదార్థమును ప్రయోగింపవచ్చునుగదా!" అన్నచో

సమాధానము :- శరీర మపరివర్తనీయము, నాత్మ యందు నిత్యమునగుచో, నీ పూర్వ పక్షము సత్యమే, సంభవమే కావచ్చును. శరీర సామాన్యోపపత్తి నిత్యత్వమున్నను, శరీర విశేషమునకు నిత్యత్వముండదు కనుక, దానికి కార్యత్వము నియతము. కారణమందే కాని, కార్యమందు సత్యశబ్దము జెప్పము. సత్యుడగు నీకృష్ణభగవానుని కార్యపదార్థమనజాలము. సువర్ణము మూలముగాగల స్వర్ణమయములగు ననే కాభరణములం దవిశేషముగ హిరణ్యశబ్ద మనువర్తించును. కాని, కార్యపర్యాయముల యన్యోన్యావస్థా పరివర్తనమందును పూర్వపర్యాయ శబ్ద మన్యపర్యాయమం దనువర్తింపదు. అట్లే యిటను, సత్యావ్యయ వివర్తరూపులగు ఈశ్వర-జీవులందీ యాత్మయెడ సత్యశబ్దము తగురీతి ననువర్తించును. దేవకి పుత్రుడు వాసుదేవుడితరజీవునందుగాని, యీశ్వరునందుగాని, వ్యపదేశింపనలవిగానివాడు. ఏలయన జీవప్రాణ విశేషుడగు నతడితర సర్వవిధ జీవప్రాణివలె కార్యపర్యాయత్వమునకు జెందినవాడే యనుకొనదగును గదా! కనుక సత్యుడగు నాత్మావ్యయపురుషుడే

గీతాకృష్ణుడనదగును గాని, యేవిధముగను శరీరవిశిష్టమనుష్యుడు గీతయందలి యహంపదార్థమనజాలము.

గీతాశాస్త్రోపదేశకుడగు యోగేశ్వరుడు, వాసుదేవ కృష్ణభగవానుడు, పైని జెప్పబడిన యా సత్యకృష్ణావతారమని మహర్షు లెఱుంగుదురు. కనుకనే గీత యందటనట నత్యల్పముగా, దేవకీపుత్ర వాసుదేవ కృష్ణాభిప్రాయముంగొని యస్మచ్ఛబ్దము ప్రయోగ మగపడుచున్నది. అవధరింపుడు:-

"బహూనిమే వ్యతీతాని జన్మాని తవచార్జున"
"జ్ఞానంతేఒహం స విజ్ఞానమిదం వక్ష్యామ్య శేషతః"
"యేమేమతమిదంనిత్యం నానుతిష్ఠన్తి మానవాః"
"ఇదంతుతేగుహ్యత మం ప్రవక్ష్యామ్యనసూయవే"

ఇత్యాదులు. ఇంతకును దేవకీపుత్రునకు గీతోపదేశకత్వము సిద్ధమయినను, గీతా నిరూపయితవ్యమగు నహంపదార్థత్వమేమో నిశ్చితముకాలేదు:-

"మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ!
మయిసర్వమిదంప్రోతం సూత్రేమణిగణాఇవ
మమయోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భందధామ్యహం
తాసాంబ్రహ్మమహద్యోని రహంబీజప్రదఃపితా"

ఇత్యాదులం దస్మచ్ఛబ్దముచే జెప్పదలచిన యర్థములకు, శరీరావచ్ఛిన్నుడగు దేవకీపుత్రునందు జెప్పవీలుచిక్కకున్నందున, సత్యుడగు నవ్యయపురుషుడు, గీతయందు వ్యాఖ్యానింపదగిన యహంపదార్థమగుట వలన, నాయనయే గీతాకృష్ణుడని స్థితి.

2. గీతోపనిషత్తు విజ్ఞానశాస్త్రము

ప్రమేయాభిమానముగల దార్శనికవివేచకుల ప్రతిపత్తి సిద్ధాంతము జగత్ - జీవుడు - ఈశ్వరుడునని త్రికాండత్వము, ఈశ్వరపరమత్వమును. ఇక - ప్రమేయము సమీక్షసేయు వైజ్ఞానిక వివేచకుల ప్రతిపత్తి సిద్ధాంతము, జీవుడు. పరంబ్రహ్మయని త్రికాండత్వము, ఈశ్వరమధ్యమత్వమును.

నిర్ధర్మకము - సర్వధర్మోపపన్నమునని యాత్మకు ద్వైవిధ్యము; కాగా, సర్వధర్మోపపన్న మన్నది అల్పమాత్ర - మహామాత్రయని మరల రెండు విధములగుటతో ప్రమేయత్రికాండతచే విశేషోపపత్తి కల్గుచున్నది కదా! మరియు అసంజ్ఞత్వ - అంతఃసంజ్ఞత్వ - ససంజ్ఞత్వరూపములచే నాత్మకు త్రివిధత యుపపన్నమగుటచే జడజగత్తులకు, జీవులందె యంతర్భావము సంభవము గదా! లేదా

ఈశ్వరాత్మయొక్క ప్రకృతివలన కల్గిన (మన) బాహ్యజగత్తున కీశ్వరునందును, జీవాత్మయొక్మ ప్రకృతివలన గల్గిన (మన) యంతర్జగత్తునకు జీవాత్మయందును, అంతర్భావమని తెలియవలయును. ఇట్లు ఈ జగత్తు జీవే - శ్వరులకంటె వేరేమియు గాదు. పరపురుషుడగు నవ్యయుడు (1) విశ్వాతీతుడు, (2) విశ్వాత్మ, (3) విశ్వమునని మూడువిధములుగ వ్యవస్థనొందును. ఇందు, చేతనాచేతనములగు జీవజగద్రూపములచే విభక్తమయిన యీ విశ్వమన్నదొక రూపము. విశ్వాత్మయగు నీశ్వరుడొకరూపము. ఆయీ రెంటి కతిరేకముగనుండునది విశ్వాతీతము తృతీయరూపము. కనుక నీ యవ్యయపర మత్వము వైజ్ఞానికపంథ. ఇట్లు ప్రతిపత్తి విలక్షణతనుబట్టి గీతోపనిషత్తు విజ్ఞానశాస్త్రము గాని, దర్శనశాస్త్రము కాదని తెలియనగును.

"అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే
పరస్తస్మాత్తుభావోఽ న్యోఽ వ్యక్తోఽ వ్యక్తాత్సనాతనః
యః స సర్వేషుభూతేషు నశ్యత్సునవినశ్యతి
సర్వభూతాని కౌంతేయ, ప్రకృతింయాంతిమామికాం,
అవ్యక్తోఽ క్షర ఇత్యుక్తః తమాహుః పరమాంగతిం
యంప్రాప్యననివర్తన్తే తద్ధామపరమంమమ
పురుషః సపరః పార్థ! భక్త్యాలభ్యస్త్వనన్యయా,
యస్యాంతస్థానిభూతాని యేనసర్వమిదంతతమ్
నచమాంతాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ!
ఉదాసీన వదాసీనమ్ అసక్తంతేషుకర్మసు
మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్
హేతునానేనకౌంతేయ, జగద్విపరివర్తతే "

ఇట్లు ఈశ్వర శరీరమందుగాని జీవశరీరమందుగాని, యధిష్ఠించియుండు పరపురుషుడు, నిర్ధర్మకుడునగు నవ్యయుడు ప్రకృతిద్వారా జగదుద్భావనసేయువాడు, ఈశ్వర జీవులకంటె వేరగురూపముతో జెప్పబడెగదా! గీతోపనిషత్తున కీవిజ్ఞాన సిద్ధాంతమందే పక్షపాత మగపడుచున్నది.

---

3. విశుద్ధావ్యయుడు గీతాకృష్ణుడు.

గీతయందు ప్రయోగింపబడి, ప్రత్యగాత్మైకార్థములగు నస్మచ్ఛబ్దములకు, భిన్న భిన్నములగుననేక తాత్పర్యములనుభూతికి వచ్చుచుండుట వలన, పదార్థసామంజస్యము లేదని, వాక్యార్థానుగమము కుదురదని, వానికి సామంజస్య - స్వారసికత్వము గూర్పనై, కృష్ణుడు మూడు విధములుగ (1) మానుషుడు - (2) ఈశ్వరుడు - (3) అవ్యయుడు నని వ్యవస్థగావింపబడినది. ఎట్లన :-

విశుద్ధావ్యయుడు గీతాకృష్ణుడు

(1) మానుషకృష్ణుడు:- జీవుడు - అల్పగుణుడు - నిరుక్తుడు - యోగేశ్వరుడు - వాసుదేవుడు - గోకులవిహారి.

(2) దివ్యకృష్ణుడు :- ఈశ్వరుడు - మహాగుణుడు - అనిరుక్తుడు - పరమేష్ఠి - త్రిసత్యుడు - గోలోకవిహారి.

(3) గీతాకృష్ణుడు :- అవ్యయసత్యుడు - నిర్గుణుడు - నిరుపాఖ్యుడు పరబ్రహ్మ - పురుషోత్తముడు - హృదయవిహారి.

ఇందు, మానుషేశ్వరులు వరుసగా, క్షుద్రవిరాట్ - మహావిరాట్ ప్రజాపతులు, అల్పజ్ఞ - సర్వజ్ఞులు - అనిట్లనేక వైధర్మ్యములుండుటచే, ఒకే యస్మచ్ఛబ్ధముచే నొకనింబరిగ్రహించిన రెండవవాడు పరిగ్రహింపబడినట్లు కాదు, సరిగదా మూడుస్థానములకు బూర్ణసామంజస్యము మొదలే కుదరదు గనుక, అవ్యయ పరముగా నీ యస్మచ్ఛబ్దము నంగీకరించుచో తన విశుద్ధావ్యయ స్థానమందును, ఈశ్వరావ్యయ స్థానమందును, మానుషావ్యయ స్థానమందురు, స్వారస్యముగనే సామంజస్యము కుదురగలదు. ఈవిధముగా:-

వాసుదేవలక్షణ మానుషావ్యయ కృష్ణస్థానమం దాత్మయగు నవ్యయుని మొదట నిరూపించి, పరమేష్ఠీశ్వర లక్షణ దివ్యకృష్ణ స్థానమందా యవ్యయునే నిరూపించితిమి. ఇక బ్రస్తుతము విశుద్ధస్థానమందాయాత్మయగు నవ్యయుని నిరూపింపనై యనుక్రమింతుము. ఇట నీశ్వరమానుషోభయ సాధారణుడగు నీ యవ్యయుడు, పరమాత్మ విశ్వవికాస వికాసము కొరకు బ్రవర్తించువాడని ప్రదర్శింతము.

(1) ఆనంద విజ్ఞానమనస్సులచే త్రిధాతుకము, జ్యోతిర్మయము - విద్యాకళయునగు నాత్మ భక్తి (భాగము) ఆత్మయొక్క ప్రాజాపత్య సంస్థానహేతువు.

(2) మనః ప్రాణవాక్కులచే త్రిధాతుకము వీర్యమయము కర్మకళయునగు ప్రాణభక్తి (భాగము), ఆత్మ యొక్క అన్నాహుతి యజ్ఞమునకు హేతువు.

(3) వాగాపోఽగ్నులచే త్రిధాతుకము, శుక్రమయము, అర్ధకళయునగు పశుభక్తి (భాగము) ఆత్మయొక్క భోగాయతమగు శరీరమునకు హేతువు.

తొమ్మిది ఋతధాతువుల యేకత్వమున గర్భియై నవత్వ (9) సంఖ్యాలక్షణముగల యాత్మయే ఋత ధాతువులు తొమ్మిదిటిచే ఆత్మ- ప్రాణ - పశుభాగములచే గర్భియగుచు సత్యప్రజాపతి లక్షణముగల యాత్మయగునని తెలియనగును.

విద్యాఘనుడు - కర్మఘనుడు - అర్థఘనుడునగు నవ్యయుడు చిద్ఘనుడందుము. శ్వోవసీయలక్షణ మనోమయుడీ యవ్యయుడు కామమయుడుగనే యొప్పారును. ఈతడు కోరునవి అంతశ్చితి - బాహ్యాచితి. పుష్పావచయముచే వలె నంతశ్చితి వశమున నీయవ్యయునుండి విద్య - కర్మ - అర్థము నన్నవి ప్రాదుర్భవించును. వాని బహిశ్చితివశమున, విద్యా కర్మోపచితు డక్షరపురుషుడు, అర్థోపచితుడు క్షరపురుషుడు నేర్పడుదురు. వారిరువురిచే నీయవ్యయపురుషుడు సంపన్నతముడగును. కాగా, "అవ్యయశ్చినుతే- అవ్యయేచీయతే - అవ్యయశ్చీయతే" అనియై అవ్యయుడు చిదాత్మయను పేరొందును.

విద్యాకర్మార్థములన్నవి చితులు. వాని ధర్మములచే సంపన్నతముడై వానిచేతనే స్వరూపముంధరించు నక్షరపురుషుడు ధర్మియై మహత్తగు క్షరముపాదానముగాగొని విశ్వమును సృజించును. "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" అను నిగమముంబట్టి, విశ్వచరుడగు నీయవ్యయు డక్షరక్షరులతో త్రిపురుషుడు - షోడశీపురుషుడై విశ్వాత్మగా విశ్వమందు సర్వానుస్యూతుడై యనభివ్యక్తుడుగ నుండునుగనుక 'గూఢోత్మా' నాబడుచున్నాడు.

ఆయీ యనభివ్యక్తాత్మకు స్థూలము - సూక్ష్మము - కారణమునను శరీరత్రయము, యోగమాయాకల్పిత బాహ్యారూపమిది సంఖ్యావిభాగమందు చెప్పబడిన బాహ్యారూప త్రిసత్యమునకు జెందిన యావరణము కల్గును. అది తొలగినచో నంతర్నిగూఢమును, విద్యాకర్మార్థలక్షణము, త్రిసత్యమయమునగు నవ్యయరూపము ప్రాదుర్భవించును. ప్రత్యావరణము వలన బాహ్యారూపమున ననభివ్యక్తుడుగ నుండును గనుక నీ యవ్యయ పురుషుడు కృష్ణుడని వ్యపదేశింపబడుచున్నాడు. గీత యందలి అహంపదార్థ

మీయనయేయని తెలియనగును. అనభివ్యక్తమగు నీ యహంపదార్ధమే గీతాకృష్ణుడు సత్యాత్మ. ఆయననుండియే, యీవిశ్వభావములెల్ల నభివ్యక్తములగుచున్నవని పెద్దల యభిమతము.

అభివ్యక్తినొందు భావమునకు దొల్లిటిభావము మరొక భావమగుచున్న దనుకొనుటయే కార్యభావము. ఇంతకు ప్రాగ్భావము కారణమందురు. ఉత్తరభావము కార్యమందురు. కారణభావమునకు కార్యభావాభ్యుపపత్తి కొరకగు బలగ్రహము సంచరము. కార్యమునకు గారణభావాభ్యుపపత్తి కొరకగు బలగ్రహము ప్రతిసంచరము. కారణమే కార్యము - కార్యమే కారణము. బలవిశేషాతిరేకమన్నదే కారణమందు కార్యత్వ వ్యహహారహేతువు. కారణభావము బ్రహ్మయనియు, కార్య భావము కర్మయనియు నందురు. "కర్మబ్రహ్మోద్భవంవిద్ధి, బ్రహ్మాక్షరసముద్భవం" అనుటలో, నక్షరుడు భగవంతుడు కృష్ణుడే యని ఈ క్రిందిస్తుత్యక్షర స్వారస్యముంబట్టి యెఱుకపడగలదు.

"త్వమక్షరంపరమం వేదితవ్యం, త్వమస్యవిశ్వస్య పరంనిధానం.
త్వమవ్యయః శాశ్వతధర్మగోప్తా సనాతనస్త్వం పురుషోమతోమే"

బ్రహ్మయందు కర్మ - కర్మయం దకర్మ. ఈ రెండును వేర్వడవు. బ్రహ్మయేకర్మ - కర్మయే అకర్మ. ద్రష్టయగు పురుషుని దృష్టిభేదమేకాని, భావభేదము లేదు. ఏది బ్రహ్మయో అది కర్మ. ఏది కర్మయో అది బ్రహ్మ. సత్తగు నొకేయర్ధమున కివి రెండురూపములు. "ఏకంవా ఇదం విబభూవసర్వమ్" అని సిద్ధాంతము. మృత్తు - ఘటము; తంతువు - పటము; మొదలగు స్థానమున, "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్యం" అని వినుచున్నాము గదా!

---

4. గీతాకృష్ణుని శూన్య పూర్ణస్థాన వివేకము

* త్రిసత్యమీవిశ్వరూపము. ఎట్లన :- 4-5 = 45 వలె; ఇందు, నానైకత్వయోగ సిద్ధమయిన అయిదన్న దొకట్ల స్థానమన్న లెక్కయొక సత్యము. (1) నానైకత్వ యోగసిద్ధ మయిన నాలుగన్నది పదులస్థానమన్న లెక్క యొక సత్యము (2) ఆ రెంటి యోగమువలన బుట్టిన నలువదియైదన్న లెక్క యొక సత్యము. (3) ఇట్టి విభాగమందును, జ్ఞానసత్యము - కర్మసత్యం - తదుభయ కృతాంతరమగు నర్థసత్యము, అని మూడు సత్యములు. ఋతములనేకముల నొక సత్యము తనయందిమిడ్చికొనుచున్నది. చూడుడు:- అయిదొక సంఖ్యయన్న దొకసత్యము. అందంతర్నిగూఢము లయిదు ఒకట్లను నైదు ఋతములు. ఋతములయొక్క ప్రవర్గ్యావస్థయందు మరల దదవచ్ఛేదమువలన నీసత్యమును, ఆయా ఋతావచ్ఛిన్నములగు నానారూపములు, రెండుగాని, మూడుగాని, యొక్కొక్కటిగాని పొందుచుండును. సర్వఋతములను లోగొని యొక సత్యము వెలయును. దానిని రెండు విధముల జూతుము.

భాతిసిద్ధములు - సత్తాసిద్ధములునని విశ్వభావములు రెండు విధములు గదా! సంఖ్య - పరిణామము - పృధక్త్వము - సంయోగము - విభాగము మొదలగు భావములు భాతిసిద్ధములు. భాత్యాశ్రయత్వముంబట్టి భాతి - సత్తచే నివి సత్తావంతములగుచున్నవి. ఆకాశ - వాయు - జ్యోతి - రాపః - పృధి - వ్యన్నాదులగు భూతభావములు సత్తాసిద్ధములు. వీని భావము సత్తామూలకమే.

---

* సత్తగు నొకసత్యమునకే విభవమునకై శూన్యము - పూర్ణమునని రెండుస్థానములు. శూన్యమన్నది ఖం బ్రహ్మ. పూర్ణమన్నది కం బ్రహ్మ. ఋతము సత్యమునని 'కం' రెండువిధములు. ఋతము, వయ, మన్నము. సత్యము వయోనాధమన్నాదము. సత్యములయ్యు గొన్నియన్యసత్యోదర ప్రవిష్టములగు నపుడాసత్యముకంటె ఋతములగు చుండును. ఋతము - సత్యము నన్నదే విశ్వరూపము.

ఇట్టి ద్వైవిధ్యస్థితిలో, భాతిసిద్ధమగు సంఖ్యయందు, ఏకత్వయోగసిద్ధమగు నవత్వముండదు కనుక, సర్వసంఖ్యలకును మూలభూతము, సత్యరూపమునగు ధనపులెక్క ప్రజాపతివలె ప్రతిష్ఠగా, నానైకత్వఋతములగు సంఖ్యలకుండును. అంతకు ఋర్వము వేరుగ, "నాసదాసీన్నో సదాసీత్" అనునట్లేదో కొంచెమున్నదని యుండును కనుక పూర్వనిర్దిష్టమగు శూన్య బిందువుతో (09) నాయీ శూన్యస్థానమును చూపుదురు. విశేషించి యిది అచింత్యము - అజ్ఞేయమునయినను, శూన్య రూపమన్నది. విరుద్ధస్వభావముగల తమః ప్రకాశములకు తమస్సువలె పూర్ణరూప ప్రతిద్వంద్విగా నెట్లెట్లో అంగీకరింతుము అదే యిట శూన్యస్థానము. బిందువుచే నుపపన్నమగుచున్నది.

ఇక నీ నానైకత్వ ధనసంఖ్యాలక్షణముగల సత్యాత్మయగు నవత్వము (9) నుండి క్రమముగ ప్రవృక్తములగు నా యేకత్వములు, కూడి, కూడి వేర్వేరు సత్యరూపములుగ నగుచుండును. 1+1 = 2, 1+1 +1 = 3 ఇట్లు పూర్వసత్య ప్రవృక్తములీ యపూర్వసత్యములు కల్గుచుండును. అవి శూన్య స్థానమునందు సన్నివేశమొందుచుండును. దానివశమున, దత్తత్ప్రవృక్త స్వరూపావచ్ఛేదముచే భిన్నభిన్న సత్య ముపజాత మగుచుండును.

ఇందుచే శూన్యస్థానము క్రమముగ వేర్వేరు పూర్ణ రూపమగుచుండును. ఇట్లు పరావరభేదముచే రెండు రెండు, ఋతగర్భిత సత్యములగుట వలన, పూర్ణుడగు నవ్యయునం దన్యోన్యము కలయికనొందుచున్నవి. ఆ సృష్టియే విశ్వరూపము. ఆ రెంటను "పూర్ణమదః" పూర్వరూపమొక సత్యము "పూర్ణమిదం" ఉత్తరరూపము ద్వితీయసత్యము. వాని సంయోగ జము 45 వలె తృతీయసత్యము. 45 నందు. నాలుగన్నపదుల స్థానమొక సత్యమది యుత్తరరూపము. అయిదన్నయొకట్ల స్థానీయము ద్వితీయ సత్యము పూర్వరూపము కాగా, రెంటి యోగమువలననైన సృష్టిచే పంచచత్వారింశత్ (45) అన్నది మూడవ సత్యము. ఇట్లు క్రమముగ నంతటం దెలియదగును.

చివరకు, మరల నశేషైకత్వోదంచనమందు, ప్రాక్తనమగు నశేషైకత్వ ఘనలక్షణముగల

నవత్వము; కనుక పూర్ణరూపము శూన్యస్థానార్ధము సమర్ధమగును. ఎల్ల యేకత్వములును పూర్ణముదంచనముగా గలవేకదా! ఇక నీప్రాక్తనమగు శూన్యస్థానము నవత్వలక్షణ పూర్ణరూపమునకు సమర్ధమగును. శ్రుతియు:-

"పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమేవావశిష్యతే"

ఎట్లన :- నవసంఖ్యా సత్యము యొక్క యుదరమునుండి, ఎల్లయేకత్వములకు నుదంచనముకాగా, నవత్వసంఖ్యాసత్యమే అవశేషించును. కాని స్థానము విపర్యయము నొందును. మొదట నొకట్లస్థానము పూర్ణముగా, పదులస్థానము శూన్యముగా, నుండెను. ఇకనిపుడు ఋతములగు నన్ని యొకట్లకును, సత్యము నుండి యుదంచనము (పైకి వేయుట/కలయిక) కాగా, ఒకట్లస్థానము శూన్యమగును. శూన్యమయిన దశకస్థానము పూర్ణమగునని విశేషము.

ఈక్రింది ప్రస్తారమరయుడు :-

ఆత్మ - 0 + 9

సంచరము { 1 + 8 = 18
2 + 7 = 27
విశ్వము 3 + 6 = 36
4 + 5 = 45

{ 5 + 4 = 54
6 + 3 = 63
విశ్వము 7 + 2 = 72
ప్రతిసంచరము 8 + 1 = 81

ఆత్మ - 9 + 0

ఇందు; శూన్యపూర్వక నవకము మొదట విశ్వాత్మరూపముగ నుండెను. శూన్యోదయనవకము చివరిది, మరల విశ్వాత్మ రూపమొుందెను. ఆయీ యుభయము విశ్వాతీతమాత్మకు విశుద్ధరూపముగ నుపాసింపవలయును.

ఇక నీ యుభయావస్థాతిరిక్తములు మధ్యములెల్ల త్రిసత్య రూపములును, యోగమాయా సృష్టిమయములగుట వలన విశ్వసంజ్ఞగలవయ్యెనని తెలియవలయును. ఒకటి రెండు మూడు నాలుగునను మొదలుగ నిట నుత్పన్నములయిన విశ్వభావములు సంసర్గాపవర్గములం బట్టి మరల నానావిధ సత్యభావములను గల్పించును. చూడుడు 7 + 8 = యోగ మాయాజన్యము పంచదశకసత్యము. 6 + 6 = ద్వాదశత్వసత్యము ఇత్యాదులు

అసీమమమగుటవలన నమితమగు భావమందు మితింగూర్చు బలము మహామాయ. ఎయ్యది ప్రమితమగు నయ్యది ఋతగర్భియగుంగాన, ఆ ఋతముంబట్టి సత్యమను పేర్వడయును. మహామాయావశమున బ్రమితమయినను యఖండ సత్యమునందు నానాఖండములను గూర్చు బలవ్యూహము యోగమాయ. చూడుడు, మహామాయాజనితము, అఖండము, ఋతగర్భితమునగు నవసంఖ్యాభావమందు, 4-5; 2-7; 6-3; (నవత్వ) అను ఋతగర్భితములు రెండేసి సత్యఖండములు మాయావశమున దెలయుచున్నది గదా! ఆయీ యోగమాయ మూటిని సేయును.

(1) అఖండ సత్యమందు ఖండాత్మకమగు నన్యసత్యమును వెలువర్చును.

(2) ఆ ఖండసత్యముల యోగముచే యౌగికమగు మరొక సత్యమును వెలువడజేయును.

(3) పూర్వపుదగు నాయఖండైకభావము నంతర్హిత మొనర్చును. పూర్వము తొమ్మిదను నఖండరూపమగు నొక సంఖ్యాసత్యముండెగదా!

(1) అందీవేర్వేరు యోగమాయావశమున నెనిమిది సత్యములు 1, 2, 3, 4 ఇత్యాదులు కల్గుచున్నవి.

(2) వాని యన్యోన్య బహిర్యోగముంబట్టి మరల వేర్వేరు సత్యములు జనించుచున్నవి 18, 27, 36, 45 (- నవత్వము) ఇత్యాది నవసంఖ్యాంతరితములు (వీనిలో తొమ్మిది దాగియున్నది). యోగజలములగు నీసత్యములు తమకారంభకములగు ఏకత్వము = అష్టత్వము మొదలగు నన్యసత్యములను బ్రకాశభూతములను బ్రకాశింపజేయును.

(3) అందంతర్హితము, అప్రత్యక్షము, అఖండము, నగు నవసంఖ్యాసత్య మేకమన్నది మరల, వేరువిషయము.

ఈ నవత్వసంఖ్యా గర్భోదంచనసిద్ధములగు సంఖ్యావిశ్వరూపములందెల్ల నంతటను వ్యాపకమైయుండు నవ్యయమగు నవత్వము, అవ్యావృత్తరూపముననున్నను, యోగమాయా ప్రత్యావరణమువలన జక్కగా బ్రకాశింపదు. ఈ యోగమాయ, అద్భుతప్రభావముగలది, సర్వసత్యరూపమును, సంసృష్టము, ప్రవృక్తమునుగావించి యంతట ననుస్యూతమగు నవత్వమును దన్నుగా జూపించుచున్నది. ఈసంఖ్యా విశ్వరూపములందు గాక మరెచ్చటను నవత్వము దాచబడదు. అందు ప్రవృక్తమెట్లన:- 90 సంఖ్యయందున్న ప్రత్యక్షదృష్ట బిందు పూర్వకనవత్వము, నా 90 నుండి తొలగించుచో 81 (-నవ) మిగులునుగదా. ఇందు భిన్నస్థానములందున్న ఒకటియు నెనిమిదియు నను రెండు విశ్వరూప సత్యములును, ద్వైతమును నివృత్తిగావించి తమ నవత్వమను నద్వైతము నుపపాదించును. ప్రతిసంచర క్రమమున భూతవిభాగమందు నిట్లే మృత్తికాలక్షణ భూతమునుండి, తదారంభకములగు గంధ గుణ వాయు ద్రవ్యములు సృష్టిసిద్ధమృత్తికా రూపాధాయకమగు నాత్మనుండి తొలగగా, నాపోరూప మవశేషించును. ఇట్లే, 81 సంఖ్యా రూపమునుండి సృష్టిసిద్ధమగు నవత్వము తొలగింపబడుచో, అప్పుడు 72 మిగులును, ఇందు రెండును ఏడును రెండు విశ్వరూపసత్యములు. ఇవి రెండును ద్వైతమువీడియు త్రిభావోదయముచే నాత్మభావమగు నవత్వమునొందును. ఇందు, ద్వైత నాశముకాగా, యోగక్రియ విలీనమగుచున్నది.

పిదప నాత్మభావమగు నవత్వము తొలగగా 63 మిగులును. అది విశ్వభావము. ఇట్లే అబారంభక, రస గుణ వాయు ద్రవ్యములు, సృష్టిసిద్ధమగు నాపోరూపాధాయకాత్మనుండి తొలగగా, తేజోరూపము మిగులును. ఇట్లు 54, 45, 36, 27, 18 కాగా చివరకు విశుద్ధాత్మ 9 మిగులును.

ఈవిధముగ తొమ్మిదియగు నాత్మ నీయోగమాయ విడువదు. యోగమాయ గర్భములన్నిట నభివ్యాప్తమగు నవసంఖ్యాలక్షణముగల యాత్మ, అవ్యావృత్తిచే నంతటనున్నను ప్రకాశింపదేమి? అంతటను యోగమాయా ప్రత్యావృత్తి తప్పదుగదా! ఇతర సంఖ్యలందు నెల్లయెడల నిట్లే యోగమాయా ప్రభావ మప్రతిహతమని అరయనగును. చూడుడు:-

12 అను సత్యమునందు సంఖ్యాబాహ్యారూపములగు 1+2 అన్నది యోగమాయాలక్షణ విశ్వరూపములు రెండు. ఆ యొకటి రెండుల మొత్తము మూడు అందుండి తొలగించుచో మిగులు నవత్వము సత్యము. (1+2 = 3; 12 - 3 = 9) ఇట్లే 22 అను సంఖ్యాసత్యమునందు భిన్నస్థానములందున్న బాహ్యారూపములగు యోగమాయా లక్షణముల యేకీభూత చతుష్టయము 2+2=4 విశ్వరూపము దానిందొలగింపగా వచ్చు 18 సత్యము. వాని బాహ్యారూపముల యేకీభావము 1+8=9 యగును. ఇట్లే అంతటను యోగమాయాజనిత విశ్వరూపనివృత్తి కాగా, నవత్వము మిగులుచుండును. ఈప్రకారముగ, భూతవిశ్వరూపమందు ప్రజాపతివలె సంఖ్యా విశ్వరూపమందు, నవత్వమను నాత్మ, అంతట నంతరమం దభివ్యాప్తమై యుండునని యరయనగును. యోగమాయావశమున, నంతర్హితమయ్యు నీ ప్రజాపతి లక్షణ నవత్వమను నాత్మ నెందుగాని యపవారితము కాదు.

కానిండీ లెక్కలతో బనియేమి? యథేచ్ఛగ, బై జెప్పఁబడినరీతి నంతట నిట్లు సంఖ్యలందన్ని సంఖ్యలకు నాత్మభూతమగు, నవత్వమభివ్యాప్తమై యుండునని యెంచవలయును. కాని, యంతట నిండియు 72 మొదలగు యోగమాయా ప్రకల్పితములగు రూపములం దంతర్హితమై పైకి బ్రకాశింపదు. కనుకనే గీతయందిట్లు చెప్పబడినది:-

"నాహం ప్రకాశస్సర్వస్య యోగమాయా సమావృతః
మూఢోయంనాభిజానాతి మామేభ్యః పరమవ్యయం
అవిభక్తంభక్తేషు విభక్త మివచస్థితం"

ఇట్లీ భాతిసిద్ధ సంఖ్యాజగత్తునందు, యోగమాయారహస్యము దృష్టాంతవిధముంబట్టి ప్రదర్శింపబడినది. ఈవిధముగనే సత్తాసిద్ధమగు భూతజగత్తునందును, అవికలమగు యోగమాయా రహస్యము నెరుంగదగును. సర్వవిధానంత బలగర్భితము, ఆభూలక్షణమునగు నాత్మ, పూర్ణస్థానము. అది జ్యోతి - అమృతము - సత్తు. ఇక సర్వవిధైతద్భలావపనము, అభ్వలక్షణమునగు విశ్వము శూన్యస్థానము. అది మృత్యులక్షణము - తమస్సు - అసత్తు. విశ్వసృష్టికి బూర్వము, 'నాసదాసీన్నోఽ సదాసీత్' అను కించిద్వి్వశ్వరూపము. కనుక నిది శూన్యస్థానము తమస్సునాబడును. చూడుడు,

"ఆసీదిదం తమోభూతమప్రజ్ఞాత మలక్షణం
అప్రతర్క్యమనిర్దేశ్యం ప్రసుప్తమివసర్వతః" (మనువు)

ఇదమన్న విశ్వరూపము లక్ష్యము. నేటిరూపమున నిది నాడు లేదు. చేతనాప్రకాశ ఘనకైవల్యమందపుడు, బలప్రపంచ రచనావ్యూహ మిప్పటివలె లేదుకదా! కనుక నీ తమస్సు నిరుపాఖ్యలక్షణముగల కృష్ణము. ఏకేశ్వరమీ యసంసృష్ట రూపము నిర్ద్వంద్వము, పరాత్పరము, ఆత్మ. అది యశేష బలపూర్ణముగనుండెను. ఆయీ యాత్మకైవల్యము సంఖ్యా విభాగమందేకస్థానీయముగ నెంచవలయును. ఏలయన "ఆత్మై వేదమగ్ర ఆసీదేకమేవ" అనిగదా శ్రుతిసిద్ధాంతము? ఈవిశ్వమన్న దానాడించుకయునున్నది లేదుకనుక "తమ ఆసీత్ తమసాగూఢమగ్రేఽ ప్రకేతం సలిలంసర్వమాఇదం" అనుకొని, ఆయీ యోగసృష్టి లక్షణముగల విశ్వము పూర్వము, పరమేశ్వర సంజ్ఞగల పూర్ణరూపముకంటె శూన్యస్థానముగ నుండెను.

---

5. యోగమాయా ప్రభావమువలన శూన్య సత్యస్థానమందు పూర్ణసత్యావతారము.

ఇక నీయనంతబలలక్షణ పరాత్పరునుండి క్రమముగ బ్రవృక్తములీ సర్వబలములు నావిశ్వలక్షణ శూన్యస్థానమందు గ్రమముగ కొలదికొలదిగ విస్తరిల్లును. (ప్రచీయమానము లగును) అందువలన నాయాప్రవృక్తరూపావచ్ఛేదముచే, భిన్న భిన్నావ్యయ పురుషలక్షణ, పూర్ణరూప, ప్రజాపతిసత్య ముపజాతమగుచున్నది. అందుచే శూన్యస్థానమయ్యు నీ విశ్వము క్రమముగ సంపూర్ణమగుచుండును. "తత్ సృష్ట్వాతదేవాను ప్రావిశత్" అను శ్రుత్యనుసారము విశ్వప్రవిష్టమయిన యీశ్వర ప్రజాపతియాత్మ భూత - ప్రాణ ప్రజ్ఞామాత్రల యుదంచనక్రమమున, చేతనవజ్జీవులనుత్పాదించి యావిశ్వ జీవులందు, యోగ - విభూతులచే నధి కాధిక చేతన నవతరింప జేయును. కనుక, క్రమముగ వేర్వేరు పూర్ణ రూపము జీవ ప్రజాపతిలక్షణముగలది జనించుచున్నది. ఇట్లీ విశ్వస్థిత్యవస్థయందు, రెండు రెండు పూర్ణ రూపములన్యోన్యము కూడుచుండును. బహిఃస్థానము భూతగ్రామకళా లక్షణముగల స్థూల శరీర భాగము. అంతఃస్థానము దేవగ్రామకళాలక్షణముగల దేవప్రాణ రూపమగు నంతరాత్మభాగమిది ప్రజాపతి, సూక్ష్మశరీర భావము. స్థూలశరీరము విశ్వభావమిది 18లో నొకట్లస్థానమగు నెనిమిదివంటిది. ఆలంబనలక్షణముగల పదులస్థానమందలి ఒకటి వంటిది సూక్ష్మశరీరభావము. ఆయీ రెండు సత్యములచే క్లప్తమీ తృతీయ సత్యమాత్మన్వియగు శరీరము జీవవ్యక్తి.

మఱియు, నింకొకవిధముగా నీత్రిసత్యముంజూతము. చిద్ఘనమగు నీశ్వరాత్మ పూర్ణమొక సత్యము. అచేతనమగు నీజగత్తుపూర్ణము ద్వితీయసత్యము. ఈశ్వరుని యొక్కయు, నచేతనములయొక్కయు, యోగజమగు పూర్ణము తృతీయ సత్య మీజీవపురుషప్రజాపతి ప్రవర్తిల్లును. ఇందీజీవునందీశ్వరాభివృద్ధి క్రమముననను చైతన్యాభివృద్ధి క్రమముననను, తామస భావాపక్ష యక్రమముననను, జీవకదంబములెల్ల

నేకత్వమునొంది యేకేశ్వరత నొందగలరు. ఇట్లు సృష్ట్యాదియందువలె, సృష్ట్యంతమందు నొకే యీశ్వరుడు మిగులును. కనుకనే శ్రుతియు.

"పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే,
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే"

అధర్వణమును - "పూర్ణాత్పూర్ణముదంచతి పూర్ణంపూర్ణేణ సిచ్యతే
ఉతోతదస్య విద్యామ యతస్తత్పరిషిచ్యతే"

ఇట నింకొకటి శూన్యరూపము ఖం బ్రహ్మయనియు, పూర్ణ రూపము కం బ్రహ్మయనియు, పూర్వమనుకొంటిమిగదా! ఇందు కం బ్రహ్మను, సంఖ్యా విభాగమందు నవత్వసంఖ్యవలె నిట భూతవిభాగమందు మహదక్షరముగా నెరుంగవలయును. ఇది ఋతానేక బ్రహ్మగర్భితమై రూపొందును. శ్రుతియు "భూతం భవిష్యత్ప్రస్తౌమి మహద్బ్రహ్మైకమక్షరమ్. బహుబ్రహ్మైక మక్షరమ్" సత్యగర్భమందలి ఋతము వేర్వేరు వ్యూహవివక్షా వశము వేర్వేరు సత్యముగనై నానావిధమగు 'కం' అగుచున్నది. గర్భాహితబలమయమగుట వలన, నాసర్వవిధ 'కం' పూర్ణము. క్రమముగా నిది యీ శూన్యస్థానమగు 'ఖం' యందు అవతరించు గనుక, నీ సత్యములగు కం బ్రహ్మాభిరాక్రమణములవలన నీ శూన్యస్థానము క్రమముగ పరిపూర్ణమగును. యావత్ఖంతావత్ కృత్స్నముగా నీ 'కం' అభివ్యాప్తి నొందుచున్నది. ఇట్లు, కం, ఖం లుభయము నేక రూపమగుంగావున నీ రెండు నొకే బ్రహ్మకు వ్యష్టిరూపములు. శ్రుతియు నిట్లనుచున్నది.

"యద్వావ కం, తదేవఖం, యదేవఖం తదేవకం, ఇతి - ప్రాణంచ హాస్మై తదాకాశంచోచుః" (ఛాం : 4-10)

మరల నీరెంటి వ్యాసంగమున, మరొక సమష్టి రూపము, రం బ్రహ్మ - శం బ్రహ్మయని, తెలియవచ్చుచున్నది. వ్యష్టి రూపావచ్ఛేదమున, రమించు విశ్వచరరూపము రం బ్రహ్మ, వ్యష్టిపరిచ్ఛేదము నపేక్షింపక, ప్రవివిక్తమై, విశ్వాతీతము, పూర్ణము, శాంతమునై సర్వత్ర

యుపశయించునది శం బ్రహ్మయని తెలియవలయును. ఈ నానాత్వము బుద్ధి విజృంభణమాత్రము. బ్రహ్మయొక్క బృంహణము స్వాభావ్యమువలననే యుపపన్నమగును. వస్తుతః, 'ఖం' అనంతమును 'కం' ఇదమంతమును పర్యాప్తినొందును. దానికి వ్యష్టిరూపత్వము, గాని నానాత్వముగాని సంభావ్యము కాదు. లేదా,

జ్యోతిర్వీర్యములు - జ్ఞానక్రియలు - బ్రహ్మకర్మలు ననునవి కమ్, అసీమమగు దీని యనంతాద్భుత సామర్థ్యమున కతిరేకముగ నీ నానాత్వమన్నది యత్యంత మసంభావ్య మయ్యును, అత్యంతము లేనిదియు, గాదు. ఆచార్యవచనములు నిట్లున్నవి:-

"ఆశ్చర్యవత్పశ్యతికశ్చిదేనం ఆశ్చర్యవద్వదతి తథైవచాన్యః
ఆశ్చర్యవచ్చైనమన్యః శృణోతి శ్రుత్వాప్యేనం వేదనచైవకశ్చిత్"

శ్రవణాయాపి బహుభిర్యోనలభ్యః
శృణ్వంతోఽపిబహవోయం నవిద్యుః
ఆశ్చర్యోవక్తాకుశలోఽస్యలబ్ధా
ఆశ్చర్యోజ్ఞాతా కుశలానుశిష్టః

ననరేణవరేణప్రోక్త ఏషసువిజ్ఞేయో బహుధాచింత్యమానః
అనన్యప్రోక్తే గతిరత్రనాస్తి అణీయాన్ హి అతర్క్య మప్రమాణాత్

అచింత్యములనియు, సువిజ్ఞేయములనియు వైజ్ఞానిక భావములు రెండు విధములుగదా! ఇందు, అంచిత్యార్థములందు కుతర్కముచే నయోగులు విజ్ఞాన విఘటన మాచరింపరాదు -

"అచింత్యాః ఖలు యేభావాః నతాంస్తర్కేణ యోజయేత్
ప్రకృతిభ్యః పరంయచ్చ తదంచితస్యలక్షణం"

అని పెద్దలన్నారు గదా !

అత్యంతమణువు మనస్సు, అత్యనపినద్ధము, నపరిచ్ఛిన్నమునగు నీ విశ్వరూపమును లోగొనుచున్నది. చక్షుఃకనీనికాంతః ఛిద్రగతమగు ప్రజ్ఞానేంద్రియ మత్యంత మణువు గొప్ప పర్వతమాలాదులచే నారబ్ధములయిన దృశ్యావకాశముల జూచుచు నంతరాత్మలోనికి గొనుచున్నది. ఆయీ రెండు విషయములు నసంభావ్యములా? కాని, అందరికి నను భూతవిషయములుగావా? కనుక నిది యదార్థమేయగునని నిర్ధారితముగ నంగీకరించు చున్నాము గాని, యపలపింపజాలకున్నాము. అది శక్యమునుగాదు;

ఇదియంతయు నాశ్చర్యమనుకొందుము :- మన మేకొంచెముం గనుగొనుచుందుమో, అనుభవించుచుందుమో అదియెల్ల దానియంతనది యగునదేకాని ఎందును మనమేదియు జేయజాలము. ఏది యెందుకట్లు జరుగుచున్నదన్నదేమియు మనమెరుగము. ఎఱింగినచో నది యాశ్చర్యమెట్లు? విశ్వమునకు బ్రకృతియన్నదిగలదుగా, యని సంభావింతుము. ఇందు సంభావ్య మేమియు లేదని, యించుకయు నాశ్చర్యపడము. జరుగుచున్న విషయమును పలుమారవలోకించుచు, అది యట్లు జరుగదనుకొనుట స్వవచనవ్యాఘాతము. కొందరు, జరుగుచున్న విషయము జూచుచు, అది యది యట్లేయనుకొనుట, అది తప్పక యట్లగునని యనుకొనుటే సంభావ్యమును సంభావించుటే - యని పెద్దల యాశయము. కాగా, నిష్కర్ష:-

"యథాకాశస్థితోనిత్యం వాయుః సర్వత్రగోమహాన్
తథాసర్వాణి భూతాని మత్ స్థానీ త్యుపధారయ"

"ఏక మేవాద్వితీయం బహ్మ నేహనానాస్తికించన" అని తెలియవలెను.

ఆయీ వస్తువునకు, అమృతము - మృత్యువునని రెండురూపములు. రసము - జ్యోతి - సత్ - అన్నదమృతము. బలము - తమస్సు - అసత్ అన్నది మృత్యువు:-

"అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మామృతంగమయ." అని యాశంస వినుచున్నాము. అస్తి యన్నది సత్ - నాస్తి యన్నదసత్. సత్తయన్నది ప్రతిష్ఠ - విధరణము. దేనిచేనేది విధృతమగునో, దానిసత్త యిందు సంక్రమింపదు. మఱి?

మృత్తికయందు కుమ్మరిచేతితో విశేష బలమాధానము సేయబడును, దానిచే నీ యాహితబలమందు, వ్యాసజ్యవృత్తిచే మృత్తికాసత్త పర్యాప్తితోనుండును. బల పర్యాప్త మృత్తికాసత్తయే, ఆబలమును స్థిరపరచును. ఆ స్థిరీకృతబలము 'ఘట' మని యపూర్వ కార్యముగా జెప్పబడుచున్నది. కనుక నీఘటము మృత్సత్తతోలేదు; మృత్తికాసత్తకంటె వేరుసత్త ఘటమందులేదు. కాగా, పరసత్తతోనుండు ఘటమన్నది స్వయముగా లేదు. సత్తయన్నదొకటే కనుక ఘటమన్నను , మృత్తన్న నొకటేయర్థము, ద్వైతము లేదు. కారణము సత్యము, కార్యము మిథ్య, ఇట్లే బలవ్యూహ రచనాలక్షణముగల యీ విశ్వము సత్తా రసానుగమనిబంధనము గనేయున్నది కాని, వస్తుతః స్వయముగ నేమియులేదు. కనుక సత్తైకత్వనిబంధన మీ బ్రహ్మాద్వైత్మము, జగన్మిధ్యాత్వమునని చూడనగును. పర్యాయసత్తల యొక్క ద్వైతము తొలగినను, కార్యకారణసత్తల యేకత్వముచే ద్వైత మసంభవముకదా!

ఇందు 'సత్తల' యనుట సత్తాప్రద - సత్తాగ్రాహి - భేదముంబట్టి యుపపన్నమగు ద్వైతము నపేక్షించి యున్నది. ఆ యపేక్షావశముననే యొకే సత్తయందు ద్వైతభావ ముపపన్నమగుచున్నది. అసత్తునకగు నీ సత్తాగ్రహణ మచింత్యమయినను, అగపడుచున్నది కదా! "బలమయమగు నసద్ఘటమునకు మృత్తికాసత్తాద్రవ్యముతో నభిసంబంధము." అని హృదయముచే నభినయింపబడుచున్నది. ఆయీ విషయమును భగవంతుడు వేదపురుషుడు:- "కామస్తదగ్రే సమవర్తతాధి మనసోరేతః ప్రథమంయదాసీత్ సతోబంధుమసతి నిరవిందన్ హృది ప్రతీష్యాకవయోమనీషా" అనుచున్నాడు.

సదసత్తులకు రెంటికిజెందిన సత్తయందు సత్తాధాయక మగు ప్రతియోగి కారణము. సత్తాగ్రాహకమగు ననుయోగి కార్యము. ఇట్లు, ఏ యసత్తు దేనిసత్తనుగ్రహించి సత్తావంతమగునో, అట నీ సత్తాధాయికము సత్తాగ్రాహక నిరూపితసత్యముగా నరయనగును. ధారాప్రవాహన్యాయమున నొకే యాత్మ సత్త, భిన్నభిన్నస్రోతస్సులచే, వేరు వేరుచోటలకు బహుదూరమేగుచుండును. వేర్వేరురూపములుగ నందందీ సత్యనాడి తన యేకధారా స్వరూపము వీడక ప్రవర్తించును.

ఇట నెరుంగదగిన దింకొక విషయమేమన:- వాక్ప్రాణ - మనస్సు లాత్మరూపము లమృతములు. ఇందు వాగ్వికారము నామము మనోవికృతి రూపము. "ఆత్మన్యేవాయ మాత్మా ప్రజాపతి మధత్త" అను సిద్ధాంతముంబట్టి యీ నామరూపము లాత్మనే యవలంబముగాగొని ప్రాణము నావరించును. ఏలయన వాక్ప్రాణమనస్సులు వేర్వేరనుండునవి కావుగదా! ప్రతిష్టయన్నదే సత్యమందురు.

జీవుల, మనసాభిక్లప్తములగు బౌద్ధభావములందుండు నామరూపములకు సత్తనిచ్చు బ్రహ్మ యొక్క నీ మహత్తులగు రెండభ్వలు - యక్షములు, సర్వజగద్భావగతములగు నామ రూపములవి సత్యము. చూడుడు. బృహదారణ్యకమున :-

"తదేతదమృతం సత్యేనచ్ఛన్నం ప్రాణోవా అమృతం.
నామరూపేసత్యం తాభ్యామయం ప్రాణశ్చన్నః"

కనుక యీ నామరూపముల యమృతప్రాణములు సత్యము. ప్రాణములకీయాత్మ సత్యము. చూడుడు, బృహధారణ్యక మందే, "స యధోర్ణనాభిస్తంతునోచ్చరేత్, యధాగ్నేః క్షుద్రాః విస్ఫులింగాః వ్యుచ్చరన్తి, ఏవమేవాస్మాదాత్మనః సర్వేప్రాణాః సర్వేలోకాః - సర్వేదేవాః - సర్వాణి భూతాని, వ్యుచ్చరన్తి, తస్యోపనిషత్ సత్యస్యసత్యమితి. ప్రాణావైసత్యం - తేషామేష సత్యం"

ఇక, మరొక సత్యధారయున్నదదెట్లన:- తలపాగకు వస్త్రము సత్యము. వస్త్రమునకు దారము, దారమునకు దూది, దూదికి మన్ను - మంటికి నీరు - నీటికి తేజము - తేజమునకు వాయువు - వాయువునకు వాగాకాశము, వాక్కునకు ప్రాణము. ప్రాణమున కాత్మ. ఈ శ్రుతివచనములరయుడు:-

"తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః, ఆకాశాద్వాయుః - వాయోరగ్నిః - అగ్నేరాపః - అద్భ్యః పృధివీ - పృధివ్యాఓషధివనస్పతయః - ఓషధి వనస్పతిభ్యః అన్నమ్, అన్నాత్ప్రాణః - ప్రాణాన్మనః - మనసోవాక్ - వాచోవేదాః, వేదేభ్యోయజ్ఞః"

ఇందు అన్నాంతము సంచరక్రమముగ తైత్తిరీయులును, ఆపైని ప్రతిసంచరక్రమ విశేష మాథర్వణులును సమ్మతింతురు. ఆత్మయగు నవ్యయ పురుషుడన్ననో, సచ్చిదానందుడు, విశ్వవ్యాపి యటనట నంతటను ప్రయుక్తములగు నసద్భలవ్యూహములందు మనఃప్రాణవాక్కుల సముచ్చయరూపమగు సత్త నాధానముగావింపుచు సద్రూపముతో సృష్టినొనర్చుచున్నాడు. ఇట్లు ఏయసత్తునందే సత్తు యొక్క సత్త యాధానముసేయు నది యట సత్యమనుకొనదగును. ఆత్మయగు సచ్చిదానందావ్యయుడో, సత్యస్యసత్యము నాబడును. అందు, నిత్యము నవినాభూతమగు పంచవిధాక్షరము కామ - తపః - శ్రమలచే సత్యముం బ్రయోగించుచు సర్వసృష్టి సర్జనముగావించునని తెలియనగును. ఈ శ్రుతినరయుడు:-

యదక్షరం పంచవిధంసమేతి - యుజోయుక్తా అభియత్సంవహన్తి
సత్యస్యసత్యమనుయత్రయుజ్యతే - తత్రదేవా సర్వ ఏకీభవన్తి

6. గీతాకృష్ణ నవధాభక్తి

సత్యుడగు నవ్యయకృష్ణుడు, మాయామితుడగుట వలన, 'మాయి' నాబడుచున్నాడు. మహామాయ, యోగమాయ, విష్ణుమాయ, శివమాయ, యని మాయాబలములు పెక్కు విధములు.

ఇందు, మహామాయా బలావచ్ఛిన్నావ్యయ పురుషునందు, మరొక యోగమాయ స్వయముగా నుప్పతిల్లి, సర్వాకాశ పరివ్యాపియు, పూర్ణైకరూపియు, మాయియు, సర్వజగన్ని గూఢాత్మయునగు నవ్యయుని తొమ్మిదివిధములుగ వికల్పించి, యా నవభక్తులచే (భాగములచే) విభక్తు నట్లుగావించి విశ్వమందంతటను బ్రదర్శించుచున్నది. సప్తలోకములు - లేదా చతుర్ధశ భువనములందు నెందును, కృష్ణప్రతిష్ఠితముగాని చోటించుకయును లేదు. తొమ్మిదిట నేదోయొక భక్తితో నాయన పర్యాప్తుడైయున్నాడు.

అవిభక్తుడే, యోగమాయాకల్పిత విభక్తులచే విభక్తునట్లు భేదమున నటనట బ్రతిభాసించుచున్నాడు. "అవిభక్తంచ భూతేషు - విభక్త మివచస్థితం" అని గీత.

రసమగు నాత్మను మొదట ఆనంద - చేతనా - సత్తా లక్షణములుగల మూడు భావములుగా భావింపజేయుచున్నది. మఱి? బ్రహ్మ - కర్మ - మూర్తి లక్షణ రూపత్రయముచే నాత్మను వైశ్వరూప్యమువంకకు ద్రిప్పుచున్నది. జ్యోతి - విద్య - ప్రకాశమునన్నది బ్రహ్మ. వీర్యం - చేష్టా - క్రియ - క్షోభయన్నది కర్మ. ఆయతనము - అన్నము - అర్ధము - శుక్రము నన్నది మూర్తి.

సంఖ్యాది భాతిసిద్ధ స్థానీయ త్రిసత్యోపపత్తివలె నిట, సత్తాసిద్ధభూతావస్థానమందును, యోగక్లప్తికొరకు, అవ్యయ కృష్ణాత్మకు, యోగమాయాకల్పితమగు, సమావరణలక్షణము, త్రిసత్యమని, సువ్యక్తముగ నెఱుకపడుచున్నది. ఎట్లన, అంతఃశ్చితివశమున బ్రహ్మయందు, విద్యయను త్రైరూప్యము :- ఆనంద - విజ్ఞాన మనస్సులన్నది కల్గించినది. ఈ త్రితయమే ఆత్మయందానందరసము, శాంతి లక్షణము. ఈ యానందమాత్రలంగొనియే యితరభూతము లుపజీవించుచున్నవి. ఇక :- బహిశ్చితివశమున గర్మయందు, వృత్తియను త్రైరూప్యము:- మనః - ప్రాణ - వాక్కులన్నది కల్గించినది. ఈ త్రితయమాత్ర యందు చేతనారసము, క్షోభలక్షణము. ఈ చైతన్య మాత్రలంగొనియే యితర భూతము లుపజీవించుచున్నవి. పిదప, మరల చితిసంబంధవశమున, నాత్మయందు అర్ధమను మూర్తత్రైరూప్యము :- వాక్ - ఆపః - అగ్నియన్నది కల్గుచున్నది. ఈ త్రితయమే ఆత్మయందు సత్తారసము మూర్ఛాలక్షణము. ఈ సత్తారసమాత్రలంగొనియే యన్యభూతము లుపజీవించుచున్నవని యెరుంగ వలయును. ఆత్మ సచ్చిదానందముగ నున్నదే గదా! విశ్వమన్ననో, సదసత్తు - చిదచిత్తు - సుఖి - దుఃఖి, యని భక్తితః (భాగతః) కన్పట్టుచున్నది. ఇట్లు ఈనవరూపములును సిద్ధములు.

మరల దీనికి నానాత్వముం గల్పించి యీ యోగ మాయయే, లోకమందు భేదబుద్ధిని బ్రవర్తింపజేయుచున్నది. ఆ నానాత్వమను పదముననే జూతము. ప్రస్తుతము, నవసంఖ్యం బట్టి గీతాకృష్ణ నవధాభక్తి నరయుదము.

ఇంతకును భావము :- గీతయందహం - మవేత్యాదిగా నస్మచ్ఛబ్దముచే నభినీయమానమగు నర్థము గీతాకృష్ణుడు. జీవావ్యయాత్మకృష్ణుడతడే. జ్యోతి - వీర్యము - ప్రతిష్ఠయని యాత్మకు, మూడు రూపములు = భక్తులు. జ్యోతియన్నది బ్రహ్మ. వీర్యము = కర్మ, ప్రతిష్ఠ = మూర్తి. ఆనంద - విజ్ఞాన - మనస్సు - లను మూడురూపములు విద్య, అది జ్యోతి. మనః ప్రాణవాక్కులను మూడు రూపములు కర్మ, అది వీర్యము. వాగాపోగ్నులని మూడు రూపములు మూర్తి. అది ప్రతిష్ఠ. జ్యోతిస్సు యొక్క ప్రయోగమువలన వీర్యమును, మూర్తి రూపమును అభివ్యక్తము ప్రకాశమునగును. మూర్తి స్థితవీర్య ప్రయోగము లేనపుడీ జ్యోతియు నవ్యక్తము నప్రకాశమగును. ఆ యవ్యక్త రూప మప్రకాశమువలన కృష్ణభావము. ఇక వీర్యముచే సర్వధారాధ్యమగువ్యక్త రూపము వ్యక్తి - సత్యమూర్తి - కృష్ణసహచారిణి - రాధాశక్తి. ఇందు జ్యోతియు, వీర్యమును, సహానుగతమగు కృష్ణరూపమగును కనుక యోగమాయా ప్రభావముబట్టి యీ సర్వార్థజాతమును, అస్తియు - భాతియు నగుచు విశ్వమను పేరొందుచున్నది. ఇందు, జ్యోతిర్మయ మగునాత్మ పరాత్పర వివర్తభూతము, పంచకళావ్యయ + పంచకళాక్షర + పంచకళక్షర త్రిపురుషైక పురుషుడు షోడశి.

అక్రియమగు నీజ్యోతి, వీర్యయోగమున వివర్తించునపుడు, (1) పరస్థానమందు బ్రహ్మజ్యోతి, (2) సంధిస్థానమందు జ్ఞానజ్యోతి (3) సృష్టిస్థానమందు భూతజ్యోతియని మూడువిధములుగ వివర్తించును. మరల నివి యొక్కొక్కటియు మూడేసి విధములుగ నుపపన్నములగును.

ఇందు, (1) బ్రహ్మజ్యోతి :- అధిదైవతము - అధ్యాత్మము - అధిభూతము అను మూడధికరణములు కలది; ఇది మరల రెండేసివిధములుగ ప్రకాశము - నప్రకాశముననని

యుపకల్పితమగును. వేరువేరు యోగమాయావశమున వివర్తమానమగుచు, సృష్టి రూపమున నుపపన్నమగు, జ్యోతిర్గృహ్య మాణావచ్ఛిన్నతవలన 'ఇది' యని భావింపబడునది ప్రకాశము. దానియందుండియు బ్రత్యక్షస్వరూపమున గ్రహింపరాని దప్రకాశము. అప్రకాశభావ మంగప్రత్యంగాది వ్యాకరణ స్వాభావ్యము లేనందువలన, గృష్ణమని వ్యపదేశము. ఇక తక్కినది శుక్ల భావమదే యిట వ్యక్తి. అది యప్రకాశ సహచారిణియై రాద్యమానమగుంగాన, 'రాధ' నాబడును. రాధ యున్నచో నంతరమందు కృష్ణుడుండితీరునని యెంచవలయును. రాధా సదా, కృష్ణవక్షస్థలస్థిత యనిగదా సిద్ధాంతము?

(1) అధిదైవతస్థానమందు, విశ్వము - విశ్వాత్మాయని రెండు రూపములు. ఇందు, సత్యమను ప్రాగ్భావము విశ్వాత్మ, విశ్వమును సృజించి, యందు ప్రవిష్టరూపమగు నాయాత్మ కృష్ణము. అది యవ్యక్తముగదా! ఇక విశ్వ మన్నదాత్మ యోగీభావము - సృష్టరూపము - శుక్లము. దానికి వ్యక్తి యున్నదికనుక నది రాధ.

(2) అధ్యాత్మస్థానమందు, శరీరము శరీరియని రెండు రూపములు. క్షేత్రజ్ఞమగు నధియజ్ఞాత్మ శరీరి, అవ్యక్తతంబట్టి యది కృష్ణుడు. క్షేత్రమగు నీశరీరము ఆత్మయోగి, శుక్లము వ్యక్తతంబట్టి యది రాధ.

(3) అధిభూతస్థానమందు, కార్యము కారణమునని రెండురూపములు. ప్రాగ్రూపమగు నవ్యక్తమిందు కారణము. అందలిదే, వ్యక్తమయిన పశ్చాద్రూపము కార్యము.

ఈ యంతరిక్షమందభివ్యాప్తముగ నగపడు నభ్రము. (మేఘము) వ్యక్తము - కార్యము, అందరకును బ్రకాశమగుచున్నది. కాని దీనికి గారణమ వ్యక్తము. ధూమజ్యోతిస్సలిల మరుతాం సన్నిపాతలక్షణ మది ప్రకాశభూతముగజూడజాలము. ఆయీ యవ్యక్తము, అప్రకాశము కనుక కృష్ణభావము. ఇందలిదేయగు కార్యవ్యక్తి రాధ. ఇంతటితో మూడధికరణములుగల బ్రహ్మజ్యోతి వివరణమైనది.

(2) ఇక జ్ఞానజ్యోతియు, త్రిస్థాన, మద్దాని నరయుదము. (1) హృదయస్థానము (2)ఇంద్రియస్థానము (3) విషయ స్థానము.

(1) హృదయస్థానమందు :- ఎల్ల భూతహృదయము లందును ఈశ్వరుడు - జీవుడునని రెండేసి సుపర్ణములుండును. ఇందు, చిదాత్మ, చిద్ఘనమునై, విశ్వవ్యాపిత్వముచే హృదయ మందు బ్రత్యాసన్నమయి యుండు నీశ్వరభావమన్నది అవ్యక్తమగుట వలన గృష్ణుడు. ఇక నీ హృదయమందే మరల నీశ్వర సహయోగిగనుండు చిదాభాస మది జీవభావము శుక్లము. ఈశ్వరభావముకంటెనిది యభివ్యక్తము కదా! కనుక నిది రాధ.

(2) ఇంద్రియస్థానమందు :- ప్రసుప్తము - ప్రభుద్ధమునని రెండు రూపములు. సర్వేంద్రియములందును, నిగూఢావస్థ యందుండు యోగ్యతాలక్షణమగు జ్ఞానతంతువు ప్రసుప్తము. అది కృష్ణుడు. అది అవ్యక్తముకదా! అదే ఆరూఢావస్థతో గలదగునపుడు కార్యము. కాలముంబట్టి జ్ఞానతంతువు ప్రబుద్ధమగును. అది వ్యక్తి. కనుక రాధ.

(3) విషయస్థానమందు:- నిర్విషయము - సవిషయము నని రెండు రూపములు. విషయోపహితత్వమపుడు నిర్విషయమగు జ్ఞానభావ మనభివ్యక్తము కనుక నది కృష్ణుడు. విషయ విశిష్టతయందన్ననో విషయరూపమున భాసిల్లు నా జ్ఞాన భావమే, శుక్లము కనుక నది రాధ. అనగా, విషయగ్రాహియగు జ్ఞానము కృష్ణుడు. జ్ఞానమందలి విషయమాత్ర రాధ.

(3) ఇక భూతజ్యోతియు, సూర్యస్థానము - చంద్ర స్థానము అగ్నిస్థానమునని మూడు స్థానములు కలది. ఇందు,

(1) సూర్యస్థానమందు, జ్యోతి యొకటిగ, గౌరాయుస్సు లొకటిగ రెండురూపములు. సర్వభూతారంభణము గౌభావము. వానికాత్మ ఆయుర్భావము. ఆయీ యుభయ ప్రాణము ననభివ్యక్తము కనుక కృష్ణుడు. జ్యోతిష్టోమమన్ననో, హిరణ్మయ ప్రాణమగుటచే శుక్లము. రూపప్రాణమదేయని గదా శ్రుతి వచించుచున్నది ?

"తన్మిత్రస్య వరుణస్యాభిచక్షే సూర్యోరూపంకృణుతే ద్యోరుపస్థే
అనంతమన్య ద్రుశదస్యపాజః కృష్ణమన్యత్ హరితః సంభరన్తి"

(2) చంద్రస్థానమందు :- దర్శప్రాణము - జ్యోత్స్నా ప్రాణమునని రెండు రూపములు. అపరపక్షోపచాయిదర్శప్రాణము కృష్ణుడు. అది శుద్ధసోమ ప్రాణము కదా! పూర్వపక్షోపచాయి జ్యోత్స్నాప్రాణము శుక్లమది భానుజమగు నగ్నిప్రాణము. శ్రుతియు, "అత్రాహగోరమన్వత నామత్వష్టురపీచ్యమ్ ఇత్థా చంద్రమసోగృహే"

(3) అగ్నిస్థానమందు :- శుక్ల - కృష్ణ - పృశ్ని వర్ణములును, వాగాపోఽగ్నిరస ప్రసృతములునగు భసితాంగార సత్వములచే త్రిపర్వమగు భూపిండమందు, తదంగారగతమగు నాపోమయ మధ్యమపారమేష్ఠ్యప్రాణము కృష్ణము. "కృష్ణోఽస్యాఖరేష్ఠోఽగ్నయేత్వాజుష్టం ప్రోక్షామి" అన్న యజుర్మంత్ర మందు సమిద్ధతాగ్ని యొక్క కృష్ణత్వముం గూర్చి వ్యాఖ్యగా, తైత్తిరీయబ్రాహ్మణమున,

"యత్కృష్ణోరూపంకృత్వా ప్రావిశస్త్వం వనస్పతీ౯
తతస్త్వామేకవింశతిధా సంభరామి సుసంభృతా"

అని యాంగిరసాగ్ని కంతర్ధానభావమునందు, కృష్ణశబ్దము శ్రుత్యభిమతమని తోచునుగదా! ఇక, నగ్నిదాహకాలమందర్చిభావమున విస్రంసమానమగు చిత్రాగ్నిమయ బహిస్థానమగు సౌరప్రాణము ప్రకాశమయము గనుక శుక్లము. అది రాధ.

ఇట్లు నిరుక్తుడు - అనిరుక్తుడు - నిరుపాఖ్యుడునని మూడు విధముల కృష్ణుడు. అని నిష్కర్ష. (1) శాలిగ్రామ విగ్రహమందువలె పైనగపడు నీలాకాశలక్షణ వాయుస్తోమమందువలె, శ్యామఘనాంబు స్తోమమందువలె, సూర్యప్రకాశ యోగమునకు దగిన కృష్ణము నిరుక్తనామ కృష్ణుడు. (2) ఛాయయందంతర్నిగూఢమగు కాళిమవలె నేత్రనిమీలనానుభూతమగు కాలిమవలె ప్రకాశ ప్రతిద్వంద్వియగు భావము అనిరుక్త కృష్ణుడు. (3) "ఆసీదిదంతమోభూత మప్రజ్ఞాత మలక్షణమ్" అన్న - వాగాపోగ్నులను త్రివిధసృష్టి రూపముల అభావమన్నది నిరుపాఖ్య కృష్ణుడు. ఈ మూవురు కృష్ణులచే విశ్వమభివ్యాప్తమై యున్నది.

ఇందును, నిరుపాఖ్యకృష్ణుడు విశ్వాతీతుడు. అనిరుక్తుడు విశ్వచరుడు. నిరుక్తుడు విశ్వరూపుడని భావింపనగును. ఇట్లు మూడు విధముల జ్యోతులచే నభిసంపన్నతముడగు భగవంతుడు కృష్ణుడు షోడశీప్రజాపతియని శ్రుతివక్కాణించెను.

"యస్మాన్నపరో అన్యోఅస్తిజాతోయ ఆబభూవ భువనాని విశ్వా
ప్రజాపతిః ప్రజయా సంరరాణః త్రీణిజ్యోతీంషి సచతే స షోడశీ"

పంచకళక్షరము మహద్బ్రహ్మ. పంచకళమక్షరము పరమబ్రహ్మ. పంచకళ మవ్యయము పరంబ్రహ్మ. పరాత్పరమొకకళ. మొత్తము పదునారుకళలవాడు షోడశీ ప్రజాపతి. అతడీశ్వరుడు. సర్వజగన్మయుడు. అతనికంటె వేరుగ నేమియు లేదు. అతడన్వేష్టవ్యుడు. విజిజ్ఞాసితవ్యుడు - ఉపాసితవ్యుడు.

ఆయీ షోడశకలుడగు కృష్ణునకీ విశ్వప్రపంచమందు నవభక్తులు. ఎందుజూచిన నందేదోయొక భక్తిచే కృష్ణుడుండునని తెలియును. అత డుపలబ్ధుడగును. ఇక,

"శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనందాస్యం సఖ్య మాత్మనివేదనమ్

అన్నది నవధాభక్తి యనుకొనుట, యవైజ్ఞానికము. విశ్వవ్యాపియగు నీ విరాడీశ్వరునందు, సఖ్య - పాదసేవనాదులకు వ్యాప్తి యెట్లు? అనవచ్చునుకాని, బ్రహ్మ-విద్య; కర్మచర్య అను కొని బ్రహ్మలేని కర్మ, కర్మలేని బ్రహ్మ; విద్యలేని చర్య, చర్యలేని విద్య యుండదనియు, యుండుననుకొని వ్యవహరించుటనర్ధకారణమనియు, నెఱింగి, బ్రహ్మచర్యముతోడి విద్యాకర్మయే భక్తియనియు భాగగ్రహణవిశేషముంబట్టి యది పలువిధములుగ (ఆర్తోజిజ్ఞాసురర్థార్థీత్యాది న్యాయమున) మారి, చివరకనన్యముగా ఫలించుననియవగతము గావించుకొని పైనుదహరింపబడిన శ్లోకము విద్యాకర్మకు జెందింపజేసికొనుట ద్వారా యుచితమేయని తోపకపోదు. ఇంచుక ధ్యానదృష్టితో నీక్రింది పరిలేఖ నవగతముగావించుకొన బ్రయత్నింపుడు:-

1. పరాత్పరః	-	ఆత్మనివేదనమ్	నిధి ధ్యాస
2. పురుషః	-	సఖ్యం	
3. అవ్యయ	-	దాస్యం	
4. అక్షర	-	వందనమ్	మననం
5. ఆత్మక్షర	-	అర్చనము	
6. విశ్వసృట్	-	పాదసేవనమ్	
7. పంచజన	-	స్మరణమ్	శ్రవణమ్
8. పురంజన	-	కీర్తనమ్	
9. పురమ్	-	శ్రవణమ్	

విశ్వవ్యాపియగు కృష్ణాత్మ నవధాభక్తి:-

పరస్థానమందనుపాఖ్య కృష్ణుడు బ్రహ్మాజ్యోతి

త్రిధానుగమనము :-

(1) అధిదైవతముగ :- అవ్యక్త విశ్వాత్మ కృష్ణుడు
వ్యక్త విశ్వము రాధ

(2) అధ్మాత్మముగ:- అవ్యక్త శాంతాత్మ కృష్ణుడు
వ్యక్తియగు శరీరకళ రాధ

(3) అదిభూతముగ:- అవ్యక్త కారణము కృష్ణుడు
వ్యక్త కార్యము రాధ

సందిస్థానమందు అనిరుక్త కృష్ణుడు, జ్ఞానజ్యోతి త్రిధా,

(1) హృదయావకాశమున:- అవ్యక్త కృష్ణుడు చిదాత్మ యీశ్వరభక్తి
వ్యక్తి చిదాభాసుడు రాధ, జీవభక్తి

(2) ఇంద్రియావకాశమున:- అవ్యక్త కృష్ణుడు - ప్రసుప్తజ్ఞానం
వ్యక్తి, ప్రబుద్ధజ్ఞానము రాధ.

(3) విషయావకాశమున:- అవ్యక్త కృష్ణుడు - విషయోపహిత జ్ఞానము
వ్యక్తి రాధ, విశిష్టవిషయ జ్ఞానము

సృష్టిస్థానమందు :- నిరుక్త కృష్ణుడు భూతజ్యోతి త్రిధా,

(1) సూర్యమండలమందు, అవ్యక్త కృష్ణుడు - గౌ - ఆయువు.

వ్యక్తి రాధ - జ్యోతి

(2) చంద్రమండలమందు, అవ్యక్త కృష్ణుడు దర్శప్రాణము
వ్యక్తి. రాధ జ్యోత్స్నాప్రాణము

(3) అగ్నిమండలమంద, అవ్యక్త కృష్ణుడు ఆఖరేష్ఠోఽగ్నిః
వ్యక్తి. రాధ అర్చియగు అగ్ని.

ఈవిధముగ, జ్యోతిర్మయ, వీర్యమయ, మూర్తి మయావ్యయ కృష్ణత్రయమునకు జెందిన నవధాభక్తి వ్యాఖ్యానము ముగిసినది.

---

7. యోగమాయవలన, నద్వైతకృష్ణునకు నానాత్వము.

ఏకమేవా ద్వితీయం బ్రహ్మసర్వమని సిద్ధాంతము. బ్రహ్మయగు నాత్మయందు, బృంహణకృతమీ సృష్టిధృతమైయున్నది. రసమమృతము, బలముమృత్యువు. బలవద్రసలక్షణము, అసీమము వ్యాపకమునగు ననిర్వచనీయ మొకటి పరాత్పరము. లేకుండుటలేని రసము పూర్ణస్థానము బ్రహ్మ.ఆభువనియు, నాస్తి - అస్తి - నాస్తియగు బలము శూన్యము. అభ్వమనియు నందురు. సత్తానురోధినియగు సంఖ్య సత్తాశూన్యమగు బలమందుండదు కనుక ననంతబలవద్రసమగు నీ బ్రహ్మ యద్వైతము. ఏకమగు సత్తారసమాత్రా యోగమున, నీబలము అనంతవిధములగు నీ దృశ్యజగత్తుగా నగుచున్నది. ఆత్మానందరసము పూర్ణము శాశ్వతము ఏకము సనాతనము, అందు శూన్యమగు బలము నానాత్వమునదోచు, నందువలననే యీవిశ్వము. బలములు శూన్యములు కనుక నిది (విశ్వము మొదటలేదు. రసమాత్రావతారమువలననే బలములకు విశ్వరూపత). శ్రుతియు:-

"నాస దాసీన్నోస దాసీత్తదానీం నాసీద్రజోనోవ్యోమాపరోయత్
కిమావరీవః కుహకస్యశర్మః అంభః కిమాసీత్ గహనంగభీరమ్ ॥
నమృత్యురాసీదమృతం నతర్హినరాత్ర్యాఅహ్న ఆసీత్ప్రకేతః
తమ ఆసీత్తమసాగూఢమగ్రే ప్రకేతం సలిలంసర్వమా ఇదం.
తుచ్ఛేనాభ్వపిహితం యదాసీత్ తపస్తన్మహినాజాయతైకమ్
అసీదవాతం స్వధయాతదేకం, తస్మాద్ధాన్యత్ నపరః కించనాస
కోఽద్ధావేదక ఇహప్రవోచత్కుత ఆజాతాకుతఇయం వినాసృష్టిః
అర్వాగ్దేవా అస్యవిసర్జనేఽనాథాః కోవేదయత ఆబభూవ॥

నద్వైత కృష్ణునకు నానాత్వము

ఏకము నఖండము శాంతమునగు రసమందు, ఖండరూపముగల ప్రాణదపానద్బలము క్షోభకారణమగుచున్నది. మాయాబలోదయమువలన 'మాయి' యగు రసము బలముచే మితమై పురుషుడను పేరొంది, విశ్వసృష్టి కృదాత్మయగును. మహామాయోదరమున, యోగమాయోదయవశమున నీ యఖండావ్యయాత్మ మరల నానారూపావృతమగును. మనో విజ్ఞానానందములు మూడును జ్యోతినాబడు విద్య, వాక్ప్రాణ మనస్సులు మూడును వీర్యమనబడు కర్మ, అగ్ని - ఆపస్సు వాక్కు - అన్నది మూడును అర్థమనబడు మూర్తి. విద్యా కర్మమూర్తులాత్మకు శరీరముగా బ్రకాశించుంగాని, వానిచే గప్పబడి యాత్మ ప్రకాశింపకున్నది. మహామాయామయమగు నాత్మ అనంతబలాకరమగు రసము, అది యోగమాయా కృతరూపములచే పలురూపములతో, భిన్నమువలెనగును. యోగమాయా బహిష్కారముకాగా, భిన్నత నివృత్తినొందగా అఖండమగు కృష్ణాత్మ యెల్లయెడల నేకముగా బ్రకాశించును. బుద్ధియోగవశమున నీ యోగమాయానివృత్తియై గీతాకృష్ణ దృష్టి లభించునను రహస్యము గీతయందభివర్ణితమైనది.

పూర్వములేని, యీవిశ్వము శూన్యస్థానము. అందుండి క్రమముగ బలములందు రసయోగము కలుగగా, రసోదర విశ్వమగును. ఆత్మపూర్ణము - విశ్వము శూన్యము అను నీస్థితి, బలసృష్టికి బూర్వక్షణమందలి పూర్ణరసమప్పటిది. శూన్యమగు బలమునకు పూర్ణమగు రసోదంచనమువలన, పూర్ణత కలుగగా బూర్ణమగుబలమీ పూర్ణవిశ్వముగా కల్గినది. (రెంటికి నభిన్నతవలన)

"పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమేవావ శిష్యతే"

రసాభావమువలన విశ్వమన్నది పూర్వము వేరుగా లేదు. ఇపుడు బలమందు రసమయమయిన విశ్వముకంటె వేరుగా నాత్మలేదు. పూర్ణరసావతారమువలన శూన్యబల మందు పూర్ణత యుదయింపగా, నాబలము రూపవంతముగా దోచుచున్నది. ఈసర్వమును

కేవలము బలమే. శూన్యస్థానము పూర్ణయోగమువలన పూర్ణరూపమునకు వచ్చును. అందుచే విశ్వమాభాసిల్లును. విశ్వమన్నది మృత్యుభృత్తగు నాత్మయే.

అవ్యావృత్తమగు నొక నిరాకారాభువు విశ్వాతీతమైయున్నది. తమోగూఢమగునది యగపడదు కనుక దాని గృష్ణుడందురు. ఆ కృష్ణునందు యోగమాయ యన్నదభ్యనాబడును. అది వర్తించి ననువర్తించినను అగపడదు. నిర్వికల్పానవచ్ఛిన్నాఖండాత్మయందు వికల్పములను, వికల్పయోగములను గల్గించుగాన నది యోగమాయనాబడును. పరిపూర్ణై కరూపిణియు, నాశ్చర్యమయియు, నగునది కృష్ణునందకస్మాత్తుగ స్వయంసిద్ధయగును (మాయాచా విద్యాచ స్వయమేన భవతి) దానివలననే యీ విశ్వము ప్రకాశించును. పూర్ణైకరూపియగు కృష్ణునది వ్యవచ్ఛిన్నుంగావించి యతనికి నానాత్వమును, నానానత్వమునందు యోగమును కల్పించును. ఆ వికల్పములను రెండువిధములుగ గల్పించి అంతరమందును బాహ్యమందును వేర్వేరావరణములను గూర్చును.

యోగమాయయననేమి? ఏరూపుకలది? కృష్ణునెట్లావరించును? అనుటంగూర్చి చక్కగా నెఱుంగుటకై సంఖ్యా సృష్టింజూతము. ఆ సంఖ్యా విశ్వమండలగతమై యుండు విభువగు నఖండైకత్వము (ఒకట్లస్థానము) రసము. అట్టి తొమ్మిదిటతో యోగమాయయన్నది 'నవ' సంఖ్యను జేయును. ఆయీ నవ సంఖ్యయు నొక యఖండమే. అందు గుప్తములట్లేకత్వము లుండును. అది పూర్ణాంకము. ఏలయన నంతకుబైని అంకెలు లేవుగదా! ఋతగర్భిత సత్యరూపయయ్యునిది ఏకత్వ సంఖ్యవలె నఖండరూపయే. పదునెన్మిది మొదలగువాని యందువలె నిందు యోగసంఖ్యలకు జెందిన రూపద్వయము లేదుగదా!

తొమ్మిదియను పూర్ణసంఖ్యనుండి యేకత్వముల యుదంచనమువలన, నవాంకములం యొక్క పూర్వభాగమందలి శూన్యస్థానము పూరింపబడును. దానివలన, నీక్రిందచూపిన పదకము లేర్పడును.

0 1	09 = 9
0 2	18___ 9
0 3	27___9
0 4	36___9
0 5	45___9
0 6	54___9
0 7	63___9
0 8	72___9
0 9	81___9
	90___9

కాగా, 1, 2, 3 అను నీ మొదలగు భేదములచే తొమ్మిది సత్యములేర్పడును. 18 మొదలగు వానియందు యోగము (కూడికం) బట్టి 9 యుండును. అట్టివానియందు బాహ్యరూపమునకు జెందినవి రెండు సత్యములును, యోగజమైనది (కూడగా వచ్చిన) దొకటియునుండును. కనుక నిట్టివెల్ల త్రిసత్యములు. ఒకటి ఒకసత్యము, ఎనిమిది ఒకసత్యము, పదినెన్మి దొకసత్యము. కాగా :-

8. అంశికమగు యోగమాయ నివృత్తినొందగా, శేషయోగమాయాంతర్హిత సత్యుడగు నవ్యయపురుషుడాత్మ

యన్నది చూతము:- ఇష్టసంఖ్య యొక్క బాహ్యరూప ముంద్యజింపగా మిగిలిన సంఖ్య యొక్క యోగము (కూడిక) వలన నవసంఖ్యయే కల్గును. యోగమాయావశమున, సంఖ్యకు బాహ్యరూపమేర్పడును. దానిని వేరుచేయగ దొమ్మిదిమిగులును. ఇట్లే ఈ విశ్వరూప భేదములు అనేకముగా నుపకల్పితములయినవి. యోగమాయ వేరుకాగా, కృష్ణుడొకడే మిగులును.

యోగమాయావశమున, సంఖ్యామానమందు నంతటను, కృష్ణునివలె తొమ్మిది సంఖ్యయే యగపడును. చూడుడు:- 48లోని 4+8= కల్పి = 12 ను 48లో నుండి తీసివేయగా, 36 మిగులునుగదా ఆ రెంటిని 3+6 కూడగా = 9 వచ్చును. ఇట్లే 32, 3+2=5; 32-5 = 27; 2+7 = 9. 65, 6+5 = 11; 65-11 = 54, 5+4 = 9, ఇట్లంతటను యోగమాయాకల్పిత బాహ్యారూపము తొలగగా, నంతర్గూఢ కృష్ణాఖండాత్మరూపము పరిశేషమున దెలియనగును. కనుక నిట్లు బుద్ధి యోగ విద్యచే యోగమాయా ప్రత్యావరణ దూరీకరణమువలన, నంతటను కృష్ణావ్యయాత్మ సాక్షాత్కారము సంభవమని యెరుంగవలయును.

ఇట తాత్పర్యమిది:- అఖండగుణలక్షణయగు నేకసంఖ్యయే (ఒకటే) యోగమాయా రూపములగు, రెండంకెలతో బయటికగపడుచున్నది. అందారెండంకెల వ్యక్త బహిర్గత యోగమాయావరణలక్షణము దొలగగా, మిగిలిన కృష్ణ భావమందంతర్నిగూఢ యోగమాయానిగూఢ కృష్ణభావము వెల్లడియగుచున్నది. ఇందుకు పై యుదాహరణములే చాలును. చివరకు వచ్చు కృష్ణరూప 9 యందావ్యవచ్ఛేదలక్షణ యోగ మాయ, విలయనము కాగా నిర్వికల్పమగును. ఇట్లెన్నిస్థానముల సంఖ్యయందేని కనవచ్చును.

ఆయీ యోగమాయాప్రభావము సంఖ్యావిభాగమందును, భూతవిభాగమందును సమానమే. ఎట్లన:-

భూతవిభాగమందు:- మనస్సు - ప్రాణము - వాగాకాశము - వాయువు - తేజము - ఆపస్సు - పృథివి - ఓషధివనస్పతిరూపమగు నన్నము - పురుషుడు అను నీ నవస్థానములుగలట్టియు, పూర్వపూర్వాగర్భితోత్తరోత్తరస్థాన గుణములు గలట్టియు గుణమయియగు యోగమాయ యీ యాత్మయగు భూతావ్యయునెడ, నానాశక్తి పూర్ణయై ద్వైతరూపముగల, శ్వోవసీయస మనోలక్షణముగల యొకానొక, భూతసత్యము నందును, షంగమునొందును. ఇట్లే

సంఖ్యావిభాగమందును :- ఏకము - దశకము - శతము, సహస్రము - అయుతము - ప్రయుతము - కోటి - అర్బుదము, అబ్జము - ఖర్వము - నిఖర్వము - మహాపద్మము - శంకువు, సముద్రము, అంత్యము, - మధ్యము - పరార్థము, అను పదునెన్మిదిస్థానములుగల్గి పూర్వాపూర్వగర్భితోత్తరోత్తర స్థానగుణములుగల గుణమయియగు యోగమాయ, నానైకత్వ పూర్ణాద్వైతరూపముగల్గి నవత్వసంఖ్యానలక్షణముగల, ఆత్మయగు నొక సంఖ్యాసత్యమందనుషంగము నొందును.

ఆయీ యోగమాయ, సర్వవిధసృష్టులకును హేతువగు నాత్మకు, నానాత్వోపపత్తి హేతువని యెరుకపడుచున్నది. అది నివృత్తినొందగా, రెండు విభాగముల గుణస్థాన భేదములును నివృత్తినొందును. కనుక, భూతవిభాగమందు మనస్సువలె, నీ సంఖ్యా విభాగమందును, ఏకత్వస్థానమే చివరకు మిగులుచున్నది. ఎట్లన :-

ప్రతి సంచరక్రమమందు యోగమాయాంశము విముక్తినొందగా, తజ్జనితమయిన సృష్టి సిద్ధరూపమును విముక్తి నొందును. అయినను, పృథివి కాపస్త్వము సిద్ధింపగా, నాపస్సునకు తేజస్త్వమురాగా, ఇంకను మిగిలియున్న యోగమాయ సృష్టిరూప వాయుత్వ - వాక్త్వాదిక మాత్మయందుండుచునే యుండును. పూర్ణముగా యోగమాయానివృత్తి కానంత వరకు, యోగమాయాసృష్టి వ్యాపారమపవర్గార్థము, మరల మరల ననువర్తించుచునే యుండును.

9. సర్వధా యోగమాయాపవర్గము కాగా

కృష్ణాద్వైతాత్మసిద్ధి

అన్ని విధముల యోగమాయాపవర్గము కాగా, సత్యాత్మకు ఏకత్వలక్షణ కైవల్యముపపన్న మగును. అందువలన, నపసర్జనీయమగు యోగమాయ యుండదు కనుక, నపవర్గ క్రియయు నివర్తించును. ఇందువలన, మిగిలిన సృష్టిరూపము అద్వైతలక్షణాత్మ యందు, విలీనమగుచున్నదని భావింపవలయును.

ఆయీ సంఖ్యాలక్షణ యోగమాయాసృష్టి నివర్తనకర్మ కుదాహరణముగ; 75511593 యున్నదనుకొనుడు. ఇందు సంఖ్యాయోగరూపములు 36. దానింత్యజింపగా, మిగులునట్టి యోగమాయంగూడ త్యజింపవలయును. ఇట్లుత్తరోత్తరము కావించుచుబోవుచో, సర్వపరిగ్రహలక్షణావరణము నివృత్తినొందగా, విశుద్ధకృష్ణాత్మ సాక్షాత్కారమగునని యెంచ వలయును. ఇట్లే అంతటనుయెంచి చూడవలయును.

ఈవిధముగనే, అనంతజగద్భావములోకే యీశ్వర లక్షణావ్యయ రూపసత్యమందు విలయనము కాగా, నాశ్చర్యమయియగు నీశ్వరైకత్వోపపత్తి భావము సిద్ధించును. దీనినే యౌపనిషదులు:-

"యత్రత్వస్య సర్వమాత్మైవా భూత్తత్కేన కంపశ్యేత్"

అన్నారు. ఆయీ యేకాత్మయే సర్వశక్తి. ఈ సర్వమునకు బ్రభవ ప్రతిష్ఠా పరాయణమునని యెరుంగవలయును.

ఇట్లు అవ్యావృత్త పూర్ణరూప సత్యావ్యయకృష్ణుననకు, యోగమాయవశమున, నానాత్వోపపత్తియున్నను అది, వస్తుతః ఔపాధికభేదము - అతితుచ్ఛము - బొత్తిగా నుపేక్షింపదగినది కనుక, గ్రంథతాత్పర్యావలోకనమువలన, సర్వత్ర అనుస్యూతుడగు నవ్యయకృష్ణుడే గీతోదితాహంపదార్థమని తెలిసినవారి యాశయము. ఆ 'యహం' పదార్థమగు కృష్ణుడే, సర్వాంతర్నిగూఢ భావముచే, నవ్యావృత్తావస్థుడై యోగమాయా ప్రత్యావరణము వలన బ్రత్యక్షముగా బ్రతిభాసించుట లేదని భగవంతుడనుచున్నాడు:-

"నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః"

శ్రీ

మద్భగవద్గీతాచార్య విజ్ఞానం

శ్రీమద్భగవద్గీతోపదేశకాచార్య నిరూపణ

మను కృష్ణత్రయైకాత్మ్యము

పంచమ ప్రకరణము.

కృష్ణత్రైవిధ్యము

(1) మానుషకృష్ణుడు.	(2) దివ్యకృష్ణుడు.	(3) గీతాకృష్ణుడు.
జీవుడు, అల్పగుణుడు, యోగేశ్వరుడు-జగద్గురువు గోకులవాసి, నిరుక్తకృష్ణుడు	ఈశ్వరుడు-మహాగుణుడు త్రిసత్యాత్మ -పరమేష్ఠి గోలోకవాసి-అనిరుక్త కృష్ణుడు	పరంబ్రహ్మ-నిర్గుణుడు అంతరాత్మ-పురుషో త్తముడు.హృదయవాసి నిరుపాఖ్యకృష్ణుడు

మూవురుకృష్ణులు నొకేయాత్మ

(శ్రీగురువిరచిత పద్యభాషతో)

అహంశబ్దేన గీతాయాం - యః కృష్ణోవ్యపదిశ్యతే
మనుష్యంచేశ్వరం సామ్యాత్ - తం విద్యాత్పురుషోత్తమం॥
అవ్యయో యోఽవతీర్ణత్వాత్ మనుష్యాత్మ నిగృహ్యతే
చతుర్విధైర్బుద్ధియోగైః ఆత్మానావరణోఽస్తిసః
అవ్యయస్యావతారోఽయం, యత్ర యత్రోప పద్యతే
తమేతమర్థం విజ్ఞానాత్ దర్శయామి సమాసతః

ఆత్మాసర్వంచ విద్యాత్ స ఏకో ద్వివిధోమతః
సవిశుద్ధోనిర్విశేషః (1) ఉపసృష్టః (2) ప్రజాపతిః

1 2
విశ్వాతీతో విశ్వమాత్మా విశ్వసృష్టా సవిశ్వభృత్
ఇత్థం ఖల్వేక ఏవాత్మా బహుధావ్యపదిశ్యతే
తతస్తదుపపత్త్యర్థం ఆత్మసంస్థానుభావ్యతే
షడాత్మసంస్థాః కల్పన్తే తస్మాదాత్మాన్యధాన్యధా

1 2 3 4
పరాత్పరోఽ ధ పురుషః షోడశీ సత్యఉత్తరః

5 6
యజ్ఞోవిరాడిత్యాఖ్యాతాః సంస్థాః నిత్యాః షడాత్మనః

(1) పరాత్పరాత్మ

సభూమా, సోఽ భయః, సోఽ యమసీమః, సపరాత్పరః
బలానాంసనిధిః సోఽ యం - అనంతః పరమేశ్వరః
అనంతబలపూర్ణోఽ పినర్థర్మైష పరాత్పరః
ఆధీయన్తే యత్రధర్మా ఆత్మనానాత్వహేతవః
స్వరూపధర్మా ఇష్యన్తే ఆత్మనోయేపరిగ్రహాః
అథామీఆశ్రితాధర్మా ఉపసర్గా భవన్తియే
మాయా - కలా - గుణా - ఏవంవికారా - వరణా - జనమ్
ఆత్మైకఏవతైర్యోగా - నానాత్వం ప్రతిపద్యతే

1	పరాత్పరః - విశుద్ధ	(1) ఆత్మా - అమాయః - నిష్కలః - నిర్గుణః - నిర్వికారః - నిరావరణః - నిరంజనః
2	పురుషః -	(2) ఆత్మా - మాయా + మాయి
3	షోడశీ -	(3) ఆత్మా - కళా - కళావాన్
4	సత్యః-ప్రజాపతిః	(4) ఆత్మా - గుణాః - సగుణః
5	యజ్ఞః - ”	(5) ఆత్మా - వికారాః - సవికారః
6	విరాట్ - ”	(6) ఆత్మా - ఆవరణమ్ - సావరణః
7	విశ్వము - ”	(7) ఆత్మా - అంజనమ్ - సాంజనః

(2) పురుష - ఆత్మా.

మాయాబలోదయాదాత్మా - భిన్నరూపాయకల్పతే
ఆసీమఏవమాయాయాం - మితిమౌపాధికీంగతః
మాయినంమితిమాపన్నం ఆత్మానం పురుషం విదుః
మితిః పూః తన్మితఃశేతే పురివాసాత్ సభిద్యతే
నిర్గుణో - నిష్కలోఽమాయో - నిర్వికారో నిరంజనః
పరాత్పరోఽస్య వైధర్మ్య - మవ్యయే నాస్తిమాయినా
యోగమాయావశాత్తత్ర - భేదోఽభూదక్షరక్షరః
అమృతః సోఽక్షరో - మర్త్యః క్షరోబలవిశేషతః
ఆలంబనంత్వవ్యయోఽసౌ నియంతాత్వక్షరోమతః
ప్రభవత్వాత్ప్రతిష్ఠాత్వాత్ గతీత్వాత్ప్రకృతిః క్షరః
సామ్యేనపురితిష్ఠన్తి సోఽవ్యయః సోఽక్షరఃక్షరః
తస్మాత్త్రయోఽపి పురుషాః పురుషః సోఽవ్యయః పృధక్

(3) షోడశీ - ఆత్మా.

యోగమాయావశాదేషు పంచపంచకలోదయః
ఆనందవిజ్ఞాన మనఃప్రాణోవాగితి చావ్యయే
బ్రహ్మవిష్ణ్వింద్రాగ్ని సోమాః పంచామీ అక్షరాస్తతాః
ప్రాణశ్చాపశ్చ వాక్చాన్నమన్నాద ఇతిహిక్రమాత్
పరాత్పరః షోడశీతి త్రిభిస్తైః పురుషైస్సహ
తద్వ్యైధర్మ్యం షోడశినా మాయినాచకళాభృతా

(4) సత్యః ప్రజాపతిరాత్మా.

సత్వంగుణోఽత్రవాగగ్నిః - ప్రాణాగ్నిస్తురజోగుణః
తమోగుణోఽగ్నిరన్నాదః - సత్య ఆత్మాతుతైస్త్రిభిః
సత్యేనచాస్య వైధర్మ్యం - మాయగుణ కలాభృతా
త్రైగుణ్య భిన్నావివిధా వికారః సత్యోతోఽభవ౯

(5) యజ్ఞ ప్రజాపతిరాత్మ.

ఆపోఽన్నసోమహవనాద్ యజ్ఞఃస్యుస్తే త్రయోఽగ్నయః
యజ్ఞోవితాయమానోయః స వషట్కార ఉచ్యతే
కళాభృతాచ గుణినామాయినాచ వికారిణా
యజ్ఞేన భూమ్నోవైధర్మ్యమ్ నిర్విశేషస్య కల్పతే.

(6) విరాట్ప్రజాపతిరాత్మ.

ఆదిత్యోమృత్యురాదిత్యాత్ అర్వాగ్మృత్యుమయం జగత్
ఇతిమృత్యుత్వమన్నస్యప్రోక్తం శతపథశ్రుతౌ

యజ్ఞాన్మృత్యుమయాధిత్థం అంజనాని ప్రజజ్ఞిరే
అంజనాన్యుపసృజ్యన్తే త్రయత్రింశదిహాత్మని
పర్యాయోర్మ్యాశయోవస్థా క్లేశకర్మవిపక్తయః
క్షేత్రంచేత్యష్ట వర్గాస్యుః అంజనానాం శరీరిణి
ఈశ్వరేమహిమానన్తేసంతి విద్యాఘనేవశాః
జీవాన్ స్త్వజ్ఞాన్ ప్రభాథన్తే పాప్మానోజీవసంశ్రితాః
పాప్మానోమహిమానోవా యత్రాత్మని సవైవిరాట్
విరాడ్ జీవశ్చేశ్వరశ్చ తద్వైధర్మ్యం నిరంజనే.

సగుణాత్మనాం వైధర్మ్యమ్

ఇత్థంపరాత్పరస్యాస్య ప్రజాపతివిధర్మతా
పురుషస్య పరస్యాసి వైధర్మ్యం త్రైస్తధేష్యతే
చతుర్ష్వపురుషేష్వేవం షోడశీ ప్రభృతిష్వపి
మిదః సాధర్మ్యవైధర్మ్మం యధావదనుభావయేత్

షోడశీపురుషమయాః పంచసత్యములు.

షోడశీపురుషస్తావత్ అమృతాత్మాత్రిపూరుషః
సత్యాత్మనః పంచతస్మిన్ భవన్తి బ్రహ్మభేదతః
స్వయంభూః పరమేష్ఠీ చ సూర్యశ్చంద్రః పృధివ్యపి
బ్రహ్మశుక్రసహస్రైస్తు యోనిరేతః ప్రజాపతిభిః
ఋతైరేతై స్త్రిభిః సత్యః ఏకఆత్మాఽను సంహితైః
బ్రహ్మశుక్రసహస్రాణాం పాంచవిధ్యాత్తుపంచతే
సత్యాః పృధక్ ప్రతీయన్తే తేషా మాత్మాఽమృతః పృధక్
సేఽయమీశ్వరధారాయాం - సత్యానామాత్మనాంస్థితిః

చతుర్భిరితరైర్గర్భీ స్వయంభూరతితిష్ఠతి
ఉత్తరోత్తరగర్భాహి చత్వారోఽపి స్వయంభువి
షష్ఠప్రపాఠకే మైత్ర్యాం యధోపనిషదీరితమ్
రవిమధ్యేస్థితః సోమః సోమమధ్యేహుతాశనః

సత్యమయాః పంచయజ్ఞాః

స్వయంభూః పరమేష్ఠీచ సూర్యశ్చంద్రః పృధివ్యపి
ఏతాని పంచసత్యాని సఏకఃసత్య ఈశ్వరః
ప్రాణాశ్చాపశ్చవాక్చేతి వాగన్నమపిచాన్నభుక్
ఇత్యేతాః పంచపురుషేసంతి ప్రకృతయః స్థితాః
పరాప్రకృతయోబ్రాహ్మః ప్రాణమయ్యః స్వయంభువి
హిరణ్యగర్భేదేవ్యస్తా గుణమయ్యస్తు మధ్యమే
పశుమయ్యః పృధివ్యగ్నౌభౌత్యః ప్రకృతయోఽపరాః
ఇత్థమేతాః ప్రకృతయః త్రివిధాః పురుషేశ్రితాః
మర్త్యాగ్ని, సూర్యాదర్వాంచి - తదూర్ధ్వాన్యమృతానితు
మర్త్యేసత్యే ప్రకృతయః మర్త్యా ఏవామృతేఽమృతాః
ఊర్ధ్వేషుత్రిషు సత్యేషుబ్రహ్మాణి త్రీణియోనయః
త్రీణిబ్రహ్మాణి శుక్రాణి చామృతాన్యేవతానిషట్
అధరేషుచసత్యేషు బ్రహ్మాణి త్రీణియోనయః
త్రీణిబ్రహ్మాణి శుక్రాణి మర్త్యాన్యేవచ తానిషట్
ప్రాణః స్వయంభూరాపస్తు పరమేష్ఠింద్ర ఏవవాక్
బ్రహ్మసు త్రిషుచైతేషు సిచ్యంతే త్రీణి యోనిషు.
వాగన్నమన్నాద్రేతాంసి తతఃస్యుః అమృతాః ప్రజాః
వేదాలోకాశ్చ దేవాశ్చ త్రిషుతేష్వేవతేస్థితాః

ప్రాణాః సూర్యః తథాఽపోఽసౌ చంద్రమాః పృథివీతువాక్
ఏతేషు త్రిషు మర్త్యేషు మర్త్యశుక్రాణి యోనిషు
వాగన్నమన్నాత్ సిచ్యన్తే తతో మర్త్యాఇమా ప్రజాః
శుక్రాణిచాథ భూతాని పశవశ్చేతి తాః ప్రజాః
అంతస్సంజ్ఞా, అసంజ్ఞాశ్చ ససంజ్ఞాః పశవస్త్రిథా
అమృతా అమృతేలోకే మర్త్యే మర్త్యాః ప్రజాః స్థితాః ॥

బ్రహ్మణిశుక్రాణాం బహిరంగయోగః

ఇత్యంతరంగసంసర్గః సృష్టయేబ్రహ్మశుక్రయోః
అథబ్రహ్మ సుశుక్రాణాం బహిరంగ స్థితిబ్రువే

సత్యప్రజాపతావాద్యే ప్రాణాగ్ని బ్రహ్మవిగ్రహః
తత్రోత్త రాధరంశుక్రం వాగాపోఽగ్నిరితిత్రయం

ఆపోబ్రహ్మ శరీరంతు వాగాపఃశుక్రమాతతం
బహిర్వాగధరా ఆపః పరమేష్ఠి ప్రజాపతౌ
బ్రహ్మవాగమృతం దేహం, వాగాపోఽగ్నిరితిత్రయం
క్తంక్రమేణ వితతముత్తరాధరభావతః
అపి మర్త్యంచ వాగ్బ్రహ్మ శరీరం సౌరమిష్యతే
మర్త్యంచ శుక్రంవితతం వాగాపోఽగ్నిరితిత్రయం.
అన్నం బ్రహ్మోథవాగాపః శుక్రంచంద్రమసి స్థితం
బహిర్వాగధరాఆపః ససోమఃపరమేష్ఠివత్
అన్నాదగ్ని రిహబ్రహ్మ పృథ్వీసత్యప్రజాపతౌ,
తత్రోత్త రాధరంశుక్రం వాగాపోఽగ్నిరితిత్రయమ్॥

త్రయోఽక్షరపురుష యజ్ఞాః

స్వయంభూరిష్యతే పూర్వోబ్రహ్మా సత్యప్రజాపతిః
హిరణ్యగర్భో మధ్యస్థో విష్ణుః సత్యప్రజాపతిః
అథాన్నాదోమహాదేవః శివః సత్యప్రజాపతిః
పరమేష్ఠి మయోవిష్ణుః ఇంద్రచంద్ర మయఃశివః
అధికుర్వన్తి శుక్రేచ త్రివిధో త్రివిధోఽక్షరః
వాచిబ్రహ్మాప్స్వయంవిష్ణురగ్నౌతు శివఈశ్వరః

ఈశ్వరస్వరూప ధర్మాః

బ్రహ్మాగ్ని రేషప్రాణాగ్నిః స్వయంభూః పరమేష్ఠిభృత్
యజ్ఞోఽభవదయం సత్యోబ్రహ్మాత్మా తస్యచాక్షరః
అథాంగిరోఽగ్ని ర్వాగగ్నిః సూర్యః సపరమేష్ఠికః
యజ్ఞోఽభవదయంసత్యో విష్ణురాత్మాస్యచాక్షరః
పాశుకాగ్నిస్తు భూతాగ్నిః అన్నాదాగ్నిరిహాన్నయుక్
యజ్ఞోఽభవదయంసత్యో మహాదేవః స ఉచ్యతే
ఇంద్రాగ్నిసోమైః సంబద్ధో స్త్రి నేత్రస్త్ర్యక్షరోహిసః
మర్త్యవిశ్వేశ్వరఃసత్యః లింగంత్వమృత సత్యయోః
ఇతీశ్వరస్త్రయోయజ్ఞాః సృజత్యవతి హన్తిచ
త్రిసత్యః త్రిగుణః పంచాక్షరోఽప్యేకోఽయ మీశ్వరః

జీవ స్వరూపధర్మాః

త్రిసత్యస్త్రిగుణః పంచాక్షరో జీవోఽప్యయంనుతః
విశ్వమీశ్వరవత్, దేహధాతూనేషోఽపితిష్ఠతి

తత్రబ్రహ్మైషశాంతాత్మా - క్షేత్రజ్ఞో విష్ణురంశుమాన్
జ్యోతిర్మయః ప్రాణమయో - భూతాత్మాత్వేవశంకరః
ఏకఆత్మైష షట్ సంస్థః - జీవేజీవేయధేశ్వరే
తదేవశుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే
ఆత్మధర్మైర్విశ్వధర్మైః యావానస్త్యయమీశ్వరః
తైరేవధర్మైస్తస్యాంశోజీవోఽ యమవకల్పతే
స్వయంభూఃపరమేష్ఠీచ సూర్యశ్చంద్రః పృథివ్యపి
అశ్వత్థస్యైకబల్శోఽయం తావానవ్యయ ఈశ్వరః
పంచపుండీర బల్శేయం జీవేఽస్మిన్నవతీర్యతే
జీవావ్యయస్యాంతరాత్మా పంచపుండీర ఏవతత్
శాంతాత్మాచ - మహానాత్మా - విజ్ఞానాత్మాచ సూర్యవత్
ప్రజ్ఞానాత్మాచ - భూతాత్మ - పంచపర్వాయమవ్యయః
శరీరంచమనోబుద్ధి సత్వమవ్యక్త మిత్యపి
తాన్యేవపంచపర్వాణి జీవాత్మాతన్మయోమతః
చతుర్వింశతథాభౌమౌ; దివ్యోఽసౌ నవధోదితః
అవ్యయోనవధాతేన, కృష్ణత్రైవిద్యమిష్యతే
యోగమాయావశా న్నానారూపైః క్లప్తస్యవస్తుతః
అద్వైతకృష్ణస్యైకాత్మ్య మిదమిత్థం ప్రదర్శితమ్
ఆదౌకృష్ణ త్రయంప్రోక్తం తేషామైకాత్మ్యమంతతః
ఇత్థమాచార్యకాండోఽయం సర్వైర్భావైః సమర్థితః

తాత్పర్య సంగ్రహము,

ఆయీ విషయములెల్ల గత గ్రంథ సందర్భములందు వివృతములైనను, ప్రస్తుత మీ సందర్భమునకు జెందిన యీ శ్లోకముల కక్షరార్థముగా దాత్పర్యమునం గ్రహింతము.

గీతయందహంశబ్దముచే వ్యపదేశింపబడు కృష్ణుడు, సామ్యముంబట్టి మనుష్యుడు - నీశ్వరుడునగు పురుషోత్తముడని తెలియనగును. అవతరించుట వలన మనుష్యాత్మగా గ్రహింపబడు నా యవ్యయుడు చతుర్విథబుద్ధియోగములచే, నాత్మావరణములేనివాడు. అవ్యయావతారమెటనెట నుపపన్నమగు, నాయాయర్థము విజ్ఞానముంబట్టి సంగ్రహముగా జూపెదను. ఆత్మసర్వము - అదియేకము ద్వివిధముగా నెన్నుదురు.

(1) విశుద్ధుడు=నిర్వి శేషము; (2) ఉపసృష్టము = ప్రజాపతి. విశ్వాతీతము - విశ్వాత్మా - విశ్వస్రష్టా - విశ్వభృత్ - అని యొకేయాత్మ పలువిధములుగ వ్యవపదేశింపబడుచున్నది. కనుక తదుపపత్తి కుదురుటకు, ఆత్మ సంస్థయను భావింపబడుచున్నది. ఆత్మ సంస్థలారు, కనుక ఆత్మ వేరువేరగును. (1) పరాత్పరుడు (2) పురుషుడు (3) షోడశి (4) సత్యము (5) యజ్ఞము (6) విరాట్టు అను నాత్మసంస్థలారు నిత్యములు.

పరాత్పరాత్మ.

భూమ - అభయము- అసీమము - పరాత్పరము. అది యనంతబలనిధి, అనంత పరమేశ్వరుడు. అనంత బలపూర్ణుడయ్యు నీయన నిర్ధర్ముడు. ఆత్మ నానాత్వహేతువు లందాధానములగును. పరిగ్రహములాత్మకు స్వరూపధర్మములు. ఇక నీ యుపసర్గములగునవి యాశ్రితధర్మములు. మాయ - కళ - గుణము, వికారము - ఆవరణము - అంజనము అను వీనియోగమున నొకే యాత్మ నానాత్వము నొందుచున్నది.

పురుషుడగు నాత్మ.

మాయాబలోదయము వలన నాత్మ భిన్న రూపములకగును. అసీమమయ్యు మాయ యందౌపాధికమగు మితినొందును. మితినొంది మాయియగు నాత్మను పురుషుడందురు. మితియన పురము. మితుడాపురియందు శయనించుగాన పురవాసముంబట్టి భేదమునొందును. నిర్గుణుడు - నిష్కలుడు - అమాయి - నిర్వికారుడు నిరంజనుడునగు పరాత్పరునకు మాయియగు నవ్యయునితో వైధర్మ్యమున్నది. యోగమాయావశమున, అక్షర - క్షరములను భేదమేర్పడును. బలవిశేషముంబట్టి అమృతమక్షరము. క్షరము మర్త్యము. ఆలంబన మవ్యయుడు. నియంత అక్షరుడు, ప్రభవ ప్రతిష్ఠాపరాయణమగుట వలన క్షరము ప్రకృతి. అవ్యయాక్షర క్షరులు సమభావమున బురమందుందురు కనుక మూవురును పురుషులు. పురుషుడగు నాయవ్యయుడు వేరు.

షోడశీ - ఆత్మ

యోగమాయావశమున నీమూవురందు నైదేసికళలుదయించును. ఆనంద - విజ్ఞాన - మనః - ప్రాణ - వాక్కులని యవ్యయునందు, బ్రహ్మ - విష్ణు - ఇంద్ర - అగ్ని - సోమ యనీ యైదుగురక్షరులు. ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదము - అన్నవి క్షరములు. ఆయీ మూవురతోడి పరాత్పరుడు షోడశి. మాయి - కళాభృతుడునగు షోడశితో పరాత్పరునకు వైధర్మ్యము.

సత్యప్రజాపతియగు నాత్మ

సత్వగుణము వాగగ్ని. ప్రాణాగ్ని యన్నది రజోగుణము. తమోగుణాగ్ని యన్నాదము. ఈమూడు నేకముగా సత్యాత్మ. మాయాగుణకళాభృతుడగు సత్యునితో పరాత్పరునకు వైధర్మ్య మున్నది. త్రైగుణ్య భిన్నములగు వివిధ వికారములు సత్యునుండి కల్గినవి.

యజ్ఞ ప్రజాపతియగు నాత్మ.

ఆపోఽన్న సోమాహుతులవలన యజ్ఞములగును. అందుకు మూడగ్నులు. వితాయమానమగు యజ్ఞము వషట్కారము నాబడును. కలాభృతుడు - గుణి - మాయి - వికారియగు యజ్ఞునితో భూమయగు నిర్విశేషునకు వైధర్మమున్నది.

విరాట్ ప్రజాపతియగు నాత్మ.

ఆదిత్యుడు మృత్యువు. సూర్యునకర్వాగ్జగత్తు మృత్యుమయము. కనుక నన్నమునకు మృత్యుత్వము శతపథమందు జెప్పబడినది. మృత్యుమయమగు యజ్ఞమునుండి యిట్లంజనములు జనించినవి. ఈ యాత్మయందు ముప్పదిమూడు జనములు వెలయుచున్నవి. పర్యాయ - ఊర్మి - ఆశయ - అవస్థా - క్లేశ - కర్మ - విపాకములు - క్షేత్రమునని యెనిమిది వర్గము లంజనములకు శరీరులు. విద్యాఘనుడగు నీశ్వరునకు వశమందుండునివి యతనికి మహిమలును, జీవసంశ్రితములగు నివి పాప్మలై యజ్ఞజీవులను బాధించునవియు నగును. పాప్మలు - మహిమలుగల యాత్మ విరాట్టు. విరాడ్జీవేశ్వర వైధర్మము నిరంజనునందు కలదు.

సగుణాత్మలకు వైధర్మ్యము

ఇట్లు ప్రజాపతితో విధర్మత పరాత్పరునకును నలువురు పురుషులందు పరపురుషునకును, షోడశీ ప్రభృతులందు పరస్పరమును, సాధర్మ్య వైధర్మములను భావనసేయవలయును.

షోడశీపురుషమయ పంచసత్యములు

త్రిపూరుషుడగు షోడశీపురుషుడమృతాత్మ. స్వయంభూ - పరమేష్ఠి - సూర్య - చంద్ర - పృధివీయను పంచసత్యాత్మలు బ్రహ్మాది భేదములచే షోడశియందుందురు. బ్రహ్మ - శుక్ర - సహస్రము, యోని - రేతః - ప్రజాపతియను ఋతములు మూటితో నొకటియగు సత్యమొకయాత్మ. బ్రహ్మ శుక్ర సహస్రములు పంచవిధములు కనుక నాపంచసత్యములు వేరుగా దోచుచున్నవి.వాని కాత్మ యమృతము వేరు. ఈశ్వర ధారయందిది సత్యాత్మలస్థితి. స్వయంభువు తనకితరముల నాల్గింటిని గర్భమందు ధరించి అతిక్రమించి యుండును. స్వయంభువు నందలి యానలువురు నట్లే యుత్తరోత్తరగర్భులుగ నుందురు. మైత్ర్యుపనిషత్తు షష్ఠప్రపాఠకమందు రవిమధ్య సోముడు - సోమమధ్యమందగ్ని యుండునని చెప్పబడినది.

సత్యమయములు - పంచయజ్ఞములు

స్వయంభ్వాది పంచసత్యములేకముగా నొక యీశ్వరుడు ప్రాణ - ఆప - వాక్ - అన్న - అన్నాదములన్నవి యైదు పురుషునందలి పంచప్రకృతులు. స్వయంభువు నందు బ్రాహ్మ ప్రాణమయ పరాప్రకృతులు. హిరణ్య గర్భునందు గుణమయ దైవప్రకృతులు, పృధివ్యగ్నియందు భౌతిక పశుమయ ప్రకృతు లపరములు. ఇట్లు త్రివిధ ప్రకృతులు పురుషశ్రితములు. సూర్యునకు గ్రింద మర్త్యములు. పైనమృతములు - మర్త్య సత్యమందలి ప్రకృతులు మర్త్యములే - అమృతమం దమృతములే. ఊర్ధ్వములగు మూడు సత్యములందు మూడు బ్రహ్మలు మూడు యోనులు. మూడు బ్రహ్మలు శుక్రములు. ఆయారు నమృతములే క్రింది సత్యములందును మూడు బ్రహ్మలు మూడు యోనులు. మూడు బ్రహ్మలు శుక్రములు. ఆ యారును మర్త్యములే. ప్రాణము స్వయంభువు, ఆపస్సు పరమేష్ఠి. ఇంద్రుడు వాక్కు - మూడు యోనులగు నీ బ్రహ్మలందు, వాగన్నా, న్నాద రేతస్సులు సేచనకాగా, అమృత ప్రజలు కల్గుదురు. వేద - లోక - దేవతలను మూటియందె వారుందురు. ప్రాణము సూర్యుడు - ఆపస్సు చంద్రుడు - పృథివి వాక్కు మర్త్యబ్రహ్మలగు నీ మూడు యోనులందు

మర్త్యశుక్రములు వాగన్నా, న్నాదములు సేచనకాగా నీమర్త్యప్రజలు కల్గుదురు. అనగా, శుక్రములు - భూతములు - పశువులన్నవే ఆ ప్రజలు. అంతసంజ్ఞములు - అసంజ్ఞములు - సంసజ్ఞములునని పశువులు మూడువిధములు. అమృతప్రజ లమృతలోకము లందును, మర్త్యప్రజలు మర్త్యలోకములందు నుందురు.

బ్రహ్మయందు శుక్రములకు బహిరంగయోగము

పై జెప్పబడినది సృష్టికొరకైన బ్రహ్మ - శుక్రముల కంతరంగ సంసర్గము. ఇక బ్రహ్మలయందు శుక్రముల బహిరంగ స్థితింజూతము ఆద్య సత్యప్రజాపతియందు, బ్రహ్మశరీరము ప్రాణాగ్ని. అట నుత్తరాధరములందు శుక్రము వాగాపోగ్ని భేదమున మూడువిధములు. ఆపస్సు బ్రహ్మశరీరము, వాగాపః శుక్రము. పైని వాక్కు, క్రింద ఆపస్సు ఇది పరమేష్ఠి ప్రజాపతి యందు. బ్రహ్మవాక్కమృతశరీరము. వాగాపోగ్నియను శుక్రత్రయము క్రమముగా నుత్తరాధరభావమున, వితతమైయున్నది. మఱియు,

మర్త్యవాక్కు సౌరబ్రహ్మశరీరరము. వాగాపోగ్నియను మర్త్యశుక్రము వితతము. చంద్రునందు, అన్నంబ్రహ్మ వాగాపఃశుక్రము. పైని వాక్కు, క్రింద ఆపస్సు అది పరమేష్ఠివలె సోమము. పృథ్వీసత్య ప్రజాపతియందు అన్నాదాగ్ని బ్రహ్మ. ఉత్తరాధరములందు వాగాపోగ్ని శుక్రత్రయము.

మూడక్షరపురుష యజ్ఞములు

మొదటి సత్యప్రజాపతి బ్రహ్మ స్వయంభువు మధ్యస్థ సత్యప్రజాపతి విష్ణువు హిరణ్యగర్భుడు. ఇకనొక సత్యప్రజాపతి మహాదేవుడు శివుడన్నాదుడు. పరమేష్ఠిమయుడు విష్ణువు. ఇంద్రచంద్రమయుడు శివుడు. త్రివిధ శుక్రమందును త్రివిధాక్షరులధికారము నెఱపుదురు. వాక్కు నందు బ్రహ్మ - ఆపస్సు నందు విష్ణువు - అగ్నియందు ఈశ్వరుడు శివుడు.

ఈశ్వరస్వరూప ధర్మములు

ప్రాణాగ్నియను బ్రహ్మాగ్ని పరమేష్ఠిని భరించు స్వయంభూయజ్ఞ సత్యమయినది దానికి బ్రహ్మాక్షర మాత్మ. వాగగ్ని యను నంగిరసాగ్ని పరమేష్ఠితోడి సూర్యయజ్ఞ సత్య మయినది దానికి విష్ణ్వక్షరమాత్మ. భూతాగ్నియగు పాశుకాగ్ని యన్నముందిను నన్నాదాగ్ని యజ్ఞసత్యమయినది దానికి మహాదేవాక్షర మాత్మ. ఇంద్రాగ్ని సోమసంబద్ధ త్రినేత్రుడతడు త్ర్యక్షరుడు, మర్త్యవిశ్వేశ్వరుడు సత్యుడు అమృతసత్యములకు లింగము. ఇట్లీశ్వరత్రయము యజ్ఞములు. ఇవి సృజించును - పాలించును - చంపును. ఈ త్రిసత్య - త్రిగుణ - పంచాక్షరమేకముగా నొక యీశ్వరుడు.

జీవస్వరూపధర్మములు

జీవుడును, త్రిసత్య - త్రిగుణ - పంచాక్షరుడె. విశ్వము నీశ్వరునివలె, దేహధాతువులను జీవుడధిష్ఠించియుండును. అందు బ్రహ్మయన్నది శాంతాత్మ - అంశుమంతుడు, జ్యోతిర్మయుడు ప్రాణమయుడు విష్ణువు క్షేత్రజ్ఞుడు. భూతాత్మ శంకరుడు. ఈశ్వరునందువలె ప్రతిజీవునందును ఆత్మ యారు సంస్థలు గలది. అదే శుక్రము - అదేబ్రహ్మ - అదేయమృతము. ఆత్మ ధర్మ విశ్వధర్మములతో నీశ్వరునట్టివాడే అతని యంశయగు జీవుడును. స్వయంభ్వాది పంచపుండీరములుగల యొక యశ్వత్థబల్శ యవ్యయేశ్వరుడు. అట్లే యీ పంచపుండీరబల్శ జీవునందు నవతరించుచున్నది. శాంతాత్మా - మహానాత్మా - విజ్ఞానాత్మ - ప్రజ్ఞానాత్మా - భూతాత్మయను పంచపర్వములు గలవాడీ యవ్యయుడు. శరీరము - మనస్సు - బుద్ధి - సత్వము - అవ్యక్తము అనియు పంచపర్వములునవే. జీవాత్మ తన్మయుడు. భౌమములు ఇరువదినాల్గు విధములుగ - దివ్యుడు తొమ్మిదివిధములుగ జెప్పబడెను. అవ్యయుడు తొమ్మిది విధములు కనుక కృష్ణత్రైవిధ్య మంగీకార్యము.

యోగమాయావశమున నానారూపక్లప్తియున్నను అద్వైతకృష్ణున కేకాత్మ్యమే. అది యిట్లు ప్రదర్శింపబడినది. మొదట కృష్ణత్రయము చెప్పబడినది. చివర నైకాత్మ్యము చెప్పబడి శ్రీమద్భగవద్గీతాచార్య విజ్ఞానము సర్వభావములచే సమర్థితమైనది.

ఇతి శ్రీమత్ కౌండిన్యసగోత్ర పవిత్ర చల్లా సుబ్బాంబా సుబ్బా
రాయ తనూజన్మనః అనుశ్రుత వైజ్ఞానికస్య కృష్ణ
మూర్తి శర్మణః కృతిషు అనుశ్రుత్యుపనామక
విజ్ఞాన లక్ష్మీనారాయణీయే ప్రస్థాన
మీమాంసాయాం శ్రీమద్భగవ
ద్గీతా విజ్ఞానపరిచయే,
తదాచార్య విజ్ఞానమ్
సంపూర్ణమ్.

గ్రంథకర్త యితర గ్రంథములు

ముద్రితములు

1. శ్రీమద్భగవద్గీతా విజ్ఞానము
2. ఆత్మ - బ్రహ్మ - కర్మ విజ్ఞానము
3. కర్మయోగ విజ్ఞానము
4. వర్ణాశ్రమ సంస్కార విజ్ఞానము
5. బ్రహ్మవిజ్ఞాన పరిచయము

అముద్రితములు

1. వేదవిజ్ఞానము
2. ఈశోపనిషద్విజ్ఞానము
3. బ్రహ్మవిజ్ఞానము
4. దేవ - దేవతాసుర - యక్ష - రాక్షసవిజ్ఞానము
5. పురాణసమీక్ష

వలయువారు:

చల్లాకృష్ణమూర్తి శాస్త్రి
విజ్ఞానభవనము
మట్లపాలెము, దొడ్డిపట్ల పోస్టు
(వయా పాలకొల్లు) ప॥గో॥ జిల్లా